
# అంతిమ ఆదేశం



శ్రీల ప్రభుపాద ఇస్కాన్ యొక్క దీక్ష - గురువు అని నిరూపిస్తుంది

## రచన: కృష్ణకాంత్

తొలి పలుకు : డా. కిమ్ నాట్
మతాధ్యయన విభాగపు అధ్యాపకురాలు, యూనివర్సిటీ ఆఫ్ లీడ్స్, యు.కె

**1996 అక్టోబరులో, ఇస్కాన్ జి బి సి ఎంపిక కమిటీకి సమర్పించమని మొదట్లో వాళ్ళు అభ్యర్థించారు**

IRM
ఇస్కాన్ పునరుద్ధరణ ఉద్యమం

# తొలిపలుకు

## (శ్రీమతి డా.కిమ్‌నాట్, మతాధ్యయన విభాగపు అధ్యాపకురాలు, యూనివర్శిటీ ఆఫ్ లీడ్స్, యు.కె)

ఈ మధ్య శ్రీల ప్రభుపాదులను గురించి ఇస్కాను సంస్థ లోపల, వెలుపల ఉన్నవారి అభిప్రాయాలకు సంబంధించిన ఒక పత్రికను పరిశీలిస్తుండగా, 1977లో శ్రీల ప్రభుపాదుల దేహపరిత్యాగానంతరము గురు శిష్యుల పరంపరను గురించి, పరంపరాను గతమైన ఆచార్యుల పాత్రను గురించి ఆలోచించి ఒక నిర్ణయానికి రావలసిన 'అవసరం' ఉన్నదని నాకు అనిపించింది. వ్యక్తిగతంగా కొందరు గురువులు, నైతికంగా దిగజారినప్పడు (పతనం చెందినపుడు), వారి ద్వారా దీక్షను పొందిన ఎందరో దైవసోదరులు, (గాడ్ బ్రదర్స్) సోదరీమణులు దిగ్భ్రాంతితో పొందిన దు:ఖము గురించి ముందే నాకు తెలిసి ఉండినది. 1980 ప్రాంతంలో గురువుల స్థానాన్ని గురించిన కొన్ని సంస్కరణల తరువాత, ఇస్కాన్ యాజమాన్యంలోను. దీక్షా విధానములోను ఏర్పడిన సమస్యలు తొలగిపోగలవని అందరిలాగే నేనూ భావించాను. కానీ మళ్ళీ ఈ విషయాన్ని గురించి చర్చిస్తున్న వాదవివాదాలను, శిష్యుల ఉత్తరాధికారాన్ని గురించిన ప్రస్తావనలను గమనిస్తుంటే, ఇది రోజు రోజుకూ అంతర్లీనంగా తీవ్రమవుతున్న క్లిష్టమైన సమస్యగా తోస్తున్నది. జాన్ బ్రెజీజిన్ స్కీ, 'వైష్ణవ ధర్మ ప్రకాశిక' అనే పత్రికలో 'పరంపరా పద్ధతిని' గురించి అనేక కోణములలో విశ్లేషించి ఇస్కాన్‌కు గుణవంతుడు, సమర్థవంతుడు, యోగ్యుడు అయిన నాయకుడు ఉండి తీరాలని, అది ఇస్కాన్ యొక్క సర్వతోముఖాభివృద్ధికి అత్యంత ఆవశ్యకమని నొక్కి వక్కాణించారు.

1996 వ సంవత్సరంలో 'దీక్ష-అంతిమ ఆదేశము (ఫైనల్ ఆర్డర్) అనే పుస్తకాన్ని చదివి. అందులోని సందేహాలను గురించిన చర్చల పై, నా అభిప్రాయాన్ని తెలుపవలసిందిగా కోరారు. దానిని చదివిన తర్వాత ఈ విషయం ఇస్కాన్ ఉనికికి ఎంత ప్రధానమైనదో భక్తులను ఎంత కలతపరిచిందో నాకు తెలియవచ్చింది. ఆత్మోన్నతికి, ఆత్మ పరివర్తనకు ఎంతో ముఖ్యమైన తార్కిక అంశాలను సాక్షాత్తు శ్రీకృష్ణునికి ప్రతినిధియైన గురువుకు, శిష్యులకు మధ్య ఉండవలసిన బాంధవ్యాన్ని, భగవదారాధనకు అవసరమైన లక్షణములను గురించి ఈ పుస్తకములో లోతుగా చర్చించడం జరిగింది. కృష్ణ చైతన్య సంస్థకు వెలుపల ఉన్న వ్యక్తిగా ఈ విషయం పైన సరైన

తీర్పు ఇవ్వడం నాకు సాధ్యం కాని పని. (పైగా ప్రస్థుతం కొనసాగుతున్న ఆచార్య సంప్రదాయాన్ని వ్యతిరేకిస్తూ ఇస్తున్న సాక్ష్యాలను బలపరచడం కూడా నాకు అసాధ్యమే) అయినప్పటికీ ప్రభుపాదులు ఋత్విక్ పద్ధతిలో తన పరంగా దీక్షను ఇవ్వడానికి ఒక సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన విషయాన్ని బలపరచడానికి, ఈ పుస్తకంలో చేసిన కృషి అభినందనీయమని తప్పక చెప్పగలను నా అభిప్రాయముతో పనిలేకుండా ఈ పుస్తకాన్ని విపులంగా చదివి విస్తృతంగా చర్చించ వలసిన అవసరం ఎంతో ఉంది. ఎందువల్లనంటే ఇది ప్రతి ఒక్క భక్తుని హితవుకు సంబంధించినది.

ఇస్కాన్ ఉద్యమమునకు వెలుపల ఉంటూ, దీనికి మున్నుడి వ్రాయడం ఏమంత విచక్షణతో కూడినది కాదనడంలో ఎట్టి సందేహము లేదు. కానీ ఈ ఉద్యమం పట్ల నాలో ఉన్న ఆసక్తి, భక్తులందరికీ శుభం చేకూరాలనే సదాశయము, ఈ తొలిపలుకు రాయడానికి నాకు ప్రోత్సాహాన్నిచ్చాయి.

-కిమ్‌నాట్, ఫిబ్రవరి 1997

## ఉపోద్ఘాతము

అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘంలో తన తిరోగమనానంతరము దీక్షాపద్ధతి కొనసాగించే విషయం పై శ్రీలప్రభుపాదులు, పరిపాలనా నిర్వహణ మండలి (జి.బి.సి) కి నిర్దేశించిన నియమావళిని ప్రస్తుత పరచడానికి చేస్తున్న వినమ్రమైన ప్రయత్నమే ఈ పుస్తకం. ఈ అంశం పైన ఇస్కాన్ సంస్థలోని పూర్వులైన భక్తులు వ్రాశినటువంటి అనేకమైన పత్రాలను మరియు వ్యాసాలను ప్రస్తావించినప్పటికీ. ఈ పుస్తకంలోని ప్రధానమైన అంశాలన్నీ ఈ మధ్య విడుదలైన 'గురువులు మరియు ఇస్కాన్‌లోని దీక్షా పద్ధతి' (ఇకమీదట దీనిని జి.ఐ.ఐ.గా పేర్కొంటాము) అనే అధికారయుతమైన పుస్తకము నుండి మరియు ఇస్కాన్ న్యాయ సూత్రాలలో సెక్షన్ 1.1 లో సూచించిన 'నా ఆజ్ఞానుసారం గ్రహించాలి' అనే మరొక కరపత్రము నుండి స్వీకరించబడ్డాయి.

శ్రీలప్రభుపాదులు తమ తదనంతరం కూడా గురు శిష్యపరంపర సాగుతూనే ఉండాలనే అభిలాషతో తమ సిద్ధాంతాన్ని ఇస్కాన్ న్యాయ సూత్రంగా 'నా ఆజ్ఞానుసారం గ్రహించాలి' అనే రచనలో ప్రతిపాదించారు. దీనిని జి.బి.సి. కూడా అంగీకరిస్తున్నది (ఈ పుస్తకం చివరలో ఇచ్చిన జి.బి.సి. ఆశయాలు, భాగం 2 చూడండి)

జి.ఐ.ఐ. లేఖనంలో పేర్కొనట్లుగా గురువులు - శిష్యులకు, గురుతత్త్వానికీ సంబంధించి పరస్పర విరుద్ధమైన అంశాలను, అస్పష్టతను తొలగించడమే పరిపాలనా నిర్వహణ మండలి యొక్క ప్రధాన ఉద్దేశ్యమని స్పష్టమవుతున్నది. ఆ ఆశయాన్ని నిరూపించడానికి ఈ పుస్తకం తోడ్పడాలని మనఃపూర్వకంగా వేడుకుంటున్నాము.

పరిపూర్ణమైన ఏకత్త్వాన్ని, తాత్త్వకమైన స్వచ్ఛతను కాపాడుకునే దృష్టితో పరికిస్తే జి.ఐ.ఐ. లో సరియైన రీతిలో చర్చించనటువంటి ఒకటి రెండు లోటుపాట్లు మాకు కనిపించాయి. ఈ లోపాలను వివరంగా పరిశీలించి చర్చించడం మంచిదని మాకు తోస్తున్నది. ఇవి మూల సిద్ధాంతాన్నే ప్రశించేటటువంటి లోపాలు కావడం కొంత బాధను కలిగిస్తున్నా, ముందు ముందు సంభవించబోయే సంక్షోభాన్నుండి దారితప్పి నడిచే ప్రమాదాన్ని అరికడుతుంది. ఇంతకు మునుపు

కూడా, ప్రస్తుతం కొనసాగుతున్న గురు దీక్షా విధానం పై విమర్శల పట్ల పరిశీలన జరిగింది. గతంలో ఉన్న కొన్ని లాంఛనాలను ఉపసంహరించి. కొన్ని సంస్కారాలను కుదిరించి, నమూనాలను మార్చి మొత్తానికి సంస్థ విచ్ఛిన్నతికి గురికాకుండా ఉండేలా జాగ్రత్తపడ్డాయి.

ఇస్కాన్ వ్యవస్థనంతటినీ మొత్తంగా పరిశీలిస్తే, భూమండలంలోనే ఇది ఒక మహత్తరమైన సంస్థ అనడంలో సందేహమేమీ లేదు. అందువలన ఈ సంఘ సంస్థాపనాచార్యులు విధించిన నియమ నిబంధనల పాలన, తాత్త్విక సంబంధమైన నియమాలు, వెంట్రుక వాసిలో కూడా తేడా లేకుండా కాపాడు కొనవలసిన అగత్యం ఎంతైనా ఉంది. దీనిని గురించి శ్రీలప్రభుపాదులు ఎటువంటి మార్పులు గానీ, చేర్పులు (క్రొత్త కల్పనలు) గానీ, ఊహలు గానీ చెయ్యవలసిన అవసరం లేదని నొక్కి చెబుతుండేవారు. తామెంతో శ్రమించి, జాగ్రత్తగా నిర్మించిన ఈ ఉద్యమమును కేవలం తన ఆజ్ఞలను పాటించడం ద్వారా విస్తరింప చేయాలని వారి కోరిక. ప్రభుపాదుల అభిమతాన్ని అమలు పరచడానికి తగిన విధానాలు వారు ఆలోచించిన రీతిలో అమలు జరుగుతున్నాయో లేదో పరిశీలించడానికి వారి జన్మ శతాబ్ది కంటె మంచి సమయము మరేముంటుంది? (1996).

ఇస్కాన్‌లో ప్రస్తుతం అమలులో ఉన్న గురు సంప్రదాయము పూర్తిగా శ్రీల ప్రభుపాదుల అంతిమ ఆదేశమైన దీక్షా పద్ధతికి లోబడి ఉండేలా చూడడము మా కృత నిశ్చయము. జూలై 9, 1977 లో దీక్షను ఇచ్చే పద్ధతిని (ఋత్విక్) గురించి తమ అంతిమ ఆదేశంగా, శ్రీల ప్రభుపాదులు ఒక లేఖను వ్రాశారు. "ఆయన రాసిన  ఎన్నోఉత్తరాలు, ఉపన్యాసాలు అనేకం ఉండగా కేవలం ఈ ఉత్తరానికే ఎందుకంత ప్రాముఖ్యాన్ని ఇస్తున్నారు?" అని ఒక్కొక్కసారి ఎంతో మంది అడుగుతుంటారు. దానికి మా సమాధానము జి.బి.సి. స్వయంగా జి.ఐ.ఐ.లో పేర్కొన్న ఒక వాక్యము మా వాదనను సమర్థిస్తున్నది. "తర్కబద్ధంగా చూస్తే, ముందు చెప్పిన విషయాల కంటే, అటుతర్వాత చెప్పిన విషయం అధిక ప్రాముఖ్యాన్ని వహిస్తాయి". (జి.ఐ.ఐ. పుట - 25)

జూలై 9 నాటి పత్రము ఇస్కాన్‌లోని ఉద్యమమున కంతటికీ అన్వయించే దీక్షాపద్ధతిని గురించిన 'అంతిమ ఆదేశము' కావడం వలన, దీనిని ప్రత్యేకంగానే చూడాలి. దీనిని పూర్తిగా అంగీకరించి కార్యాచరణలోనికి తీసుకుని రావడం అనేది, శ్రీల ప్రభుపాదుల ఇతర బోధనలలో ఏ మాత్రము విభేదించదు. ఈ విషయాన్ని మేము వివరంగా తెలుపబోతున్నాము.

కుటిల సిద్ధాంతాల పట్ల మాకు ఎటువంటి ఆసక్తి లేదు. దౌర్భాగ్యులైన కొందరు వ్యక్తులకు సంబంధించిన ఘోరమైన ఆధ్యాత్మిక సమస్యల వివరాలను త్రవ్వి తీయాలనే (కెలకాలనే) ఉద్దేశ్యం కూడా మాకు లేదు. జరిగిన దేదో జరిగి పోయింది. గతంలో జరిగిన తప్పుల నుండి పాఠం నేర్చుకొనవచ్చు. తిరిగి అందరూ సమన్వయము కావడం, మన్నించడము ద్వారా భవిష్యత్తుకు దారి చూపుతున్నామే తప్ప జరిగిపోయిన సంఘటనలను గురించి చర్చించదలచుకొనడం లేదు. రచయితకు తెలిసినంతవరకు ఇస్కాన్‌లో ఉన్న అనేక మంది భక్తులు, శ్రీల ప్రభుపాదులను సంతృప్తిపరిచేలా చిత్తశుద్ధితో శ్రమిస్తున్నారు. వారిలో ఎవరో ఒకరు కావాలని అవిధేయమతతో వర్తిచడమో, ఇతరులను అలా చేయడానికి ప్రేరేపించడమో దాదాపు అసంభవంగా పరిగణించవచ్చు. అయినప్పటికీ, గత పంతొమ్మిదేళ్ళుగా ముఖ్యమైన పత్రాలకు సంబంధించిన జ్ఞానమీమాంస, చిత్తభ్రమ మరికొన్ని అపభ్రంశాలు ఇస్కాన్ పరిపాలనా నిర్వహణలో దోషాలుగా కనిపిస్తూనే ఉన్నాయి. ఈ నీలినీడలను గుర్తించి, అనవసరమైన ప్రతి బంధకాలను సమూలంగా తొలగించి తద్వారా శ్రీల ప్రభుపాదులకు మరియు శ్రీ కృష్ణుని చరణారవిందాలకు భక్తియుత సేవను చేయడంలో మాకు సహకరించవలసిందిగా అర్థిస్తున్నాము.

శ్రీల ప్రభుపాదులు స్వయంగా వ్రాసిన ఆధార పత్రాలను (దస్తావేజులు) వారి సంభాషనలతో కూడిన వ్రాత ప్రతులను అధికారిక దాఖలాలుగా జి.బి.సి. స్వయంగా అంగీకరించినది. వీటినే సాక్ష్యాధారాలుగా మేము ఈ పుస్తకంలో ఇస్తున్నాము. మేము సేకరించిన సాక్ష్యాలు ఏర్పడిన సందర్భములు ఎటువంటివి? అని జాగ్రత్తగా పరిశీలించినప్పడు 'వాటిని ఉన్నవి ఉన్నట్లుగా స్వీకరించవలెనా? లేక సకారణమైన కొన్ని మార్పులు చేయవచ్చా?' అని సూక్ష్మంగా గమనించి ఈ సాక్ష్యాలకు సంబంధించిన తాత్త్విక విచారాలన్నింటినీ మేము చర్చించదలచుకున్నాము.

శ్రీల ప్రభుపాదులు వ్రాసిన పుస్తకములలోను, లేఖలలోనూ ఆయన ఇచ్చిన ఉపన్యాసముల లోనూ, నడిపిన సంభాషణల లోనూ వెలిబుచ్చిన సిద్ధాంతపరమైన వాక్యములకు మరియు ఉపదేశములను మేము మా వాదనకు ఆధారభూతంగా తీసుకుంటున్నాము. ఈ సందర్భంగా శ్రీ శ్రీమద్ ఏ.సి. భక్తి వేదాంత స్వామి ప్రభుపాదుల అత్యున్నతమైన ఉద్యమమునకు ఎటువంటి విచ్ఛేదనము కలుగకుండా ఎవరి పట్ల అపరాధ భావంతో వర్తించకుండా ఉండేలా కరుణ చూపమని వైష్ణవ ఆచార్యులందరినీ వినయపూర్వకంగా వేడుకుంటున్నాము.

## తృతీయ ప్రచురణకు ముందుమాట

1996 వ సంవత్సములో 'దీక్ష - అంతిమ ఆదేశము' అనే పుస్తకం మొదటి ప్రచురణ జరిగి దాదాపు పదేళ్ళు కావస్తున్నది. ఆ పుస్తకం అట్టపైన 'ఇస్కాన్‌లో దీక్షాక్రమముపై, ప్రభుపాదుల ఆదేశములను గురించి చర్చించబడినది' అని సూచించినారు. దీనిలో ఈ పుస్తకము భారీ చర్చలకు దారి తీసింది. అందరికీ తెలియవలసిన విషయాన్ని తెలియజేయడంలో తన లక్ష్యాన్ని సాధించినది. కృష్ణ చైతన్య ఉద్యమమును గురించి తెలిసిన వారెవ్వరూ ఈ వాదనను త్రోసిపుచ్చలేరు.

ఆధ్యాత్మికమైన ఈ కృష్ణచైతన్య ఉద్యమానికి తానొక్కడే దీక్షాగురువు అని ప్రభుపాదులు స్వయంగా సంతకం చేసిన శాసన బద్ధమైన పత్రాలను ఋజువు చెయ్యడం ద్వారా, మరుగున పడ్డ నిజాన్ని వెలికి తీసుకురావడం, ఇస్కాన్ యాజమాన్యానికి మింగిడు పడకుండా ఉన్నది. వాస్తవాలను ప్రజలకు అర్థమయ్యేరీతిలో తెలియజెప్పే ప్రయత్నమే ఈ 'దీక్ష-అంతిమ ఆదేశం' అనే పుస్తకం యొక్క ఉద్ధేశ్యం. న్యాయసమ్మతమైన పత్రాల యొక్క సాక్ష్యాలే ఆధారమైన ఈ పుస్తక ప్రతులు జగదాద్యంతము వితరణ చెయ్యబడ్డాయి. విశ్వవ్యాప్తమైన వెబ్‌సైట్ మూలంగా కూడా ఈ పుస్తకం లభిస్తున్నది. 'దీక్ష-అంతిమ ఆదేశం' (ది ఫైనల్ ఆర్డర్) ప్రపంచ భాషలన్నింటిలోకి అనువదించవలసిన అవసరం ఉన్నది. ఇప్పటికే ఇది రష్యన్, జర్మన్, ఫ్రెంచి, చైనీస్, స్పానిస్, హిందీ, బెంగాలి, కన్నడ మొదలైన భాషలలో లభిస్తున్నది. ఈ కృతిని ఇస్కాన్‌లోని కేంద్రాలన్నింటిలో పంచకూడదు అని కొందరు నాయకులు అడ్డుపుల్లలు వేస్తున్నారు. ఈ కారణంగా దీనిని చదవకుండా ఉన్న ఇస్కాన్ భక్తులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలోనే ఉన్నారు. దీక్షా పద్ధతి లోని వాదవివాదాలను గురించి అనేక ప్రసార మాధ్యమాలు ప్రచారం చేస్తున్నా, ఈ పుస్తకం ఇంకా అనేక మందిని చేరనేలేదు. కానీ ఇస్కాన్ నిర్దేశకులకు ఈ విషయాన్ని గురించిన అవగాహన లేదని చెప్పడానికి లేదు.

వారు ఇచ్ఛాపూర్వకంగానే దాని గురించి తెలియనట్లు నటిస్తూ మభ్యపెడుతున్నారు. ఇస్కాన్ పరిపాలనా నిర్వహణ మండలి (జి.బి.సి) దీనిపట్ల అనుసరిస్తున్న ద్వంద్వ ధోరిణి, జనుల దృష్టి నుండి దీనిని దాటవేయాలని చూస్తున్న విధానము "వంచింపబడేవారు ఉన్నప్పడు. వంచకులు తమ పెత్తనాన్ని ఛలాయించగలుగుతారు" అని శ్రీల ప్రభుపాదులు ఒక సారి చెప్పిన

మాటలను గుర్తుకు తెస్తున్నాయి. కారణమేదైనా, శ్రీల ప్రభుపాదుల ఆదేశం కార్యరూపం దాల్చడం వారికి ఇష్టం లేకపోవచ్చు. కానీ దీని గురించి మాకెవరూ తెలియపరచ లేదు' అని వారు వాదించడానికి లేదు. తమ వాదనను బలపరచుకోవడానికి అవసరమైన, న్యాయబద్ధంగా ఉన్న ఒక్క ఋజువు కూడా వారి దగ్గర లేదు. అయినప్పటికీ వారు తమ నియంతృత్వాన్ని కొనసాగించగలుగుతున్నారు.

'దీక్ష-అంతిమ ఆదేశం' పుస్తకపు పీఠికలో మేమొక వాక్యాన్ని వ్రాశాము. "మా సంస్థాపకాచార్యుల నోటి నుండి నేరుగా వచ్చిన ఆజ్ఞను ఎవరైనా కావాలని నిర్లక్ష్యము చెయ్యడమో, నిర్లక్ష్యము చేసేలాగా ప్రోత్సహించడమో అసంభవంగా మేము భావిస్తున్నాము" అని. కానీ, దీని పట్ల జి.బి.సి. అసహనాన్ని, అసలు విషయం ప్రజలకు తెలియ కుండా దారి తప్పించడాన్ని చూస్తుంటే మా మాటలను మేమే సరిదిద్దుకోవాలనిపిస్తున్నది.

'దీక్ష-అంతిమ ఆదేశం' కృతినే కరదీపికగా చేసుకొని, ప్రపంచవ్యాప్తంగా ఇస్కాన్ పునరుద్ధారణ ఉద్యమ మండలి (సంక్లిప్తంగా ఐ.ఆర్.ఎమ్) ఏర్పడింది. దీనికి సంబంధించిన సరిక్రొత్త వివరాలను తెలియబరచే వెబ్‌సైట్ ఒకటి అందుబాటులో ఉన్నది (డబ్ల్యు.డబ్ల్యు. డబ్ల్యు. ఇస్కాన్‌ఐఆర్ఎమ్.కామ్) 'శ్రీల ప్రభుపాదులకు మాత్రమే పరిమితమైన గురుస్థానాన్ని ఆక్రమించారు' అనే ఆరోపణలను ఎదుర్కొంటున్న ఇస్కాన్ గురువులకు సంబంధించిన హైకోర్టు వివరాలు కూడా ఈ వెబ్‌సైటులో దొరుకుతాయి.

బెంగుళూరులో అత్యంత పెద్దది. ప్రాముఖ్యత కలది అయిన ఇస్కాన్ దేవాలయము, 'దీక్ష-అంతిమ ఆదేశం' లోని నిబంధనలను సంపూర్ణంగా పాటిస్తూ, ప్రపంచాద్యంతము ఈ మార్గాన్ని అనుసరిస్తున్న ఇతర కేంద్రాలకు మార్గదర్శకంగా నిలిచి, కార్యాచరణ గావిస్తున్నది. ప్రసార మాధ్యమాలు ఐ.ఆర్.ఎమ్. యొక్క కార్యకలాపాలను విస్తృతంగా ప్రచారం చేస్తున్నాయి. దీనితో పాటు అనేక పత్రికల ద్వారా లెక్కలేనంత సమాచారం అందించబడుతున్నది. 'బి.బి.సి. వరల్డ్ సర్వీస్' దీనికి సంబంధించిన అనేక కార్యక్రమాలను ప్రసారం చేస్తున్నది. 2001 వ సంవత్సరము మహాకుంభమేళా జరిగిన సమయంలో మూడెకరాల స్థలంలో ఐ.ఆర్.ఎమ్ వారి చేత ఏర్పాటైన ప్రదర్శన, వేలాది ఇతర ప్రదర్శనలకంటే అత్యుత్తమమైనదిగా సి.ఎన్.ఎన్. తెలియజేసింది.

ఇస్కాన్ పునరుద్ధారణ ఉద్యమ మండలి 'దీక్ష-అంతిమ ఆదేశం' (ది ఫైనల్ ఆర్డర్) యొక్క ఆశయాలన్నింటినీ వంటపట్టించుకుని, అందులోని నిర్ణయాలకు అనుగుణంగా కార్యాచరణ గావిస్తున్నది. ఆ కార్యకలాపాలను గురించిన ప్రశ్నోత్తరాలనుకొన్నింటిని జతపరుస్తున్నాము.

1). ఐ.ఆర్.ఎమ్ అంటే ఏమిటి?

ఇస్కాన్ దేవాలయ అధ్యక్షులు భక్తులతో కూడిన ఒక సమాఖ్య కృష్ణచైతన్య సంస్థ సంస్థాపకాచార్యులైన శ్రీల ప్రభుపాదుల ఆదేశానుసారం. ఆయన నిర్దేశించిన రీతిలో ఉద్యమాన్ని పునరుద్ధరించడానికి ఏర్పడింది.

2) ఇస్కాన్ పునరుద్ధారణ ఉద్యమం (ఐ.ఆర్.ఎమ్) ఎందుకు ఉద్భవించినది?

నవంబరు 14, 1977 వ సంవత్సరంలో శ్రీల ప్రభుపాదులు తమ పార్థివ దేహాన్ని త్యజించినప్పటి నుండి ఇస్కాన్ సంస్థకు ఉన్న ఆధ్యాత్మిక స్వచ్ఛత గౌరవమర్యాదలు క్షీణించడం ప్రారంభమైనది. 1966 లో శ్రీల ప్రభుపాదులు ఇస్కాన్‌ను స్థాపించి జగత్తుకు ఒక మహదద్భుతమైన కానుకగా ఇచ్చారు. ఆయన కనుమరుగయ్యేనాటికి ఉద్యమం ఎన్నో రీతుల విస్తరించి. మానవ జీవితానికి దారిదీపంగా నిలచి ఉండినది. దురదృష్టవశాత్తు, ఈ రోజు అది ముక్కలైపోయింది. ఈ విషయాన్ని 2000 సం॥లో అప్పటి జి.బి.సి. అధ్యక్షుడైన రవీంద్ర స్వరూప దాస్ ఒక పత్రంలో అంగీకరించారు. అందువలన ఇది ప్రశ్నార్థకంగానే మిగిలిపోయింది. ఇప్పుడు మనం ఏం చేయాలి? మన అసంబద్ధమైన నిర్ణయాలతో చెల్లాచెదురైన సంస్థ విషయంలో ఎలా వ్యవహరించాలి?

శ్రీల ప్రభుపాదుల ఆజ్ఞలను నియమ నిబంధలను పాటించడంలోని అవకతవకలు ముఖ్యంగా ఇస్కాన్‌కు పరమ దీక్షా గురువులైన ఆయన స్థానాన్ని ఆక్రమించాలని చూడడము వారి పతనానికి కారణాలు. శ్రీల ప్రభుపాదుల ఆదేశాలను పాటించడం ద్వారా ఉద్యమానికి మునుపటి వైభవాన్ని, పవిత్రతను, తత్త్వశీలతను ఇస్కాన్‌లో పునఃస్థాపించడమే ఐ.ఆర్.ఎమ్ ముఖ్యోద్ధేశ్యము. ఈ లక్ష్యాన్ని 'దీక్ష-అంతిమ ఆదేశము' మరియు 'ఇస్కాన్ రూపంలో మార్పులు అక్ఖర్లేదు' అనే ఉత్తరాల ద్వారా నిరూపించబడింది. ఈ రెండు లేఖలు మా వెబ్ సైట్‌లో (www.iskcon.i.r.m.com) లభిస్తాయి.

3) ఐ.ఆర్.ఎమ్ ఇస్కాన్ కంటే భిన్నమైనదా?

కాదు. ఉద్యమంలో అంతర్గతంగా ఉన్న సమస్యను సంస్కరించి, సంస్థకు సరియైన రూపు నివ్వదలచుకున్న ఇస్కాన్ సభ్యులతో కూడిన మండలి.

4) క్రొత్త ఉద్యమాన్ని ప్రారంభించడం ఐ.ఆర్.ఎమ్ లక్ష్యమా?

కాదు. శ్రీల ప్రభుపాదులు మనకు ఇచ్చి వెళ్ళిన ఇస్కాన్‌ను పునఃవైభవాన్ని కలిగించడవే దీని లక్ష్యము. ఆ లక్ష్యసాధన పూర్తికాగానే దానంతటే ఈ సంస్థ అంతర్ధానమవుతుంది. (ప్రధాన ఉద్యమంలో కలసి పోతుంది)

5) మీకు ఇస్కాన్ పట్ల అంత అభిమానం ఉంటే కోర్టులో దానిపై ఎందుకు దాడి చేస్తున్నారు?

మేము కోర్టులో దాడి చేస్తున్నది ఇస్కాన్ పైన కాదు. కుహనా గురువుల పైన ఇస్కాన్‌ను ఏకైక దీక్షాగురువైనటువంటి శ్రీల ప్రభుపాదుల స్థానాన్ని ఆక్రమించుకోవాలని చూస్తున్న నీచులైన గురువులను మాత్రమే మేము ఎదిరిస్తున్నాము. వంచకులైన ఈ గురువులు, వారికి అండగా ఉన్న పరిపాలకులపై, బలమైన మా చట్టపరిధిలో దాడి చేస్తున్నాము. మానవ నిర్మితమైన చట్టమునకు, భగవంతుని న్యాయస్థానమునకు కూడా తాము అతీతులమని భావించుకుంటున్న దుష్టుల నుండి ఇస్కాన్‌ను రక్షించడమే ఈ ఉద్యమము యొక్క ఉద్ధేశ్యము. అంతేగానీ, ఇస్కాన్‌ను మేము ఏ విధంగానూ వ్యతిరేకించడం లేదు.

6) శ్రీల ప్రభుపాదులను ఏకైక దీక్షా గురువు స్థానంలో పునః స్థాపించడం వలన కలిగే వ్యత్యాస మేమున్నది?

అసలు ఖచ్చితంగా చెప్పాలంటే, ఆధ్యాత్మిక గురువు యొక్క ఆదేశాలను సమగ్రంగా పాటించడం వలన మాత్రమే ఆధ్యాత్మిక పురోభివృద్ధి సాధ్యపడుతుంది. గురువు పాలను కోరినప్పడు, మనము నీళ్లను తెచ్చి ఇస్తే ఆయనకు ఏ విధంగా సంతోషం కలుగుతుంది? గురువును సంతృప్తి పరచనప్పడు, మనము కృష్ణుడిని ఏ విధంగా పొందగలుగుతాము? దాదాపు ముప్పై ఏళ్ళుగా శ్రీల ప్రభుపాదుల ఆజ్ఞానుసారం ఇస్కాన్‌లో కార్యనిర్వహణ జరగడం లేదు. శ్రీల ప్రభుపాదులు మనకు భౌతికంగా దూరమైన ఇన్నేళ్ల కాలంలో, వారు ప్రతి పాదించిన ఋత్విక్ పద్ధతిలో కనీసం ఒక్కరికి దీక్ష ఇవ్వడానికి కూడా మనము సహకరించడం లేదు. ముఖ్యంగా

ఆయన ఆదేశించింది ఇస్కాన్‌లో ఋత్విక్ పద్ధతి మాత్రమే కొనసాగించాలని. ఇస్కాన్ సభ్యులు ఇప్పటికైనా దీని ప్రాధాన్యతను గుర్తించి, ఆచరించడం ప్రారంభించినట్లయితే సహజంగానే వారు కృష్ణుడి అనుగ్రహాన్ని పొంది, ఆధ్యాత్మిక విజయాన్ని సాధించగలుగుతారు. ఇంకా ప్రభుపాదులతో ప్రతి ఒక్క శిష్యునికి ప్రత్యక్షమైన సంబంధము ఏర్పడుతుంది. భిన్నకూటముల పద్ధతి అంతరిస్తుంది. ఈ ముప్పై ఏళ్ల కాలంలో మునుపెన్నడూ లేనటువంటి ఏకత్వ భావన సిద్ధిస్తుంది. ప్రతి భక్తునిదీ ఒకే లక్ష్యమై. ఆచార్యులైన శ్రీల ప్రభుపాదులను, దేవాదిదేవుడైన శ్రీకృష్ణుని కీర్తించి. భక్తి యుత సేవను చేయడమే మన ధ్యేయంగా మారుతుంది. ఇస్కాన్ గురువులు అనేక మంది ఎన్నో పాపకార్యాలను మూట కట్టుకుంటున్నారు. వీరంతా వాస్తవమైన ఉద్యమాన్ని వదిలి వెళుతూ, తమతో పాటు వేలకొలదీ డాలర్ల సొమ్మును అనేకమంది అనుయాయులను తీసుకొని వెళుతున్నారు. నిరంతరం జరుగుతున్న ఈ ఆస్తి నష్టము, కోల్పోతున్న విశ్వాసము అరికట్టాలంటే కేవలం శ్రీల ప్రభుపాదుల చరణాలను ఆశ్రయించడం ద్వారా మాత్రమే సాధ్యపడుతుంది. దాదాపు ఎనభై మంది బోగస్ గురువులు తమ శిష్యుల ద్వారా దక్షిణల రూపంలో కాజేసిన డబ్బును ఆలయ నిర్వహణకు ఉపయోగపడకుండా వారి స్వార్థానికి వారిని బలపరచుకోవడానికి ఉపయోగించుకున్నారు.

7) పరిపాలనా నిర్వహణ మండలి (జి.బి.సి) కంటే తమ స్థితి ఉన్నతమైనదని ఐ.ఆర్.ఎమ్ ఎలా చెప్పగలదు?

ఇస్కాన్ ఉద్యమాన్నంతటినీ ఉద్దేశించి వ్రాసి సంతకం చేసినటువంటి శాసన సమ్మతమైన ఋజువులను ఐ.ఆర్.ఎమ్ చూపుతుండం వలన, తాము అనుసరిస్తున్నది సరియైన మార్గంగా నమ్ముతోంది. మరోవైపు జి.బి.సి. ఒకదానికొకటి పొంతనలేని నాలుగు అధికార పత్రాలను (వీటిలో ఏ ఒక్కదానికే న్యాయబద్ధమైన ఋజువు కనిపించదు) ఆధారాలుగా ప్రదర్శిస్తున్నది. ఏ విధమైన తాంత్రిక ప్రతిపత్తిలేని అనధికార పూర్వకమైన ప్రతిపాదనలతో కూడి, వారి వాదనలలో సమన్వయం లోపిస్తున్నది. ఒకరి అభిప్రాయాలలో మరొకరిది విభేదిస్తున్నది. ఉదాహరణకు 'శ్రీల ప్రభుపాదులు తమ స్థానంలో మరొక దీక్షా గురువును నియమించే విషయాన్ని గురించి ఎప్పుడు చెప్పారు?' అనే ప్రశ్నను తీసుకుంటే, దానికి బదులుగా జి.బి.సి. ఒక దానికొకటి పొంతన లేని సమాధానాలను ప్రకటిస్తున్నది.

ఎ) అండర్ మై ఆర్డర్ : దీక్షా గురువులుగా అంగీకరించబడే ఋత్వికుల
(రవీంద్ర స్వరూప్ 1985) నియామకము 1977 జూలై 8వ తారీకున జరిగింది. ఇదొక్కటే నియామకానికి ఋజువు.

బి) ఆన్‌మై ఆర్డర్ అండర్‌స్టుడ్: శ్రీల ప్రభుపాదులు జూలై 7, 1977 న తనపరంగా
(జి.బి.సి. 1995) భక్తులకు దీక్షనివ్వవలసిందిగా గురువులకు ఆదేశాన్ని ఇచ్చారు. (పుట 28, జి॥)

సి) డిసైపిల్ ఆప్ మైడిసైఫిల్ : ఋత్విక్ అంటే గురువుకు బదులుగా దీక్షను ఇచ్చేవాడు,
(ఉమాపతి స్వామి 1997) అంటే దీక్షా గురువు అటువంటి 11 మంది గురువులను మే 28, 1977లో ఎంపిక చేసి సిద్ధపరచారు.

డి) ప్రభుపాదాస్ ఆర్డర్: 1977 జూలై తొమ్మిది నుండే ఈ 11 మంది సంపూర్ణ
(బదరీనారాయణ్ 1998) అధికారంతో దీక్షా గురువులుగా కార్యాన్ని కొనసాగించారు. కానీ ప్రభుపాదులు, అప్పటికి జీవించి ఉండడం వలన వారి సమక్షంలో తమకు గురువులుగా ప్రకటించుకోవడం శిష్టాచారం కాదని మిన్నకున్నారు.

శ్రీల ప్రభుపాదులు తమ తర్వాత గురుస్థానాన్ని భర్తీ చేసే విషయంలో ప్రకటించినట్లుగా జి.బి.సి. చూపుతున్న నాలుగు వేరు వేరు తారీఖులు గమనిస్తే (ఎ), (బి) రెండు ఒకే ఉద్యానవనంలో జరిగిన సంభాషణలు, వీటిని వేరు వేరు తారీఖులలో చూపిస్తున్నారు. (సి) (డి)లలో కూడా భిన్నమైన తారీఖులను సూచిస్తున్నారు. ఉత్తరాధికారాన్ని పొందినట్లు చెబుతున్న ఈ దీక్షా గురువులకు నిజమైన అధికారం ఎప్పడు వచ్చింది? అనే విషయం పట్ల జి.బి.సి.కి స్పష్టమైన అవగాహన లేదు. ఈ విషయంలో వారికి తికమక తప్పనిసరి అని ఐ.ఆర్.ఎమ్ వాదిస్తున్నది. ఎందుకంటే శ్రీల ప్రభుపాదులు ఎప్పడూ ఎవరినీ దీక్షా గురువులుగా నియమించలేదు. కేవలం ఋత్విక్కులుగా మాత్రమేఆయన నియమించి అమలు పరచారు. తరువాత దీనిని ఆపివేయవలసిందిగా ఆయన ఎటువంటి ఆజ్ఞను ఇవ్వలేదు. అందువలన జి.బి.సి. మొదట తన స్థానమేమిటో నిర్ణయించుకుంటే తరువాత దాని సామర్థ్యం గురించి మనం చర్చించవచ్చు.

విచారించవలసిన సంగతి ఏమిటంటే ఎవరైనా తమ లోటుపాట్లను గురించి ప్రశ్నిస్తే వారిని నామరూపాలు లేకుండా వేళ్ళతో సహాలాగి సంస్థ నుండి దూరం చెయ్యడం జి.బి.సి.కి నిత్యకృత్యమైపోయింది.

ఇస్కాన్ పునరుద్ధారణ ఉద్యమమును గురించి ఎటువంటి సమాచారంగానీ, 'దీక్ష-అంతిమ ఆదేశం' గురించిన సందేహాలు గానీ తెలుసుకోదలచిన వారు irm@iskconirm.com కు ఈమెయిల్ చెయ్యండి. లేదా మా వెబ్‌సైటు www.iskconirm.com సందర్శించండి.

## సాక్ష్యం

శ్రీల ప్రభుపాదులను గురించి తెలిసిన వారెవరైనా, వారి సూక్ష్మమైన బుద్ధిని గ్రహించగలుగుతారు. భగవంతుని భక్తి యుతసేవలో ఎంత చిన్న విషయాన్నయినా జాగ్రత్తగా గమనించి వివరించడం వారి విశిష్టమైన లక్షణము. దేవాదిదేవుడైన శ్రీకృష్ణుని పట్ల వారికి గల గాఢమైన అనురక్తి, మరియు భక్తికి, వారిని సన్నిహితంగా సేవించిన వ్యక్తులే ప్రత్యక్ష సాక్షులు. తమ ఆధ్యాత్మిక గురువులైన శ్రీల భక్తి సిద్ధాంత సరస్వతుల ఆదేశాలను పాటించడానికే ఆయన తమ జీవితాన్ని అంకితం చేశారు. కర్తవ్య నిర్వహణలో వారు ఎటువంటి ఏమరుపాటును చూపే వారు కాదు. ఎంత చిన్న పనినైనా "తనంతట అదే అవుతుందిలే !" అని ఉపేక్షించేవారు కాదు. ఇస్కాన్ సంస్థను స్థాపించిన తరువాత దానిని విస్తృతపరిచే భాగంగా శిష్యుల తప్పలను సరిదిద్దుతూ, అవసరమైన చోటదండిస్తూ వారికి మార్గదర్శనం చేసేవారు. ఇస్కాన్ సంస్థయే ఆయనకు జీవము, జీవితము కూడా.

శ్రీల ప్రభుపాదులు ఎంతో శ్రద్ధ తీసుకొని అభివృద్ధి చేసిన సంస్థలో అతిముఖ్యమైన దీక్షా విధానాన్నిగాలికి వదిలెయ్యడమో, సందిగ్ధంలో పెట్టడమో లేదా ఇతరుల ఊహాగానాలకు వదిలెయ్యడమో చేశారనేది అసంబద్ధమైన వాదన, అది వారి స్వభావానికే విరుద్ధమైనదని అర్థమవుతూనే ఉంది. ముఖ్యంగా తమ ఆధ్యాత్మిక గురువులైన భక్తి సిద్ధాంత సరస్వతుల జీవిత ధ్యేయంలో ఆటంకాలు ఏర్పడడానికి అప్రమాణికులైన గురుపద్ధతియే కారణమని ఆయన తరచు చెబుతూండేవారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ఎవరూ తర్కించని వాస్తవమైన విషయాలను మనము పరిశీలిద్దాము.

జూలై 9, 1977లో అంటే శ్రీల ప్రభుపాదులు భౌతికంగా మనలను వదిలి వెళ్లడానికి నాలుగు నెలల ముందు, ఋత్విక్‌లు లేదా ఆచార్య ప్రతి నిధుల చేత దీక్ష ఇచ్చే పద్ధతిని ఏర్పాటు చేశారు. నియమితులైన ఈ ఆచార్యపద్ధతి వెంటనే ప్రారంభము కావాలనీ, ఇక ముందు అలాగే కొనసాగాలని ఆయన ఆదేశించారు (దయచేసి అనుబంధంలో ఇచ్చిన జూలై 9 నాటి పత్రాన్ని చూడండి). అధికార పూర్వకమైన ఈ ఆదేశపత్రాన్ని పరిపాలనా నిర్వహణ మండలి (జి.బి.సి)కి మరియు ఇస్కాన్ అధ్యక్షులందరికీ పంపించారు. ఆనాటి నుండే క్రొత్తగా చేరిన శిష్యులు, ఆధ్యాత్మిక

నామాన్ని జపమాలను తీసుకోవడము, గాయత్రీ మంత్రాన్ని స్వీకరించడమూ తాము నియమించిన 11 మంది ఋత్విక్‌ల ద్వారా జరగాలని ఆయన నిర్దేశించారు. తమ ప్రతినిధుల ద్వారా దీక్ష ఇవ్వబడ్డ శిష్యులు తమ శిష్యులే అవుతారని నొక్కి చెబుతూ దీక్షను ఇచ్చే విషయంలో సంపూర్ణఅధికారాన్ని తమ ప్రతినిధులకు ఇచ్చారు. ఈ విషయంలో ఇకముందు తనను సంప్రదించవలసిన అవసరం లేదని ఈ పద్ధతి శాశ్వతంగా కొనసాగించవలసిందని ఆయన స్పష్టంగా ప్రకటించారు. (ఋత్విక్ అనగా ఏమి? అనే విభాగాన్ని చూడండి).

1977, నవంబరు 14 న శ్రీల ప్రభుపాదుల నిర్గమనానంతరం వెంటనే జి.బి.సి. ఈ ఋత్విక్ విధానాన్ని రద్దు పరచింది. 1978లో గౌరపౌర్ణమి నాడు ఈ 11 మంది 'ఋత్విక్కులు' ప్రాంతీయ దీక్షా గురువులుగా తమను తాము ప్రకటించుకొని శిష్యులకు దీక్ష నివ్వడం ప్రారంభించారు.

శ్రీల ప్రభుపాదుల ఆజ్ఞను వక్రీకరించి, కేవలం తాము 11 మందిని మాత్రమే దీక్ష ఇవ్వడానికి అర్హులుగా ప్రభుపాదులు ప్రకటించారనే మిషతో గురువులుగా చలామణి కాసాగారు. కానీ కొన్నేళ్ల తర్వాత ఈ ప్రాంతీయ దీక్షా గురువులు అనేక రకముల ప్రశ్నలను ఎదుర్కొని చివరకు తమ పద్ధతిలో మార్పులు చేసుకున్నారు. నిజానికి జరిగిందేమిటంటే వారు శ్రీల ప్రభుపాదులు ఆదేశించిన ఋత్విక్ విధానాన్ని (జూలై 9 వ తేదీ ననుసరించి) పునః స్థాపించడానికి సంసిద్ధులు కాలేదు సరికదా, జరిగిన మార్పులు చేర్పుల వలన డజన్ల కొద్దీ క్రొత్త గురువులు పుట్టుకొచ్చారు. ప్రభుపాదులు పేర్కొన్న 11 మంది గురువులు మాత్రమే కాక, జి.బి.సి.లో ఉన్న మొత్తం సదస్యుల సంఖ్యలో మూడింట రెండు పాళ్ళు విశ్వాసం పొందిన వారెవరైనా సరే గురువులు కావచ్చు.

పైన చూసిన కారణం రాజకీయంగా జరిగినది కాదు. ఇది ఒక చారిత్రక సత్యము. జి.బి.సి తో సహా అందరూ దీనిని ఆమోదించారు. పైన పేర్కొన్నట్లుగా జూలై తొమ్మిదినాటి పత్రము జి.బి.సి. కేంద్రాలన్నింటికీ, ఆలయ అధ్యక్షులందరికీ పంపించడం జరిగింది. భవిష్యత్తులో జరగవలసిన దీక్షా విధానము గురించి మొత్తం కృష్ణ చైతన్య సంఘానికంతటికీ శ్రీల ప్రభుపాదుల సంతకంతో నిర్దేశించిన పత్రం ఇదొక్కడే. జూలై 9 నాటి ఆదేశాన్ని వ్యాఖ్యానిస్తూ జయద్వైత స్వామి ఈ మధ్యన ఇలా వ్రాశారు.

"దీని అధికారం ప్రశ్నించడానికి వీలులేనిది(...) ఈ లేఖ స్పష్టంగా గురు పద్ధతిని సంస్థాపిస్తున్నది. (జయాద్వైత స్వామి, ఋత్విక్కులు అపరాధాన్ని చేసిందెక్కడ? 1996).

స్పష్టంగా, అధికార పూర్వకంగా ఉన్న ఈ ఆజ్ఞకు సంబంధించి వివాదం తలెత్తడానికి గల ముఖ్యకారణం, అటుతర్వాత వారు అతికించిన రెండు సవరణలే అని చెప్ప వచ్చు.

సవరణ 1:- ఋత్విక్కులు లేదా ప్రతి నిధుల నియామకం తాత్కాలికమైనది. శ్రీల ప్రభుపాదుల నిర్యాణానంతరం దీనిని తప్పనిసరిగా రద్దుచేయాలి.

సవరణ 2:- ప్రతి నిధులుగా కార్యచరణ నిలిపివేసినప్పడు సహజంగానే ఈ ఋత్విక్‌లు దీక్షా గురువులౌతారు. క్రొత్తగా వచ్చిన భక్తులకు శ్రీల ప్రభుపాదుల శిష్యులుగా కాక, తమ శిష్యులుగానే దీక్షను ఇస్తారు.

1987లో ప్రాంతీయ ఆచార్య మండలిలో చేసిన మార్పులలో ఈ రెండు సవరణలు మాత్రం చెక్కు బెదరకుండా నిలిచిపోయాయి. ఈ రెండింటిని సవరణలు అని మేము ఎందుకు పేర్కొంటున్నామంటే జూలై 9 నాటి పత్రంలో ఇవి కనిపించవు. వీటికి సంబంధించి, శ్రీల ప్రభుపాదుల ద్వారా ఎటువంటి ఋజుపత్రాలు వచ్చిన దాఖలాలు లేవు. జి.బి.సి. పత్రం పై సవరణలను స్పష్టంగా ఎత్తి చూపుతుంది.

శ్రీల ప్రభుపాదుల అనంతరం దీక్షినిచ్చే వారి విషయమై ప్రశ్నించినప్పడు 'తమ శిష్యులలో కొందరిని తన ప్రతినిధులుగా దీక్ష నివ్వడానికి తాను శిఫారసు చేస్తాననీ, తాము జీవించి ఉన్నప్పడు, తమ తదనంతరము కూడా వారు గురువులుగా కొనసాగుతారని, వారి ద్వారా దీక్ష పొందిన శిష్యులు, తన శిష్యులే అవుతారని ఆయన స్పష్టంగా తెలిపారు. (జి.ఐ.ఐ. పుట 14)

కాలం గడిచే కొలదీ ఈ మూల పత్రంలోని ఔచిత్యం పట్ల అనేక మంది భక్తులలో సందేహాలు ప్రారంభమయ్యాయి. వీటికి సరైన సమాధానాలు లభించక పోవడంతో ఇస్కాన్ వెలుపల, లోపల కూడా వివిధ అపనమ్మకాలు, ఊహాగానాలు మొదలయ్యాయి. ప్రస్తుతం అనేక

పుస్తకాలు, వార్తా పత్రికలు, ఇ-మెయిల్ వార్తలు, వెబ్ సైట్‌లు, ఇస్కాన్‌లోని ఉల్లంఘించబడిన గురుపద్ధతిని గురించిన వార్తలను ఏ రోజు కారోజు అందజేస్తున్నాయి. ఈ వివాదానికి సంబంధించి ధృఢమైన పరిష్కారమేదైనా సరే, శ్రీల ప్రభుపాదుల ఉద్యమానికి ఎంతో ఊరట కలిగిస్తుంది.

'శ్రీల ప్రభుపాదులే ఇస్కాన్ సంస్థపై సంపూర్ణ ఆధిపత్యం కలిగినవారు' అనే విషయం ఇస్కాన్ సభ్యులందరూ అంగీకరిస్తారు. అందువలన వారి 'ఆజ్ఞ' ఎటువంటి ఉద్దేశ్యంతో కూడినదైనప్పటికీ దానిని పాటించడం మన విధ్యుక్తధర్మము. మరొక విషయం ఏమిటంటే, దీక్షా పద్ధతిని గురించి భవిష్యత్తులో జరగవలసిన విధానాన్ని తమ ఆజ్ఞాపత్రం ద్వారా ఇస్కాన్ సంస్థానాధికారులందరికీ పంపించబడినది జూలై 9 నాటి ఆదేశం మాత్రమే.

మూలతః 11 మంది గురువుల నియామకము, జూలై 9 నాటి పత్రంలో ఉన్నప్పటికీ జి.ఐ.ఐ. ఈ విషయాన్ని పేర్కొనడం లేదు. పైగా ఈ సమస్యకంతటికీ ఆధార భూతమైన పత్రాన్ని జి.ఐ.ఐ. విస్మరించడం పట్ల ఆశ్చర్యం కలుగుతుంది.

సవరణ 1 మరియు 2 లను బలపరిచే అంశం ఏదైనా జూలై 9 నాటి ఆజ్ఞాపత్రంలో ఉన్నదేమో జాగ్రత్తగా పరిశీలిద్దాం.

<u>మూల ఆదేశం:-</u>

ముందే చెప్పినట్లు జూలై 9 నాటి ఆదేశము 'ఇకమీదట' (ఇటుపైన) ఋత్విక్ పద్ధతిని అనుసరించాలని నిర్దేశించబడింది. ఇక్కడ ప్రత్యేకంగా ఉపయోగించిన 'ఇకమీదట' అనే పదము 'నేటి నుంచీ' అనే అర్థములోనే ప్రభుపాదులు ఉపయోగించారు. ఇంగ్లీషులో 'హెన్స్ ఫార్వర్డ్' అనే పదానికి ఆ అర్థం ఒక్కటే సరిపోతుంది. ఇందులో తికమక పడవలసినవేరే అర్థాలేవీ లేవు. శ్రీల ప్రభుపాదులు అనేక ఇతర సందర్భాలలో ఉపయోగించిన ఈ 'హెన్స్ ఫార్వర్డ్' అనే పదానికి ఇంకో అర్థం వచ్చే అవకాశం ఉన్నట్లు కూడా ఎవ్వరూ సందేహించలేదు. అందువలన 'నేటినుంచీ' అనే పదానికి నా 'అంతిమ యాత్ర' వరకు, అనే అర్థం రానేరాదు. పత్రంలో ఎక్కడా శ్రీల

ప్రభుపాదుల మరణానంతరం ఆ పద్ధతి ఆగిపోవాలనే ఆదేశం లేదు. ఆయన జీవించి ఉన్నంత వరకు మాత్రమే అనుసరించాలని కూడా లేదు. ఈ ఒక్క పదము పైననే ఋత్విక్ పద్ధతిని గురించిన వివాదమంతా ఆధారపడింది అని చెప్పడం సమర్ధనీయం కాదు. ఒక వేళ ఆ పదాన్ని పత్రం నుండి తొలగించినా కూడా దాని అర్థం ఏమీ మారదు. శ్రీల ప్రభుపాదులు తమ మరణానికి నాలుగు నెలల ముందు ఈ ఋత్విక్ పద్ధతిని ప్రారంభించినట్లు తెలుస్తోంది. తరువాత దానిని రద్దు చేయాలని ఎటువంటి ఆదేశము సూత్రప్రాయంగా కూడా లేదు. అందువలన జూలై 9 నాటి పత్రాన్నే వారి అంతిమ ఆదేశంగా గుర్తించి, తప్పని సరిగా దానిని ఆచరించాలి.

సమర్థించే ఆదేశాలు:-

జూలై 9 పత్రాన్ని గురించి శ్రీల ప్రభుపాదులు, వారి కార్యదర్శి (సెక్రటరీ) ఇచ్చిన ఇతర వివరణల ఋత్విక్ పద్ధతి ఎటువంటి ఆటంకము లేకుండా కొనసాగాలని స్పష్టంగా ఉద్దేశిస్తున్నాయి.

"...దీక్షా విధానాన్ని భవిష్యత్తులో పాటించవలసినది. (జూలై 11, 1977)

".... ఋత్వికులుగా కొనసాగుతూ నా నేతృత్వంలో కార్యాన్ని నిర్వర్తించండి".

".... ఋత్వికులుగా కొనసాగుతూ నా పరంగా కార్యాన్ని నిర్వర్తించండి.(జూలై 31, 1977)

(అనుబంధాలను చూడండి)

ఈ పత్రాలలో 'భవిష్యత్తులో' అని 'కొనసాగండి' అని రెండు పదాలు ఉన్నాయి. వీటికి 'నేటి నుండి' (హెన్స్ ఫార్వర్డ్) అనే పదాన్ని చేరిస్తే ఋత్విక్ పద్ధతి శాశ్వతంగా కొనసాగాలనే విషయం ప్రమాణీకరించబడుతుంది. తమ నిర్యాణానంతరము ఈ పద్ధతిని రద్దు చేయవలసిందిగా ఎటువంటి సూచన కూడా ప్రభుపాదుల నుండి రాలేదు.

అటు తర్వాత ఇచ్చిన ఆదేశాలు:-

"ఋత్విక్ పద్ధతి ఆరంభమై అమలు జరుగుతున్నప్పడు, ఇక పైన దాన్ని నిలిపివేయమంటూ శ్రీల ప్రభుపాదులు ఎప్పడు చెప్పలేదు. తమ నిర్యాణానంతరం రద్దు పరచవలసిందిగా కూడా

ఆయన ఎటువంటి ఆదేశము ఇవ్వలేదు. పైగా, భవిష్యత్తులో ఇటువంటి వివాదాలు తల ఎత్తవచ్చునని వారికి ముందే తెలిసినట్లుగా తమ మరణానికి తొమ్మిది రోజుల ముందు, 'ఇస్కాన్‌లో తాము ఏర్పరచిన ఈ దీక్షా పద్ధతి కొనసాగాలనీ, ఏ విధమైన మార్పులు చెయ్యకూడదని' నొక్కి చెప్పారు. ఈ ఆదేశాన్ని శ్రీల ప్రభుపాదులు తమ 'వీలునామాను' అనుబంధంగా, చట్ట బద్ధంగా జోడించారు. దీనిని తొలగించడం (రద్దు చేయడం) వారి ఉద్దేశ్యమై ఉంటే, ఆ సమయంలో ఆ విషయాన్నే వారు పేర్కొని ఉండవచ్చు. తిరిగి దీనినే కొనసాగించాలని నొక్కి చెప్పవలసిన అవసరం లేదు. (అనుబంధాన్ని చూడండి) తమ ప్రతినిధులుగా దీక్షా నామాన్ని ఇవ్వడానికి చేర్చిన ఋత్విక్కుల ఏర్పాటు, పరిపాలనా పద్ధతికి లోబడిన విధానము అని క్రింది అంశాలు తెలుపుతాయి.

1975లో పరిపాలనా నిర్వహణ మండలి, (జి.బి.సి) ఇస్కాన్ యొక్క కార్యాచరణ బాధ్యత తమకు మాత్రమే ఉన్నదని నొక్కివక్కాణించింది. ఆ సంవత్సరంలో జి.బి.సి. వహించిన కొన్ని కార్య నిర్వహణ బాధ్యతలివి.

"హరినామ దీక్షను పొందగోరిన వ్యక్తి పూర్తిగా ఆరునెలల పాటు సంస్థలో సభ్యునిగా ఉండాలి. బ్రాహ్మణ దీక్షను గ్రహించడానికి మొదట దీక్షతరువాత కనీసం ఒక సంవత్సరం కాల వ్యవధి ఉండాలి" (నిర్ణయం సంఖ్య-9, 25 మార్చి, 1975)

"సన్న్యాసులకు దీక్షనిచ్చేవిధానం" (నిర్ణయం సంఖ్య 2, మార్చి 27, 1975)

పై నిర్ణయాలను శ్రీల ప్రభుపాదులు వ్యక్తిగతంగా అంగీకరించారు. దీక్షనిచ్చే విధానం అంతా ఒక 'అధికారిక క్రమము' అని శ్రీల ప్రభుపాదులు భావించినట్లయితే, ఋత్వికుల ద్వారా దీక్ష తీసుకునే వారికి ఆధ్యాత్మిక నామాలను ఇవ్వడం కూడా ఇదే నియమానికి లోబడి ఉంటుంది.

అందువలన ఋత్విక్ పద్ధతిలో ఉన్న దీక్షా విధానంలో మార్పులు చెయ్యడము, ప్రభుపాదుల అంతిమ సమయంలోని వీలునామాను ఉల్లంఘించినట్లే అయ్యింది.

'ఋత్విక్ పద్ధతి ఎప్పటికీ కొనసాగించడమే శ్రీల ప్రభుపాదుల ఉద్దేశ్యం' అనే విషయాన్ని బలపరచే మరొక ఆదేశము కూడా వీలునామాలో ఉన్నది. భారత దేశంలోని వారి స్థిరాస్థులను చూసుకోవడానికి (నిర్వహించేవారు) తమ వద్ద దీక్షను పొందిన శిష్యవర్గంలోని వారు అయి ఉండాలని పేర్కొన్నారు.

"...... నా నుండి దీక్షను పొందిన వారిని మాత్రమే. తదనంతర కార్యనిర్వహణాధికారిగా, తక్కిన కార్యవర్గ సభ్యులు ఎన్నుకోవచ్చు" (శ్రీల ప్రభుపాదుల వీలునామా నుండి జూన్ 4, 1977).

శ్రీల ప్రభుపాదుల నిర్యాణాంతరము కూడా ఈ ఋత్విక్ పద్ధతికొనసాగితే మాత్రమే పైన చెప్పిన విషయం సాధ్యమవుతుంది. కానప్పడు కార్యభారం వహించడానికి తగిన సిబ్బందియే లేకుండా అయిపోతుంది.

అంతే కాకుండా జూలై తొమ్మిది తరువాత దీక్షను గురించి ప్రభుపాదులు మాట్లాడినప్పుడంతా 'ఋత్విక్ పద్ధతి'ని గురించి పదే పదే పునరుద్ఘాటించారు. ఈ దీక్షాపద్ధతి తన తదనంతరం ఆగిపోతుందని గానీ దీక్షా గురువు యొక్క స్థానాన్ని పొందడానికి ఈ గురువులు కాచుకుని ఉన్నారని గానీ శ్రీల ప్రభుపాదులు ఎటువంటి సూచన (హెచ్చరిక) చెయ్యలేదు. ఈ విధంగా కళ్ళకు కట్టినట్లుకనిపిస్తున్న సాక్ష్యాలు (ఎ) మరియు (బి) లోని ఊహలను బలపరచవు. "ఋత్విక్ పద్ధతి శ్రీల ప్రభుపాదులు జీవించి ఉన్నంత వరకు మాత్రమే కొనసాగి, వారి నిర్యాణానంతరము ఆ ఋత్విక్కులే దీక్షా గురువులవుతారు" అని నేటి ఇస్కాన్ గురుప్రముఖులు చెబుతున్నారు. ఈ విషయం నిరాధారమని ఋజువైతే జి.బి.సి. తన నిర్ణయాలను గురించి తప్పని సరిగా పునరాలోచించుకోవలసి ఉంటుంది.

పై అంశాలన్నీ ఒక రంగాన్ని సిద్ధం చేస్తున్నాయి. మూలత: ప్రభుపాదులు ఇచ్చిన ఆదేశము. దానిని బలపరచేటటువంటి ఆదేశాలు, అటు తర్వాత ఇచ్చిన అనేక ఆదేశాలు ఋత్విక్ పద్ధతి కొనసాగించడాన్నే సమర్థిస్తున్నాయి. (నిర్ధారిస్తున్నాయి) తమ నిర్యాణానంతరం ఋత్విక్ పద్ధతిని రద్దు చేయాలనే ఆదేశాన్ని శ్రీలప్రభుపాదులు ఎప్పుడూ ఇవ్వలేదు. అనే అంశాన్ని అందరూ ఒప్పుకుంటారు. అదే విధంగా జూలై 9 తరువాత ఋత్విక్ పద్ధతి ద్వారా మాత్రమే 'దీక్ష' ఇచ్చే

కార్యక్రమము కోసమే శ్రీల ప్రభుపాదులు దానిని నిర్దేశించారు అని కూడా అందరూ ఒప్పుకుంటారు. అందువలన ఆచార్యులైన శ్రీల ప్రభుపాదులు క్రింది విధంగా 'ఆజ్ఞ' జారిచేశారనడంలో ఎటువంటి సంశయము లేదు.

1) ఋత్విక్ పద్ధతిని ఆచరించాలని స్పష్టమైన ఆదేశాన్ని ఇచ్చారు.
2) తమ దేహావసానంతరము ఋత్విక్ పద్ధతి రద్దు కావాలని వారు ఎటువంటి ఆదేశాన్ని ఇవ్వలేదు.

న్యాయ సమ్మతంగా అయినాసరే, శిష్యుడైనవాడు గురువు యొక్క ఆజ్ఞను పాటించడం మానేయదలచుకుంటే దానికి అతడు చాలా ధృడమైన కారణాలను చూపించవలసి ఉంటుంది. వాస్తవమునకు "ఋత్విక్ పద్ధతిని పాటించండి" అని మాత్రమే ప్రభుపాదులు చెప్పారు. "పాటించడం మానెయ్యండి" అని చెప్పలేదు. మన ఆచార్యులు స్థాపించి, "ఈ విధంగానే అనుసరించుకొని పోవాలి" అని చేసిన ఏర్పాటును మార్చదలచుకున్నవారికి ఎందువలన ఆ విధంగా మార్పు చెయ్యాల్సి వచ్చిందో తెలియజేయవలసిన బాధ్యత ఉంటుంది. ఇది స్పష్టంగా తెలుస్తున్న విషయమే. ఏ వ్యక్తి అయినా తన మనసుకు తోచినట్లు గురువుల ఆజ్ఞను ఉల్లంఘించడానికి లేదు.

"... పద్ధతి ఏమిటంటే ఆధ్యాత్మిక గురువు యొక్క ఆజ్ఞను అతిక్రమించడానికి లేదు" (చైతన్య చరితామృతం ఆది 7, 76-81 ఉపన్యాసము 2,2,67 శ్యాన్ ఫ్రాన్సిస్కో)

ఆధ్యాత్మిక గురుమూలకంగా, నేరుగా వచ్చిన విషయాన్ని పాటించడంలో శిష్యునికి ఎటువంటి సమర్థింపులు అవసరం లేదు. అందులోనూ ఒక పద్ధతిని ఏర్పాటు చేసి, అందులో ముందుకు సాగవలసిందిగా చెప్పినప్పుడు న్యాయచారణల అగత్యం ఎంత మాత్రమూ లేదు. ఇది ప్రత్యక్ష సత్యము, శిష్యుడనే పదానికి అర్థం ఇదే.

"ఎప్పుడైతే శిష్యుడవుతాడో, అటు తర్వాత తన ఆధ్యాత్మిక గురువు ఇచ్చిన ఆజ్ఞలపట్ల అవిధేయతతో వర్తించడానికి లేదు".

(శ్రీల ప్రభుపాదుల భగవద్గీత ఉపన్యాసము 11.2.75. మెక్సికో).

శ్రీల ప్రభుపాదుల దేహత్యాగానంతరము ఋత్విక్ పద్ధతిని రద్దుపరచాలనే విషయానికి ఎటువంటి ప్రత్యక్ష సాక్ష్యము లేదు. పరోక్ష కారణాలను ఆధారంగా చూపి వారు ఈ పద్ధతిని రద్దు చేశారనుకుందాం. కొన్ని ప్రత్యేకమైన సందర్భాలలో, ప్రత్యక్ష సాక్ష్యాన్ని బలపరచే పరోక్ష సాక్ష్యాలను కూడా ఆధారంగా తీసుకొనవచ్చు. ఇప్పుడు మనం జూలై 9 నాటి ఆదేశాన్ని అంటిపెట్టుకుని ఉన్న పరిస్థితులను విశ్లేషించి. నిజంగా దానిని మార్చడానికి తగిన సందర్భాలుగానీ, (ఎ), (బి) ఊహలను నిర్ధారించేందుకు ఉపయోగపడే అంశాలు గానీ ఉన్నాయేమో, విమర్శాత్మకంగా విశ్లేషించుదాము.

## **'అంతిమ ఆదేశాని'కి సంబంధించిన ప్రత్యక్ష అవరోధాలు**

1. శ్రీల ప్రభుపాదులు భౌతిక శరీరంతో ఉన్నంత వరకు మాత్రమే 'ఋత్విక్' పద్ధతి అమలు జరిగేలా ఆ పత్రంలో స్పష్టంగా సూచించబడినది.

శ్రీల ప్రభుపాదులు జీవించి ఉన్నంత వరకు మాత్రమే వారి ఆదేశము పాటించవలసినదిగా సూచించే అంశం ఏదీ ఆ పత్రంలో లేదు. వాస్తవానికి వారి నిర్యాణానంతరము కూడా ఋత్విక్ పద్ధతినే కొనసాగించి తీరవలసిన విషయము ఈ పత్రం ద్వారానే బలపడుతున్నది.

"దీక్ష పొందిన వారు శ్రీల ప్రభుపాదుల శిష్యులే అవుతారు' అనే విషయం జూలై 9 నాటి పత్రంలో మూడు సార్లు నొక్కి చెప్పబడినది."

'తమ సమక్షంలో వేరే ఎవ్వరూ దీక్ష ఇవ్వకూడదు' అనే శాసనాన్ని ఎవ్వరూ ఉల్లంఘించకూడదని ప్రభుపాదులు చెప్పినట్లుగా జి.బి.సి. వాదిస్తున్నది. కానీ ఈ సమాధానాన్ని శ్రీల ప్రభుపాదులు వారి నిర్యాణానంతరము దీక్షను గ్రహించే శిష్యుల పరిస్థితిని గురించి ప్రస్థావించిన సందర్భంలో చెప్పబడింది.

జపమణిమాలతో జపించడానికి, యజ్ఞక్రతువులను నిర్వహించడానికి, గాయత్రీ మంత్రోపదేశము చెయ్యడానికి శ్రీల ప్రభుపాదులు కొన్ని సంవత్సరాలు తమ ప్రతినిధులను

నియోగించారు. “వారి ద్వారా (ఆ ప్రతి నిధుల ద్వారా) దీక్షను పొందిన వారు ఎవరి శిష్యులవుతారు?” అనే సందేహం అప్పుడెవరికీ కలుగలేదు. జూలై 9 నాటి పత్రం ఆరంభంలోనే ‘వారు శ్రీల ప్రభుపాదుల ద్వారా నియమించబడిన ప్రతినిధులు’ అని ధృఢంగా తెలియజేశారు. ఈ ప్రతి నిధులు నిర్వహించవలసిన పాత్రను గురించి వారి విద్యుక్త ధర్మాన్ని గురించి శ్రీల ప్రభుపాదులు తేటతెల్లంచేస్తూ, ‘శిష్యులకు దీక్షా విధిని తమ సమక్షంలో మాత్రమే ఇవ్వాలని’ నిర్దేశించారు. తద్వారా వారు జీవించి ఉండగా ఇతరులెవ్వరూ గురువులుగా ప్రకటించుకోవడానికి సాహసించరనే విషయం నిశ్చయమైనది. సూక్ష్మమైన ఈ విషయాన్ని (ఎవరి ద్వారా దీక్షను గ్రహించినప్పటికీ వారు తమ శిష్యులే అవుతారని) ఒక పత్రంలో మూడు సార్లు చెప్పడం ద్వారా దాని ప్రాధాన్యతను గ్రహించవచ్చు.

ఇలా ఒక విషయాన్ని మూడు సార్లు నొక్కి చెప్పినప్పుడు అదే అంతిమ ఆదేశం అన్నది నిశ్చయం.

(శ్రీల ప్రభుపాదుల గీతోపన్యాసం 27.11.68 లాస్ ఎంజలిస్)

క్రొత్తగా దీక్షను స్వీకరించిన శిష్యుల పేర్లను శ్రీల ప్రభుపాదులకు పంపించవలసిందిగా జూలై 9 నాటి పత్రంలో సూచించబడింది. దానికి అర్థము, శ్రీల ప్రభుపాదులు జీవించి ఉన్నంత వరకు మాత్రమే ‘ఋత్విక్’ దీక్షా పద్ధతి కొనసాగాలని సూచిస్తున్నదా? శ్రీల ప్రభుపాదుల నిర్యాణానంతరం వారికి మనము పేర్లను పంపించలేము కాబట్టి, ఋత్విక్ పద్ధతి ఆచరణ యోగ్యం కాదని కొందరు వాదిస్తున్నారు.

(ఇలా చెప్పడంలో) శ్రీల ప్రభుపాదులకు పేర్లను పంపించాలనే అంశంలోని ఉద్దేశ్యాన్ని మొదట తెలుసుకోవాలి. వారి వద్ద, ‘దీక్షను పొందిన శిష్యులు’ (ఇనీషియేటెడ్ డిసైపిల్స్) అనే పుస్తకం ఉంది. ప్రపంచంలో ఎవరు, ఎప్పుడు దీక్షను స్వీకరించినా వారి పేరు ఆ పుస్తకంలో చేర్చబడుతుంది. అది శ్రీల ప్రభుపాదులు స్వయంగా చేసే పని కాదు, వారి కార్యదర్శి దానిని చూసుకునేవారు. ఈ సంగతి జూలై 7 నాటి సంభాషణ వలన తెలియ వస్తుంది. (దయచేసి అనుబంధాన్ని చూడండి) ఆ పుస్తకంలో చేర్చడం కొరకు మాత్రమే పేర్లను పంపించాలిగాని ప్రత్యేకంగా ప్రభుపాదులకే పంపవలసిన అవసరం లేదు. ఆ మరుసటి రోజే ‘హంస దూతకు’

వ్రాయబద్ధ పత్రం ఈ విషయాన్ని బలపరుస్తున్నది. ఈ పత్రాన్ని తమాల కృష్ణ గోస్వామి, ఋత్విక్కులుగా తాము ఆచరిస్తున్న నూతన కార్యక్రమాన్ని హంసదూతకు వివరిస్తూ ఇలా పేర్కొన్నారు.

"....శ్రీల ప్రభుపాదుల వద్ద నున్న 'దీక్షను పొందిన శిష్యులు' అనే పుస్తకంలో చేర్చడానికి గానూ, మీరు వారి పేర్లను (దీక్షను పొందిన) పంపించండి".

(తమాల కృష్ణ గోస్వామి హంసదూతకు వ్రాసిన పత్రము 10.7.77)

శ్రీల ప్రభుపాదులకే పేర్లను పంపించవలసిన అగత్యాన్ని సూచించే మాట ఏదీ ఈ పత్రంలో లేదు. శ్రీల ప్రభుపాదులు భౌతికదేహంలో లేనప్పుడు కూడా ఈ పద్ధతి సులభంగా కొనసాగించవచ్చు. ఆయన సశరీరులుగా లేనంత మాత్రన దీక్షా విధానాన్ని రద్దుపరచాలని అంతిమ ఆదేశంలో ఎక్కడా చెప్పలేదు.

ఇందులో మరొక అంశం ఏమిటంటే క్రొత్తగా దీక్షను పొందిన శిష్యుల పేర్లను ప్రభుపాదులకు పంపించడము అనేది, ఎలాగూ దీక్ష ఇచ్చిన తరువాత జరగవలసిన కార్యక్రమము. 'దీక్ష ఇచ్చిన తర్వాత ఏమి చేయాలి?' అనే దానిని గురించి ఇచ్చిన ఆదేశాన్ని, దీక్ష ఇవ్వడానికి ముందు జరిగే ప్రక్రియతో ముడిపెట్టడమూ, ఋత్విక్ పద్ధతిని చక్కదిద్దాలనుకోవడము, లేదా ఈ పద్ధతి పట్ల అభ్యంతరాలు లేవదీయడము, వీటిలో దేనికీ ఈ అంశం ఉపకరించదు. ఎందువల్ల అంటే ఋత్విక్ యొక్క పాత్ర, దీక్షా చరణకు ముందు నిర్వహించబడేది. దీక్ష పొందిన వారి పేర్లను శ్రీల ప్రభుపాదులకు పంపించనూ వచ్చు. పంపించకపోనూ వచ్చు అది ఈ దీక్షా పద్ధతి పైన ఎటువంటి ప్రభావాన్ని కలిగించదు. వారికి క్రొత్త పేర్లు వచ్చేటప్పటికి దీక్షను ఇచ్చే ఘట్టము పూర్తయిపోయి ఉంటుంది.

చివరగా, దీక్ష పొందిన వారి పేర్లను శ్రీల ప్రభుపాదులకు పంపించడమే 'దీక్ష' పద్ధతిలో ముఖ్యమైన అంశం అనేట్లయితే వారి నిర్యాణానికి ముందే అది నిష్ప్రయో జనమయ్యేది, లేదా ప్రయోజన శూన్యమయ్యే ప్రమాదం వెన్నంటి ఉండేది. శ్రీల ప్రభుపాదులు ఏ క్షణంలోనైనా నిర్గమించడానికి సిద్ధంగా ఉన్నారని అందరికీ తెలిసిందే. ఏ క్షణంలో అయినా ఆయన మరణిస్తే, ఆ పేర్లను పంపించకుండానే ఆగిపోయే ప్రమాదం ఆదేశం పంపిన మొటి రోజు నుండే ఉంది.

అంతేకాకుండా నేటి మన పోస్టల్ వ్యవస్థ పని చేసే తీరును బట్టి, ఒక శిష్యుడు దీక్షను పొందిన మరుసటి రోజే ఒకవేళ శ్రీల ప్రభుపాదులు కన్ను మూస్తే ఆ శిష్యుని పేరు ఆయనకు చేరే అవకాశమే ఉండదు. అలాంటప్పుడు అతడు దీక్షితుడైనట్లు లేఖలోకి రాడన్న మాట, ఒక వ్యక్తికి పూర్ణత్వం లభించడానికి ఎన్నో జన్మలు తీసుకునే లోకోత్తరమైన ఈ దీక్షా పద్ధతికి పోస్టల్ శాఖ ద్వారా అడ్డంకి రాబోతుందనే ప్రస్తావన, శ్రీల ప్రభుపాదుల పుస్తకాల్లో ఎక్కడా కనిపించదు. క్రొత్తగా దీక్షను పొందిన వారి పేర్లను శ్రీ శ్రీమద్ భక్తివేదాంత స్వామి ప్రభుపాదుల 'దీక్షను పొందిన శిష్యులు' అనే పుస్తకంలో ఇప్పడైనా చేర్చుకోవచ్చు, కూడదని నిర్బంధించే అవరోధాలేవీ లేవు. సరియైన సమయం వచ్చినప్పడు ఈ పుస్తకాన్ని శ్రీల ప్రభుపాదులకు అంకితం చేయవచ్చు.

2) 'ఋత్విక్ పద్ధతి శ్రీల ప్రభుపాదుల నిర్యాణానంతరం కూడా కొనసాగుతుందని ఈ పత్రంలో ప్రత్యేకించి ఎక్కడా చెప్పలేదు. అందువలన వారి మరణానంతరం ఈ పద్ధతిని రద్దు చేయడం సముచితమే.

దయచేసి క్రింది అంశాలను పరిశీలించండి.

1. శ్రీల ప్రభుపాదుల మరణానంతరం ఋత్విక్ పద్ధతి ఆగిపోవాలని కూడా జూలై 9 నాటి పత్రంలో ప్రత్యేకించి చెప్పలేదు. కానీ ఆయన పార్థివదేహం కనుమరుగు కాగానే ఈ పద్ధతిని వెంటనే రద్దు చేశారు.

2. ఋత్విక్ పద్ధతి శ్రీల ప్రభుపాదులు జీవించి ఉన్నప్పడే జరగాలని కూడా ఆ పత్రంలో లేదు కానీ, ఆయన సశరీరులుగా ఉండగానే అది అమలు చేయబడింది.

3. శ్రీల ప్రభుపాదుల నిర్యాణానంతరం వరకు మాత్రమే ఈ పద్ధతి అనుసరించాలని ఆ పత్రంలో సూచించనప్పటికీ వారు భౌతిక శరీరంలో ఉన్నంతవరకు మాత్రమే దానిని పాటించారు.

4. 'ఋత్విక్ పద్ధతి ఆగిపోవాలి' అని ఆ పత్రంలో చెప్పకపోయినప్పటికీ ఆ పద్ధతిని ఆపివేశారు.

మొత్తానికి పరిపాలనా నిర్వహణ మండలి (జి.బి.సి) నొక్కి చెప్పేదేమిటంటే

- ఋత్విక్ పద్ధతి నిలిపివేయాలి.
- శ్రీల ప్రభుపాదుల మరణానంతరం ఈ ఋత్విక్ పద్ధతి ఆపివేయాలి.

జూలై 9 నాటి పత్రంలోగానీ ఏ ఇతర ఋజు పత్రాల ఆదేశంలో గానీ పై రెండు ఒడంబడికలు కనబడవు. కానీ, అవి రెండే ప్రాంతీయ ఆచార్య పద్ధతికి గానీ, పరంపరానుగత బహుళ ఆచార్య పద్ధతి (మాస్) కి గానీ మూలాధారమయ్యాయి. (ఈ సందర్భంలో 'ఆచార్య' అనే పదము దీక్షను ఇచ్చే 'తాత్విక గురువు' లేదా 'దీక్షా గురువు' అనే సార్థకమైన అర్థంలో ఉపయోగించబడింది)

ఆ పత్రంలో దీక్షా పద్ధతి అమలు జరగవలసిన కాలావధిని పేర్కొనలేదు. కాబట్టి వారి నిర్యాణానంతరం దానిని కొనసాగించవలసిన అవసరం లేదని వాదించడము హేతుబద్ధంగా కనిపించదు. జూలై 9 నుండే ఋత్విక్ పద్ధతిని అనుసరించాలని కూడా పత్రంలో ప్రత్యేకంగా సూచించబడలేదు. ఈ తర్కాన్ని అనుసరించి చూస్తే ఈ పద్ధతి ఎప్పటికీ అనుసరించకుండానే ఉండాల్సి ఉంది. 'ఇక ముందు' అనే పదాన్ని కనీసం ఆ ఆజ్ఞను ఇచ్చిన రోజు చివరి వరకు అనే 'అర్థం'తో తీసుకున్నా కూడా జూలై 10 వ తారీఖు ఆదేశం పాటించబడాలని పత్రంలో చెప్పడం లేదు. అందువలన ఆ పద్ధతి అప్పడే నిలిచిపోయి ఉండవలసింది అనిపిస్తుంది.

ఋత్విక్ పద్ధతి నియమిత కాలవ్యవధిలోనే అమలు జరగాలనే ఆదేశము 126 రోజుల పాటు (నాలుగు నెలలు) వ్యవహారం అమలులో ఉండడాన్ని విభేదిస్తుంది. ఈ 126 రోజుల వ్యవధిని పత్రంలో ఎక్కడా పేర్కననప్పటికీ, ఆ కాల వ్యవధిలో అమలు జరగడం పట్ల అందరూ సంతోషించారు. 'ఇకముందు' అనే పదానికి 'అనిర్దిష్టమైన కాలం' గా మనం అర్థం తీసుకునేట్లయితే జూలై 9 తరువాత ఎప్పడైనా దానిని నిలిపేసి ఉండవచ్చు. ప్రత్యేకంగా నాలుగు నెలల కాలాన్ని ప్రమాణంగా తీసుకోవలసిన అవసరం లేదు కదా! ?

ఆంగ్లభాష మొత్తం చరిత్రలో గానీ, శ్రీల ప్రభుపాదులు వ్రాసేటప్పడు 86 సార్లు ఉపయోగించిన సందర్భాలలో గానీ 'హెన్స్ ఫార్వర్డ్' అనే పదానికి 'ఆజ్ఞనిచ్చిన వారి అంతిమ సమయం వరకు' అనే అర్థం ఎక్కడా కనిపించదు. అయినప్పటికీ వారు తమకు అనుకూలమైన రీతిలో అర్థం చెప్పకుంటున్నారు. జూలై 9 నాటి పత్రంలో సూచించినది "ఇంక మీదట' ఋత్విక్ పద్ధతి పాటించాలి" అని. అటువంటప్పడు అసలెందుకు ఆగిపోవాలి?

3. (శ్రీల ప్రభుపాదుల నిర్గమనం తరువాత పాటించడానికి సాధ్యం కానటువంటి కొన్ని ఆదేశాలు ఉన్నాయి. అంటే అవి 'ఆయన భౌతిక దేహంలో ఉన్నప్పుడు మాత్రమే జరిగేటటువంటివి' అని అర్థం చేసుకోవాలి. ఉదాహరణకు 'ఇంక మీదట ఆయనకు ఒళ్ళుపట్టేటటువంటి (అంగమర్దన) సేవకోసం ఒకరిని నియమించారు' అన్నప్పుడు ఆయన భౌతికదేహంతో లేనప్పుడు అది సాధ్యమయ్యే విషయం కాదు కదా?! 'ఋత్విక్ పద్ధతి ఇంకమీదట కొనసాగించాలి' అనేది ఏమైనా అటువంటి ఆదేశమా?)

ఆయన సశరీరులుగా లేనప్పుడు చేయడానికి వీలుపడనటువంటి సేవలు, ఉదాహరణకు శ్రీల ప్రభుపాదులకు ప్రతి రోజూ దేహమర్దన చేసే సేవ ఎట్టి పరిస్థితిలోనూ ఆయన నిర్గమించిన తరువాత చేయలేనటువంటిది. గురువు ఇచ్చిన ఆజ్ఞను ఆచరణ సాధ్యం కానంతవరకు, లేదా గురువే దానిని మార్చేటంతవరకు, శిష్యుడు తప్పనిసరిగా ఆచరించాలి, అది శిష్యుని కర్తవ్యం. ఇప్పుడు మన ముందున్న ప్రశ్న ఏమిటంటే "ఎవరైతే ఈ ఋత్విక్ పద్ధతిని ప్రారంభించమని ఆదేశించాలో వారే లేకుండా పోయిన తరువాత ఈ పద్ధతిని ఆచరించడం సాధ్యపడుతుందా? లేదా?

వాస్తవానికి తమ ప్రమేయం లేకుండానే అమలు జరిగే రీతిలో శ్రీల ప్రభుపాదులు 'ఋత్విక్ పద్ధతిని ఏర్పాటు చేశారు. శ్రీల ప్రభుపాదుల నిర్గమనం తరువాత కూడా ఈ పద్ధతిని అనుసరించడానికి, వారు జీవితులై ఉండగా, అమలులో ఉండిన అన్ని అంశాలు యథాతథంగా అలాగే ఉన్నాయి. జూలై 9 తర్వాత జరిగిన ఏర్పాటులో శ్రీల ప్రభుపాదులు ప్రత్యక్షంగా ఉండవలసిన అగత్యం లేనే లేదు. వారు జీవించి ఉన్నప్పుడు కూడా వారి ప్రమేయం లేకుండానే ఈ పద్ధతి ఆచరించబడుతూండినది. అందువలన ప్రభుపాదుల నిర్గమనంతో ఈ పద్ధతిలో ఎటువంటి మార్పులు చేయవలసిన అవసరం ఎంత మాత్రమూ లేదు. మరొకలా చెప్పాలంటే శ్రీల ప్రభుపాదులు దేహముతో లేకపోయినప్పటికీ 'ఋత్విక్' పద్ధతి కొనసాగించే విషయానికి వారి నిష్క్రమణ ఎంత మాత్రమూ అడ్డంకి కాబోదు.

4) (శ్రీల ప్రభుపాదుల ఆదేశం పుస్తక రూపంలో కాకుండా, పత్రం ద్వారా జారీ చేయడం వలన దానికి భిన్నమైన అర్థములో వ్యాఖ్యానించడానికి మాకు అవకాశం కలిగింది).

'ప్రభుపాదుల ఆదేశం పుస్తక రూపంలో కాకుండా, పత్రం మూలకంగా వచ్చింది' అనే వాదన అర్థరహితమైనది. ఎందుకంటే, ఇది సాధారణమైన పత్రం కాదు. సాధారణంగా శ్రీల ప్రభుపాదులు, ఒక శిష్యుడు ప్రత్యేకంగా అడిగిన ప్రశ్నకు సమాధానంగా గానీ, వారికి మార్గ నిర్దేశనం చెయ్యడానికి గానీ, మందలించడానికి గానీ పత్రాలు వ్రాసేవారు. భిన్నవ్యక్తులకు సంబంధించిన విభిన్న సమస్యలను గురించి కావడం వలన సహజంగానే, సందర్భోచితంగా విశ్లేషించి ఆయన సమాధానాలు ఇచ్చేవారు. అందువలన ప్రతి పత్రాన్ని మనము సార్వత్రికంగా అన్వయించుకోలేము. (ఉదాహరణకు ఒక భక్తునికి 'స్పైసెస్' (వంటలో వాసనకు ఉపయోగించే సంబారాలు) పడకపోవడం వలన, అతనిని కేవలం కొంచెం ఉప్పు, పసుపు వేసుకుని వండుకోవలసిందిగా సూచించారు. పత్రంలో ఉన్నంత మాత్రాన, ఈ సలహా ఇస్కాన్ అంతటికీ వర్తించదు కదా) ఏమైనప్పటికీ దీక్షా పద్ధతిని గురించిన 'అంతిమ ఆదేశము' ఇటువంటి ఏ విశ్లేషణలకూ అన్వయించదు. కారణం, ఇది ఏ ఒక్కరినో ఉద్దేశించి ఇవ్వబడిన ఆదేశము కాదు, జూలై 9 నాటి పత్రము ఒక క్రమానుగతమైన నిర్దేశనము, పరిపాలనా మండలికి సంబంధించిన ప్రతి ఒక్కటీ ఉద్దేశించబడిన పత్రము. అందువలననే దీనిని వ్యవస్థలో ఉన్న వారికందరికీ అందజేయడమైనది. ఏదైనా ముఖ్యమైన ఆదేశాన్ని ఎటువంటి వివరణలు ఇవ్వవలసిన అవసరం లేకుండా ఏ విధంగా అయితే పత్ర రూపంలో తెలియజేస్తారో అదే విధంగా జూలై 9 నాటి పత్రం కూడా ఆయన ఆమోదంతోనే వ్రాయబడి సంస్థలోని ముఖ్య అనుచరులందరికీ అందచేయబడింది. ఉదాహరణకు 1972, ఏప్రిల్ 22న అన్ని దేవాలయాల అధ్యక్షులను ఉద్దేశించి ఆయన ఒక పత్రాన్ని పంపించారు.

"తమ పరిధిలోని ఆలయాలలో, ఆధ్యాత్మిక నియమములన్నింటినీ పరిపూర్ణంగా అమలు జరిగేలా చూడడం ప్రతి ఒక్క మండల (విభాగపు) కార్యదర్శి యొక్క కర్తవ్యం. అది తప్ప ఇతర విషయాలన్నింటిలో, ప్రతి ఒక్క దేవాలయము దేనికదే స్వయం పోషణ భారాన్ని స్వతంత్ర ప్రతిపత్తిని కలిగి ఉంటుంది.

(శ్రీ. ప్ర. దేవాలయ అధ్యక్షులకు 22/4/72 రాసిన పత్రం)

ముఖ్యమైన ఆదేశాలను ఇచ్చిన ప్రతిసారి, శ్రీల ప్రభుపాదులు ఒక పుస్తకాన్ని ప్రచురించలేదు. 'తమ నిర్యాణానంతరం తమ ఆదేశం పాటించబడుతుందా? లేదా?' అనే ఆలోచన వారికి

కలుగలేదు. అందువలన నిర్దేశనం వెలువడిన తీరును బట్టి ఆ ఆదేశపు విలువను కోల్పోదు. అందులో ఎటువంటి పరోక్ష వ్యాఖ్యానాలకు తావు లేదు.

5) (శ్రీల ప్రభుపాదుల నిర్గమనానంతరం ఈ ఋత్విజ పద్ధతి పాటించడాన్ని ప్రతిఘటించే ప్రత్యేక పరిస్థితులైనా వారి ప్రకటన నేపథ్యం మాటున ఉన్నాయేమో!)

అటువంటి పరిస్థితులేవైనా ఉండుంటే శ్రీల ప్రభుపాదులు తమ పత్రంలోనే దానిని పేర్కొనేవారు, లేదా మరొక ఋజుపత్రాన్ని దానికి జత చేసేవారు. శ్రీల ప్రభుపాదులెప్పుడూ తమ నిర్దేశనాలను ఖచ్చితంగా అమలు జరిపేందుకు అవసరమైన సమాచారాన్నంతా అందచేసేవారు. ఈ ఆలయ అధ్యక్షులందరూ ఇంత గొప్ప మేధావులనీ, ఒక చిన్న ఆధారం ఉన్నా లేక అసంపూర్ణ ఆదేశమైనా తమ మేధస్సు (టెలిపతీ) తో నిగూఢంగా ఉన్న అర్థాన్ని కూడా గ్రహించుకోగలరనీ ఊహించి ఆయన ఈ పత్రాన్ని వ్రాయలేదు. ఉదాహరణకు తమ నిర్గమనానంతరం 'ఋత్విక పద్ధతి' నిలిపి వేయడం ఆయన ఉద్దేశ్యమై ఉంటే "నా మరణానంతరం ఈ పద్ధతిని రద్దు చేయాలి" అనే మూడు ముక్కలని జూలై 9 నాటి పత్రానికి జోడించి ఉండేవారు. ఒక్కక్షణం ఆ పత్రాన్ని సరైన రీతిలో గమనించినా కూడా "ఇంక మీదట" దీనిని కొనసాగించాలి అనే, వారి అభిమతం మనకు బోధపడుతుంది.

'శ్రీల ప్రభుపాదులు అస్వస్థులైన కారణంగా తాత్కాలికంగా ఈ ఋత్విక్ పద్ధతి ఏర్పాటు చేయబడింది' అని కొన్ని సార్లు వాదిస్తుంటారు.

శ్రీల ప్రభుపాదుల అస్వస్థత గురించి భక్తులకు ఎంత మాత్రం తెలిసి ఉందో మనకు తెలియదు. కానీ, వారి అనారోగ్య ప్రసక్తి గురించి ఎట్టి సూచన కూడా లేని పత్రం ద్వారా 'జూలై 9 నాటి పత్రానికి వారి అనారోగ్యమే కారణము' అని నిర్ణయానికి రావడంలో ఔచిత్యం ఏమిటి? 'తాము ఇచ్చే ఆదేశాలను తన ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని అర్థం చేసుకోవాలని' ప్రభుపాదులు ఎప్పుడు చెప్పారు? 'దీక్షా పద్ధతి' ని గురించిన 'అంతిమ ఆదేశాన్ని' స్వీకరించినవారు. ఆ పత్రంలో ఉన్నది 'ఎటువంటి మార్పులు చెయ్యకుండా ఆచరించవలసిన ఆదేశము' అని ఎందుకు అర్థం చేసుకోరు?

తమ భౌతిక దేహాన్ని పరిత్యాగం చేయడానికే వృందావనానికి తిరిగి వచ్చినట్లుగా శ్రీల ప్రభుపాదులు ముందుగానే తెలియజేశారు. వారు త్రికాలజ్ఞులు (భూత, భవిష్యత్, వర్తమానాలు తెలిసిన వారు) కావడం వలన, నాలుగు నెలల ముందుగానే తమ నిర్గమనం గురించి వారికి తెలిసింది. అందువలననే వారు తమ తదనంతరం ఉద్యమం కొనసాగడానికి అవసరమైన అంతిమ ఆదేశాన్ని అమలు పరిచేలా నిర్దేశించారు.

భక్తి వేదాంత బుక్ ట్రస్ట్ (బి.బి.టి) మరియు పరిపాలనా నిర్వహణ మండలి (జి.బి.సి) కి సంబంధించిన ఋజు పత్రాలను వీలు నామాను ఆయన సిద్ధం చేశారు. అనివార్యమైన తమ మరణం తర్వాత మార్గదర్శకం చెయ్యడానికి అవి ఉపయోగపడాలని వారి అభిమతం ఉత్తరోత్తరా దీక్షా విధానం ఎలాకొనసాగుతుంది? అనేదొక్కటే వారు నిర్ధారించకుండా వదిలేసిన విషయం. ఆయన జీవితులై ఉండగా దీక్షా పద్ధతి ఏవిధంగా పాటించాలని (ఋత్విజ పద్ధతిలో) వారు ఆదేశించారో, వారి మరణానంతరం కూడా అదే పద్ధతి కొనసాగాలని జూలై 9 నాటి పత్రం స్పష్టంగా పేర్కొంటున్నది.

చివరిగా చెప్పాలంటే శ్రీల ప్రభుపాదులు ఎవరిని ఉద్దేశ్యించి ఆదేశాన్ని ఇచ్చారో, వారికి దాన్ని అందచేయక పోవడమే కాక, ఆ ఆదేశపు స్వరూపాన్నే ప్రభుపాదులకు మొదటే తెలిసి ఉందో, అటువంటి ఆదేశాన్నే పాటించి తీరాలని వారెందుకు నిర్దేశించారు? ఈ నిర్దేశనంలో వారు సరియైన వివరాలను అందించనే లేదనే విషయాన్ని గమనించాలి. కేవలం వారు అస్వస్థులై ఉండడం మూలంగానే ఈ ఋత్విజ పద్ధతిని ఏర్పరచి ఉంటే, ఆ విషయాన్ని వారు ఆ పత్రంలోనే పేర్కొని ఉండే వారు, లేదా దానికి జత పరుస్తూ మరొక లేఖను వ్రాశి ఉండేవారు. మొత్తం ఉద్యమానికి సంబంధించిన విషయం పట్ల ఈ విధమైన సందిగ్ధత మరియు అనిశ్చితతో ప్రభుపాదులు వ్యవహరించిన దాఖలాలు మరేవీ లేవు. విషయాన్ని దాటవేసే రీతిలో ఉన్న పత్రాలపై వారెప్పడూ సంతకం చెయ్యలేదు. అందులోనూ నిర్దేశనాన్ని ప్రశ్నించేటటువంటి పరిస్థితిలో ప్రాణాధారమైన సమాచారాన్ని సందిగ్ధంగా వదిలేశారనడం అనూహ్యం, అసమంజసం.

6) (జూలై 9 నాటి ఆదేశం కేవలం ప్రభుపాదులు భౌతిక దేహంతో ఉన్నంత వరకు మాత్రమే వర్తిస్తుందని తెలిపే అంశం ఏదీ 'అప్పాయింట్‌మెంట్ టేపు'లో లేదని ఖచ్చితంగా తెలియడం లేదా?)

జి.బి.సి. యొక్క కరపత్రం జి.ఐ.ఐ.లో 'ఎ', మరియు 'బి) సవరణలకు సంబంధించి ఉన్న ఒకే ఒక్క సాక్ష్యాధారము, 28 మే 1977లో జరిగిన సంభాషణలోని కొంత భాగం మాత్రమే, శ్రీల ప్రభుపాదుల నిర్గమనానంతరం ఋత్విక్ కార్యాచరణ విధానానికి సంబంధించిన మరే సాక్ష్యము లేదనే విషయాన్ని జి.ఐ.ఐ. కూడా అంగీకరించినట్లే కనిపిస్తుంది.

'తాము మొదట చెప్పిన విషయాలకు ప్రభుపాదులు పునరుచ్ఛరణ చేయక పోయినప్పటికీ ఉత్తరోత్తరా తమ శిష్యులు దీక్ష విధానాన్ని కొనసాగించాలని ఆశించినట్లుగా వారి మాటల ద్వారానే అర్థం చేసుకోవచ్చు (జి.ఐ.ఐ. పుట, 35).

ఇది ఏకైక సాక్ష్యం కావడం వలన (జి.ఐ.ఐ) పుటలలో మే 28 నాటి సంభాషణకు ప్రత్యేకంగా ప్రాముఖ్యం ఇవ్వబడింది. కాని ఈ సాక్ష్యాన్ని జూలై 9 నాటి పత్రంలో ప్రస్తావించనూ లేదు. టేపు చేయబడ్డ ఈ సంభాషణ నకలును 'అంతిమ ఆదేశానికి' జతచేయవలసిందిగా ప్రభుపాదులు చెప్పనూ లేదు. అందువలన అంతిమ ఆదేశాన్ని అర్థం చేసుకోవడంలో ఈ సాక్ష్యపు ప్రాముఖ్యత ఒక్కపిసరంత కూడా లేదని మనం ఖచ్చితంగా ఊహించవచ్చు. నిజం చెప్పాలంటే ప్రభుపాదుల నిర్యాణానంతరం ఎన్నో ఏళ్లకు మే 28 నాటి ఈ సంభాషణ వెలుగులోకి వచ్చింది. వ్రాతపూర్వకంగా స్పష్టంగా ఇచ్చిన ఆదేశాన్ని సవరించడానికి తగిన సూచనలు, దానిని నిర్దేశించిన వారికే అభ్యంకాని రీతిలో ఉన్నాయి. అంతేకాకుండా ఈ ప్రసంగంలో అంతిమ ఆదేశానికి భిన్నమైన దేదీ కనిపించడం లేదు.

సాధారణంగా గురువుగారు తదుపరి ఇచ్చిన నిర్దేశనాలకు, ముందు వాటి కంటే అధిక ప్రాధాన్యత ఉంటుంది. వారు చిట్ట చివరిగా చెప్పిందే 'అంతిమ ఆదేశం', దానిని తప్పకుండా అనుసరించి తీరాలి.

"నేను ఎన్నో విషయాలను మీకు చెబుతూండవచ్చు. కానీ నేరుగా ఏదైనా మీకు చెప్పినప్పడు దాన్ని మీకు ఆచరించాలి. 'ఇంతకు ముందు వారిలా చెప్పారు కదా!' అని మీరు వాదించడానికి లేదు, దానితో మీకు సంబంధము లేదు. నేను ఇప్పడు ఏది చెబుతున్నానో దానిని మీరు చెయ్యండి. మీరెప్పడూ వినయ విధేయతలతో ఉండాలి, వాదించకూడదు".

(శ్రీల ప్రభుపాదుల భాగవత ఉపన్యాసం 14/4/75 హైదరాబాదు) భగవద్గీతలో శ్రీ కృష్ణుడు, అర్జునునికి అనేక ఉపదేశాలను చేశాడు. జ్ఞానము, ధ్యానము వంటి యోగమార్గాలెన్నింటినో బోధించాడు. కానీ చివరగా కృష్ణుడు ఇచ్చిన నిర్దేశనం, (అంతిమ ఆదేశం) ముందు చేసిన బోధనలన్నింటినీ వెనుకకు తోసింది.

“ఎల్లప్పుడూ నన్ను గురించే ధ్యానించు, నా భక్తుడివిగా ఉండు” అనే మాటలను మనము భగవంతుని ఆదేశంగా గ్రహించి దాని ప్రకారం నడుచుకోవాలి.

(చైతన్య మహాప్రభువు బోధనలు, అధ్యాయం 11)

‘భజగోవిందం’ అని శంకరాచార్యుల అంతిమ నిర్దేశనపు ఉద్దేశ్యము, వారప్పటి వరకు చెప్పిన అనేక అంశాలను దాటుకుని, ప్రత్యేక ప్రాధాన్యత వహించింది. ఈ పుస్తకం ఉపోద్ఘాతంలో చెప్పినట్లు పరిపాలనా నిర్వహణ మండలి (జి.బి.సి) దీనిని హేతుబద్ధమైన సూత్రంగా నమ్ముతుంది.

“తర్కబద్ధంగా ఆలోచించినప్పుడు, మొదట్లో ఇచ్చిన ఆదేశాలను, ఆ పైన ఇచ్చిన ఆదేశాలు అధిగమిస్తాయని హేతు బద్ధంగా చెప్పవచ్చు”.

(జి.ఐ.ఐ. పుట 25)

అంతిమ ఆదేశాన్ని అధిగమించే ఆదేశం ఉండడం సాధ్యం కాదు. కాబట్టి జి.బి.సి. తర్కం ప్రకారం ఆలోచించినా కూడా మనం ‘ఋత్విజ పద్ధతి’ ని పాటించాలి.

7) ‘తమ శిష్యులందరూ గురువులు కావాలని శ్రీల ప్రభుపాదులు అనేకసార్లు చెప్పారు. ఈ మాట ఋత్విక్ పద్ధతి శాశ్వతంగా కొనసాగాలని ప్రభుపాదుల ఉద్దేశ్యం అయిఉండదు’ అనే విషయాన్ని స్పష్టం చేస్తోంది.

తమ నిర్గమనానంతరం గురువులుగా కొనసాగడానికి శ్రీల ప్రభుపాదులు ఎవరినీ నియమించలేదు. దీనిని నిరూపించే సాక్ష్యం ఏదీ కనబడడం లేదు. వాస్తవానికి ఇస్కాన్‌లోని అనుభవజ్ఞులందరూ ఈ అంశాన్ని అంగీకరించారు.

'అసలు సంగతి, ప్రభుపాదులు ఇలా ఎప్పుడూ చెప్పలేదు. 'సరే, వీళ్ళే తదుపరి ఆచార్యులు' అని గాని లేదా ఈ పదకొండు మంది భవిష్యత్ ఆచార్యులే ప్రపంచమంతటా ఉద్యమాన్ని నడిపించడానికి అసలైన హక్కుదారులు' అని గానీ ఆయన ఎప్పుడూ ఎక్కడా అనలేదు.

(రవీంద్ర స్వరూప దాస శ్యాన్‌డీగో చర్చ 1990)

'దీక్షా గురువు మహాభాగవతుడై ఉండాలని, (ఆధ్యాత్మిక జ్ఞానంలో పురోగమించిన వాడు) మరియు తన ఆద్యాత్మిక గురువు చేత ప్రత్యేకంగా నియమించబడి ఉండాలని' శ్రీల ప్రభుపాదులు నిస్సంశయంగా నొక్కి చెప్పేవారు. సరైన అర్హత, ప్రామాణికత లేని వారు గురువుల స్థానంలో ఉండడాన్ని వారు తీవ్రంగా ఖండించేవారు. తమ పుస్తకాల ద్వారా దీక్షా గురువు యొక్క లక్షణాలను శ్రీల ప్రభుపాదులు ఈ విధంగా వివరించారు.

మహాభాగవత:- శ్రేష్టో బ్రాహ్మణోవై గురుర్ నృణామ్
సర్వేషాం ఏవలోకానాం అసౌ పూజ్యోయథాహరిః
మహా-కుల ప్రసూతో పి సర్వ-యజ్ఞేషు దీక్షితః
సహస్ర - సఖాద్వాము చన గురుః స్యాద్ అవైష్ణవః

"భక్తి సేవలో గురువు అత్యున్నతమైన స్థానానికి చెంది ఉండాలి. భక్తులలో మూడు విధములైనవారు ఉన్నారు. గురువు, వారిలో అత్యున్నత వర్గం నుండి ఎన్నుకోబడినవాడై ఉండాలి. (చై. చ. మధ్యలీల 7, 128)

'ఒక వ్యక్తి మహాభాగవతుడిగా అత్యున్నతమైన స్థానాన్ని పొందక, అతడు గురువుగా అంగీకరించబడి సాక్షాత్తు శ్రీహరిలా పూజింపబడతాడు. మహా భాగవతుడైన వ్యక్తి మాత్రమే గురు పదవికి అర్హుడు. (చై.చ. మధ్యలీల 24.330 భావార్థం)

'అర్హత సంగతి అటుంచినా, దీక్షా గురువుగా కార్యాచరణ చ్యేడానికి ముందు, తన పూర్వ ఆచార్యుల నుండి నిర్దిష్టమైన అధికారాన్ని పొంది ఉండడం అత్యంత అగత్యం' అని ప్రభుపాదులు చెప్పేవారు.

మొత్తానికి అతనికి స్వేచ్ఛాధికారం లేని కారణంగా, ఎవరికీ కృష్ణ చైతన్యానికి సంబంధించి 'దీక్ష' ఇవ్వలేడు. దానికి ఉన్నతాధికారుల నుండి ఆధ్యాత్మికపరమైన ఆశీర్వాదం పొందాలి." (శ్రీ.ప్ర.జనార్దనునికి వ్రాసిన ఉత్తరం 26.4.68)

ఒక వ్యక్తి, పరంపరాను గతమైన ఆధ్యాత్మిక ఆచార్యుడై, తనపూర్వ ఆచార్యుడి నుండి అధికారాన్ని పొందినటువంటి గురువు నుండి' దీక్షను గ్రహించాలి.

(శ్రీమద్ భాగవతం 4.8.54 భావార్థము)

| | | |
|---|---|---|
| ఒక భారతీయుడు | : | కృష్ణ చైతన్య సంఘంలో ఆధ్యాత్మికాచార్యునిగా మీరెప్పుడు నియమితులయ్యారు? |
| శ్రీల ప్రభుపాద | : | ఏమిటీ? |
| బ్రహ్మానందం | : | కృష్ణ చైతన్య సంఘానికి మీరెప్పుడు నాయకులయ్యారని అతడు అడుగుతున్నాడు. |
| శ్రీల ప్రభుపాద | : | నా గురు మహారాజు అనుజ్ఞ ఇచ్చినప్పటి నుండి ఇది ఒక గురుపరంపర. |
| భారతీయుడు | : | అంటే |
| శ్రీల ప్రభుపాద | : | తొందరపడకండి, అర్థం చేసుకోవడానికి ప్రయత్నించండి. ఒక గురువు ఎప్పుడు గురువుగా గుర్తించబడతాడంటే తన గురువు ద్వారా అనుజ్ఞను పొందినప్పడు అంతే అలా కాకుండా ఎవ్వరూ గురువు కాలేడు. |

(శ్రీ.ప్ర. భగవద్గీత ఉపన్యాసం. 28.10.75)

శ్రీల ప్రభుపాదుల ప్రకారం 'అర్హత మరియు అధికారం' ఈ రెండు ఉన్న వ్యక్తి మాత్రమే దీక్షా గురువు కాగలడు. అటువంటి గురువులుగా శ్రీల ప్రభుపాదులెవరికీ అధికారాన్ని ఇవ్వలేదు. కనీసం తన శ్రీష్యులలో ఎవరికైనా దీక్షను ఇవ్వగల అర్హత కలిగిఉన్నారా? అని కూడా ఆయనెప్పడు సూచించలేదు. జూలై 9కి, కొద్దికాలం ముందర కూడా 'తమ శిష్యులంతా బద్ధాత్ములు' గానే ఉన్నారనీ, గురువులుగా తమను తాము చూపించుకుంటున్న వారి పట్ల జాగరూకత వహించాలని చెప్పారు.

(దయ చేసి, అనుబంధం ఏప్రిల్ 22, 1977 సంభాషణ చూడండి)

ఋత్విక్ పద్ధతికి బదులుగా సూచించిన విధానాన్ని బలపరచే సాక్ష్యాధారాలు మూడు మూల వర్గాలుగా ఉన్నాయి.

1) శ్రీల ప్రభుపాదులు తరచుగా, అందరూ గురువులు కావాలనే పిలుపును చైతన్య చరితామృతంలోని 'అమర ఆజ్ఞ గురుహన' అనే శ్లోకంతో పాటు చెప్పడము.

2) తమ నిర్గమనానంతరము తమ శిష్యులే దీక్షా గురువులుగా కార్యనిర్వహణ చేస్తారని తమ వ్యక్తిగతమైన లేఖలలో పేర్కొనడము.

3) శిష్యులు దీక్షా గురువులవుతారనే సూత్రాన్ని ప్రస్తావించే శ్రీల ప్రభుపాదుల పుస్తకాలు మరియు ఇతర ప్రసంగాలు.

<u>మొదటి వర్గానికి చెందిన సాక్ష్యాన్ని ఇప్పుడు గమనిద్దాము.</u>

ప్రతి ఒక్కరూ గురువు కావాలని చెప్పే ఆదేశము 'చైతన్య చరితామృతం' లోని క్రింది శ్లోకంలో కనిపిస్తుంది. శ్రీల ప్రభుపాదులు తరచుగా దీనిని ప్రస్తావించేవారు.

'భగవద్గీతలోనూ మరియు భాగవతంలోనూ శ్రీకృష్ణుడు ఇచ్చిన ఆదేశాలను పాటించమని ప్రతి ఒక్కరికీ బోధించడం ద్వారా నీవు గురువువై, భూమిపై నున్న ప్రతి ఒక్కరినీ ముక్తులను చేయడానికి ప్రయత్నించు'.

(చై.చ. మధ్య 7, 128)

చైతన్య మహా ప్రభువు, ఏ విధమైన గురువులుగా అవమని అందరినీ ప్రోత్సహిస్తున్నారో క్రింది శ్లోకంలోని భావార్థం స్పష్టంగా తెలుపుతున్నది.

అదేమిటంటే "ఒకడు ఇంటి వద్దనే ఉండి 'హరే కృష్ణ' మంత్రాన్ని జపిస్తూ, భగవద్గీత మరియు శ్రీమద్భాగవతంలోని కృష్ణుని ఆదేశాలను గురించి బోధించాలి" (చై.చ. మధ్య 7,128 భావార్థం).

“ఒక వ్యక్తి గృహస్థుడు కావచ్చు. వైద్యుడో, యంత్రకారుడో (ఇంజనీయర్) లేదా మరొకటో కావచ్చు. ఇవేవీ పరిగణలోనికి రావు. కేవలం చైతన్య మహా ప్రభువు బోధనలను అనుసరించాలి. ‘హరే కృష్ణ మంత్రాన్ని జపించడం, భగవద్గీత మరియు భాగవతంలోని ఉపదేశాలను బంధుమిత్రులకు బోధించడం’ (....) శిష్యులను స్వీకరించకుండా ఉండడం అత్యుత్తమం”.

(చై. చ. మధ్య 7.130 భావార్థము)

గురువుగా కార్యాచరణ చెయ్యడానికి ముందు ఎటువంటి ఆత్మ సిద్ధిని సాధించి ఉండాలి? అనే నియమాన్ని. ఈ ఆదేశాలు ప్రస్ఫుటించడం లేదనే మనకు తెలుస్తోంది. తక్షణ కర్తవ్యాన్ని మాత్రమే ఇది నిర్దేశిస్తున్నది. తమకు తెలిసిన విషయాన్ని ఇతరులకు బోధిస్తూ ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహాన్ని ఇవ్వడం ద్వారా శిక్షా గురువులౌతారు’ అనే విషయం ఇక్కడ తేట తెల్లమవుతున్నది. ‘శిక్షా గురువులు అదే స్థానంలోనే ఉండాలి గానీ, దీక్షా గురువులు కావడానికి ప్రయత్నించకూడదు’ అనే విషయం దీని ద్వారా స్పష్టంగా తెలుస్తున్నది.

‘శిష్యులను స్వీకరించకపోవడం అతి ఉత్తమం’ (చై.చ. మధ్య 7.130 భావార్థం)

శిష్యులను స్వీకరించడం ‘దీక్షా గురువు’ యొక్క ముఖ్య కర్తవ్యము. కానీ శిక్షా గురువులు శాయాశక్తులా కృష్ణ చైతన్యాన్ని బోధించడంలో నిమగ్నమై ఉండాలి. శ్రీల ప్రభుపాదుల భావార్థముల నుండి ‘వాస్తవానికి, శ్రీ చైతన్య మహా ప్రభువు శిక్షా గురువులకు అధికారాన్నిస్తున్నారే గానీ, దీక్షా గురువులకు కాదు, అనే విషయం స్పష్టమవుతున్నది.

ప్రతి ఒక్కరూ గురువుగా వర్తించాలని ప్రభుపాదులు ప్రకటించిన ప్రతి చోటా, పైన చెప్పిన అభిప్రాయాలు స్పష్టమవుతున్నాయి.

“యారే దేఖా, తారే కహో, కృష్ణ ఉపదేశ’ నీవు దేనినీ క్రొత్తగా తయారు చేయవలసిన అవసరం లేదు. కృష్ణుడు దేనినైతే ముందే చెప్పాడో, దానిని నీవు పునశ్చరణ చెయ్యి, అంతే కృష్ణుడు చెప్పిన దానికి వేరే ఏదీ చేర్చవద్దు, ఏదేదో కల్పించవద్దు. అప్పుడు నీవు గురువువు అవుతావు (...) నేనొక మూర్ఖుడ్ని కావచ్చు, దుర్మార్గుడిని కావచ్చు (...) కాబట్టి నీవీదానిని

అనుసరించు. నీవు ఇరుగు పొరుగు వారిని సన్నిహితులను ఉద్ధరించు. కానీ శ్రీ కృష్ణుడు ఏది చెప్పాడో దానిని మాత్రమే బోధించు అప్పుడది సఫలీకృతమవుతుంది (...) ఇంతమాత్రం ఎవరైనా చెయ్యొచ్చు ఒక పసివాడు కూడా చేయవచ్చు."

(శ్రీ.ప్ర సాయంకాల దర్శనం 11.5.77. హృషీకేశ్)

"జనులందరూ అజ్ఞానాంధకారంలో మునిగి ఉండడం వలన, వారికి వివేకం కలిగించడానికి లక్షలాది మంది గురువులు కావాలి. అందువలన చైతన్య మహా ప్రభువు ధ్యేయం ఏమిటంటే (...) 'ప్రతి ఒక్కరూ గురువు కావాలి' అని ఆయన చెప్పారు."

(శ్రీ ప్ర. ఉపన్యాసం 21.5.76 హొనలులు)

"మీరు ఊరకే ఇలా అనండి (...) ఎల్లప్పుడూ నన్ను ధ్యానించండి' అని కృష్ణుడు అన్నాడు, 'మీరు నా భక్తులు అవండి, నన్ను పూజించి, నాకు నమస్కరించండి. కనుక దయచేసి మీరు ఈ పనులను చెయ్యండి. ఈ విధంగా మీరు ఏ వ్యక్తితోనైనా ఈ పనులు చేయించగలిగితే మీరు గురువు అవుతారు, ఇందులో ఏమైనా కష్టముందా?

(శ్రీ.ప్ర. సంభాషణలు. 2.8.76 న్యూ మాయాపూర్)

"ఎవరైతే కృష్ణుడు చెప్పిన దానిని యథాతథంగా బోధిస్తారో అతడు నిజమైన గురువు. విషయం ఇది అని చెప్పడం మాత్రమే నీ కర్తవ్యం. అంతే ఇది పెద్దగా ప్రయాసపడవలసిన విషయమా?" (శ్రీ. ప్ర. ఉపన్యాసము. 21.5.76 హొనలులు).

"...కానీ నాకు ఎటువంటి అర్హత లేదు. నేనెలా గురువును కాగలను?" అర్హత కావలసిన అవసరమే లేదు, నీవు ఎవరిని కలుసుకున్నా, కేవలం కృష్ణుడు ఆదేశించిన దానిని గురించి వారికి వివరించు చాలు. నీవు గురువువౌతావు."

(శ్రీ. ప్ర. ఉపన్యాసము 21/5/76 హొనలులు)

(ఆశ్చర్యపరిచే సంగతి ఏమిటంటే కొంతమంది భక్తులు పైన చెప్పిన మాటలను 'కనీస అర్హత గల దీక్షా గురువులు' అనే అంశాన్ని సమర్థించడానికి ఉపయోగించుకుంటున్నారు. కానీ అటువంటి అంశం గురించి ప్రభుపాదులు తమ పుస్తకాలలో గానీ, లేఖలలో గానీ, ఉపన్యాసాలు లేదా సంభాషణలలో గానీ ఒక్క సారి కూడా ప్రస్తావించలేదు)

కేవలం తాను విన్నదాన్ని పునరుచ్ఛరించడం తప్ప మరే అర్హత లేని గురువులను ఇస్కాన్ నిర్వహించే కార్యక్రమంలో ఏ భక్తుని రూపంలో అయిన చూడవచ్చు. అందువలన అందరికీ బోధించమని ఆహ్వానిస్తున్నది, శిక్షా గురువులుగా వ్యవహరించడానికే అని గ్రహించవచ్చు. ఎందుకంటే దీక్షా గురువులకు ఉండవలసిన అర్హతలను శ్రీల ప్రభుపాదులు తమ పుస్తకములలో ఇప్పటికే వివరించి ఉన్నారు.

'అత్యున్నత స్థితియైన మహాభాగవతుడిగా ఒక వ్యక్తి ఉపస్థితుడై ఉన్నప్పుడు అతడు గురువుగా గుర్తించబడతాడు, సాక్షాత్తు 'హరి' స్వరూపుడిగా పూజింపబడతాడు. అటువంటి వ్యక్తి మాత్రమే గురుపదవికి అర్హుడు".

(చై.చ. మధ్య. 24.330 భావార్థం)

"గురు శిష్యపరంపరాను గతుడై తన పూర్వ ఆచార్యుల చేత నియమితుడైన సద్గురువు నుండి దీక్షను గ్రహించాలి. ఈ పద్ధతిని 'దీక్షా విధానము' అంటారు".

(శ్రీమద్భాగవతం 4.8.54 భావార్థము)

'దీక్షా గురువు అయ్యే అధికారాన్ని తమ స్వంత గురువు నుండి పొంది ఉండాలి' అని శ్రీల ప్రభుపాదులు పై వివరణల ద్వారా తెలియజేస్తున్నారు. చైతన్య మహా ప్రభువు ఇచ్చిన ఆదేశం 500 సంవత్సరముల క్రిందటిది. 'అమర ఆజ్ఞయ గురుహన' అనే ఈ ఆదేశాన్ని శ్రీల ప్రభుపాదులు దీక్షను గురించినదిగా భావించలేదని స్పష్టమవుతున్నది, లేనట్లయితే మన ప్రస్థుత ఆచార్యుల నుండి మళ్లీ ఆదేశాన్ని పొందవలసిన అగత్యం ఏముంది? ఈ సామాన్య నిర్దేశనం, శ్రీల చైతన్య మహా ప్రభువు శిక్షా గురువుల గురించి చెప్పినదే గానీ 'దీక్షా గురువు'కు ఉద్దేశించినది కాదు, 'దీక్షా గురువు' అంటే ఒక మినహాయింపు, అది నిబంధన కాదు స్త్రీలు, పురుషులు, పిల్లలు అనే వివక్షత లేని లక్షలాది మంది శిక్షా గురువులను, శ్రీల ప్రభుపాదులు ప్రోత్సహిస్తున్నారు.

**<u>ఇప్పుడు రెండవ వర్గానికి చెందిన సాక్ష్యాధారాలను చూద్దాము:</u>**

ప్రభుపాద శిష్యులలో తమ పట్ల తమకే అతి నమ్మకం కలిగిన శిష్యులు కొందరు ఉన్నారు. ప్రభుపాదుల సమక్షంలోనే వారు స్వయంగా దీక్షను ఇచ్చి శిష్యులను స్వీకరించాలని చాలా ఆతురతతో ఉండేవారు. అటువంటి అత్యుత్సాహవంతులైన శిష్యులతో వ్యవహరించేటప్పుడు శ్రీల ప్రభుపాదులు కొంత సామరస్యంగా, జాగరూకత వహించి మాట్లాడేవారు. సాధారణంగా

కఠినమైన శిక్షణలో ఉండవలసినదిగా వారిని ఆదేశించేవారు. భవిష్యత్తులో తమ నిర్గమనానంతరం కావాలంటే, వారు శిష్యులను స్వీకరించవచ్చునని తెలుపుతూ ఇలా వ్రాశారు.

"అచ్యుతానందా ! మొదట నిన్ను హెచ్చరిస్తున్నాను. నీవు ఇతరులకు దీక్ష ఇవ్వడానికి ప్రయత్నించకు. మరొకరికి దీక్షను ఇచ్చే స్థాయిలో ప్రస్తుతం నీవు లేవు (...) అటువంటి మాయలకు లోబడకు. నేను మీకందరికీ భవిష్యత్తులో దీక్షా గురువులయ్యేందుకు తగిన శిక్షణను ఇస్తున్నాను. కానీ ఈ తొందరపాటు కూడదు".

(శ్రీ.ప్ర. అచ్యుతానంద మరియు జయగోవిందులకు వ్రాశిన ఉత్తరం 21.8.68)

"కొంత కాలం క్రిందట శిష్యులను గ్రహించేటందుకు నీవు నా అనుమతిని కోరావు. నీ ధృఢమైన బోధనల ద్వారా ఎంతో మంది శిష్యులను పొందే సమయం త్వరలోనే ఆసన్నమవుతున్నది".

(శ్రీ.ప్ర. అచ్యుతానందకు వ్రాశిన ఉత్తరం 16.5.72)

"ఇతర భక్తుల చేత నీవు వ్యక్తిగతంగా పూజలందుకుంటున్నావని విన్నాను. వైష్ణవుని పట్ల గౌరవమర్యాదలు చూపడం మంచిదే, కానీ నీ ఆధ్యాత్మిక గురువు సమక్షంలో కాదు. గురువు నిర్గమనానంతరం నీకట్టి స్థితి లభిస్తుంది. ఇప్పడు నీవు వేచి ఉండాలి. లేకపోతే అనవసరమైన కక్షలు తలెత్తుతాయి".

(శ్రీ. ప్ర. హంసదత్తుకు వ్రాశిన ఉత్తరం 1.10.74)

"కఠినమైన నియమములను పాటించే శిక్షణలో ఉండడం ద్వారా, మీరు ఆధ్యాత్మిక గురువులు కాగలుగుతారు. అదే సూత్రం ప్రకారం మీరు శిష్యులను కూడా స్వీకరించవచ్చు. కానీ తమ గురువు జీవించి ఉన్నప్పడు కనీస మర్యాద విషయానికి వస్తే నీవు శిష్యులుగా గ్రహించాలను కున్నవారిని నీ గురువు దగ్గరకే తీసుకువెళ్లడం సంప్రదాయం. గురువు మరణించిన తరువాత, ఎటువంటి ఆటంకాలు లేకుండా నీవు శిష్యులను స్వీకరించవచ్చు. ఇది గురు శిష్యపరంపరలో ఉన్న నియమము. నా శిష్యులు అటువంటి సద్గురువులై కృష్ణ చైతన్యాన్ని విస్తృతపరచాలని నేను కోరుకుంటున్నాను. అది నన్ను, కృష్ణుని కూడా చాలా సంతోషపెడుతుంది.

(శ్రీ.ప్ర. తుష్టకృష్ణకు వ్రాశిన ఉత్తరం 2/12/75)

మాస్ (MASS) సిద్ధాంతాన్ని సమర్థిస్తూ జి.ఐ.ఐ. కరపత్రం పై నియమాన్ని ఉల్లేఖిస్తున్నప్పటికీ, అదే జి.ఐ.ఐ. పై నిర్దేశనం ఒక సూత్రబద్ధమైన నియమమే కాదని పేర్కొనడం ఆలోచించవలసిన విషయము.

గురువు ప్రత్యక్షంగా ఉన్నప్పడు కూడా, శిష్యులు దీక్షను ఇచ్చే అనేక సందర్భాలు ధర్మ గ్రంథాలలో కనిపిస్తాయి (...) గురువు ఉన్నప్పడు శిష్యుడు దీక్షను ఇవ్వకూడదు' అనే విషయం పట్ల ధర్మ శాస్త్రాలలో నిర్దిష్టమైన ఆదేశమేదీ లేదు. (జి.ఐ.ఐ. పుట - 23).

వ్యక్తి గతంగా పూజలందుకోవడానికి, శిష్యులను పొందడానికి తహతహలాడే వ్యక్తి ఆచార్యపదవికి అనర్హుడు. ఈ విశ్వానికే గురువు అనదగ్గ శ్రీల ప్రభుపాదుల వంటి ఆచార్యులు జీవించి ఉండగానే 'తమకు దీక్షా గురువులుగా శిష్యులను స్వీకరించే అర్హత ఉందని భావించే వ్యక్తుల దురహంకారానికి జోహార్లు అర్పించవలసిందే.

ఇటువంటి భక్తులకు ఉత్తరాలు వ్రాస్తూ, గురువులు కావడానికి మరికొంత కాలం వేచి ఉండాలని ప్రభుపాదులు చెప్పడంలోని ఉద్దేశ్యం అర్థమవుతూనే ఉంది. మరి కొంత కాలం భక్తి సేవలో కొనసాగడం ద్వారా కనీసం వారు తమ కాంక్షపూరిత మనః స్థితి నుండి పరిశుద్ధులు కాగలరని వారు భావించారు. ఎవరైతే నిస్వార్థపరులై భక్తి శ్రద్ధలతో వినయంగా తమ గురువును సేవిస్తున్నారో, అటువంటి భక్తులు, 'దీక్షా గురువులుగా మీకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉంది' అని ప్రస్తావించే ఎటువంటి ఉత్తరాలనూ అందుకుని ఉండరు. అత్యాశాపరులు , అనర్హులు అయిన వారికి 'దీక్షా గురువు' స్థానాన్ని గురించి, ఈ విధంగా గంభీరమైన వాగ్దానాన్ని శ్రీల ప్రభుపాదులు ఎందుకు చేశారు?

'తమ నిర్గమనానంతరం వారు దీక్షను ఇవ్వగల స్వేచ్ఛను కలిగి ఉంటారు' అని ప్రభుపాదులు చెప్పిన మాట వాస్తవమే. అది ఏ విధంగా అంటే, ఇంగ్లాండులో 17 సంవత్సరముల వయస్సు ఉన్నవారు కారు నడపడానికి స్వేచ్ఛను (అర్హత) కలిగి ఉంటారు' అన్నంత మాత్రాన దానికి సంబంధించిన రెండు నిబంధనలను మనము మరచిపోవడానికి లేదు. మొదటిది

కారు నడపగల నేర్పు (యోగ్యత)ను కలిగి ఉండాలి. రెండవది నడపడానికి అవసరమైన స్వేచ్ఛా పత్రాన్ని అధికారికంగా పొంది ఉండాలి. ఈ విధంగా పాఠకులే దానిని స్వయంగా గ్రహించుకోవాలి.

'మాస్' ను బలపరచే మరొక ఉత్తరంలో సారాంశం ఇలా ఉంది. '1975 నాటికి ఎవరైతే పై అన్ని పరీక్షలలోనూ ఉత్తీర్ణులవుతారో వారికి దీక్షను ఇవ్వడానికి మరియు కృష్ణ చైతన్యవంతులైన శిష్యుల సంఖ్యను పెంచడానికి విశిష్టమైన అధికారం ఇవ్వబడుతుంది.'

(కీర్తనానందునికి శ్రీ.ప్ర. ఉత్తరం 12/1/69)

పై వాక్యాలు దీక్షా పద్ధతిని గురించి ఇచ్చిన అంతిమ ఆదేశాన్ని రద్దుపరచడానికి దోహదపడతాయా?

వ్యక్తిగత లేఖలను అడ్డుపెట్టుకుని, మీరు ఋత్విక్ పద్ధతిని రద్దు చేయడానికి ప్రయత్నించదలచుకుంటే మేము శ్రీల ప్రభుపాదులు 'గురు శిష్యపరంపరా చట్టాన్ని ఆశ్రయిస్తాము. ఈ చట్టంలోని మొదటి భాగము, "గురువు జీవించి ఉండగా శిష్యుడు దీక్షా గురువుగా కార్యనిర్వహణ చెయ్యకూడదు' అని చెప్తుంది. ఇది చట్టం కావడం వలన, శ్రీల ప్రభుపాదుల శిష్యులెవ్వరూ తమంత తామే గురుత్వం వహించి శిష్యులకు దీక్షనిచ్చే విషయం గురించి ఈ పత్రాన్ని ఆధారంగా చూపలేరు.1975 లో ప్రభుపాదులింకా జీవించే ఉన్నారు. అందువలన 1969 నాటికే నియమబద్ధమైన దీక్షా విధానం గురించి వారు యోచించి ఉంటారని ఊహించవచ్చు. 1975 నాటికి కీర్తనా నందుని వంటి కొందరు శిష్యులకు తనపరంగా మాలను జపించి, దీక్షను ఇచ్చే అధికారాన్ని ఇచ్చి ఉండొచ్చు. ఉత్తరోత్తరా దీక్షనిచ్చే తమ ప్రతినిధులకు ఉపయోగపడేలాగా ఈ పత్రాన్ని వారు విడుదల చేసి ఉంటారు. అటు తర్వాత ఈ ప్రతి నిధులనే వారు 'ఋత్వికులు' గా నిర్ణయించి, వారు చేయవలసిన విధులకు జూలై 9 నాటి పత్రంలో తెలియజేశారు. అంతేగానీ కీర్తనానందుడు కొన్ని పరీక్షలలో ఉత్తీర్ణుడైన కారణంగా, అతడిని సంప్రదాయదీక్షా చార్యునిగా నియమించారని చెప్పడం 'మూర్ఖత్వం' అనిపించుకుంటుంది.

"శ్రీచైతన్య మహాప్రభువు యొక్క ప్రతి నిధిగా వ్యవహరిస్తున్న వ్యక్తి యొక్క మార్గదర్శకాన్ని అనుసరిస్తున్న వారెవరైనా సరే. ఆధ్యాత్మిక ఆచార్యులు కావచ్చు. ఈ లోకంలో నేను లేనప్పుడు నా శిష్యులందరూ ఆధ్యాత్మికాచార్యులై కృష్ణ చైతన్యాన్ని ప్రపంచమంతటా విస్తరింప చేయాలని నేను కోరుకుంటున్నాను."

(శ్రీ.ప్ర. మధుసూధనునికి వ్రాశిన ఉత్తరం. 2/11/67)

'తాము నిర్గమించిన తరువాత ఇప్పటికే శిక్షా గురువులుగా ఉన్న తమ శిష్యులను, దీక్షా గురువులు కావచ్చునని, శ్రీల ప్రభుపాదులు చెప్పినట్లుగా వారు ఈ లేఖ ఆధారంగా వాదించవచ్చు. కానీ శిక్షా గురువులుగా వ్యవహరిస్తున్న తమ శిష్యులను ప్రోత్సహించడానికి గాను, వారు మరింత ఉత్తమమైన శిక్షా గురువులుగా వ్యవహరించాలని మాత్రమే శ్రీల ప్రభుపాదులు చెప్పి ఉంటారనడం సమంజసంగా ఉంటుంది. పై ఉత్తరంలో ఎక్కడా 'దీక్ష ఇవ్వడానికి గానీ, స్వయంగా శిష్యులను సేకరించడానికి గానీ ఎటువంటి సూచన పేర్కొనలేదని ఖచ్చితంగా చెప్పవచ్చు. 'ఆధ్యాత్మిక గురువులై కృష్ణ చైతన్యాన్ని ప్రపంచమంతటా విస్తరింపచేయాలి', అనే వాక్యంశిక్షా గురువులకు కూడా సమానంగా అన్వయిస్తుంది.

ఒకవేళ ఇలాంటి ఉత్తరాలు మరొక రకమైన గురువు పద్ధతిని గురించి చెప్పినప్పటికీ అవి జూలై 9 నాటి అంతిమ ఆదేశాన్ని ఎంత మాత్రమూ మార్చలేవు. ఎందుకంటే, ఈ నిర్దేశాలు ఉద్యమం మొత్తంలో మరెక్కడా పునరుద్ఘాటించలేదు. ఈ పత్రంలోని విషయాలు 1986 వరకు అసలు ప్రకటించబడలేదు. వ్యక్తిగతమైన ఈ ఉత్తరాలు కొన్ని ఆయా సందర్భాలలో సంఘములోని ఇతర సభ్యులకు ప్రకటించబడ్డట్లుగా ఆరోపించబడ్డాయి. విషయం ఈ విధంగానే అయ్యుండొచ్చు. కాకపోనూ వచ్చు కానీ ముఖ్యమైన అంశం ఏమిటంటే తమ వ్యక్తిగత లేఖలను బహిరంగ పరిచే విధానం పట్ల ప్రభుపాదులు ఎవరికీ, ఎటువంటి అధికారాన్ని ఇవ్వలేదు, ఇచ్చారనడానికి ఎటువంటి సాక్ష్యాధారాలు మనకు కనిపించడం లేదు. సమయానుకూలంగా తమ పత్రాలను ప్రచురించవచ్చునని మాత్రమే శ్రీల ప్రభుపాదులు ఒకసారి యధాలాపంగా సూచించారు. అంతేగానీ, తమ నిర్గమనానంతరం ఈ పత్రాలు లేకుండా 'మాస్' ఏ విధంగానూ ముందుకు సాగలేదని ఆయన ఎక్కడా చెప్పలేదు.

1977లో ఏమి చేసి ఉండవలసింది? అనే విషయాన్ని ప్రధానాంశంగా తీసుకోవడానికి ఆ సమయంలో అధికృతంగా ఉన్న దాఖలాలను మాత్రమే ఉపయోగించుకోవచ్చు. దీక్షా పద్ధతి పదివేల సంవత్సరముల పర్యంతం కొనసాగించడానికి శ్రీల ప్రభుపాదులు యోచించినప్పడు, 'ఈ పత్రాలే ప్రాధాన్యత వహిస్తాయి' అనుకొని ఉంటే, అవశ్యం వాటిని వెంటనే ప్రచురించేవారు, అందరికీ పంచిపెట్టి ఉండేవారు. సంఘములోని ముఖ్యమైన సభ్యులందరూ శ్రీల ప్రభుపాదుల వ్యక్తి గత పత్రాలను చదివి ఉండకపోవచ్చు, ఫలితంగా వారి నిర్గమనానంతరం దీక్షా పద్ధతిని

నిర్వహించడం పట్ల వారికి సమగ్రమైన అవగాహన లేదు. దీనికి సహేతుకమైన కారణం కనిపిస్తూనే ఉంది. 1977 వ సంవత్సరం మే 28 వరకు శ్రీల ప్రభుపాదులు ఏమి చెయ్యదలచుకున్నదీ వారికి తెలియలేదు. (దయచేసి అనుబంధం చూడండి)

పై విషయాలన్నింటినీ దృష్టిలో పెట్టుకుని చూస్తే కేవలం వేళ్లపైన లెఖ్ఖపెట్టగల ఉత్తరాల ఆధారంగా జూలై 9 నాటి పత్రానికి మార్పులు చేర్పులు చేయాలను కోవడం యుక్తము కాని పని. అంతిమ ఆదేశానికి అవశ్యం చేర్చవలసిన ముఖ్యాంశమేదైనా ఉండుంటే ప్రభుపాదులు స్పష్టంగా ఆవిషయాన్ని తమ ఆదేశంలో చెప్పి ఉండేవారు, లేదా ఆదేశానికి అనుబంధంగా జతపరచి ఉండేవారు.

చివరగా చెప్పేదేమిటంటే దీక్ష ఇచ్చే విషయంలో శిష్యులకు ఇవ్వబడిన స్థానము ఆచార్య ప్రతి నిధులు లేదా ఋత్వికులుగా కొనసాగడం మాత్రమే.

**<u>ఆఖరుగా మూడవ వర్గపు దాఖలాలను చూద్దాం:</u>**

ఋత్విక్ పద్ధతిని రద్దు చేయాలనే విషయాన్ని సమర్థించడానికి శ్రీల ప్రభుపాదుల పుస్తకాలలో, ఉపన్యాసాలలో అనేక సూచనలు ఉన్నాయి. ఆ సాక్ష్యాధారాలేమిటో మనమిప్పడు పరిశీలిద్దాము.

శ్రీల ప్రభుపాదుల పుస్తకాలలో మనకు కనిపించేదంతా సాధారణంగా 'దీక్షా గురువు'లకు ఉండవలసిన లక్షణాలను గురించి మాత్రమే. తమ శిష్యులు దీక్షా గురువులుగా కొనసాగాలనే ప్రసక్తి ఎందులోనూ కనిపించదు. ఆయన నిర్వచించిన దృష్టాంతాలు దీక్షా గురువు యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ. దీక్షా గురువు స్థానాన్ని పొందడానికి ప్రయత్నించాలంటే కూడా ఎంతో అర్హత కావాల్సి ఉంటుందని నొక్కిచెబుతున్నాయి.

"ఇప్పడు శిష్యుడుగా ఉన్నవాడు భవిష్యత్తులో గురువు అవుతాడు. కానీ తన కూడా భిన్నంగానే ఉంటుంది. ఇంకో విధంగా చెప్పాలంటే 'మానిటర్' అనబడే వాడు టీచరు స్థానానికి బదులుగా గానీ, అనంతరం ఆస్థానం ఆక్రమించడానికి గానీ ఏర్పడిన వ్యక్తి కాదు. టీచరుకు సమానాంతరంగా సహాయకుడిగా ఉండడానికి మాత్రమే ఉద్దేశ్యించబడినవాడు.

శ్రీల ప్రభుపాదుల నిర్గమనానంతరం ఋత్విక్ పద్ధతి నిలచిపోతుందని ఋత్వికులు తమంతతామే దీక్షా గురువులవుతారని జి.బి.సి. వినిపిస్తున్న (ఎ) మరియు (బి) ఊహలను మానిటర్ పద్ధతి ఎంత మాత్రమూ సమర్థించదు.

శ్రీల ప్రభుపాదులవ్యక్తిగత ఉత్తరాలే కాకుండా తమ శిష్యులు దీక్షా గురువులు కావడానికి అధికారాన్ని కలిగించే రీతిలో అర్థాన్ని తెలిపే ఇతర సందర్భాలు కూడా కొన్ని ఉన్నాయి.

“ఇప్పడు చూడండి, పది, పదకొండు, పన్నెండు చైతన్య మహా ప్రభువు తరువాత మా గురువు పదవ వారు. నేను పదకొండు, మీరు పన్నెండవ వారు అందువలన ఈ జ్ఞానాన్ని వితరణ చెయ్యండి?”.

(శ్రీ.ప్ర. ఆగమన ఉపన్యాసము. 18.5.72 లాస్ ఏంజలిస్)

“ఇదే సమయంలో వారందరూ గురువులు కావాలని నేను కోరుకుంటున్నాను. మీలో ప్రతి ఒక్కరూ భవిష్యత్తులో గురువులు కావాలి.”.

(శ్రీ.ప్ర. వ్యాసపూజ ఉపన్యాసం 5.9.69 హ్యాంబర్గ్)

‘మీరు పన్నెండవ వారు’ అని ప్రభుపాదులు చెప్పడంలోని ఆంతర్యం, శిష్యులు ఆ పరంపర క్రమంలో ఉన్నారని మాత్రమే తెలుస్తోంది. అంతే కానీ ‘భవిష్యత్తులో మీరే దీక్షా గురువులు’ అని చెప్పడానికి, ‘మీరు పన్నెండవ వారు’ అనే మాట ఏ విధమైన అధికారాన్ని కల్పించదు. ‘భవిష్యత్తులో మీరు గురువులుగా కావాలి’ అని ప్రభుపాదులు తమ శిష్యులను ఆదేశించినంత మాత్రాన, దీక్షనిచ్చే ఆధ్యాత్మికా చార్యులుగా వారు వర్తించాలనేది ఆయన ఉద్దేశ్యంగా భావించడం కేవలం వారి కాల్పనిక ఊహ మాత్రమే. ఉద్యమాన్ని ప్రచారం చేయమనే స్పష్టమైన ఆదేశాన్నిమాత్రమే ప్రభుపాదులు తమ శిష్యులకు ఇచ్చారు.

ఈ విధమైన మాటలు అంతిమ ఆదేశాన్ని ధిక్కరించి వాదించలేవు. అంతే కాకుండా ‘వారి నిష్క్రమణ తర్వాత ఉద్యమం ఏమవుతుంది?’ అనే ప్రశ్నకు సమాధానంగా శ్రీల ప్రభుపాదులు ఇచ్చిన సమాధానం, (ప్రస్థుత ప్రస్తావనను విరోధిస్తున్నది) ఆధ్మాత్మిక ఆచార్యుని పట్ల ఎంతో

'విధేయత' కలిగి ఉంటే తప్ప, అతడు 'గురు పదవి'కి నియుక్తుడు కాలేడు."

(శ్రీ. భా. 2.9.43 భావార్థం)

తమ ఆధ్యాత్మిక గురువు భౌతికంగా ఈ లోకంలో లేనంత మాత్రాన ఎవరికి తోచినట్లు వారు గురువులు కావచ్చుననే అర్థము పై వాక్యాల్లో కనిపించడం లేదు. కేవలం శిష్యులు విధేయతతో నడచుకోవాలని, గురువు చేత నియుక్తుడు కావాలని మాత్రమే స్పష్టం చేస్తోంది. గురుపదవిని పొందేవాడు మొదట మహాభాగవతుడై ఉండాలని మనకు కూడా తెలుసు.

'ఇతర లోకాలకు సుగమ ప్రయాణం' (పు. 32) అనే పుస్తకంలో ఉన్న 'మానిటర్ గురువుల' ప్రసక్తిని ఆధారంగా చేసుకుని కొందరు భక్తులు 'మాస్' ను బలపరుస్తూ ఋత్విక్ పద్ధతిని కూలదోయడానికి ప్రయత్నిస్తున్నారు. కానీ సూక్ష్మ బుద్ధితో కూడిన ఈ క్లాస్ రూం ఉదాహరణ (పోలిక) శిక్షా గురువులకు వర్తిస్తున్నదే గానీ, దీక్షా గురువులకు కాదు. ఈ సాదృశ్యము ప్రకారము క్లాసురూములో 'టీచరుకు' బదులుగా 'మానిటరు' వ్యవహరించినంత మాత్రాన. అతడు గురువు (ఉపాధ్యాయుడు) కాలేడు. అతనికి టీచరుకు కావలసిన అర్హతలన్నీ ఉండి ఉండొచ్చు. కానీ దానికొక పద్ధతి ఉంది. టీచర్ వెళ్ళిపోగానే మానిటర్ తనంతతానే టీచర్ అయిపోదు (ఇది స్పష్టంగా 'దీక్షా గురువు' కు అన్వయిస్తుంది) ఏ విధంగా నిర్వచించినా మానిటరు కొంత మంది విద్యార్థులకు శిక్షా గురువు కాగలడు (తాత్కాలికంగా) అదే ఈ మానిటరు పూర్తిగా అర్హతను పొందగలిగితే, అంటే మహాభాగవతుని లక్షణాలను అలవరచుకుని, తన పూర్వ ఆచార్యుని చేత నియుక్తుడు కాగలిగితే తర్వాత ఏ మాత్రమూ అతడు మానిటరుగా ఉండనక్ఖర్లేదు. స్వయంగా అతడే గురువు అవుతాడు. అప్పడతడు ఎంత మంది శిష్యులనైనా స్వీకరించవచ్చు. కాబట్టి మానిటర్ శిక్షా గురువు, టీచరు దీక్షా గురువు. దీక్షా గురువును ఖచ్చితంగా అనుసరించడం ద్వారా క్రమ క్రమంగా శిక్షా గురువు కూడా ఆ స్థాయికి ఎదుగుతాడు. టీచరు ప్రత్యక్షంగా ఉన్నప్పడు కూడా మానిటరు అతనికి సహాయకుడిగా వ్యవహరిస్తాడు. మానిటరు 'దీక్షా గురువు' అవుతాడని చెప్పడము 'మాస్'ను బలపరచే గురుశిష్యపరంపరా పద్ధతికి ఈ విధమైన వాదనలను ప్రతిఘటిస్తున్నది.

| | | |
|---|---|---|
| విలేఖరి (రిపోర్టర్) | : | మీ మరణానంతరం యునైటెడ్ స్టేట్స్ (అమెరికా)లో ఈ ఉద్యమం ఏమవుతుంది? |
| శ్రీల ప్రభుపాద | : | నేనెప్పటికీ మరణించను |

భక్తులు : జయ ! హరిబోల్ ! (నవ్వు)

శ్రీల ప్రభుపాద : నా పుస్తకాల ద్వారా నేను శాశ్వతంగా జీవించే ఉంటాను. మీరు వాటిని చదువుతూ ఉండండి.

(శ్రీ.ప్ర. పత్రికా సమావేశం. 16.7.75 శ్యాన్ ఫ్రాన్సిస్కో)

భవిష్యత్ ఆచార్యులను నియమించడం పట్ల శ్రీల ప్రభుపాదులకు ఎటువంటి ఆలోచన ఉండి ఉన్నా. దానిని వెలిబుచ్చడానికి ఇక్కడ స్పష్టమైన అవకాశం ఉండేది. తమ శిష్యులే దీక్షా కార్యాన్ని ఉత్తరోత్తరా నిర్వహిస్తారు.' అని చెప్పడానికి బదులు ఆయన 'తానెన్నడు మరణించను' అని, 'భవిష్యత్తులో తమ పుస్తకాలే అవసరమైన కార్యాన్ని నిర్వర్తిస్తాయని' సమాధానం ఇచ్చారు. దీనిని బట్టి దివ్యమైన ఆధ్యాత్మిక బోధ చెయ్యడానికి (దీక్షలో ఇది ముఖ్యమైన భాగం) తాను శాశ్వతంగా జీవించే ఉంటానని (పుస్తకాల ద్వారా) శ్రీల ప్రభుపాదులు స్పష్టం చేస్తున్నారు. ఇది ఇస్కాన్ ఉనికి ఉన్నంత వరకు కొనసాగుతూనే ఉంటుంది. దీనిని పాటించడం వారి శిష్యుల విధి.

"అర్హత పొందకుండానే ఆచార్యులు అవకండి. ఆచార్యుని ఆదేశాలను పాటించడం ద్వారా మొదట 'యోగ్యతను' సంపాదించండి, తరువాత గురువులు కావడం సమంజసంగా ఉంటుంది. గురువులుగా మిమ్మల్ని తయారు చెయ్యడానికి నాకు ఆసక్తి ఉంది. కానీ, కనీసం గురువు జీవించి ఉన్నంత వరకు గురు పదవిని ఆశించకపోవడం కనీస మర్యాద. పూర్తిగా అర్హుడైనప్పటికీ గురువు సమక్షంలో తానే 'గురువు' గా వర్తించకూడదు. దీక్షను కోరి ఎవరైనా వచ్చినప్పటికీ వారిని తమ 'ఆచార్యుని' వద్దకు తీసుకుని వెళ్లడం శిష్యుని ధర్మం.".

(శ్రీ. ప్ర. చై. చ. ఉపన్యాసం 6.4.75 మాయాపూర్).

'శ్రీల ప్రభుపాదుల శిష్యులు ముందు ముందు ఆచార్యులు కావచ్చు' అనే సామాన్యమైన నియమాన్ని పై వాక్యాలు తెలుపుతున్నాయి. 'అది ఇప్పడు జరగకూడదు' అని కూడా నొక్కి చెబుతున్నాయి. దీని వలన నిర్దిష్టమైన వ్యక్తులు కొందరు స్వయంగా శిష్యులను స్వీకరించడానికి అనుమతించిన ఆదేశము కానే కాదని స్పష్టమవుతున్నది. ఇది కేవలం సూత్రప్రాయంగా చెప్పిన మాట మాత్రమే.

'మాస్' పద్ధతిలో ముఖ్యమైన సాక్ష్యంగా జి.ఐ.ఐ. ఉపయోగిస్తున్న 'అపాయింట్‌మెంట్ టేప్' అనే అధ్యాయం (పుట ...)లో శ్రీల ప్రభుపాదులు, దీక్షా పద్ధతికి సంబంధించి 1977 మే వరకు ఎటువంటి ఆదేశాన్ని ఇవ్వలేదు. (నా ఆదేశానుసారం, (...) కానీ నేను ఇచ్చిన ఆదేశం, (...) నేను ఎప్పుడైతే ఆదేశిస్తానో!) ఇటువంటి పరిస్థితిలో మార్పులేకుండానే ఆయన నిర్గమించారు. అంతే కాకుండా అదే ఉపన్యాసంలో ఆచార్యులు కావాలని ఆశిస్తున్న తమ శిష్యులను, క్రింది రీతిలో తమ ఆశయాలకు తగినట్లుగా నడచుకోవడానికి ప్రోత్సహించారు.

"ఆచార్యులు కావడం అంత కష్టమేమి కాదు (...) అమర అజ్ఞయ గురుహన తారామేదేశ, యారే దేఖాతారే కహా, కృష్ణ ఉపదేశ. నా ఆదేశాన్ని పాటించడం ద్వారా మీరు గురువులు కావచ్చు." (...) తరువాత భవిష్యత్తులో ఇప్పడు మీరు పదివేల మందిగా ఉంటే, నూరు వేల మందిగా మనం విస్తరింపచేద్దాము, అదే కావలసినది. ఆ నూరు వేలు కోటి మందిగా, కోటి పదికోట్లుగా".

(శ్రీ.ప్ర.చై.చ. ఉపన్యాసం . 6.4.75 మాయాపూర్)

ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా ప్రచార కార్యాన్ని నిర్వహిస్తూ కృష్ణ ప్రజ్ఞావంతులైన శిష్యుల సంఖ్యను వృద్ధిచేయాలి. తాము స్వయంగా శిష్యులను స్వీకరించనఖ్ఖర్లేదు. భక్తుల సంఖ్యను పెంచవలసిందిగా ప్రభుపాదులు తమ శిష్యులను ప్రోత్సహించడంలో చైతన్య మహా ప్రభువు యొక్క ఉపదేశాన్ని ధృవీకరిస్తున్నారు. "ఒకవేళ మీరిప్పడు పదివేల మంది భక్తులున్నారనుకోండి... (ప్రభుపాదుల జీవిత కాలంలో) అని శ్రీల ప్రభుపాలులు చెప్పడాన్ని గమనించి చూస్తే, ఆయన ఇస్కాన్‌లోని భక్త బృందాన్ని గురించి చెబుతున్నారే గానీ, తమ శిష్యుల యొక్క శిష్యులను గురించి కాదు అని అర్థమవుతుంది. ఎందుకంటే, తాము జీవించి ఉండగా శిష్యులెవ్వరూ 'దీక్షను' ఇవ్వకూడదు అనేది వారి ఉపన్యాసంలోని ముఖ్యమైన అంశము. అప్పటికి సంస్థలో పదివేల మంది కృష్ణ ప్రజ్ఞావంతులైన భక్తులు ఉండి ఉంటే, భవిష్యతులో వారి సంఖ్య లక్షలు, కోట్లుగా అభివృద్ధి చెందాలని ప్రభుపాదుల ఆకాంక్ష. అందువలన ఋత్విక్ పద్ధతి ద్వారా తమ శిష్యులు, వారి అనుమాయులకు దీక్ష ఇవ్వాలని ఆయన ఆదేశించారు. తమ ప్రతినిధులుగా వారంతా (శిష్యులు) దీక్షా పద్ధతిని కొనసాగించాలని చెప్పడమే ప్రభుపాదుల ఉపన్యాసంలోని సారాంశము.

**ఉప సంహారము:**

ఋత్విక్ పద్ధతికి బదులుగా, తమ శిష్యులు దీక్షా గురువులుగా వ్యవహరించడానికి తగిన ప్రత్యేకమైన ఆదేశాలు ప్రభుపాదులు ఇచ్చినట్లుగా ఎటువంటి సాక్ష్యాధారాలు లేవు.

మన దగ్గరున్నదల్లా అప్రకటితమైన కొన్ని వ్యక్తిగత లేఖలు. అవి కూడా ప్రభుపాదులు ఉండగానే దీక్షనివ్వడానికి ఆపేక్షిస్తున్న దురాశపరులైన కొందరు శిష్యులను ఉద్ధేశ్యించి ఆయన వ్రాశినవి మాత్రమే. అటువంటి దుష్టాలోచనాపరులకు సలహానిస్తూ. కనీసం గురువు జీవించి ఉన్నంత వరకైనా మీరు ఇటువంటివి ఆలోచించకపోవడం సబబుగా ఉంటుంది' అని కనీస మర్యాదను గుర్తుచేస్తూ శ్రీల ప్రభుపాదులు వాళ్ళ కోరికను తాత్కాలికంగా ఆపు చెయ్యాల్సి వచ్చింది. 'జూలై 9 నాటి ఆదేశము వెలువడక ముందు ప్రభుపాదుల వ్యక్తి గత లేఖలు ప్రకించబడలేదు' అనే ఒక్క అంశమే, అవి ఏ విధంగానూ భవిష్యత్తులో ఇస్కాన్‌లో కొనసాగించవలసిన దీక్షా విధానం పైన ప్రభావం చూపబోవడం లేదని స్పష్టపరుస్తున్నది.

అంతే కాదు, శ్రీల ప్రభుపాదుల గ్రంధాలు, ప్రసంగాలు వారి శిష్యులను శిక్షాగురువులుగా కొనసాగాలని మాత్రమే ఆదేశిస్తున్నాయి. ఒక శిష్యుడు 'దీక్షా గురువు' అయ్యే అవకాశాన్ని, సాధారణ సూత్రంగా వారు చెప్పారే గానీ, దీక్షనివ్వడం ద్వారా స్వయంగా శిష్యులను చేసుకోవడానికి అనుమతించే నిర్దిష్టమైన ఆదేశమేదీ ప్రభుపాదులు ఇవ్వలేదు.

పైన ఇచ్చిన వివరణలు ఏవీ జూలై 9 నాటి పత్రంలోని స్పష్టమైన ఆదేశాన్ని పడగొట్టలేవు. ఎందుకంటే ఈ ఆదేశపత్రం, నిర్దిష్టమైన నియమాన్ని నిరూపించే ఋజువుగా, ఇస్కాన్ సంస్థలోని సదస్యులకందరికీ పంచి పెట్ట బడింది. దీనికి సమానాంతరంగా 'మాస్' ను స్థూలంగా నిరూపించే వివరణ పత్రం ఏదీ, ఎక్కడా లేదు అన్నది స్పష్టం.

ఈ విధంగా తమ శిష్యులందరూ, తమ నిర్యాణాంతరమో, లేదా తక్షణమేనో, లేక ఎప్పటికైనా అనో 'దీక్షా గురువులు' కావాలని, శ్రీల ప్రభుపాదులు దూరాలోచన చేసి ఉంటారని చెప్పడం కేవలం కట్టుకథ మాత్రమే. జూలై 9 నాటి పత్రంలో శ్రీల ప్రభుపాదులు ఉత్తరోత్తర దీక్షా విధానాన్ని గురించి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరమేమిలేదు. ఎందువల్లనంటే 'భవిష్యత్తులో ఏ విధంగా

నడుచుకోవాలి?' అనే విషయాన్ని గురించి తమ గ్రంధాలలో ఉపన్యాసాలలో పత్రాలలో మరియు సంభాషణలలో అనేకసార్లు వారు స్పష్టంగా తెలియజేశారు. విషాదమేమిటంటే, ఈ మాటలను శుద్ధ అసత్యరీతిలో వ్యాఖ్యానించడమే కాక, ఇతర అసంగత విషయాలను కూడా ముందుకు తెచ్చేలా చేశారు.

తాము దేహాన్ని పరిత్యజించిన తరువాత జరుపవలసిన దీక్షా విధిని గురించి మరొక ప్రత్యేకమైన సూచన ఇవ్వవలసిన అగత్యం లేనంత స్పష్టంగా శ్రీల ప్రభుపాదులు మొదటే చెప్పి ఉన్నారు అనే విశ్వాసం నిజంగా ఉన్నట్లయితే. ఈ శిష్యప్రముఖులు, ఆయన అవసాన దశలో ఉండగా ఒక ప్రత్యేక ప్రతినిధిని వారి వద్దకుఎందుకు పంపినట్లు? 'కనీసం ఇప్పుడైనా దీక్షా గురువులుగా ఆయన మా పేర్లను చెప్పకపోతారా? !' అనే దురాశాపూరితమైన ఆలోచన కాకపోతే ఆయన అప్పటికే దేహాన్ని పరిత్యజించేటంతటి అస్వస్థతతో, ఆఖరి గడియలలో ఉన్నారు. అటువంటి సమయంలో మళ్ళీ, దీక్షా విధానం ఎలా జరపాలో ప్రత్యేకంగా తెలుసుకోవాలని వారికెందుకనిపించిది? అందులోనూ "ఇంతకు ముందే ప్రభుపాదులు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు" అని వాదిస్తున్న పెద్దమనుషులు పైగా వారి శిష్యులలో అనుభవజ్ఞులైన వారు ఇటువంటి ప్రాథమిక సందేహాలను గురించి అడగబోవడం విడ్డూరంగా ఉంది.

శ్రీల ప్రభుపాదులు ఒక వేళ నిజంగానే 'మాస్'ను (ఆచార్య ఉత్తరాధికారి పద్ధతి)గురించి వివరించి ఉంటే. వారు మరణించిన తర్వాత ఈ పద్ధతిలో ఏ విధంగా కార్యనిర్వహణ చేయాలనే విషయాన్ని గురించి పూర్తి వివరణలను ఎందుకు ఇవ్వలేదు? ఆయన పరమపదించిన కొద్దిరోజులలోనే అనుభవజ్ఞులైన వారి అంతరంగిక శిష్యులు, మాస్ ఆచరణను గురించి, గౌడీయ మఠానికి చెందిన శ్రీధర మహారాజును అడిగి తెలుసుకోవలసిన అగత్యం ఎందుకు కలిగింది?

ప్రతి ఒక్కరూ దీక్షా గురువులు కావాలనే శ్రీల ప్రభుపాదుల అభీష్టము అందరికీ ఖచ్చితంగా తెలుపబడి ఉంటే, జి.బి.సి. ఎందువలన కొద్ది మందికి మాత్రమే పరిమితమయ్యే ప్రాంతీయ ఆచార్య పద్ధతిని ఏర్పాటు చేసి, దాదాపు పదేళ్ళు నడిపించినట్లు? జి.బి.సి. యొక్క జి.ఐ.ఐ. పత్రం గురించి మేము కొంత కఠినంగా మాట్లాడినప్పటికీ. శ్రీల ప్రభుపాదుల శిష్యవర్గాన్నంతటినీ పునర్మిలనంకావించడానికి దోహదపడే అంశం ఒకటి ఈ పత్రంలోనే ఒక 'పేరా' లో కనిపిస్తుంది.

"తమ గురువును పూజించి, సేవించడం ఒక్కటే శిష్యుని కర్తవ్యం. 'తానెలా గురువు కావాలి?' అనే దురాలోచనలో మనసును పెడదారి పట్టించుకో కూడదు ఆధ్యాత్మిక మార్గంలో ముందుకు సాగి ఉన్నతిని సాధించాలని ఆశయం ఉన్న భక్తుడు, నిజమైన శిష్యుడు కావడానికి ప్రయత్నించాలే గానీ, గురువు కావడానికి కాదు."

(జి.ఐ.ఐ. పుట 25, జి.బి.సి. 1995)

ఇంతకంటే ఎక్కువగా మేమేదీ అంగీకరించలేము.

.......................................................................................................

1). అజామిళదాసు వ్రాశిన 'గురువు లేదా ఋత్విక్' అనే వ్యాసంలో ఈ విశ్లేషణ కనిపిస్తుంది. ఈ వ్యాసం జి.బి.సి. ప్రచురించిన ఇస్కాన్ జర్నల్ 1990 లో ఉంది.

2) పైన పేర్కొన్న భక్తులలో చాలా మంది తమ తప్పలను గ్రహించుకున్నారు. అటువంటి వారికి మా వలన కలిగిన అవమానానికి కలవరపాటుకు, క్షమాపణ చెప్పకుంటున్నాము. శ్రీల ప్రభుపాదులు వ్రాసిన వ్యక్తిగత లేఖలు, వాటికి సంబంధించిన వ్యక్తుల స్వంత అనర్థాలను ఉద్ధేశ్యించినవి మాత్రమే. ఇస్కాన్‌లో 'ఆచార్య ఉత్తరాధికార' పద్ధతిని సమర్థించుకోవడానికి ఆ పత్రాలను ఉపయోగించుకుంటున్న సంగతిని ఈ భక్తులందరూ అర్థం చేసుకున్నారని భావిస్తున్నాము.

8. (శిష్యుడుండే లోకంలో గురువు లేనప్పడు దీక్షా విధిని నిషేదించే శాస్త్రవచనమేదైనా శ్రీల ప్రభుపాదుల గ్రంథాలలో ఉండి ఉండొచ్చు కదా?)

ఇటువంటి ప్రతి పాదన ఏదీ వారి గ్రంథాలలో లేదు. ప్రభుపాదుల గ్రంథములన్నీ అవసరమైన శాస్త్ర విధానాలకు లోబడి వ్రాశినవే. అందువలన ఇటువంటి నిషేదమేదీ మన సిద్ధాంతంలో ఉండడం సాధ్యం కాదు.

శ్రీల ప్రభుపాదుల నిర్గమనం తర్వాత ఋత్విక్ పద్ధతి వారి బోధనల ప్రకారమే ఉంటుంది. ఎందుకంటే 'గురు శిష్యుల సంబంధములో ఆచార్యుడు భౌతికంగా జీవించి ఉండడం ముఖ్యం కాదు' అని వారు అనేక సార్లు చెప్పి ఉన్నారు. (దయచేసి అనుబంధాలను చూడండి) ఈ ప్రతిపాదనలను చదివితే ఇన్ని సంవత్సరాలుగా దీక్షా పద్ధతిని గురించి జి.బి.సి. లోని వ్యక్తులు వెలిబుచ్చిన భిన్నాభిప్రాయాలను మారవచ్చు

“గురు శిష్య పరంపర ఒక సజీవమైన వ్యవహారము ! అని ప్రభుపాదులు మనకు బోధించినారు (...) ఒక వ్యక్తి సజీవుడై ఉన్న గురువును ఆశ్రయించాలి. అంటే ప్రత్యక్షంగా మనతో ఉండే గురువు అని అర్థం”.

(శివరామ స్వామి, ఇస్కాన్ జర్నల్ పు. 31 గురుపూర్ణిమ 1990)

“గురువు ప్రత్యక్షంగా భౌతిక దేహంతో ఉండడం ముఖ్యంకాదు”.

(శ్రీ. ప్ర. గదిలో జరిపిన సంభాషణ 6.10.77 వృందావనం)

(లేదా)

“గురువు ప్రత్యక్షంగా భౌతిక దేహంలో ఉండడం అనావశ్యకం”.

(శ్రీ. ప్ర. పత్రము. 19.1.67)

శ్రీల ప్రభుపాదుల పై వివరణలతో, శివరామ స్వామి చెప్పిన వాక్యాలు పూర్తిగా వ్యతిరేక భావాన్ని ప్రకటిస్తున్నాయి.

ప్రత్యక్షంగా మనకు ఒక గురువు ఉండి తీరాలి. అన్నది వాస్తవమే ఎందుకంటే బద్ధ స్థితిలో ఉన్న మనము. శుద్ధపరమాత్మను నేరుగా చేరుకొనలేము. కానీ ప్రభుపాదులు ఎక్కడా జీవితుడైన గురువు, తప్పని సరిగా భౌతికంగా మనతో ఉండాలని చెప్పలేదు.

“అందువలన మనం గురువు యొక్క వాణిని అనుసరించి ప్రయోజనాన్ని పొందాలే గానీ, భౌతికమైన శరీర సాన్నిహిత్యాన్ని కాదు.”

(చై.చ. అంత్యలీల)

ప్రత్యక్షంగా ఒక్కసారి కూడా తమను కలుసుకుని ఉండని అనేకమంది శిష్యులకు దీక్ష నివ్వడం ద్వారా ప్రభుపాదులు తాము చెప్పిన మాటను నిరూపించారు. దీని వలన దీక్షను గ్రహించడానికి, గురువుతో ఏ విధమైన భౌతిక సంబంధము అవసరం లేదని తెలుస్తోంది. శాస్త్రాలలో గానీ, ప్రభుపాదుల గ్రంథాలలో గానీ, దీక్ష విధానానికి భౌతిక శరీరపు ఉనికితో ఎటువంటి సంబంధము కనబడదు. అందువలన ఋత్విక్ పద్ధతి, శాస్త్రానుసారం గానూ, గురు ముఖాంతరం గానూ రావడం వలన సహేతుకంగా మరియు ఆచరణీయమైనదిగా ఉన్నది.

'శిష్యులు దీక్షను ఇవ్వాలంటే, గురువు ఆమోదం తప్పని సరిగా ఉండాలి' అని శ్రీల ప్రభుపాదుల గ్రంథాలలో ఒక ముఖ్య మైన భాగంలో ఉన్నది. ఈ ఆమోద ప్రక్రియ పూర్తిగా ఋత్వికుల నిర్ణయానికి వదిలి వెయ్యబడింది.

'మీరు నా కోసం ఎదురు చూడకుండా, దీక్షను స్వీకరించడానికి ఎవరు అర్హులని భావిస్తారో వారికి దీక్షను ఇవ్వండి. వారి అర్హతను నిర్ణయించే బాధ్యత మీ వివేకం పైన ఆధారపడి ఉంటుంది.

(శ్రీ. ప్ర. గది సంభాషణ, 7.7.77 వృందావనం)

శ్రీల ప్రభుపాదులు మనకు ఏమని ఉపదేశిస్తున్నారంటే.

"దీక్షను ఇచ్చే 'సమయానికి' సంబంధించినంతవరకు అది గురువు యొక్క స్థితిపైన ఆధారపడి ఉంటుంది (...) సద్గురుడైన ఆధ్యాత్మికాచార్యుడు అంగీకరించినప్పడు, ఉచితమైన సమయం కోసంగానీ, స్థలం కోసం గానీ ఎదురుచూడకుండా వెంటనే దీక్షను ఇవ్వవచ్చు. (చై.చ. మధ్యలీల 24.331 భావార్థం),

దీక్షకు అనుగ్రహించే గురువు, స్వీకరించే శిష్యుడు భౌతికంగా ఒకే చోట ఉండవలసిన అవసరం గానీ, గురువు ప్రత్యక్షంగా ఉండి స్వయంగా తన ఆమోదాన్ని తెలుపవలసిన అవసరం గానీ లేదు. (సద్గురువు మరియు దీక్షా గురువు అనే పదాలను ఒకే అర్థం వచ్చేలా శ్రీల ప్రభుపాదులు ఉపయోగించడం ఆసక్తికరంగా ఉంటుంది) 'తాము పదే పదే బోధించిన నియమనిబంధనలను అనుసరించడం ఒక్కటే దీక్షను పొందడానికి కావలసిన అర్హత" అని శ్రీల ప్రభుపాదులు అనేక సార్లు చెప్పారు.

"దీక్షా పద్ధతి క్రమం ఇది, ఇక ముందు ఎటువంటి పాపకార్యములు చేయబోనని శిష్యుడు అంగీకరించాలి (...) ఆధ్యాత్మికాచార్యుని ఆజ్ఞలను నిర్వర్తిస్తానని ప్రమాణం చెయ్యాలి. అప్పడు గురువు, శిష్యుని రక్షణ భారాన్ని వహించి అతడికి ఆధ్యాత్మిక ఉన్నతిని కలిగిస్తాడు" (చై.చ.మధ్యలీల. 24.256 భావార్థం)

భక్తుడు : 'క్రమ బద్ధమైన దీక్షా పద్ధతి యొక్క ప్రాముఖ్యం ఏమిటి?

శ్రీ.ప్ర : 'కృష్ణుని మరియు అతని ప్రతినిధి యొక్క ఆదేశాలకు కట్టుబడి ఉండడమే, క్రమబద్ధమైన దీక్ష!

(శ్రీ.ప్ర.ఉపన్యాసము. 22.2.73 ఆర్లెండ్)

శ్రీ.ప్ర. : 'నా శిష్యుడంటే ఎవరు? మొదట అతడిని క్రమ శిక్షణతో కూడిన నియమములను పాటించనివ్వండి !

శిష్యుడు : 'అతడు పాటించాడనుకోండి. అప్పుడు ?

శ్రీ.ప్ర : అప్పుడతడు యోగ్యుడే

(శ్రీ.ప్ర. మార్నింగ్ వాక్ సంభాషణ 13.6.76 డెట్రాయిట్)

"... క్రమ శిక్షణ అనేది లేకపోతే శిష్యుడనే మాటే ఉండదు శిక్షణను పాటించే వాడే శిష్యుడు"

(శ్రీ.ప్ర. మార్నింగ్ వాక్ సంభాషణ 8.3.76 మాయాపూర్)

" 'దీక్ష' అనే పదానికి ఉన్న లక్షణమేదైనా గురువు ఈ లోకంలో దైహికంగా ఉండి తీరాలని సూచిస్తుందా?"

"లేదు. 'దీక్ష' అనేది ఒక ప్రక్రియ. దీనిని అనుసరించడం ద్వారా ఒక వ్యక్తి సకల పాపకర్మల నుండి ముక్తుడై, సర్వోత్కృష్టమైన జ్ఞానాన్ని ఉద్దీపితం చేసుకోగలుగుతాడు. అపౌరుషాలైన వేద గ్రంథాలను అభ్యసించిన వానికి మాత్రమే దీక్షా పద్ధతిని గురించిన జ్ఞానము కలుగుతుంది" (చై.చ. మధ్యలీల. 15.108 భావార్థము)

(దయచేసి 'దీక్ష' రేఖా చిత్రాన్ని చూడండి)

దీక్షా పద్ధతి సక్రమంగా కొనసాగాలంటే శిష్యుడున్న లోకంలోనే గురువు దైహికంగా ఉండి తీరాలని ఈ నిర్వచనాలలో లేదు. దానికి విపర్యయంగా శ్రీల ప్రభుపాదుల ఆదేశాలు, వ్యక్తిగత ఉదాహరణలూ అన్నీ, ఆచార్యుని భౌతిక ఉనికితో ప్రసక్తి లేకుండానే దీక్షా పద్ధతిని కొనసాగించవచ్చునని నిరూపిస్తున్నాయి.

"లౌకికమైన స్థితి ఏదీ, ఆధ్యాత్మిక జ్ఞానాన్ని స్వీకరించడానికి ప్రతిబంధించదు".
(శ్రీ మద్భాగవతం 7.7.1 భావార్థం)

ప్రకంపనలు కలిగించిన వ్యక్తి ప్రత్యక్షంగా లేనంత మాత్రాన, ఆ దివ్యనాదపు శక్తి ఎప్పటికీ తగ్గిపోదు. (శ్రీమద్భాగవతం 2.9.8 భావార్థం)

ఈ విధంగా దీక్షకు కావలసిన అంశాలన్నీ, అంటే సర్వోత్కృష్టమైన జ్ఞానము, మంత్ర స్వీకారము మొదలైనవి. గురువు ప్రత్యక్షంగా లేకపోయినప్పటికీ పరిణామాత్మకంగా అందించవచ్చు.

సంగ్రహంగా తీసుకుంటే, గురువు ఈ లోకాన్ని వదిలి వెళ్ళాక. దీక్షనిచ్చే విధానంలో అంతరాయం కలుగుతుందనడానికి ఎటువంటి శాస్త్రీయమైన ఆధారాన్ని ప్రభుపాదులు తమ గ్రంథాలలో ప్రస్తావించలేదు, అనే విషయం స్పష్టంగా (నిశ్చయంగా) తెలుస్తోంది. దీనిని విరోధించడానికి ఒక్కోసారి చారిత్రక పూర్వ నిదర్శనాలను సాక్ష్యంగా చూపించవచ్చు. కానీ ఆ నిదర్శనాలు శాస్త్రవాక్యాలు కాదు. శాస్త్రములలో ఉన్నవాటిని అవి ఉల్లంఘించలేవు. శాస్త్రములలోని ఆదేశాలను అనుసరించడమే మన సిద్ధాంతం గానీ, చారిత్రక సంప్రదాయాన్ని అనుసరించడం కాదు. ఇదొక్క అంశమే ఇస్కాన్‌ను గౌడీయ వైష్ణవ సమూహం నుండి వేరు చేసింది. భారతదేశంలో ఎంతో మంది స్మార్తబ్రాహ్మణులు, 'మన సంప్రదాయానికి విరుద్ధంగా, శాస్త్రాలను వ్యతిరేకించే రీతిలో ప్రభుపాదులు నడుచుకున్నారు'. అని విమర్శించడం పరిపాటి. ఏది ఏమైనా శాస్త్ర వాక్యాలు, శ్రీల ప్రభుపాదుల వైయుక్తిక ఉదాహరణలతో పాటు దీక్షా మార్గంలో గురువు యొక్క భౌతిక ఉపస్థితి అవసరం లేదని పూర్తిగా ఏకీభవిస్తున్నాయి.

9) ప్రస్థుత ఆదేశము (జూలై 9 నాటిది) ఏ విధమైన మున్సూచన గానీ, స్థిరత్వము గానీ లేనిది. పైగా చారిత్రక పునాది లేనట్టిది కావడం వలన దానిని తిరస్కరించాలి.

జూలై 9 నాటి ఆదేశాన్ని తిరస్కరించడానికి ఇటువంటివేవీ కారణము కాలేవు. ఎందువల్లనంటే శ్రీల ప్రభుపాదులు అనేకమైన క్రొత్త సంస్కరణలను ప్రమాణాలుగా ఏర్పరిచారు. 64 మాలలు జపం చెయ్యాల్సి ఉండగా, దానిని 16 మాలలకు సవరించారు. పెళ్ళిళ్ళు జరిపించడము, స్త్రీలను ఆలయాలలో నివశించనీయడము, గాయత్రీ మంత్రాన్ని టేపు ద్వారా

ఉపదేశించడం వంటి ఐతిహాసిక మార్పులను చేశారు. వాస్తవానికి మన పరంపరాచార్యులలో కనిపించే విశేషమైన లక్షణమేమిటంటే వారు తమదయిన రీతిలో చారిత్రక దృష్టాంతాలను విశదపరచడం, ఆ విధంగా విశ్లేషించడానికి వారు విశేషాధికారము కలిగి ఉన్నారు. అయినప్పటికీ వారు విశ్లేషించిన అంశాలు శాస్త్రనియమాలకు అనుగుణంగా లోబడే ఉంటాయి. ఇప్పటికే చెప్పినట్లుగా, గురువు ఈ లోకంలో జీవితుడై ఉండకపోయినా ఋత్వికుల ద్వారా దీక్షా పద్ధతిని అవలంబించడంలో ఎటువంటి శాస్త్ర విధినీ ఉల్లంఘించడం లేదు. శ్రీల ప్రభుపాదుల గ్రంథములు, అన్ని ముఖ్య శాస్త్ర నియమములను అనుసరించే వ్రాయబడ్డాయి. దీక్ష ఇచ్చే సమయంలో గురువు ప్రత్యక్షంగా ఉండాలనే ప్రస్థాపన ఏదీ ఆ పుస్తకాలలో సూచించబడనందువలన దానిని తప్పని సరి నియమముగా గ్రహించవలసిన అవసరం లేదు. అందువలన, శ్రీల ప్రభుపాదుల నిర్గమనం తరువాత దీక్ష ఇవ్వడానికి ఋత్విక్కులను నియమించడం అనేది. కార్యాచరణలో జరిగిన మార్పేగానీ, నియమములను అతిక్రమించడం కాదు.

శ్రీల ప్రభుపాదులు తమ ఉద్యమ విస్తరణలో ఎన్నో మార్పులను చేశారు, విశేషంగా దీక్షకు సంబంధించినంత వరకు మొదట్లో జరగకుండా ఉండే వాటినెన్నింటినో వారు ఆచరణలోకి తెచ్చారు. అయినప్పటికీ మనము వాటిని తిరస్కరించడం లేదు. (దయచేసి పుట... చదరపు గడిలో చూపించిన దానిని చదవండి) 'మార్పు చేసిన విషయాలను గురించి ప్రభుపాదులు తమ పుస్తకాలలో వివరణ ఇచ్చారు కదా!?' అని వాదించవచ్చు, అది నిజమే. కానీ ఆయన తమ పుస్తకాలలో వివరించకుండా వదిలేసిన అంశాలు కూడా ఎన్నో ఉన్నాయి. అందులోనూ ఋత్విక్ పద్ధతిని ఆయన జీవించి ఉండగానే అనేక సంవత్సరాలు కార్యాచరణలో పెట్టి చూపించడం వలన, దానిని గురించి మళ్ళీ పుస్తకాలలో చర్చించవలసిన అవసరం లేదు. 'అమలుపరుస్తున్న ఋత్విక్ పద్ధతినే, భవిష్యత్తులో ఏ విధంగా ముందుకు సాగించాలి?' అనే విషయాన్ని వారు జూలై 9 ఆదేశపత్రం ద్వారా విశదపరచారు. సంప్రదాయాన్ని గుడ్డిగా ఆచరించే విధానాన్ని ప్రభుపాదులెప్పుడూ మనకు బోధించలేదు.

"విష్ణువును సంతృప్తి పరచడం' అనే దొక్కటే మన సంప్రదాయం"

(శ్రీ.ప్ర. భగవద్గీత ఉపన్యాసం 30.7.73 లండన్)

'లేదు సంప్రదాయము, ధర్మము - ఇవన్నీ లౌకిక వాదాలు, ఉపాదులు కూడా"

(శ్రీ.ప్ర. గదిలో చేసిన ప్రసంగం. 13.3.75 టెహ్రాన్)

'మనము శ్రీల ప్రభుపాదుల నుండి గ్రహించిన ఆదేశాలను పూర్వాచార్యులెవరైనా ఇంతకు ముందు ఇచ్చి ఉన్నారా?' అన్నది అసంబద్ధమైన యోచన మన ఆచార్యులు స్వయంగా ఇచ్చిన ఆదేశాలను పరిపూర్ణంగా పాటించడమే మనకర్తవ్యం.

“ఖచ్చితమైన చారిత్రక నిర్దేశనం లేదు' అనే కారణంగా దీక్షా పద్ధతిని తిరస్కరించ దలచుకుంటే, అదే కారణంలో ఇస్కాన్‌లో ప్రస్థుతం అమలు జరుగుతున్న గురు పద్ధతిని కూడా తప్పనిసరిగా తిరస్కరించాల్సి వస్తుంది.”

దీక్షా కార్యక్రమాన్ని సమూలంగా రద్దుపరచడమో లేదా సందేహాస్పదంగా నిలిపి వేయడమో లాంటి చేష్టలు చేసే ఒక సమితి అధీనానికి లోబడి ఇంతకు ముందెప్పుడూ అనేకమంది దీక్షా గురువుల ప్రకోపం వెర్రితలలు వేయలేదు. మన పరంపరలోని ఏ గురువు కూడా మూడింట రెండొంతుల మంది సమ్మతితో ఎన్నుకోబడడం గానీ, తత్ఫలితంగా ఏర్పడిన గురువులు పాపకార్యాలను ఆచరించడంగానీ, దాని పర్యవసానంగా గురుశిష్యపరంపర నుండి వెంటనే క్రిందికి లాగెయ్యడం గానీ జరగలేదు. అటువంటి అక్రమమైన వ్యవహారాలను మేము తిరస్కరిస్తాము. ఈ తిరస్కృతి చారిత్రక ప్రమాణాల ఆధారంగా చేస్తున్నది కాదు. వారు శ్రీల ప్రభుపాదుల పుస్తకాలలో కనిపించే వైష్ణవ సిద్ధాంతాల కనీస తత్త్వాన్ని బలవత్తరంగా విరోధించడమే కాక, ప్రభుపాదుల అంతిమ ఆదేశాన్ని భంగపరచడానికి శాయశక్తులా ప్రయత్నించారు.

ఋత్విక్ పద్ధతి లాంటిదేదీ శాస్త్రాలలో గానీ, ప్రాచీన వేద గ్రంథాలలో గానీ ప్రస్తావించలేదని చెప్పడం కూడా ఇక్కడ అప్రస్థుతం. వేదశాస్త్ర ప్రమాణాల ప్రకారం శూద్రులు మరియు స్త్రీలు బ్రహ్మదీక్షకు అర్హులు కారు.

'శూద్రులకు దీక్షనివ్వకూడదు (...) ఈ దీక్ష వేద సూత్రాలకు లోబడి ఇస్తున్నది కాదు. ఎందుకంటే అటువంటి అర్హుడైన బ్రాహ్మణుడు ఇప్పుడు దొరకడం కష్టం'.

(శ్రీ.ప్ర. భగవద్గీతా ఉపన్యాసం 29.3.71 ముంబై)

ఆ విధంగా తీసుకుంటే శ్రీల ప్రభుపాదులు తమ పాశ్చాత్య శిష్యులెవరికీ 'దీక్ష' ఇచ్చి ఉండకూడదు. ఎందుకంటే వారంతా నిమ్నజాతిలో జన్మించినవారే. కానీ శ్రీల ప్రభుపాదులు శాస్త్ర ఆదేశాలను ఆమంత్రణ చెయ్యడం ద్వారా వాటిని అతిక్రమించగల శక్తివంతులు. ఒక్కొక్కసారి ఇంతకుపూర్వం ఎక్కడా అన్వయించని రీతిలో శాస్త్రనియమాలను కార్యరూపంలోకి తెచ్చారు.

"హరి, ప్రాపంచిక నియమ నిబంధనలకు లోబడిన వాడు కాదు. అందువలన అతని నుండి అధికారాన్ని పొందిన గురువు కూడా లౌకిక విధి నియమాలకు లోబడడు.".

(చై.చ. మధ్య 10.136 శ్లోకం మరియు భావార్థం)

"అందువలన దేవోత్తమ పరమ పురుషుడు మరియు ఈశ్వర పురిల అనుగ్రహము వైదిక నియమ నిబంధనలకు లోబడి ఉండదు.".

(చై.చ. మధ్య 10.137)

ముఖ్యంగా చెప్పవలసిందేమిటంటే, ఋత్విక్ పద్ధతి అద్వితీయమైనదైనప్పటికీ (కనీసం మనకు తెలిసినంతవరకు) అది శాస్త్ర నియమాలను ఏ విధంగానూ ఉల్లంఘించదు. శ్రీల ప్రభుపాదులు తమ అనుగ్రహంతో, దేశకాలమాన పరిస్థితులకు అనుగుణంగా, వినూత్న రీతిలో శాస్త్ర విధులను ఆవిష్కరించారు. అది వారి ప్రతిభకు నిదర్శనం.

శ్రీల ప్రభుపాదులు ఎంతటి అద్వితీయులో మనము పూర్తిగా గ్రహించడం లేదు. ఇంతకు మునుపు ఇటువంటి ఆచార్యులెవరూ ఈ ప్రపంచంలో లేరు. తాము వ్రాశిన గ్రంధాలు పదివేల సంవత్సరములు వరకు శాసనములవుతాయని ఏ ఆచార్యుడూ చెప్పలేదు. ఇస్కాన్ వంటి సంస్థ గతంలో ఏదీ లేదు. పూర్వమెప్పడూ లేనటువంటి అసమాన్యుడైన వ్యక్తి, అసాధారణమైనదిగా కనిపించే దీక్షా పద్ధతిని రూపొందించడం మనకెందుకంత ఆశ్చర్యాన్ని కలిగించాలి?

10) 1977 జూలై 9కి ముందు ఋత్విక్ పద్ధతిని గురించి నిర్దిష్టమైన ప్రస్తావన లేకపోవడం వలన శ్రీల ప్రభుపాదుల నిర్గమనానంతరం ఈ పద్ధతిని కొనసాగించే ఉద్దేశ్యం బహుశా లేకపోయి ఉండొచ్చు".

'శ్రీల ప్రభుపాదులు ఇస్కాన్ ఉద్యమానికి ఏ క్రొత్త అంశాన్ని హఠాత్తుగా చేర్చరు' అనే ఊహపైన ఈ అభిప్రాయం వెల్లడవుతున్నది. వాస్తవానికి ఈ అభ్యంతరమే అసంబద్ధంగా

ఉంది. ఎందుకంటే ఏ ఆదేశం అయినా క్రొత్తగా జారీ చేసిన పక్షంలో లేదా పూర్వపు ఆదేశాలకు కొంచెం భిన్నంగా ఉన్నట్లయితే దానిని తిరస్కరించాలి' అనే అర్థం ఈ వాక్యంలో స్ఫూరిస్తున్నది. కానీ సంస్థలో అందరికీ ముందుగా తెలిసి ఉంటే తప్పతాము అంతిమ దశలో ఉండగా ఎంతో ముఖ్యమైన పరిణామం కలిగించే ఆదేశాన్ని ఆయన జారీ చేసి ఉండేవారు కాదు.

ముందే వివరించినట్లు, ఋత్విక్ పద్ధతి క్రొత్తదేమీ కాదు జూలై 9 పత్రానికి ముందు కూడా దీక్షా విధి గురు ప్రతినిధుల ద్వారా జరుగుతుండేది. శ్రీల ప్రభుపాదులు దీక్షా గురువుగా ఉండేవారు. ముఖ్యంగా ప్రభుపాదుల చరమకాలానికి ముందు దశనుండి దేవాలయ అధ్యక్షులు గానీ, ఇతర ప్రతినిధులు గానీ, లేక ఒక పురోహితుడు గానీ ప్రభుపాదుల పరంగా దీక్షా విధిని నిర్వహించేవారు.

1977 జూలై 9 తరువాత కనిపించే ప్రధానమైన తేడా ఏమిటంటే క్రొత్త శిష్యులను స్వీకరించే కార్యము ప్రభుపాదుల అనుమతితో పనిలేకుండా ప్రతినిధులే చేశేవారు. క్రొత్తగా దీక్షను పొందిన వాళ్ళకు పంపే పత్రాలలో శ్రీల ప్రభుపాదుల సంతకం ఉండేది కాదు. పైగా దీక్షను గ్రహించాలని కాంక్షించే శిష్యుల పేర్లను కూడా ఋత్వికులే ఎన్నిక చేసేవారు. యధావిధిగా జరుగుతున్న కార్యక్రమానికి క్రొత్తగా చేర్చిందల్లా ఇంతకు ముందు విని ఉండని 'ఋత్విక్' అనే పదాన్ని మాత్రమే.

గురు ప్రతి నిధుల మూలంగా,నిజమైన పరంపరాచార్యునితో సంబంధం ఏర్పరిచే దీక్షా విధానమును గురించి వేలాది మంది శిష్యులకు అనుభవపూర్వకంగా తెలిసింది. జూలై 9 నాటి పత్రము 'ఋత్విక్' అనే పదాన్ని, 'ఆచార్య ప్రతినిధి' అనే అర్థంలో నిర్వచించింది. గురు ప్రతినిధుల ద్వారా గురువైన శ్రీల ప్రభుపాదుల నుండే దీక్షను స్వీకరించడం క్రొత్తదేమీ కాదు అనే సంగతి స్పష్టమవుతోంది. అనూహ్యమైన రీతిలో ఉద్యమం వృద్ధి చెందినప్పటి నుండీ శ్రీల ప్రభుపాదులు ఈ విధానాన్ని బోధించి ఆచరణలో పెట్టారు. అదే ముందుకు కొనసాగించాలి.

**'నవంబరు 14, 1977 తరువాత కూడా ఈ పద్ధతి కొనసాగుతుంది' అనే విషయం అంత దిగ్భ్రామను ఎందుకు కలిగించింది?**

చాలా మందికి పరిచితం కానప్పటికీ 'ఋత్విక్కుడు' అనే పదం క్రొత్తదేమీ కాదు. ఈ పదాన్ని గురించి, దీని నుండి ఉత్పన్నమైన వాటిని గురించి, ప్రభుపాదులు ఇప్పటికే 32 సార్లు తమ పుస్తకాలలో వివరించి ఉన్నారు. ఇప్పుడు క్రొత్తగా చేసిందేమిటంటే, అప్పటికీ అమలు జరుగుతున్న విధానాన్ని భవిష్యత్తులో కొనసాగించడం గురించి దృష్టిలో పెట్టుకుని లిఖితపూర్వకంగా ఆదేశించారు. ఇందులో కొంచెం కూడా ఆశ్చర్యపడవలసిన అంశం ఏదీలేదు. ఎందుకంటే శ్రీల ప్రభుపాదులు ఉద్యమమునకు సంబంధించిన అవసరమైన పత్రాలన్నింటినీ దస్తావేజులుగా రూపొందించ దలచుకున్నారు. అప్పటికే ఏ పద్ధతినైతే అందరూ వాస్తవంగా స్వీకరించి పాటిస్తున్నారో, దానిని అంగీకరించడానికే ఈ ఏర్పాటు.

లౌకికంగాను, ఆధ్యాత్మికంగానూ శ్రీల ప్రభుపాదుల వంటి శుద్ధ ఆచార్యులకే, ఉత్తరాధికారి ఆచార్యులుగా ఈ ఋత్విక్కులు రూపాంతరం చెందడం విడ్డూరంగానూ, హాస్యాస్పదంగానూ ఉంది. ఈ విపరీత పరిణామం ఎంతటి అఘాతాన్ని సృష్టించిందంటే, వందల కొలదీ శిష్య సమూహం ఉద్యమాన్ని వదిలేసి వెళ్ళారు. ఇంకా వేలాది మంది వారిని అనుసరించే మార్గంలో ఉన్నారు.

**<u>సారాంశము:-</u>**

శ్రీల ప్రభుపాదుల నిర్గమనానంతరం ఋత్విక్ పద్ధతిని రద్దు చేయాలనే అంశాన్నిగానీ, ఋత్విక్కులు ఉత్తరోత్తరా దీక్షా గురువులు కావాలి అనే తత్త్వాన్ని గానీ సమర్థించే ప్రత్యక్ష సాక్ష్యం ఏదీ లేదని మేము నిరూపించి చూపాము (ఎ) మరియు (బి) ఊహలను సమర్థించే పరోక్ష కారణాలున్నాయని వాదించినా, అవి ప్రత్యక్ష సాక్ష్యాధారాలను స్థానభ్రంశం చేయలేవు' అనే మా వాదన ఉండనే ఉంటుంది. ఎందుకంటే సామాన్యంగా ప్రత్యక్ష సాక్ష్యాన్నికే బలం ఎక్కువ. శ్రీల ప్రభుపాదుల మరణానంతరం ఋత్విక్ పద్ధతిని రద్దుపరచాలనే వాదాన్ని సమర్థించే పరోక్ష సాక్ష్యం కూడా కించిత్తయినా లభించడం లేదు. అందువలన:

1). మొత్తం సంస్థకు సంబంధించిన సభ్యులందరూ పాటించాలని చెప్పే ఒక ఆదేశం ఇవ్వబడింది:- ఇది ప్రత్యక్ష సాక్ష్యం.

2) మూల ఆదేశాన్ని, దాన్ని బలపరచే ఇతర ఆదేశాలను పరిశీలిస్తే అవన్నీ ఋత్విక్ పద్ధతి కొనసాగడాన్నే సమర్థిస్తున్నాయి:- ఇది ప్రత్యక్ష సాక్ష్యం.

3) తాము నిర్గమించిన తరువాత ఋత్విక్ పద్ధతిని నిలిపివేయాలని ప్రభుపాదులు చెప్పారన్నదానికి ప్రత్యక్ష సాక్ష్యం లేదు.

4) మూల ఆదేశము ఇతర ఆదేశాలు, శాస్త్ర ఆధారాలు విశేష సందర్భాలలో ఇచ్చిన ఆదేశాల నేపథ్యం, ఆదేశపు స్వరూపము, దానికి ఇచ్చిన సమయము లేదా మన ఊహలు తదితర ఏ ఆధారాన్ని చూసినా, ప్రభుపాదుల నిర్గమనానంతరం ఋత్విక్ పద్ధతిని నిలిపివేయాలని సమర్థించే ఆధారం దొరకదు సరిగదా, మూల దేశాన్ని సమర్థించే పరోక్ష సాక్ష్యాలుగా ఉపయోగపడుతున్నాయి.

పైన చెప్పిన విశ్లేషణలను గమనించి చూస్తూ దీక్షా పద్ధతిని గురించి ప్రభుపాదులు ఇచ్చిన ఆదేశాన్ని 14 నవంబరు 1977 న రద్దు పరచడం అనేది నిరంకుశము మరియు అక్రమమైన కార్యమని మేము వినమ్రంగా విన్నవించుకుంటున్నాము. (ఎ) మరియు (బి) ఊహలను సమర్థించే సాక్షాలు ఏవీ లేనే లేవని ఇస్కాన్‌లో ప్రస్తుతం ఉన్న గురు పద్ధతికి అంకురార్పణ జరిగినప్పటి నుండి మేము చెబుతూనే ఉన్నాము. శ్రీల ప్రభుపాదుల శిష్యులుగా, అనుచరులుగా మరియు దాసులుగా మనకున్న ఒకే మార్గము, వారి మూలాదేశాన్ని ఖచ్చితంగా పాలించడం.

ఈ గందరగోళానికంతా ఆధార భూతమైన మే 28 నాటి సంభాషణను ఇతర అనేక విరుద్ధమైన మాటలను మనం ఇప్పుడు పరిశీలిద్దాము.

## ది అప్పాయింట్‌మెంట్ టేప్

జూలై 9 నాటి ఆదేశానికి చేసిన (ఎ) మరియు (బి) మార్పులకు, మే 28, 1977 న వృందావనంలో జరిగిన టేపు సంభాషణ ఒక్కటే ఆధారమని జి.బి.సి. తమ జి.ఐ.ఐ.లో పేర్కొన్నది. పాఠకుల అవగాహన కొరకు ఈ మార్పులు క్రింద ఇవ్వబడ్డాయి.

**మార్పు (ఎ):-** ఋత్వికుల నియామకం కేవలం తాత్కాలికం. ఇది శ్రీల ప్రభుపాదుల నిర్గమనానంతరం రద్దు చేయబడుతుంది.

**మార్పు (బి):-** ఋత్విక్ పద్ధతి, (ప్రతి నిధులుగా వ్యవహరించడం) రద్దు కాగానే సహజంగా వారే దీక్షా గురువులవుతారు. తద్వారా దీక్ష పొందిన శిష్యులు వారి శిష్యులే అవుతారు గానీ, ప్రభుపాదుల శిష్యులు కారు.

మే 28 నాటి సంభాషణను సూక్ష్మంగా (నిశితంగా) పరిశీలించి వారు చేసిన మార్పులకు అవకాశమున్నదేమో పరిశీలిద్దాము.

జి.బి.సి. వాదనంతా కేవలం ఈ ఒక్క టేపు పైననే ఆధారపడి ఉంది. కానీ, ఈ ఒక్క సాక్ష్యాన్ని కూడా వారు వేర్వేరుగా నిరూపించ చూడడం కొంత కలత పరుస్తుంది. అవి ఈ క్రింది విధంగా ప్రచురితమయ్యాయి.

1985: నా ఆదేశాన్ననుసరించి (రవీంద్ర స్వరూప దాస్)

1990: ఇస్కాన్ జర్నల్ (జి.బి.సి)

1994: పరంపరను కొనసాగించడం (శివరామస్వామి)

1995: ఇస్కాన్‌లో గురువులు మరియు దీక్ష (జి.బి.సి)

ఒకే టేపు సంభాషణ నాలుగు విభిన్న అవతరణికలతో రూపు దిద్దుకోవడం అనేక సందేహాలకు తావిస్తున్నది. ఒకే టేపు నాలుగు రూపాలను దాల్చిందా? లేక నాలుగు టేపులున్నాయా? వీటిలో ఏ టేపు సరైనది? అని అడగడంలో ఎటువంటి తప్పలేదు. ముఖ్య సాక్ష్యమైన ఈ టేపు సంభాషణ అనేక రూపాలను ఎందుకు దాల్చినట్లు? లేక అనేక సంభాషణలను కూర్చి ఇది ఒకే టేపు చేయబడిందా? వీటన్నింటి కంటే వేరుగా మరొక టేపు సంభాషణ ఏదైనా

ఉన్నదా? సాక్ష్య పరిశీలనను ప్రారంభించకముందే తర్క విచారణ నెదుర్కొంటున్న ఇటువంటి ఆధారంతో పత్రాన్ని దిద్దవలసిన అసహాయ పరిస్థితిలో చివరికి చిక్కుకున్నాము. ఈ టేపు లోని సారంశము ఎంత వరకు విశ్వసనీయము? అనే ప్రశ్నలు ఇంకా మిగిలే ఉన్నాయి.

మొత్తానికి, ఇన్ని సంశయాలకు తావిస్తున్న ఈ టేపులోని సంభాషణను గమనించి చూద్దాము. ఇందులో విభిన్నంగా ఉన్నదానిని బ్రాకెట్లలో సూచించాము.

1) సత్స్వరూప దాస గోస్వామి: తరువాత మా తదుపరి ప్రశ్న భవిష్యత్తులో 'దీక్ష' లకు సంబంధించినది. (2) ప్రత్యేకించి, ఇక పైన మీరు మాతో ఉండకుండా పోయే పరిస్థితిని గురించి తెలుసుకోవాలనుకుంటున్నాము. (3) మొదటి రెండవ దీక్షలు నిర్వహించవలసిన పద్ధతి ఏమిటి? అని

4) శ్రీల ప్రభుపాదులు: ఇదంతా ఒక సర్దుబాటుకు వచ్చాక నేను మీతో కొందరి పేర్లను సూచిస్తాను. (5) మీలో కొందరిని కార్య నిర్వహణాచార్యులుగా నియమిస్తాను.

6) తమాల కృష్ణ గోస్వామి: అతడు ఋత్వికా చార్యుడిగా పిలువబడతాడా?

7) శ్రీల ప్రభుపాదులు: ఋత్విక్, అవును (అవును ఋత్వికులు)

8) సత్స్వరూప దాస గోస్వామి: (అయితే వారిద్దరికీ ఎటువంటి సంబంధం ఉంటుంది? దీక్ష ఇచ్చే వారికి మరియు...

9) శ్రీల ప్రభుపాదులు: అతడు గురువు, అతడు గురువు

10) సత్స్వరూప దాస గోస్వామి: కాని అతడు మీపరంగానే దీక్ష ఇవ్వాలి కదా?!

11) శ్రీల ప్రభుపాదులు: అవును, అది మర్యాద నేను జీవించి ఉండగా మరొకరు గురువు కావడానికి లేదు.

12) శ్రీల ప్రభుపాదులు: అందువలన నా తరపున నా ఆదేశం మేరకు, 'అమర ఆజ్ఞయ గురుహన' (అతడు) (గురువవుతాడు) వాస్తవానికి (13)నా ఆజ్ఞ చేత మాత్రమే గురువు కాగలుగుతాడు.

14) సత్స్వరూప దాస గోస్వామి: అయితే (తర్వాత) (వాళ్ళు) (ఒకవేళ) వాళ్ళు మీ శిష్యులుగానే పరిగణించబడతారా?

15) శ్రీల ప్రభుపాదులు: అవును వారు శిష్యులవుతారు (కానీ) (ఎందుకు) ఎవరిని... పరిగణించాలి?

16) తమాల కృష్ణ గోస్వామి: లేదు. అతడు ఈ ఋత్వికాచార్యులను గురించి అడుగుతున్నాడు. వాళ్ళు కార్య నిర్వహణ చేస్తున్నారు. దీక్ష ఇస్తున్నారు.

17) (వాళ్ళు...) దీక్షను స్వీకరించే వారు ఎవరి శిష్యులవుతారు?

18) శ్రీల ప్రభుపాదులు: వాళ్ళు అతని (ఎవరైతే దీక్షనిస్తున్నారో) శిష్యులు.

19) తమాల కృష్ణ గోస్వామి: అతని శిష్యులు?

20) శ్రీల ప్రభుపాదులు : ఎవరైతే దీక్ష ఇస్తున్నారో (వాళ్ళు నా యొక్క) (అతని) ప్రశిష్యులు..

21) సత్స్వరూప దాస గోస్వామి: అవును.

22) తమాల కృష్ణ గోస్వామి: అది స్పష్టంగా ఉంది.

23) తమాల కృష్ణ గోస్వామి: మనం దీనిని కొనసాగిద్దాము.

24) సత్స్వరూప దాస గోస్వామి: దీనికి సంబంధించి ఒక సందేహం...

25) శ్రీల ప్రభుపాదులు: నేను నిన్ను గురువుగా ఉండమని ఎప్పుడు ఆజ్ఞాపిస్తానో అప్పుడు నీవు నిజమైన గురువు అవుతావు.

26) శ్రీల ప్రభుపాదులు: అంతే.. అతడు నా శిష్యుని శిష్యుడవుతాడు. ఆలోచించిచూడు.

మనం ఇంతకు ముందే చెప్పకున్నట్లు, జూలై 9 నాటి ఆదేశం గానీ, ప్రభుపాదుల చేత సంతకం చేయబడ్డ ఇతర పత్రాలు గానీ, ఈ సంభాషణను గురించి కనీసం ప్రస్తావించడం లేదు. కానీ, జూలై 9 ఆదేశాన్ని అర్థం చేసుకోవడానికి పై చిన్న సంభాషణే అత్యంత ఆవశ్యకమైనదని జి.ఐ.ఐ. వాదిస్తున్నది.

ప్రపంచాద్యంతమూ వ్యాప్తి చెంది ఉన్న తమ ఉద్యమానికి, అసంపూర్ణంగా అసందిగ్ధంగా ఉన్న పాత టేపులలోని సారాంశం ద్వారా ఆదేశాలను శ్రీల ప్రభుపాదులు ఎప్పుడు ఇవ్వలేదు.

ఎవరికైనా ఈ ఆదేశం సందేహాస్పదంగా అనిపిస్తే, అటువంటిదే అయిన సంకీర్తనోద్యమం రాబోవు పదివేల సంవత్సరాలు కొనసాగుతుందనే విషయం గానీ, గౌడీయ మఠాల గతి ఏమయ్యింది? అనే నేపథ్యాన్ని గానీ పరికిస్తే.. శ్రీల ప్రభుపాదులు ఈ వ్యవహారాన్ని అసంబద్ధంగా నడిపించారు అని ఊహించుకోవడం సాటికాదు. కానీ ఇప్పటి జి.బి.సి. ఉనికిని ఆమోదించవలసి వస్తే.. శ్రీల ప్రభుపాదులు ఈ వ్యవహారాన్నంతటిని తమకు ఇష్టం వచ్చినట్లు నడిపించారని నమ్మవలసి వస్తుంది. జూలై 9 నాటి ఆదేశంలో తమ (ఎ) మరియు (బి) సవరింపులను సమర్థించుకోవడానికి జి.ఐ.ఐ. ఉపయోగించిన క్రింది వాక్యాన్ని సూక్ష్మంగా గమనిద్దాము?

**వ్యాకం 1-3:** ఇక్కడ సత్స్వరూప గోస్వామి. 'భవిష్యత్తులో మీరు లేనప్పుడు దీక్షా కార్యక్రమాల గురించి ప్రత్యేకంగా తెలుసుకోగోరుతున్నానని' ప్రశ్నించాడు. అందువలన ప్రభుపాదులు ఇచ్చిన సమాధానం.. 'తాము భూమిమీద ఉండనప్పటి దీక్షా కార్యక్రమ పరిస్థితిని గురించే' అనడంలో ఎటువంటి సందేహం లేదు.

**వాక్యము 4-7:** ప్రభుపాదులు సత్స్వరూపునికి సమాధానంగా 'నేను కొందరు శిష్యులను ప్రత్యేకించి దీక్షా విధిని నిర్వహించే ఆచార్యులు, లేదా ఋత్వికులుగా నియమిస్తాను' అని స్పష్టంగా సమాధానం ఇచ్చి మౌనంగా ఉండిపోయారు. ఆ విషయం గురించి మరింత వివరణను గానీ, ఎటువంటి వాఖ్యానాన్ని గానీ ఇచ్చే ప్రయత్నం చేయలేదు. అందువలన ఆ ప్రశ్నకు వారిచ్చిన సమాధానం అదే అని మనం అర్థం చేసుకోవాలి. వేరే కోణంలో దీనిని ఊహించదలచుకుంటే..

1) సత్స్వరూప దాసుని ప్రశ్నను కావాలనే తప్పుదారి పట్టించే సమాధానాన్ని శ్రీల ప్రభుపాదులు చెప్పారు... (లేదా)
2) శ్రీల ప్రభుపాదులు అతని ప్రశ్నను సరిగా వినిపించుకోలేదు. తమ జీవిత కాలంలో జరిగే జీవిత విధానాన్ని గురించే ప్రశ్నించారని ఆయన తలచి ఉండవచ్చు.

పై ఊహలలో మొదటి దానిని శ్రీల ప్రభుపాదుల శిష్యులెవ్వరూ అంగీకరించరు. రెండవ దానిని నిజమైనదిగా భావిస్తే శ్రీల ప్రభుపాదుల నిర్యాణానంతరం దీక్షా పద్ధతిని గురించి ఈ టేపు సంభాషణ ద్వారా మనకు క్రొత్తగా తెలిసేదేమీ ఉండదు. అప్పుడిక జూలై 9 నాటి పత్రాన్నే

భవిష్యత్తులో జరుపవలసిన దీక్షా ప్రక్రియ పైన వారిచ్చిన వివరణగా స్వీకరించడంలో ఎటువంటి సంశయము ఉండదు.

సంభాషణలోని మిగిలిన భాగంలో కొద్దికొద్దిగా ఈ ప్రశ్నకు సమాధానం దొరుకుతుందని ఒక్కొక్క సారి కొందరు వాదిస్తారు. కాని ఈ విధంగా తీసుకోవాలంటే వచ్చే సమస్య ఏమిటంటే, కొన్ని షరతులకు లోబడి మాత్రమే శ్రీల ప్రభుపాదులు సత్స్వరూప గోస్వామి అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చి ఉండాలనిపిస్తుంది.

* వేరే వ్యక్తులెవరైనా స్వయంగా ముందుకు వచ్చి మరికొన్ని ప్రశ్నలను అడగదలచుకున్నప్పుడు.
* అదృష్టవశాత్తు సత్స్వరూపదాస గోస్వామి అడిగిన మూల ప్రశ్నకు ఇచ్చిన సమాధానంలోనే ఉపప్రశ్నలకు తగిన సమాధానం దొరికిందనుకున్నప్పుడు.

ప్రపంచవ్యాప్తమైన సంస్థను నిర్దేశించే విషయంలో ఈ విధమైన ప్రకోపపు రీతిలో ఎవరూ మాట్లాడరు, శ్రీల ప్రభుపాదులు అసలే మాట్లాడరు. అది వారి స్వభావం కాదు. జి.బి.సి. సూచించినట్లుగా, కేవలం నాలుగు నెలలు మాత్రమే ఆచరణలో ఉండేటటువంటి ఆదేశాన్ని ఉద్యమానికి సంబంధించిన వారందరికీ పంపించాల్సి ఉండగా, దానిని ఇంత అస్పష్టంగా శ్రీల ప్రభుపాదులు చేసి ఉండేవారు కారు. రాబోవు పదివేల ఏళ్ళ పాటు కొనసాగే ఈ ఉద్యమానికి సంబంధించిన ఆదేశాలు ఇంత అస్పష్టంగా ఉండడం కూడా సాధ్యం కాదు.

(ఎ) మరియు (బి) సవరణలను సమర్థించడానికి టేపులో ఉన్న సారాంశం ఏ విధంగానూ ఉపయోగపడదని తెలుస్తోంది. శ్రీల ప్రభుపాదుల నిర్యాణానంతరం దీక్షా విధానం ఎలా ఉంటుందనే ప్రశ్నకు, ఋత్వికులను (కార్యనిర్వాహకులు) నియమిస్తానని ఆయన సమాధానం చెప్పారు. ఇది స్పష్టంగా తెలుస్తూనే ఉంది, దీనిలో అసందిగ్ధత ఏదీ లేదు. జి.బి.సి. సవరణలకు ఇది పూర్తి బిన్నంగా ఉంది. అంతేకాక జూలై 9 నాటి ఆదేశంలో 'ఇకముందు కొనసాగాలి' అనే మాటను మరింత బలపరుస్తున్నది. ఇంకా ముందుకు చదువుదాం:

**<u>వాక్యాలు 8-9:-</u>** ఇక్కడ సత్స్వరూప గోస్వామి దీక్షనిచ్చే ఆచార్యునికి, శిష్యుడికి మధ్య ఎటువంటి సంబంధం ఉండాలని అడుగుతున్నాడు. అతని ప్రశ్న ఇంకా పూర్తి కాకముందే శ్రీల

ప్రభుపాదులు 'అతడు గురువు' అని సమాధానం ఇచ్చారు. ఋత్వికులు దీక్షా గురువులు కారు. శ్రీల ప్రభుపాదులు మాత్రమే తమను తాము దీక్షనిచ్చే గురువుగా నిర్వచించుకున్నారు. జూలై 9 నాటి పత్రంలో 'దీక్ష పొందిన వారు ప్రభుపాదుల శిష్యులే అవుతారు' అని మూడుసార్లు నొక్కి చెప్పడం ద్వారా ఈ అభిప్రాయం ధృడపడుతోంది.

శ్రీల ప్రభుపాదులు 'అతను గురువు' అన్నప్పుడంతా ఋత్వికులను గురించి మాట్లాడుతున్నారేమోననే ఉత్కంఠత కలుగుతుంది. కాని శ్రీల ప్రభుపాదులు 'ఋత్విక్' అనే పదాన్ని 'ఆచార్యకార్య నిర్వాహకులుగా' అంటే ఏదైనా వైయుక్త ధర్మకార్యాలను నిర్వహించే పూజారులుగా మాత్రమే నిర్వచించారు. వాళ్ళు క్రొత్తగా దీక్ష తీసుకునే వారికి ఆధ్యాత్మిక నామాన్ని ఇవ్వడము, రెండవ దీక్ష తీసుకునేవారికి యజ్ఞోపవీతముపైన గాయత్రి పఠించడము ప్రభుపాదుల పరంగా చెయ్యవలసి ఉంటుంది. వాళ్ళు దీక్షా గురువులు కాగలరని గానీ, స్వయంగా దీక్షను ఇచ్చి శిష్యులను స్వీకరించవచ్చునని గానీ ఎక్కడా సూచించ లేదు. 'ఋత్విక్' అంటే 'ఆచార్యప్రతినిధి' అని పత్రంలో నిశ్చయంగా తెలుపబడింది. ఋత్వికులు ఆచార్యుల పరంగా పని చేసే వారేగాని, స్వయంగా ఆచార్యులయ్యే హక్కు వారికి లేదు. అటువంటప్పుడు ఋత్వికులను 'గురువులు' గా సంబోధించి, ప్రభుపాదులు విషయాన్ని ఎందువలన మరుగుపరచారు? వారంతా మొదటి నుండీ గురువులే అయినట్లయితే వారిని దీక్షా గురువులుగా గుర్తించడానికి అడ్డేమున్నది?

ఆధ్యాత్మికమైన లేదా కార్యాచరణకు సంబంధించిన విషయాలను, మరియు ఆచార్యుని ఆయన స్థానాన్ని గురించి చర్చించేటప్పుడు, శ్రీల ప్రభుపాదులు మూడవ వ్యక్తి స్థానంలో నిలచి మాట్లాడేవారు. సత్స్వరూప గోస్వామి ఈ సందర్భంలో ఆ విధంగా ప్రశ్నించారు గనుక, ప్రభుపాదులు కూడా ప్రత్యేకంగా అదే విధంగా సమాధానం ఇచ్చారు.

తమ ప్రతినిధులైన ఋత్వికుల ద్వారా క్రొత్త శిష్యులను స్వీకరించే దీక్షా గురువు శ్రీల ప్రభుపాదులే అని మనం అంగీకరిస్తే మాత్రమే ఈ సంభాషణకు సరైన అర్థం గోచరిస్తుంది.

శ్రీల ప్రభుపాదులిచ్చిన సమాధానాలు సుస్పష్టంగా ఉన్నప్పటికీ ప్రశ్నలు అడిగేవారి బుర్రలోనే ఏదో తికమక ఉన్నట్లుగా అనిపిస్తుంది. 10 వ వాక్యంలో సత్స్వరూప దాస గోస్వామి 'కాని

అతడు మీ పరంగానే ఇస్తాడు కదా' అన్న వాక్యంలో 'అతడు' అనే పదం 'ఋత్వికుడి' ని సూచిస్తున్నది, కాని శ్రీల ప్రభుపాదులు చెబుతున్నది మాత్రం తమను గురించే, ఎందుకంటే ఋత్విక పద్ధతిలో కూడా దీక్షా గురువు ఆయన ఒక్కరే. సత్స్వరూప గోస్వామి సందేహాలను తొలగిస్తూ, ముఖ్యంగా అతడు తెలుసుకోవాలనుకున్న ఋత్వికుల భవితవ్యాన్ని గురించి కూడా తమ తరువాతి సమాధానంలో ప్రభుపాదులు స్పష్టం చేశారు.

**వాక్యాలు 11-13:-** ఈ వాక్యాలలోని సాక్ష్యం ఆధారంగానే దిద్దుబాటు (ఎ) జరిగిందని జి.ఐ.ఐ. చెబుతుంది. సవరణలకు అనువైన సాక్ష్యం నిజంగా ఉన్నదా? లేదా? తెలుసుకునే ముందు 1-7 వరకు ఉన్న వాక్యాలను గుర్తుచేసుకోవాలి.

11-13 వాక్యాలు దిద్దుబాటు (ఎ) ను స్థిరపరుస్తుయని చెప్పాలంటే 1-7 వరకు ఉన్న వాక్యాలు ఆ సారాంశాన్ని పూర్తిగా విరోధిస్తున్నాయి. ఈ వాక్యాల్లో శ్రీల ప్రభుపాదులు తమ నిర్గమనానంతరం కార్యనిర్వహణ చెయ్యడానికి ఋత్వికుల నియామకం ఉంటుందని సమాధానం ఇచ్చారు. 11-13 వాక్యాల ఆధారంగా (ఎ) దిద్దుబాటును నిర్ధారించాలంటే ప్రభుపాదులు, కొద్ది క్షణాల క్రితం తాము ఇచ్చిన వివరణను తామే ఖండిస్తున్నారని చెప్పాలి అదే నిజమైతే దీక్షా పద్ధతి భవితవ్యాన్ని గురించిన వివరణ ఉన్న టేపును అది నిష్ప్రయోజనం చేస్తుంది, ఎందువల్లనంటే పరస్పరం విరుద్ధంగా ఉన్న ఈ రెండు అభిప్రాయాలు ఒకే సంభాషణలో సమర్థవంతంగా ఉన్నాయి. దీని వలన మనము ఏ విధమైన సవరణలు అవసరం లేని జూలై 9 నాటి ఆదేశాన్నే తప్పని సరిగా అధికారికంగా స్వీకరించాల్సి ఉంటుంది.

ఒక వేళ నిజంగా ఇది జరిగిందనే అనుకుందాము. 'ప్రభుపాదుల దేహ పరిత్యాగం తరువాత ఋత్విక పద్ధతిని ఆపెయ్యాలి' అనడానికి సాక్ష్యాధారాలను మనం వెతుతున్నామని గుర్తుంచుకోవాలి. ఇంకో రకంగా చెప్పాలంటే ఆయన సమక్షంలో మాత్రమే వారు దీనిని నిర్వర్తిస్తారని భావించాలి.

11-13 వరకు ఉన్న వాక్యాలను చదివినప్పడు మనకు తెలిసిన సంగతి ఏమిటంటే ఋత్వికులు శ్రీల ప్రభుపాదులు ప్రత్యక్షంగా ఉన్నంతవరకు మాత్రమే ఋత్వికులుగా కార్యనిర్వహణ

చెయ్యాలి. ఎందుకంటే, శ్రీల ప్రభుపాదుల సమక్షంలో వారు గురువులుగా ప్రకటించుకోవడానికి లేదు. అత్యుత్సాహవంతులైన శిష్యులను సముదాయించవలసి వచ్చినప్పడు తాము అనుసరిస్తున్న విధానాన్నే ప్రభుపాదులు ఇక్కడ పునరుచ్చరించారు అంతే, 'గురువు ప్రత్యక్షంగా ఉన్నప్పడు శిష్యుడిగా ఉన్న వ్యక్తి ఆ గురువు పరంగా కార్యాన్ని నిర్వహించాలి' అన్నదే శ్రీల ప్రభుపాదులు రూఢిగా చెప్పిన పద్ధతి' ఆయన చెప్పనిది ఏమిటంటే తాము ఈ లోకాన్ని వదిలి వెళ్లిన తరువాత తమ పరంగా జరిగే కార్యనిర్వహణ రద్దు చెయ్యాలని తాము భౌతికంగా ఉన్నప్పడు మాత్రమే తమపరంగా కార్యనిర్వహణ చెయ్యాలని కూడా ఆయన చెప్పలేదు. భౌతికమైన తమ ఉనికికి, తమ పరంగా ఋత్వికులు కార్య నిర్వహణ చెయ్యడానికి మధ్య ఎటువంటి సంబందాన్నీ ఆయన సూచించలేదు. 'ఒక వ్యక్తి గురువు కావడానికి తాము జీవించి ఉండగా సాధ్యపడదు' అని మాత్రం తెలియజేశారు. ఈ విధంగా 'నేను జీవించి ఉన్నంతవరకు ఎవరూ గురువు కావడానికి లేదు' అనే సూచన ఒక వ్యక్తి ఋత్వికుడిగా కార్యాన్ని నిర్వహించవలసిన విధితో సంబంధాన్ని కలిగి ఉంది.

మరో విధంగా చెప్పాలంటే ఈ సంభాషణ జరిగిన సమయంలో ఋత్వికులు దీక్షా గురువులుగా కాలేకపోవడానికి ప్రభుపాదులు భౌతికంగా జీవించి ఉండడం కారణంగా కనిపిస్తోంది. కానీ శిష్యులు దీక్షా గురువులుగా బాధ్యత వహించడానికి ఇదొక్కటే అడ్డంకి కాదు అనే విషయం తరువాత వాక్యంలో మనకు తెలుస్తుంది. 12 వ వాక్యంలో 'నా ఆజ్ఞానుసారం' అనే మాటద్వారా గురువు కావడానికి శ్రీల ప్రభుపాదుల నిర్దిష్టమైన 'ఆదేశం' పైన ఆధారపడి ఉందని అర్థమవుతుంది. ఇదే అర్థంలో 13 వ వాక్యంలో 'కాని, నా ఆజ్ఞప్రకారం' అనే మాటతో దీనిని పునరుచ్చరించారు. తిరిగి 25 వ వాక్యంలో 'నేను ఆజ్ఞాపించినప్పడు' అనే మాట ద్వారా పునరుద్ఘాటించారు. 'ఇది సరైన ఆజ్ఞ అయి ఉండదు' అని ఈ వాక్యాల ద్వారా స్పష్టంగా తెలుస్తున్నది. కాకపోతే ఆయన 'నేను ఆజ్ఞాపించినప్పడు...' అని ఎందుకు అంటున్నారు?

'ఆయన నిర్గమనానంతరం గురువు కావచ్చును' అనే జి.బి.సి. వాదన సరియైన పక్షంలో "నేనిప్పడు మీకు ఆజ్ఞ ఇస్తున్నాను. నా మరణానంతరం మీరు ఋత్విక పద్ధతిని రద్దుచేసి. దీక్షా గురువులుగా కొనసాగవచ్చు" అని చెప్పి ఉండేవారు కదా? ! అలా చెప్పి ఉంటే జి.బి.సి. చెబుతున్నదానికి 'మాస్' చెప్పిన ఆచార్య తత్త్వానికి బలం చేకూరి ఉండేది. కానీ, ఆ అర్థం స్ఫురించే మాట ఏదీ మే 28 నాటి సంభాషణలో మనకు కనిపించదు.

శ్రీలప్రభుపాదులు అనేకసార్లు పునరుచ్ఛరించిన 'అమార ఆజ్ఞయ...' అనే శ్లోకం ద్వారా చైతన్య మహాప్రభువు ఇచ్చిన ఆదేశాన్ని ఋజువుగా చూపిస్తూ ముందుగానే దీక్షా గురువులయ్యే ఆదేశాన్ని పొందినట్లుగా తమ వాదనను కొనసాగిస్తారు. కానీ, ఈ ఆదేశం శిక్షా గురువులకు మాత్రమే వర్తిస్తుందని మనము తెలుసుకున్నాము. దీక్షా గురువుగా నియమింపబడే ఆదేశం ఇంకా ఇవ్వబడలేదని కూడా మనకు తెలుసు. ఎందుకంటే శ్రీల ప్రభుపాదులు 'నేను ఆదేశించినప్పడు' అంటున్నారు. అంటే ఇంకా ఆదేశం ఇవ్వలేదనే కదా! 'ఎటువంటి గురు స్థానాన్నయినా పొందడానికి ముందుగా ఆచార్యుని ఆదేశం కావాలి' అనే విషయాన్ని సూచించడానికి ప్రభుపాదులు ఈ శ్లోకాన్ని ప్రస్తావిస్తూ ఉంటారు.

1-7 వాక్యాలలో సత్స్వరూపునికి శ్రీల ప్రభుపాదులు ఇచ్చిన స్పష్టమైన సమాధానాన్ని సవరించేటటువంటి సారాంశమేదీ 11-13 వాక్యాలలో లేదు. కాబట్టి 1-7 వాక్యాలను మనం అర్థం చేసుకున్నదాంట్లో ఎటువంటి దోషము లేదు. శ్రీల ప్రభుపాదులు తమ అభిప్రాయంతో విభేదించడం లేదు. అందువలన జూలై 9 ఆదేశంలో ఎటువంటి సవరింపులు లేకుండా అలాగే ఉంటుంది.

11-13 వాక్యాల ద్వారా తెలుస్తున్నదేమిటంటే, ప్రభుపాదులు జీవించి ఉండగానే "ఋత్విక్ పద్ధతి" అమలు జరపాలని, అంతేగానీ ఆయన జీవించి ఉన్నంతవరకు మాత్రమే అమలు జరపాలని కాదు. జూలై 9 నాటి పత్రంలో 'ఇక మీదట' అనే పదం ద్వారా ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నారు. 'ఇక మీదట' (ఇంక ముందు) అనే పదం ప్రభుపాదుల భౌతిక, సాన్నిహిత్యంలో ప్రమేయం లేకుండా, ఆ రోజు నుండి ఇక ముందు కాలానికంతా అనే అర్థాన్ని సూచిస్తున్నది. ఇంకా ముందుకు చదువుదాం.

**వాక్యాలు 14-15:-** ఆసక్తికరమైన విషయం ఏమిటంటే ఈ అంశం యొక్క ప్రస్తావనలో సత్స్వరూప గోస్వామి తన సందేహాన్ని ఉత్తమ పురుషలో "అలా అయితే వారు కూడా మీ శిష్యులవుతారా?" అని ప్రశ్నించినప్పడు శ్రీల ప్రభుపాదులు. "అవును.. వారు శిష్యులు.." అంటూ భవిష్యత్తులో అందరూ తమ శిష్యులే' అని ధృవపరచారు. శ్రీల ప్రభుపాదులు చెప్పదలచుకున్నదేమిటో స్పష్టంగా తెలియకపోయినా వారు మొట్టమొదట ఇచ్చిన సమాధానం మాత్రం ఖచ్చితమైనది. ఆయనకు నేరుగా ప్రశ్నించారు. 'ఔను' అని ఆయన స్పష్టంగా సమాధానం ఇచ్చారు.

జి.బి.సి. తమ (ఎ) మరియు (బి) సవరణలను సమర్థించుకోవాలనుకుంటే, శ్రీల ప్రభుపాదులు తమ ప్రశ్నకు సమాధానంగా లేదు. వారు నా శిష్యులు కారు" అని బదులు చెప్పి ఉండేవారు. ప్రభుపాదులు ఏమి చెప్పబోయారు? అనే దానితో మనకు సంబంధము లేదు. ఆ విషయం గురించి ఎవరికీ తెలియదు. మనకు తెలిసింది, 'భవిష్యత్తులో దీక్ష తీసుకున్నవారు ఆయనకే శిష్యులవుతారా? అనే ప్రశ్నకు 'అవును' అని ఆయన ఇచ్చిన సమాధానం, ఇది (ఎ) మరియు (బి) సవరణలకు ఆశాజనకమైనదేమి కాదు.

**వాక్యాలు 16-18:-** ప్రభుపాదుల సమాధానంలో ఏదో గందరగోళం ఉందని గ్రహించిన తమాల కృష్ణ గోస్వామి వారిని అడ్డుకుని సత్స్వరూప గోస్వామి అడిగిన ప్రశ్నకు కొంత స్పష్టతని కలిగిస్తూ "ఋత్వికుల ద్వారా దీక్షపొందిన శిష్యులు ఎవరి శిష్యులుగా గుర్తించబడతారు?" అని ప్రశ్నించాడు. మళ్లీ ప్రభుపాదులు ఉత్తమ పురుషలోనే సమాధానం ఇస్తూ (ప్రశ్న ఉత్తమ పురుషలోనే ఉంది కాబట్టి) 'వాళ్ళు అతని శిష్యులు' అంటారు. 'అతను' అనే పదం ఆయనకు (శ్రీల ప్రభుపాదులు) మాత్రమే సంబంధించినది అని మనము ఇప్పటికే తెలుసుకున్నాము. ఎందుకంటే నిర్వచనానుసారంగా ఆయన మాత్రమే శిష్యులను కలిగి ఉంటారు. ఋత్వికులు స్వంత శిష్యులను స్వీకరించలేరు. అంతే కాకుండా ఆ సమాధానం ప్రభుపాదులకు సంబంధించినదే అనడానికి వారు ప్రశ్నను ఋత్వికాచార్యుల పరంగా అడిగినప్పటికీ ఆయన తమపరంగా దానిని ఏకవచనంలో (అతని శిష్యులు - ఎవరైతే దీక్షనిస్తున్నారో) సమాధానం చెప్పారు.

దీనిని ఇంకోవిధంగా చెప్పాలంటే సంభాషణ ఈ స్థితికి వచ్చే సరికి తమాల కృష్ణ గోస్వామి, భవిష్యత్తులో దీక్షా విధానాన్ని గురించి, ఋత్వికులు ఎలాగైతేనేం, దీక్షా గురువులుగా రూపాంతరం చెందడానికి అస్పష్టమైన సమయాన్ని గురించి ప్రస్తావించినట్లుగా అనిపిస్తుంది. ఈ వాదాన్ననుసరించి తమాల కృష్ణ గోస్వామి మనో భావాన్ని గుర్తించినట్లుగా శ్రీలప్రభుపాదులు, భవిష్యత్తులో దీక్ష పొందేవారు 'అతని శిష్యులవుతారు' అని సమాధానం ఇచ్చారు. వాస్తవంగా ఆయన చెబుతున్నదేమిటంటే 'ప్రస్థుతానికి ఎవరైతే ఋత్వికులుగా కాకుండా దీక్షా గురువులుగా ఉన్నారో వారి శిష్యులే అవుతారు' అని ఈ విధంగా శ్రీల ప్రభుపాదుల మరియు తమాల కృష్ణ గోస్వాముల మనసులో ఒకే విధమైన మనోభావం కలిగి ఉంటుంది' అనేది కేవలం అసంభవమైన

కాల్పనిక సిద్ధాంతము. ఇటువంటి ఊహాజనిత సిద్ధాంతంలో ఏదో ఒక సమస్య ఉండనే ఉంటుంది.

శ్రీల ప్రభుపాదులు, తాము నియమించి దలచిన ఋత్వికులను, ఋత్వికులుగానే తప్ప వేరే ఏ విధంగానూ కార్యాచరణ చేస్తారనే విషయం ఈ సంఘటన జరిగేటప్పటికి ఎక్కడా ప్రస్తావించలేదు. అటువంటప్పడు ఋత్వికుల స్థానంలో మార్పుకలుగుతుందని తమాల కృష్ణగోస్వామి ఎందుకు భావించినట్లు?

**వాక్యాలు 19-20:-** తమాల కృష్ణ గోస్వామి తన సమాధానాన్ని పునరుచ్చరణ (మరోసారి చెప్పడం) చేసినప్పడు శ్రీల ప్రభుపాదులు 'ఎవరైతే దీక్ష ఇస్తున్నారో... అతని ప్రశిష్యులు' అని సంభాషణ ముందుకు కొనసాగిస్తారు.. 'అతడు' ప్రశిష్యుడు' అని ఉన్న టేపు సారాంశాన్ని ఇది పోలుతుంది. సంభాషణలోని భావంతో కూడా ఇది కలిసిపోతుంది. (లేకపోతే దీక్షనిచ్చే వ్యక్తి తానే ప్రశిష్యుడవుతాడు! ఎవరైతే దీక్షనిస్తున్నారో... అతడు ప్రశిష్యుడవుతాడు).

ఇక్కడ వాదన ఏమిటంటే ఉత్తమ పురుషలో మాట్లాడేటప్పడు, శ్రీల ప్రభుపాదులు ఋత్వికులను గురించి చెబుతున్నారు గానీ తమను గురించి కాదు. ఈ విషయాన్ని 17-20 వాక్యాలలోని ఉత్తమ పురుష సంబోధనను ప్రథమ పురుషకు మార్చి, పరిశీలించి తెలుసుకోవచ్చు. (బ్రాకెట్లలో సూచించబడింది).

త.కృ.గో: వారు ఎవరి శిష్యులు?

శ్రీ.ప్ర : వారు (ఋత్వికులు) శిష్యులు

త.కృ.గో: వారు (ఋత్వికుల) శిష్యులు?

శ్రీ.ప్ర : (ఋత్వికుడు) దీక్ష ఇస్తున్నాడు... (ఆ ఋత్వికుని) ప్రశిష్యుడు...

ఋత్వికులు కార్య నిర్వాహకులు మాత్రమే 'ప్రతి నిధులుగా కార్యాన్ని నిర్వహించడం మాత్రమే వారి పని' అని స్పష్టంగా తెలుస్తుండగా 17-20 వాక్యాలకు మరొక విధమైన వ్యాఖ్యానాన్ని ఇవ్వచూడడం వెర్రి తనం' అని పాఠకులకు స్పష్టంగా అర్థమవుతుంది. ఋత్వికులకు స్వంత శిష్యులను కలిగి ఉండడాన్నే ఇది ప్రశ్నిస్తున్నది. (వ్యతిరేకిస్తున్నది) ప్రశిష్యుల గురించి చెప్పడం లేదు.

శ్రీల ప్రభుపాదులు ఉత్తమ పురుషలో చెప్పిన వాక్యాలను ప్రథమ పురుషలోనికి మార్చి ఆయన మాటలను మనం వక్రీకరిస్తున్నామనే అపవాదు ఉంది. కానీ శ్రీల ప్రభుపాదులు ఋత్వికులకు నిర్దేశించిన కర్తవ్య నిర్వహణలో విషయంలో మనం ఒక్క మాట మీదే నిలబడి వాదిస్తున్నాము. ఈ సంభాషణను రెండు విధాలుగా తిప్పి చెప్పే అవకాశం ఉంది.

1) దీక్షా గురువులు కానప్పటికీ ఋత్వికుల నుండి (కార్యనిర్వాహక ప్రతి నిధులు) భవిష్యత్తులో దీక్ష పొందే శిష్యులు వారి శిష్యులు గానే అంగీకరించబడతారు.

2). భవిష్యత్తులో క్రొత్తగా దీక్ష పొందే శిష్యులు కూడా దీక్షా గురువులైన శ్రీల ప్రభుపాదుల శిష్యులుగానే అంగీకరించబడతారు.

పై అభిప్రాయాలలో మొదటిది శుద్ధ అసంగతమైనది. అందువలన మేము రెండవ దానినే తర్క సమ్మతమైనదిగా భావించి, దానిని మాత్రమే గ్రహించాము. దీనిని ఆధారంగా చేసుకునే టేపును విశ్లేషించాము.

**<u>వాక్యాలు 25-26:-</u>** శ్రీలప్రభుపాదులు 'తాము ఆజ్ఞ ఇచ్చినప్పడు మాత్రమే ఎవరైనా గురువులు కాగలుగుతారు' అనే నిర్ద్వంద్వమైన నిర్బందనతో తమ మాటలను ముగిస్తూ అటువంటి సందర్భంలో క్రొత్తగా దీక్ష పొందిన వ్యక్తి నా శిష్యునికి శిష్యుడవుతాడు' అని చెబుతారు.

'ప్రశిష్యుడు' అనే పదాన్ని ఉపయోగించడాన్ని గురించి పెద్ద చర్చ జరిగింది. ఈ పదాన్ని ఉపయోగించడంలో శ్రీలప్రభుపాదులు వివాదాన్ని ఖండించడానికి ఒక యుక్తిని ప్రయోగించారు. దీక్షా గురువులు ఉన్నప్పడు మాత్రమే ప్రశిష్యులను స్వీకరించే అవకాశముంటుంది. ఇది నిజం. కానీ దురదృష్టవశాత్తు ఇక్కడ 'అతని ప్రశిష్యుడు' అనే పదానికి ముందున్న మాటలు అలక్ష్యం చేయబడ్డాయి. ప్రభుపాదులు ఏమి చెప్పబోయారంటే, ప్రశిష్యులను స్వీకరించగలిగే అర్హతను (దీక్షా గురువులుగా) తాము వారిని నియమించినప్పడు మాత్రమే పొందగలరు' అని మరోలా చెప్పాలంటే తమ శిష్యులకు దీక్షా గురువులయ్యే ఆజ్ఞను తాము ఇచ్చినప్పడు అతను ప్రశిష్యులను పొందగలుగుతాడు (అతని ప్రశిష్యుడు) క్రొత్తగా దీక్షాగురువుగా నియామకం పొందిన వ్యక్తి స్వంతంగా దీక్ష నివ్వడానికి అర్హుడౌతాడు. (అతడు నా శిష్యునికి శిష్యుడౌతాడు).

ఈ వాక్యం ఏ విధమైన తర్కానికి అవకాశం లేనంత సరళంగా, నేరుగా ఉన్నట్లు తోస్తుందే తప్ప, గురుత్వం పొందడానికి ఆదేశం ఎక్కడుంది? 25-26 వాక్యాలలో అయితే లేదు. అసలు ఆ సంభాషణ మొత్తం లోనూ ఎక్కడాలేదు.

వాస్తవానికి మే 28 నాటి సంభాషణలో ఎక్కడా కూడా ఫలానా వ్యక్తి ఫలానా పని చేయాలనే ఆదేశం లేదు. భవిష్యత్తులో ఋత్వికులను నియమించే ఉద్దేశ్యాన్ని మాత్రమే ప్రభుపాదులు సూచించారు. అటు తర్వాత ఋత్విజ పద్ధతిలో గురుశిష్యుల సంబంధాన్ని గురించిన కొన్ని లోతైన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వసాగారు. 'భవిష్యత్తులో ఎవరో ఒకరు దీక్షా గురువు కావడానికి తాము ఆజ్ఞ ఇచ్చే పక్షంలో పరిస్థితులు ఎలా ఉండబోతాయి?' అనే విషయాన్ని చెబుతూ ఆయన సంభాషణను ముగించారు. ఫలాని వ్యక్తులను ఫలాని కార్యాలను నిర్వహించడానికై నిర్దిష్టమైన ఆదేశాన్ని వారు మొదట జూలై 7 న ఇచ్చినా, (దయచేసి అనుబంధం చూడండి) జూలై 9 పత్రంలో దానిని ధృవీకరించినా, ఋత్వికులుగా నియమించబడిన 11 మంది దీక్షా గురువులవుతారని గానీ, ఋత్విక్ పద్ధతి ఆపి వేయాలని గానీ ప్రస్తావన ఎక్కడా లేదు.

మే 28 నాటి సంభాషణను కూలంకషంగా విశ్లేషించాక తెలిసిందేమిటంటే జి.బి.సి. చుట్టూ తిప్పి చెప్పే ఆదర్శవంతమైన ఒక వాదనను మనముందు ఉంచుతున్నదని.

ఇస్కాన్‌లోని గురువుల ప్రస్థుత స్థానాన్ని దృష్టిలో పెట్టుకొని జూలై 9 నాటి పత్రాన్ని సవరించడానికి గానూ (ఎ) మరియు (బి) సవరణలను సమర్థించడానికి మే 28 నాటి టేపు సంభాషణలోని ఆదేశాన్ని ఆధారంగా చేసుకోవాలని మాకు తెలియజేశారు. కానీ ఈ టేపు సంభాషణను ఆ మూలగ్రంగా చదివినప్పుడు 'నేను ఆజ్ఞ ఇచ్చినప్పుడు వారు గురువు తాతారు' అని శ్రీల ప్రభుపాదులు చెప్పడమే మనకు కనిపిస్తున్నది. 'నేను ఆజ్ఞాపించినప్పుడు' అన్నదే జూలై 7 మరియు 9 న జారీ చేసిన ఆదేశం అనియు, ఈ ఆదేశం ఋత్వికులను నియమించడానికే అనియు స్పష్టంగా తెలుస్తున్నప్పుడు జి.బి.సి. సూచించిన (ఎ) మరియు (బి) సవరణలను సమర్థించే ఆదేశం ఇందులో ఉందని చెప్పడం ఎలా సాధ్యమవుతుంది?

దురదృష్టవశాత్తు జి.ఐ.ఐ. వీరావేశంతో స్వీకరించి ప్రతిపాదిస్తున్న ఈ తర్కాన్నే ఆధారంగా చేసుకుంటే, మనము అసంబద్ధమైన సమస్యలో అనివార్యంగా చిక్కుకోవలసి వస్తుంది.

**<u>పై సమస్యను అర్థం చేసుకోవడానికి సహాయపడే ఒక సూచికగా దయచేసి ధారావాహిక పటాలను చూడండి.</u>**

చివరగా ఇంత మాత్రం చెప్పవచ్చు. 'సవరణలకు అవసరమైన సాక్ష్యం లేదు' అనడంతో పాటు, ఈ సిద్ధాంతంలోని పెద్ద సమస్య ఏమిటంటే ఎవరిని ఉద్దేశ్యించి ఈ ఆదేశాన్ని ఇచ్చారని చెబుతున్నారో వారి దగ్గరే ఈ సవరణలను సమర్థించే సరియైన సమాచారం లేకపోవడం.

(ఎ) మరియు (బి) సవరణలను సమర్థించే స్పష్టమైన ఆదేశం ఏదైనా మే 28 నాటి సంభాషణలో ఉండి ఉంటే, వారి చివరి పత్రంలో (జూలై 9) దీని గురించి కొద్దిపాటి సూచనైనా ఉండి ఉండేది. కానీ మే 28 సంభాషణలోని ముఖ్య ఉద్దేశ్యం శ్రీలప్రభుపాదుల నిర్గమనానంతరం దీక్షా పద్ధతులను గురించి ఏమి చేయాలన్నదే అని ఖచ్చితంగా తెలుస్తున్నది. శ్రీల ప్రభుపాదులు దీక్షా పద్దతిని గురించి వ్రాతపూర్వకమైన అంతిమ ఆదేశాన్ని ప్రకటించినప్పుడు తాము భౌతికంగా ఈ లోకాన్ని వీడకముందు ఏం చెయ్యాలి? అనే దాని గురించే చెప్పారు.

ఇంకోరకంగా చెప్పాలంటే ఏ విషయాన్ని గురించి ప్రభుపాదులను వారు సూటిగా అడగలేక పోయారో, ఆ విషయాన్ని గురించి ఆయన ఖచ్చితమైన మార్గనిర్దేశనాన్ని స్పష్టంగా ఇచ్చారు అని చెప్పవచ్చు. కానీ ఏ విషయం గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలనుకున్నారో, అంటే భవిష్యత్తులో పదివేల సంవత్సరముల వరకు 'దీక్షావిధి' నిర్వహించే ఏర్పాటు గురించిన విషయాన్ని వారు చివరి సంతకం చేసిన పత్రంలో చెప్పకుండా వదిలేశారు. పూర్తిగా సంస్థకు సంబంధించిన విషయంలో ప్రభుపాదులు ఈ విధంగా నిర్దేశనాన్నిచ్చిన ఉదాహరణ మనకెక్కడా కనిపించదు. అంటే

1) అతి ముఖ్యమైన మార్గదర్శక నిర్దేశనాలను ఇచ్చి అది ఎందువల్ల ఇచ్చారో ఆ ఉద్దేశ్యాన్ని తెలిపే వివరాలను చెప్పకుండా వదిలెయ్యడం.

2) నూతన పరిపాలనా వ్యవస్థను గురించిన ముఖ్యమైన వివరాలను కావాలనే ఇవ్వకుండా ఉండడం.

3) ఆయన ఇచ్చిన ఆదేశాలను అర్థం చేసుకుని ఆచరణలో పెట్టడానికి ఆ ఆదేశాలను గ్రహించినవారు. ఇతరుల మనసులను చదవగలిగే అనుభవశాలురు కావాలని ఎదురు చూడడం.

'భవిష్యత్తులో దీక్షా విధానాలను గురించి శ్రీల ప్రభుపాదులు ప్రత్యేకంగా ఏమీ చెప్పవలసిన అవసరం లేదు. ఎందుకంటే, వారు తమ పుస్తకాలలోను, ఉపన్యాసాలలోనూ ప్రతి ఒక్కరూ దీక్షా గురువులు కావాలని తామెలా కోరుకుంటున్నదీ అనేక సార్లు వివరించారు' అనే వాదన కూడా ఉన్నది. ఈ వాదాన్ని మేము 7 వ ఆక్షేపణలో తప్పగా నిరూపించాము (పుట 2 చూడండి)

మే 28 నాటి సంభాషణ నుండి (ఎ), (బి) సవరణలను సమర్థించే అంశాలను వెలికి తీయడానికి జి.ఐ.ఐ. మరొక ప్రయత్నం కూడా చేసింది. శ్రీల ప్రభుపాదులు 12 వ వాక్యంలో 'అమార ఆజ్ఞయ గురుహన' అనే శ్లోకాన్ని ఉపయోగించారు. ఈ శ్లోకం మే 28 సంభాషణలో వారి పుస్తకాల అనువాదానికి సంబంధించి తిరిగి చెప్పబడింది. దీని ప్రకారము ఋత్వికులయ్యే క్రమము, దీక్షా గురువులయ్యే విధానాన్ని పోలి ఉంటుంది. ప్రతి ఒక్కరూ గురువులు కావాలనే చైతన్య మహా ప్రభువు అభిమతాన్ని ప్రసిద్ధి చెందిన 'అమర ఆజ్ఞయ గురుహన' అనే శ్లోకం ద్వారా చెప్పిన విషయాన్నే శ్రీల ప్రభుపాదులు వాస్తవంగా ఇక్కడ ఏం చెబుతున్నారంటే... ఎవరైతే గురువు యొక్క ఆదేశాన్ని అర్థం చేసుకుని ఆదేపరంపరలో కొనసాగుతుంటారో ఆ వ్యక్తి గురువు కాగలడు. అందువలన నేను మీలో కొందరిని ఎన్నిక చేసుకుంటాను. (మే 28 సంభాషణ)

ఇక్కడ మనం గమనించవలసిన ముఖ్యమైన అంశాలు ఏమిటంటే

1) వాళ్ళు అర్థం చేసుకోవలసిన గురు ఆదేశం ఏమిటి? - ఋత్వికులుగా వ్యవహరించడం (ఆచార్య ప్రతి నిధులుగా వ్యవహరించడానికి నేను మీలో కొందరిని సూచిస్తాను).
2) ఋత్వికులుగా వ్యవహరించడానికి - వాళ్ళు ఎన్నికైన తరువాత ఏం చెయ్యాల్సి ఉంటుంది? (దయచేసి అనుబంధంలో జూలై 9 పత్రాన్ని చూడండి)
3) గురువు యొక్క ఆజ్ఞను పాటించడం ద్వారా వారు ఎటువంటి గురువులు అవుతారు? 'గురువులు కావాలి' అనే చైతన్య మహా ప్రభువు యొక్క ఆదేశానికి సంబంధించిన విశ్లేషణను అనుసరించి ఎవరైతే విశ్వాసంగా ఈ ఆదేశాన్ని అమలు చేస్తారో వారు తమంతట తామే శిక్షా గురువులుగా అర్హతను పొందుతారు.

**<u>'ఋత్వికులుగా మాత్రమే వ్యవహరించండి' (దీక్షా గురువులుగా కాదు) అనే గురువు యొక్క ఆజ్ఞను పాటించడం ద్వారా, ఒక వ్యక్తి తనంతతానే దీక్షా గురువుగా కూడా కార్యాచరణ చేయాలనే వైరుధ్యమైన సూచనను జి.బి.సి. ప్రస్తుతపరుస్తున్నది.</u>**

ఈ తర్కం ప్రకారము గురువు కావడానికి ఆదేశాన్ని పొందిన వ్యక్తి ఎవరైనా సరే, సహజంగానే దీక్షా గురువు కావడానికి కూడా ఆదేశాన్ని పొందినట్లే అవుతుంది. దురదృష్టవశాత్తు జి.బి.సి. దీనికి సంబంధించిన ఏ విధమైన సాక్ష్యాధారాన్ని చూపలేకపోతున్నది. మనం ఇంతకు ముందే చర్చించిన 'అమార ఆజ్ఞయ..' అనే శ్లోకం కేవలం శిక్షా గురువులుగా రూపొందే ఆదేశాన్ని మాత్రమే ఇస్తున్నది. (శిష్యులను స్వీకరించకపోవడమే అత్యుత్తమ మార్గం)

**<u>ఉపసంహారము:-</u>**

1) 'ఇక ముందు' (ఇంకమీదట) దీక్షావిధిని నడిపించడానికి జూలై 9, 1977 న శ్రీల ప్రభుపాదులు 11 మంది ఋత్వికులను నియమించినారు.

2) శ్రీల ప్రభుపాదుల నిర్గమనం తర్వాత వారి చేత నియమింపబడిన ఈ ఋత్వికులు తమ కార్యాచరణను ఆపి వేయాలి అనడానికి గానీ, జూలై 9 ఆదేశంలో మార్పులు చేయడానికి గానీ అవసరమైన సాక్ష్యం ఏదీ మే 28 నాటి సంభాషణలో లేదు.

3) 'శ్రీల ప్రభుపాదులు ఈ లోకాన్ని వదిలి పోయిన వెంటనే ఈ ఋత్వికులు దీక్షా గురువులుగా రూపాంతరం చెందాలి' అని జూలై 9 నాటి పత్రాన్ని మార్చి చెప్పే ఆదేశం ఏదీ మే 28 నాటి సంభాషణలో లేదు.

4) శ్రీల ప్రభుపాదులు నిర్గమనానంతరం ఋత్వికులు కార్యచరణ చేయాలని మే 28 సంభాషణలో ఖచ్చితంగా తెలుపబడినది.

జరిగిన ఒకే ఒక్క సంభాషణను గురించి, కనీసం నాలుగైదు వ్రాత ప్రతులు, మరియు జి.బి.సి. ఇచ్చే మూడు భిన్నమైన అర్థవివరణలు ప్రచారంలో ఉన్నాయని మనం గమనించాలి. ఈ ఒక్క కారణం మూలంగానే అనేక మంది భక్తులు ఈ సంభాషణను నిర్ణయాత్మకమైన అంతిమ సాక్ష్యంగా పరిగణించరు. పాఠకుల నిర్ణయానికి దీనిని వదిలేసేట్లయితే చట్టం ప్రకారం సంతకం చేసి, ఉద్యమానికంతటికీ పంపించిన జూలై 9 నాటి పత్రాన్నే అంతిమ ఆదేశంగా స్వీకరించాల్సి ఉంటుంది. టేపు ద్వారా నిరూపిస్తున్న విషయాలకంటే స్వయంగా వ్రాసి సంతకం

చేసిన ఉత్తరాన్ని ఎక్కువగా లెక్కలోకి తీసుకోవాల్సి ఉంటుంది. మే 28 నాటి సంభాషణను మేము ఎందువల్ల ఇంత నిశితంగా పరి శీలిస్తున్నామంటే, (ఎ) మరియు (బి) సవరణ సమర్థించే బలమైన సాక్ష్యం ఇది ఒక్కటే' అని జి.బి.సి. నొక్కిచెబుతుంది.

కానీ, సుదీర్ఘమైన ఈ విశ్లేషణ తరువాత ఇస్కాన్‌లో దీక్షా పద్ధతిని గురించి ప్రస్థుతం జి.బి.సి. ఉనికికి ఆధార స్తంభాలైన (ఎ) మరియు (బి) సవరణలను మేము తిరస్కరించాల్సి వస్తుంది. ఎందుకంటే ఆ మార్పులను సమర్థించే సాక్ష్యమే లేదు. అందువలన జూలై 9 పత్రం ద్వారా ఇచ్చిన ఆదేశాలను శ్రీల ప్రభుపాదులు దీక్షా కార్యకలాపాల పట్ల ఇచ్చిన అంతిమ ఆదేశంగా మనం అనుసరించి తీరాలి.

దీనికి సంబంధించిన మరికొన్ని ఆక్షేపణలను పరిశీలించడం సబబుగా ఉంటుందని అనుకుంటున్నాము.

**<u>మరికొన్ని ఆక్షేపణలు</u>**

1) "ఋత్వికులను ఉపయోగించుకునే విధానాన్ని గురించి ప్రభుపాదులు తమ పుస్తకాలలో ఎక్కడా ప్రస్తావించలేదు".

(1) ఋత్విక్ అనే పదాన్ని (పురోహితుడు అని అర్థము) దాని వ్యుత్పత్తులను శ్రీల ప్రభుపాదులు రచించిన గ్రంధములలో ప్రత్యేకంగా 32 సార్లు ప్రస్తావించినారు. 'దీక్ష' అనే పదాన్ని గురించి, దాని రూపాంతరాలను గురించి విడివిడిగా తమ గ్రంధాలలో 41 సార్లు ప్రస్తావించినారు. పూజా విధులలో పురోహితులను కార్యాచరణకు నియోగించే పద్ధతిని శ్రీల ప్రభుపాదులు తమ గ్రంధాలలో ఖచ్చితంగా ప్రతి పాదించినారు.

ఋత్విక్:- 4.6.1 / 4.7.16 / 5.3.2 / 5.3.3 /5.4.17/7.3.30/8.20.22/9.1.15

ఋత్విజ:- 4.5.7/4.5.18/4.7.27/4.7.45/4.13.26/4.19.27/4.19.29/5.3.15/5.3.18/ 5.7.5 /8.16.53/8.18.21/8.18.22/9.4.23/9.6.35

ఋత్విజమ్:- 4.6.52/4.21.5/8.23.13/9.13.1

ఋత్విగ్భ్యరి:- 8.16.55

ఋత్విగ్భ్యరి:- 4.7.56/9.13.3

(పై ఉదాహరణలన్నీ శ్రీమద్భాగవతం నుండి గ్రహించబడ్డాయి)

2) శ్రీలప్రభుపాదులు ఆధ్యాత్మిక తత్త్వ విచారణలను గురించి తమ గ్రంథాలలో విస్తారంగా చర్చించినప్పటికీ వాటి ఆచరణను గురించి ఎక్కువగా చర్చించలేదు. (ఉదాహరణకు విగ్రహారాధన) ఇటువంటి ఆచరణీయమైన అంశాలను శ్రీల ప్రభుపాదులు సామాన్యంగా తమ ఉత్తరాల ద్వారాగానీ, తాము స్వయంగా ఆచరించిగానీ చూపేవారు. అందువలన 'దీక్ష' అనే తత్త్వానికి 'దీక్షావిధి' ని జరుపవలసిన వివరాలకు ఉన్న వ్యత్యాసాన్ని వ్యక్తులు తెలుసుకోవడం ముఖ్యం. 'దీక్ష' అనేది ఒక ఆచరణాత్మక విధిగా ప్రభుపాదులు ఎప్పుడూ నిర్వచించలేదు, 'దీక్ష' అంటే ముక్తికి దారి చూపే 'దివ్య జ్ఞాన మార్గం' అని ఆయన వ్యాఖ్యానించారు.

'మరొక విధంగా చెప్పాలంటే, ఆధ్యాత్మికాచార్యుడు, నిద్రావస్థలో ఉన్న జీవిచైతన్యాన్ని తట్టి లేపి, తన సహజస్థితియైన విష్ణు ఆరాధనలో నిమగ్నమయ్యేలా ప్రేరేపిస్తాడు. 'దీక్ష' యొక్క ముఖ్యోద్దేశ్యం ఇదే. 'దీక్ష' అంటే ఆధ్యాత్మిక సంపూర్ణ జ్ఞానాన్ని తెలుసుకొనడం (స్వీకరించడం)

(చై.చ.మధ్యలీల 9.61, భావార్థం)

'దీక్ష' అంటే సర్వోత్కృష్టమైన జ్ఞానాన్ని అందించడం ద్వారా శిష్యుడిని ఐహికకల్మషాల నుండి తప్పించడం" (చై.చ.మధ్యలీల (4.111. భావార్థం)

'దీక్ష' అంటే ఆధ్యాత్మిక జ్ఞానాన్ని మేల్కొలిపి, పాపకర్మల వలన కలిగిన ప్రతిక్రియలన్నింటినీ తొలగించే ప్రక్రియ, ఏ వ్యక్తి అయితే అపౌరుషేయ గ్రంథాలను పఠించడంలో నేర్పరియై ఉంటాడో అతడు ఈ దీక్షా ప్రక్రియను గురించి తెలుసుకోగలిగి ఉంటాడు.

(చై.చ. మధ్యలీల 15, 108 భావార్థము)

సామాన్యంగా 'దీక్ష' అనేది ఒక సాంప్రదాయకమైన కర్మకాండ. కాని దీనిని తప్పనిసరిగా ఆచరించవలసిన అవసరం లేదు. అది కేవలం లాంఛనప్రాయం మాత్రమే.

1922 నుండి 1933 వరకు నిజానికి నేను దీక్ష పొంది ఉండలేదు. కానీ చైతన్య మహప్రభువు యొక్క మార్గాన్ని ప్రచారం చేయాలని నా మనసుకు తోచింది. దానిని గురించే

నేను ఆలోచించసాగాను. అదే మా గురు మహారాజు నాకు ఇచ్చిన దీక్ష

(శ్రీల ప్రభుపాదుల ఉపన్యాసం, 10, 12, 76 హైదరాబాదు)

'దీక్ష' అనేది ఒక లాంఛన ప్రాయమైన క్రియ నీలో అంతటి తపన, తత్పరత ఉంటే అదేనిజమైన దీక్ష. నాతో సంపర్కము లాంచనం మాత్రమే, ఇక్కడ నీ ధృడనిశ్చయమే ముఖ్యం, అదే నిజమైన దీక్ష (బి.టి.జి. భగవంతుని కొరకు అన్వేషణ)

'... పరంపరాను గతమైన శిష్యరికం అంటే అధికారికంగా దీక్షను గ్రహించడం' అని ఎల్లప్పడూ ఒకే అర్థం కాదు. గురు శిష్యపరంపర అంటే, పరంపరకు సంబంధించిన సిద్ధాంతాన్ని స్థిరంగా స్వీకరించడం" (శ్రీల ప్రభుపాదులు దినేష్‌కు వ్రాశిన ఉత్తరం 31-10-69)

"హరేకృష్ణ మంత్రాన్ని జపించడమే మన ప్రథమ కర్తవ్యం, అదే నిజమైన దీక్ష. మీరు నా ఆదేశాన్ని పాటిస్తున్నట్లయితే నా నుండి దీక్షను స్వీకరించారనే అర్థం".

(శ్రీల ప్రభుపాదులు తమాల కృష్ణకు వ్రాసిన ఉత్తరం 19-08-68)

"దీక్ష కావచ్చు, కాకపోవచ్చు అది వేరే సంగతి, ముఖ్యంగా కావలసింది జ్ఞానం... జ్ఞానం 'దీక్ష' అనేది ఒక లాంఛనమైన క్రియ ఉదాహరణకు విద్యార్జన కొరకు పాఠశాలకు వెళతారు. పాఠశాలలో చేరడం అనేది ఔపచారికం. అదేమంత ముఖ్యమైన సంగతి కాదు".

(శ్రీల ప్రభుపాదులు ఇచ్చిన ఇంటర్వ్యూ 16-10-76 ఛండీఘర్)

శ్రీ.ప్ర. :- నాశిష్యుడు ఎవరు? మొదట అతడు శిష్యరికానికి సంబంధించిన కఠోర క్రమ శిక్షణకు బద్ధుడై ఉండాలి.

శిష్యుడు:- ఎప్పుడైతే క్రమ శిక్షణను పాటిస్తారో అప్పుడతడు ..

శ్రీ.ప్ర :- అప్పుడతడు అర్హుడు

(శ్రీలప్రభుపాదుల ప్రాత:కాల వ్యాఖ్యాళి, 13-06-76 డెట్రాయిట్)

"... క్రమ శిక్షణ అనేది లేకపోతే, శిష్యుడయ్యే అవకాశమే లేదు. శిక్షణ ఉన్నప్పుడే శిష్యుడు కాగలుగుతాడు".

(శ్రీల ప్రభుపాదుల ప్రాత:కాల వ్యాఖ్యాళి 8-3-76 మాయాపూర్)

"క్రమ శిక్షణను పాటించని వ్యక్తి శిష్యుడు కాలేడు".

(శ్రీమద్భాగవతం ఉపన్యాసం 21-1-74)

సాంప్రదాయ క్రియ అయిన దీక్షా విధి లాంఛన ప్రాయమైనప్పటికీ, శిష్యుడైననాడు ఈ దీక్షకు కట్టుబడి. ధృఢంగా తన మనస్సును స్థిపరచుకోవడానికిగాను, ఈ క్రియను కార్యాచరణకు తీసుకురావడమైనది. అటువంటి కట్టుబాటు (ఒడంబడిక) లో ఇవన్నీ చేరి ఉన్నాయి.

* సకల కల్మషాల నుండి బయటపడి, విశుద్ధమైన జ్ఞానాన్ని స్వీకరించడం.
* దీక్షా గురువు యొక్క ఆదేశాన్ని పాటించాలనే దృఢమైన నిశ్చయాన్ని కలిగి ఉండడం.
* ఆధ్యాత్మిక గురువు యొక్క ఆజ్ఞలను ఉత్సాహంతో పాటించదలచడం.

'దీక్షా విధి అనేది కేవలం ఒక సాంప్రదాయకమైన కార్యం, అది అత్యగత్యమైన దేమీ కాదు' అని శ్రీల ప్రభుపాదులు స్పష్టంగా చెప్పారు. అంతేకాకుండా విధియుక్తంగా దీక్షనిచ్చే కార్యక్రమం అనేక అంశాలతో కూడి ఉంటుంది.

1) సంస్థలోని ఒక అధికారి నుండి శిఫారసు కావాలి, సాధారణంగా దేవాలయ అధ్యక్షుడు
2) ఋత్వికుడిగా ఉన్న వ్యక్తి యొక్క అంగీకారం కావాలి.
3) హోమంలో పాల్గొనాలి.
4) ఆధ్యాత్మిక నామాన్ని స్వీకరించాలి.

(2) మరియు (4) అంశాలలో మాత్రమే ఋత్వికుల ప్రమేయం అవసరమవుతుంది. తక్కిన రెండింటినీ దేవాలయ అధ్యక్షుడే నిర్వహిస్తాడు.

ఇప్పటి వరకు చెప్పిన దాన్లో 'దివ్యమైన జ్ఞానాన్ని పొందడము, పాపకర్మల పరిణామాలను తొలగించుకొనడము, హోమము చేయడము మరియు ఆధ్యాత్మిక నామాన్ని పొందడము' అనే దీక్షా విధానంలోని నాలుగు ఉపాంగాలలో దేనిని పొందడానికైనా గురు శిష్యులిద్దరూ భౌతికంగా ఈ లోకంలో ఉపస్థితులై ఉండాలని ఎక్కడా చెప్పలేదు. అంతే కాకుండా దీక్షాంగాలన్ని (ఆధ్యాత్మిక జ్ఞాన బోధన, యజ్ఞాచరణ మొదలైనవి) గురువు యొక్క పరోక్షంలో కూడా జరపవచ్చునని శ్రీల ప్రభుపాదులే ప్రయోగాత్మకంగా చేసి చూపించారు. దీక్షాంశాలన్నింటినీ తమ గ్రంథాలమూలంగాను, శిష్యుల ద్వారాను ప్రపంచానికి తెలియజేశారు. కాబట్టి ఋత్వికుల నియామకం వలన ఆధ్యాత్మిక తత్త్వాలలో ఎటువంటి మార్పు జరగలేదు. కేవలం వాటి ఆచరణలో మాత్రమే మార్పు జరిగింది.

ఋత్వికుల నియామకంలోని వివరాలను గమనిస్తూ మనం ఇప్పటి వరకు దీక్ష ఇవ్వడంలోని విధియుక్త విధానాన్ని గురించి చర్చించాము. 'దీక్ష' అనే అంశమే ఒక విధియుక్త ఉపాంగము, ఆధ్యాత్మిక ఉన్నతిని పొందడానికి 'దీక్ష' ఒక ప్రక్రియ.

(దయచేసి దీక్షా పట్టికను చూడండి)

దీక్షకు సంబంధించిన వివరాలన్నింటిని గురించి శ్రీల ప్రభుపాదులు ఆయా విషయాలకు గల ప్రాధాన్యతను అనుసరించి పరిశీలించినారు.

| అంశము | పుస్తకాలలో వివరించారా? | సంప్రదాయాన్ని అనుసరించారా? | సంప్రదాయానికి భిన్నంగా జరిగిన మార్పులు | పుస్తకాలలో వివరించిన సంప్రదాయానికి మార్పులు |
|---|---|---|---|---|
| దీక్ష | అవును | లేదు | ప్రధానంగా వాక్కు ద్వారా జ్ఞానోపదేశం చేశారు. భౌతికమైన ఉనికితో కాదు. వ్యక్తిగతమైన పరీక్షను కొద్దిగా ఉపయోగించారు. నూతన దీక్షా ప్రమాణాలు | కొన్ని |
| దీక్షా విధి యొక్క విధానం | లేదు | లేదు | జపమాలపైన జపించడానికి సహాయకులను నియమించడము. మ్యాగ్నటిక్ టేపు మూలకంగా గాయత్రీ మంత్రాన్ని ఉపదేశించడం | లేదు |
| ఆధ్యాత్మిక నామాన్ని ఇవ్వడం | లేదు | లేదు | హరినామ దీక్ష సమయంలో ఆధ్యాత్మికనామము ఇవ్వబడుతుంది. దీక్షానామాన్ని ఇవ్వడంలో సహాయకులు సహకరిస్తారు | లేదు |

'ఐతి హాసికంగా గాని లేక సమకాలీనంగా గానీ, దీక్షా ప్రక్రియలో ఋత్వికుల నియామకాన్ని గురించి శ్రీల ప్రభుపాదుల గ్రంథాలలో నిర్దిష్టమైన ప్రస్తావన లేదు' అనే విషయము. వారెప్పుడూ అనుసరిస్తున్న విధానానికి అనుగుణంగానే ఉన్నది. నిర్దిష్టంగా వారి గ్రంథాలలో

పేర్కొన్న అంశము ఆయన అమలుపరచిన నూతన పద్ధతికి తదనుగుణంగా ఉంది.

2) భౌతికమైన సంబంధము లేకుండా దీక్షలోని ప్రధానమైన అంశమైన పరీక్ష (గురుశిష్యుల మధ్య నడిచే పరస్పర అవగాహనకు సంబంధించి) ఏ విధంగా సాధ్యపడుతుంది?

శిష్యుడు, గురువును గుర్తించి సమీపించాలి. జిజ్ఞాసతో విషయాలను గ్రహించాలి మరియు గురువును సేవించాలి. (భగవద్గీత 4,34) అటువంటి శిష్యుని కదలికలను (నడవడి) గురువు పరీక్షించాలి. (చై.చ. మధ్య. 24, 330) ఈ శ్లోకాలను మనం జాగ్రత్తగా గమనిస్తే క్రింది అంశాలు స్పష్టంగా గోచరిస్తాయి.

* జిజ్ఞాసతో విషయాలను గ్రహించడానికి, సేవించడానికి గమనించడానికి ఏ విధమైన భౌతిక సంపర్కము అవసరం లేదు.

* భగవద్గీత (4,34) భావార్థంలో ఇవన్నీ శిష్యుడు తప్పనిసరిగా పాటించవలసిన కర్తవ్యాలని చెబుతున్నది. ఒక శిష్యుడు ఈ కార్యాలను నిర్వహించడానికి గురువు ప్రత్యక్షంగా ఉండి తీరాలనేట్లయితే నవంబరు 14, 1977 తర్వాత ఒక్కరు కూడా ప్రభుపాదుల శిష్యులుగా ఉండడానికి సాధ్యపడదు.

* శిష్యుడు జిజ్ఞాసతో ఉన్నప్పుడు మాత్రమే గురువు జ్ఞానబోధ చెయ్యడానికి సాధ్యమవుతుంది. 'శిక్ష' అనే పదానికి 'జ్ఞానాన్ని బోధించడం' అనే అర్థం కూడా ఉంది. తమ సందేహ నివృత్తి గావించుకొనడం ద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి కూడా 'శిక్ష' అనే పదం అన్వయిస్తుంది. ఈ రెండు శిక్షా విధానాలలోనూ, గురువు ప్రత్యక్షంగా ఉండి తీరాలనే నియమంలేదు (దయచేసి అనుబంధం లోని 'గురువు భౌతికంగా ఉండడం అవసరమా?' చూడండి) దీని ప్రకారం హేతుబద్ధంగా ఆలోచిస్తే, నవంబరు 14, 1977 నుండి ఎటువంటి జ్ఞానోపదేశాన్ని ఎవ్వరూ పొందలేదు అని తెలుస్తున్నది.

* 'గమనించడం' అంటే, శిష్యుడు కాదలుచుకున్న వ్యక్తి, నియంత్రిత సూత్రాలను పాలించడానికి అంగీకరించడమే. ఈ కార్యాన్ని గురు ప్రతినిధులు కూడా నిర్వహించవచ్చు.

"మన కృష్ణ చైతన్యోద్యమంలో ముఖ్యమైన అంశం ఏమిటంటే, జీవితంలో అతి ముఖ్యమైన పాపకర్మలు నాలుగింటిని, త్యజించడానికి సిద్ధపడడం (...) పాశ్చాత్యదేశాలలో శిష్యులుగా చేరడానికి వచ్చే వారిలో ముఖ్యంగా నేను గమనించే అంశం ఏమిటంటే 'నిర్దిష్టమైన ఈ నియమాలను వీరు అనుసరించగలరా?' అని" (చై.చ.మధ్యలీల. 24,330 భావార్థం)

రెండవ దీక్షను గ్రహించే శిష్యుల విషయాన్ని గురించి చర్చించేటప్పడు, దీక్షా ప్రతి నిధుల ఆవశ్యకతను గురించి మళ్ళీ ఒకసారి తెలుపబడింది.

ఈ క్రమంలో శిష్యులు కనీసం ఆరు నెలల నుండి ఒక సంవత్సరము వరకు ఆద్యాత్మికాచార్యునికి లేదా వారి ప్రతి నిధికి భక్తి యుతసేవ చేయాలి.

(చై.చ. మధ్యలీల 24.330 భావార్థం)

వాస్తవంగా ప్రతి నిధుల పాత్ర ఎంత మహోత్తరమైనదో, కొన్ని వాక్యాల తరువాత మనం తెలుసుకుంటాము.

"ఆధ్యాత్మిక గురువు, శిష్యునిలోని ఆసక్తిని ఆరునెలల పాటు లేదా ఒక సంవత్సర పర్యంతం పరిశీలించి చూడాలి".

(చై.చ. మధ్యలీల 24, 330 భావార్థం)

* శ్రీల ప్రభుపాదులు కృష్ణ చైతన్య సంఘాన్ని ఏ విధంగా స్థాపించారు? అనే విషయాన్ని మనసులో పెట్టుకుని చూస్తే పైన చెప్పిన షరతులను ఆచరణలో పెట్టడం సాధ్యం కానిదని తెలుస్తుంది. ఆయనకు ఉన్న వేలాది మంది శిష్యులలో ప్రతి ఒక్కరినీ ఆర్నెలలో, సంవత్సరమో పరిశీలించి చూడడం అసాధ్యం. అందువలన ప్రతి నిధులను ఏర్పరచడం వారి అభిమతం మాత్రమే కాదు అని వార్యమైనది కూడా 'శిష్యుడిని పరీక్షించడానికి గురువు భౌతికంగా ఉండి తీరాలి' అనేది శాస్త్రవచనమయ్యేట్లయితే అలా పరీక్షించడానికి సాధ్యమే కాని ఒక ప్రచార సంస్థను (దేశ దేశాలలో, ప్రపంచాద్యంతమూ, ఆలయాలు

శిష్యులలో కూడినది) ప్రభుపాదులు ఎందువలన స్థాపించినట్లు? శాస్త్ర పద్ధతులను ఉల్లంఘించి, శ్రీల ప్రభుపాదులు తమ ప్రచారాన్ని విజయవంతం చేసుకున్నారనే వాదన భారతదేశంలోని ఇతర గాడీయ వైష్ణవ భక్తులలో ఉన్నది.

*     తమ కార్యచరణ ద్వారా స్వయంగా ఆచార్యులు ఆచరించి చూపిన వివిధ ఉదాహరణల ద్వారా, పైన ప్రస్తావించిన అంశాలనీ దృఢ తరమయ్యాయి. ఏ విధమైనటువంటి వ్యక్తిగత పరీక్ష చెయ్యకుండానే శ్రీల ప్రభుపాదులు వారి శిష్యులలో అనేక మందికి దీక్ష ఇచ్చారు. 'దీక్షను గ్రహించడానికి తమ ప్రతినిధుల వద్దకు వెళ్ళడం అనేది. స్వయంగా తమ వద్దనుండి దీక్ష గ్రహించడం వంటిదే' అనే ఒక పద్ధతిని ప్రభుపాదులు ప్రారంభించారు. గురువుగారు ఇంకా జీవించి ఉండడం వలన, వ్యక్తి గత పరీక్షను రద్దు చేయడాన్ని సమర్థించుకోవచ్చు. ఏది ఏమైనప్పటికీ వ్యక్తి గత పరీక్ష సిద్ధాంతపరంగా జరుగుతూనే ఉంది కదా! కాని ఈ వాదనకు ఎటువంటి ఆధారము (పునాది) లేదు.

1) వ్యక్తిగత పరీక్ష లేకుండానే ముందుకు వెళ్ళవచ్చునని ఏ ధర్మగ్రంథాలలోనూ ఉల్లేఖించ లేదు. ఘటన జరిగిన తరువాత అనుకూలంగా ఉండడానికి చేసిన వాదన ఇది.

2) తమ ప్రతినిధులను ప్రత్యక్ష పరీక్ష నిర్వహించడానికి నియమిస్తూ, 'తాము జీవించి ఉన్నంతవరకు మాత్రమే వారు ప్రతి నిధులుగా ఉండగలరని, శ్రీల ప్రభుపాదులు ఎన్నడూ చెప్పలేదు. 'ప్రతి నిధులను నియమించిన వారు దైహికంగా ప్రత్యక్షితులై ఉండాలి' అనే మాటకు వస్తే ఏ శాస్త్ర సిద్ధాంతం ప్రతినిధుల నియామకాన్ని అడ్డుకుంటోంది?

3) ఈ ప్రతి పాదన మేరకు వ్యక్తిగత పరీక్ష జరిపే విధానం శాస్త్రాను సారంగా అగత్యమైనది కాదు. దీనికి పర్యాయంగా శ్రీల ప్రభుపాదులు, వారి ప్రతి నిధులనో లేదా తమ గ్రంథాలనో ఉపయోగించవచ్చునని ధృవపరుస్తున్నారు. అందువలన వ్యక్తిగత పరీక్షను ఏ సందర్భంలో చేయాలి? ఏ సందర్భంలో చెయ్యకూడదు? అనే ప్రశ్న ఇక్కడ ఉద్భవించదు.

4) భౌతిక ఉపస్థితి లేకుండానే దీక్షను ఇవ్వడం, వ్యక్తిగత పరీక్షతో అవసరం లేదని నిరూపిస్తున్నది.

శ్రీల ప్రభుపాదులు, తమ శిష్యులలో ఎటువంటి ప్రమాణాలు ఉండాలని ఆశిస్తున్నారో స్పష్టంగా తెలియజేశారు. ఆ విలువలను దేవాలయ అధ్యక్షులు మరియు ఋత్వికులు కొనసాగించేట్లు చూడాలి. శ్రీల ప్రభుపాదులు జీవించి ఉండగా ఏర్పరచిన దీక్ష ప్రమాణాలు. ఇప్పటికీ అదేవిధంగా ఉన్నాయి. దీక్షార్హతలను పరీక్షించే విషయం గురించి తమను సంప్రదించవలసిన అవసరం లేదని, శ్రీల ప్రభుపాదులు ఆయన జీవించి ఉండగానే చెప్పారు. అటువంటప్పుడు, హఠాత్తుగా మధ్యలో జోక్యం చేసుకోవాలను కుంటున్నారని మనం ఎందుకనుకోవాలి? ప్రభుపాదులు నిర్ణయించిన అర్హతా ప్రమాణాలకు, ఎటువంటి అపోహలకు తావివ్వకుండా, ఏ విధమైన మార్పులు చేయకుండా సక్రమంగా అమలు జరిగేలా నిర్ధారించుకోవాలని మా తాపత్రయం.

3) మనమైతే ప్రభుపాదులను ఆచార్యులుగా అంగీకరించవచ్చు. కానీ వారు ప్రత్యక్షంగా లేనప్పుడు, శిష్యులుగా ఆయన మనలను ఆమోదించినట్లు మనకెలా తెలుస్తుంది?

శ్రీల ప్రభుపాదులు జూలై 7 వ తేదీన ఋత్విజ పద్దతిని స్థాపించినప్పుడు 'ఋత్విక్కులు తమపరంగా శిష్యులను స్వీకరించవచ్చుననీ, ఆ విషయంగా తమను సంప్రదించవలసిన అవసరం లేదని' ఆయన తెలియజేశారు శిష్యులను పరీక్షించడంలోగానీ వారిని ఎన్నిక చేయడంలోగానీ ఆయన జోక్యం చేసుకోలేదు. ఋత్వికులకే పూర్తి అధికారము, నిర్ణయించుకోగల అవకాశము ఉన్నాయి. దీనికి శ్రీల ప్రభుపాదులు ప్రత్యక్షంగా ఉండవలసిన అవసరం లేదు.

శ్రీల ప్రభుపాదులు:- అందువలన నా కోసం ఎదురు చూడకుండా, ఎవరికైతే అర్హత ఉందని భావిస్తారో వారికి మీరు దీక్ష ఇవ్వవచ్చు అది మీ వివేకంపై ఆధారపడి ఉంటుంది.

తమాల కృష్ణ గోస్వామి:- వివేకం పైన...

శ్రీల ప్రభుపాదులు :- అవును

(శ్రీ. ప్ర. గదిలో జరిగిన సంభాషణ 7-7-77 వృందావనం)

అంతేకాకుండా తమాల కృష్ణ గోస్వామి, ఋత్వికులు ఇచ్చిన పేర్లను 'దీక్షపొందిన శిష్యులు' అనే పుస్తకంలో నమోదు చేసేవాడు. ఈ విధంగా పైకి చూడడానికైనా, ఎవరెవరు క్రొత్తగా శిష్యులయ్యారో శ్రీల ప్రభుపాదులకు తెలిసే అవకాశం ఉండేది కాదు. అప్పడెలాగైతే సంపూర్ణ నిర్ణయాధికారాలతో ఋత్వికులు కార్య నిర్వహణ చేశేవారో, అదే విధంగా ఇప్పడు కూడా కార్యనిర్వహణాధికారాన్ని కలిగి ఉంటారు.

4) "గురువు ఈ లోకాన్ని వీడకముందు దీక్షను పొందితే మాత్రమే వారిని సంప్రదించడము, జిజ్ఞాసతో విషయ సంగ్రహణ చేయడము, మరియు వారిని సేవించడము సాధ్యమవుతుందా?"

గురువు భౌతికంగా ఈ లోకంలో లేకపోయినప్పటికీ వారితో సంబంధము, విషయాలను జిజ్ఞాసతో గ్రహించడము. సేవించడము సాధ్యమేనని పై వాక్యము అంగీకరిస్తున్నది. గురువు ఈ లోకాన్ని వీడకముందు దీక్షను పొంది ఉంటే మాత్రమే ఇది సాధ్యపడుతుందనడం కేవలం కల్పన. శ్రీల ప్రభుపాదుల పుస్తకాలలో దీనికి సంబంధించిన ఎటువంటి ఆధారమూ లేక పోవడం వలన దీనిని అలక్ష్య పరచవచ్చు. దీక్షను పొందడం అంటే కేవలం సాంప్రదాయ బద్ధమైన ఒక ప్రక్రియ మాత్రమే కాదు. దీక్షను పొందగోరిన శిష్యునికి ఆచార్యుని నుండి లభించేదివ్యమైన ఆధ్యాత్మిక జ్ఞానం. (సకల పాపకర్మలను తొలగించేది కూడా).

"... గురుశిష్యపరంపర అంటే కేవలం ఒక వ్యక్తి విధియుక్తంగా దీక్షనివ్వడం అని అర్థంకాదు. పరంపరాను గతమైన నిర్ణయాలను శిష్యుడు శిరసావహించడమే, గురు శిష్య పరంపరకు నిజమైన అర్థము".

(శ్రీల ప్రభుపాదులు దినేష్‌కు వ్రాసిన ఉత్తరం 31-10-69)

ఒక వ్యక్తి దీక్షను పొందినాడా? లేదా? అనడం ఎలా ఉన్నా, ముఖ్యమైన సంగతి జ్ఞానం... జ్ఞానం.. దీక్షా ప్రక్రియ లాంఛన ప్రాయమైనది. ఏ విధంగా అయితే నీవు పాఠశాలకు వెళ్లేది విద్యను అభ్యసించడానికి, పాఠశాలలో చేరడం అనేది లాంచన ప్రాయమైనది. అదేమంత ముఖ్యమైన విషయం కాదు.

(శ్రీల ప్రభుపాదులతో సందర్శనం (ఇంటర్వ్యూ) 16-10-76 చండీఘర్)

'తప్పనిసరి ప్రాముఖ్యత లేని హోమము నిర్వహించే సమయంలో, గురువు ప్రత్యక్షంగా పాల్గొనక పోయినట్లయితే, ఆధ్యాత్మిక ప్రక్రియ అయిన దీక్షా విధానంలో బలం ఉండదు' అని వాదించడం అసంబద్ధం అవుతుంది. ఎందువల్లనంటే.

* దీక్షా విధిని నిర్వహించే కార్యక్రమాలను ఎన్నో సార్లు శ్రీల ప్రభుపాదులు హాజరయ్యే వారు కాదు. అలాంటి విధులను ఆయన ప్రతి నిధులుగా ఆలయ అధ్యక్షులు మరియు సన్యాసులు, ఋత్వికులు నిర్వహించేవారు.
* సుమారు రెండు దశకాల కాలం నుండీ, ఆచార్యులైన శ్రీల ప్రభుపాదులు మన మధ్య లేకపోయినప్పటికీ వేలాది మంది భక్త జనులు దీక్షా విధి వలన ఫలితాన్ని పొందుతున్నారు అనే విషయాన్ని అంగీకరిస్తారు.

'దీక్షను ఇచ్చే సమయంలో శ్రీలప్రభుపాదులు హాజరు కాకపోయినప్పటికీ అప్పటికి వారు జీవించే ఉన్నారు కదా!' అని వాదించవచ్చు, అలాంటప్పడు దీక్షా ప్రక్రియలో గురువు యొక్క భౌతిక ఉపస్థితి తప్పనిసరైనదా? ఈ వాదాన్ని సమర్థించే ఒక్క నియమాన్ని కనీసం శ్రీల ప్రభుపాదుల గ్రంథాలలో చూపించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

'పైయుక్తంగా దీక్షా విధి జరిగే సమయంలో భూమండల పరిధికి మించని దూరంలో గురువు ఉన్నట్లయితే దీక్షా కార్యాన్ని నిర్వహించవచ్చు.

ఇటువంటి ఆదేశాన్ని వెలికి చూపగలిగే సమర్థత ఇప్పటి వరకు అయితే ఎవరికీ లేకపోయింది. దీనికి ప్రతిగా దీక్షాపరంగా ఇచ్చేటటువంటి ఉదాహరణ పై మాటను ఖండించేలా ఉంది.

"అందువలన మనువుతో గానీ, మనువు కుమారుడైన ఇక్ష్వాకునితో గానీ సంపర్కం పెట్టుకోవడం కష్టమైన పనేమీ కాదు. అప్పట్లో దానికి తగిన వ్యవస్థ ఉండేది. ఆకాశవాణి సాధనం ఎంత అద్భుతంగా ఉండేదంటే ఒక గ్రహాన్నుండి మరొక గ్రహానికి సులభంగా వారు వర్తమానాన్ని పంపించగలిగేవారు."

(శ్రీల ప్రభుపాదుల గీతోపన్యాసం 24-08-68)

'దీక్షావిధికి గురుశిష్యుల మధ్యనున్న భౌతిక అంతరం అడ్డంకి కాబోదు' అని పై వాక్యాల వలన తెలుస్తున్నది.

5) "మీరు చెబుతున్నది క్రిస్టియన్ మత ధర్మానుసారంగా ఉన్నదనే అనుమానం వస్తోంది!".

(1) ఋత్విక పద్ధతిని ప్రతిపాదిస్తున్నది మేము కాదు, జూలై 9 న తమ అంతిమ ఆదేశంగా శ్రీల ప్రభుపాదులు దీనిని ఇచ్చారు. ఇది క్రిస్టియన్ మతానుసారంగా ఉన్నట్లు కనిపిస్తున్నప్పటికీ గురువు ఆజ్ఞాపించారు కాబట్టి దానిని పాటించడం మన ధర్మం.

(2) క్రైస్తవులు ఏసుక్రీస్తును తమ గురువుగా పొంది, ఆ మార్గాన్ని అనుసరించడాన్ని శ్రీల ప్రభుపాదులు స్పష్టంగా ఆమోదించినారు. 'ఎవరైతే ఏసుక్రీస్తు యొక్క బోధనలను అనుసరిస్తారో వారు క్రీస్తు యొక్క శిష్యులౌతారు. ఆ మార్గాన్ని అనుసరించడం ద్వారా జీసస్ క్రైస్ట్ ఇచ్చేటటువంటి అత్యుత్తమ ముక్తిని పొందగలుగుతారు' అని ప్రభుపాదులు చెప్పారు.

మధుద్విష:- క్రిస్టియన్లు, అధ్యాత్మికాచార్యుని సహాయం లేకుండా కేవలం జీసస్ క్రైస్ట్ యొక్క బోధనలను పాటించడం ద్వారా ఆధ్యాత్మిక ఉన్నతిని అందుకోగలరా?

శ్రీలప్రభుపాదులు:- నీ ప్రశ్ననాకు అర్థ కావడం లేదు.

తమాల కృష్ణ గోస్వామి:-ఈ యుగంలో క్రిస్టియన్లు ఆధ్యాత్మిక గురువు లేకపోయినప్పటికీ బైబిలు చదవడం మరియు జీసస్ మాటలు పాటించడం ద్వారా ఆధ్యాత్మిక ఉన్నతిని చేరుకో..

శ్రీలప్రభుపాదులు:- ఎప్పుడైతే నీవు బైబిలు చదువుతున్నావో.. అప్పుడు ఆధ్యాత్మికాచార్యుని అనుసరిస్తున్నావని అర్థం గురువు లేకుండా అని ఎలా చెప్పగలరు? మీరు బైబిలు చదువుతున్నారంటే జీసస్ యొక్క ఆదేశాలను ఆచరిస్తున్నావని అర్థం అటువంటప్పుడు గురువు లేరు అనుకునే అవకాశం ఎక్కడుంది.

మధుద్విష:- జీవించి ఉన్న గురువును గురించి నేను ప్రస్తావిస్తున్నాను.

శ్రీల ప్రభుపాదులు:- సద్గురువు ఉనికిని గురించి ప్రశ్నించడం... ఆధ్యాత్మికాచార్యుడు నిత్యుడు. ఆధ్యాత్మికాచార్యుడు శాశ్వతుడు... కానీ నీ ప్రశ్న 'గురువు లేకుండా' అని నీ జీవితంలో ఏ దశలోనూ నీవు గురువు లేకుండా ఉండలేవు. ఈ గురువు కాకపోతే మరొక గురువును నీవు స్వీకరించి ఉండవచ్చు. అది

వేరే విషయం కానీ, గురువును తప్పనిసరిగా అంగీకరించి తీరాలి. నీవు చెప్పినట్లు బైబిలును చదవడం ద్వారా, నీవు బైబిలు చదువుతున్నప్పుడు ఏసు ప్రభువు మార్గంలో ఉన్న ఒక పూజారిని గానీ, లేదా మతాచార్యుడిని గానీ గురు ప్రతినిధిగా అనుసరిస్తున్నావని అర్థం.

(ఉపన్యాసం 2010 68 సియాటిల్)

ఏసు ప్రభువును అనుసరించే భక్తులు తమ మరణానంతరం స్వర్గలోకాన్ని చేరుకుంటారు. అంతే స్వర్గం కూడా ఐహిక జగత్తులోని ఒక లోకం. ఏ భక్తుడైతే 'టెన్ కమాండ్‌మెంట్స్' ను ఖచ్చితంగా పాలిస్తాడో (...) అతడు భౌతిక ప్రపంచంలో ఉన్నతమైన స్వర్గలోకాలను చేరుకుంటాడు.

(శ్రీలప్రభుపాదులు భగవాన్‌కు వ్రాసిన ఉత్తరం 2-3-70)

"వాస్తవానికి జీసస్ క్రైస్ట్ నుండి మార్గదర్శనం స్వీకరించిన వారు, తప్పకుండా ముక్తిని పొందగలుగుతారు" (పరిపూర్ణప్రశ్నలు, పరిపూర్ణ సమాధానాలు, అధ్యాయం 9).

"... క్రైస్తవులు మహాపురుషుడైన క్రీస్తును అనుసరిస్తున్నారు. 'మహాజనోయేన గతః సపంథా, మరొక మహాత్ముడిని అనుసరించండి (...) క్రైస్తవులు ఏసునూ, మహ్మదీయులు మహమ్మద్ ప్రవక్తనూ ఆచార్యులుగా అనుసరిస్తున్నారు. అదే విధంగా మీరు కూడా ఒక ఆచార్యుడిని అనుసరించండి(...) ఏవం పరంపరా ప్రాప్తమ్".

(శ్రీల ప్రభుపాదుల గది సంభాషణ 20-5-75 మెల్‌బోర్న్)

3) 'క్రైస్తవుడిలాగా' ఉండడానికి అని చూపుతున్న ఈ అభ్యంతరం హాస్యాస్పదం. ప్రస్థుతం ఇస్కాన్‌లోని గురుపద్ధతి, స్వయంగా కొన్ని క్రైస్తవ కార్యాచరణలను స్వీకరించి ఉంది.

జి.బి.సి. సదస్యులు గురు పద్ధతికి ఓటు వేయడం అనేది మతాదికారుల కాలేజి వారు క్యాథలిక్ చర్చిలోని పోపు కు ఓటు వేసినట్లుగా ఉంది.

"ఎన్నికల కార్యాచరణ విధానం (...) ఓటువేసే సదస్యుల చేత నియమితులైన వ్యక్తి (...) గురుపదవికి అభ్యర్థిగా ఉండేవాడు (...) మూడింట రెండువంతుల ఓట్లతో (...) గురు పీఠాలకి ఎన్నుకోబడతాడు (...) జి.బి.సి లోని సదస్యులందరూ గురు పదవికి అభ్యర్థిగా పోటీ చేయవచ్చు" (జి.బి.సి యొక్క నిర్ణయం)

“అదే విధంగా జి.బి.సి. తమను తామే ‘అత్యుత్తమమైన మత ప్రమాణాలు గల వ్యవస్థ’ అని చెప్పకుంటుంది. (బ్యాక్‌టు గాడ్ హెడ్ 1990-1991) మళ్ళీ క్రిస్టియన్ పరిభాష” ప్రత్యేకమైన ఈ క్రైస్తవ సిద్ధాంతాలను జీసస్ ఎక్కడా బోధించ లేదు. ప్రభుపాదులు వీటినన్నింటిని సమూలంగా ఖండించారు.

“ప్రాపంచికమైన ఓట్లకు వైష్ణవాచార్యుని ఎన్నుకునే అధికారము లేదు. వైష్ణవ ఆచార్యుడు స్వయం ప్రకాశకుడు. అతనికి ఏ విధమైన న్యాయాలయ తీర్పు అవసరం లేదు.”

(చై.చ. మధ్యలీల. 1,220 భావార్థము)

వంశ పారపర్యంగా వచ్చినవారిని గానీ, సామాజిక ఆచారంతో గానీ లేదా మతాచార్యులైన వారిని గానీ ఆధ్యాత్మిక గురువుగా స్వీకరించ కూడదని శ్రీల జీవగోస్వామి ఉపదేశించారు.

(చై.చ. ఆదిలీల 1,35 భావార్థము)

6. ఋత్వికులు ఒక పద్ధతిగా దీక్షను ఇస్తారు. శ్రీల ప్రభుపాదులు కేవలం మన శిక్షా గురువులు మాత్రమే.

(1) ఋత్వికులు నిర్వహించవలసిన కార్యము, దీక్షా గురువు నిర్వహించే కార్యానికి భిన్నమైనది. శిష్యులకు దీక్షను ఇచ్చే కార్యంలో దీక్షా గురువుకు సహాయపడడం మాత్రమే ఋత్వికుని విధి, తనంతతాను శిష్యులను స్వీకరించడం కాదు.

(2) ఋత్వికుడు దీక్షా కార్యక్రమంలో పర్యవేక్షణను, అంటే శిష్యులకు ఆధ్యాత్మిక నామాన్ని ఇవ్వడం లాంటివి చేస్తుంటాడు. హోమాన్ని కూడా అతడు నిర్వహించ వలసిన అవసరం లేదు. సాధారణంగా ఆలయ అధ్యక్షులే ఈ కార్యాన్ని నిర్వహిస్తారు. అంతమాత్రాన ‘దీక్షా గురువుగా వారినెవ్వరూ గుర్తించడం లేదు.

(3) తాము ఏవిధంగా ఉండాలనుకుంటున్నారో ఆ విధంగా మనం శ్రీల ప్రభుపాదులను ఎందుకు ఉండనివ్వడం లేదు! ఆయన మన శిక్షా గురువులైన మాట వాస్తవమే. కాని జూలై 9 నాటి పత్రంలో వారు స్పష్టంగా చెప్పినట్లు ఆయన మన ‘దీక్షా గురువులు’ కూడా.

(4) శ్రీల ప్రభుపాదులు మన ప్రధానమైన శిక్షా గురువు. అదే క్రమంలో వారే మన దీక్షా గురువు కూడా ఎలాగంటే.

* ఆయన మనకు దివ్యమైన ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ఇస్తున్నారు. - దీక్షకు నిర్వచనం ఇదే.

* ఆయన మనలో భక్తిలతా బీజాన్ని నాటారు - దీక్షకు నిర్వచనం.

ప్రచార కార్యాన్ని నిర్వహించడం, మరియు పుస్తక వితరణ చేయడం మొదలైన కార్యక్రమాల ద్వారా భక్తులు కూడా పై రెండు కార్యాలలో తమ సహకారాన్ని అందిస్తారు. కానీ వారు గురువులు కారు, వర్త్మ ప్రదాశక గురువులవుతారు. అయినప్పటికీ ఇటువంటి సేవద్వారా వారు ముక్తాత్ములు కాగలుగుతారు.

5) ప్రాముఖ్యత చెందిన శిక్షాగురువే సాధారణంగా దీక్షా గురువు కాగలుగుతాడు. ఎలాగంటే.

"శ్రీల ప్రభుపాదులు ఇస్కాన్‌లోని భక్తులందరికీ మూల శిక్షా గురువు (...) శ్రీల ప్రభుపాదుల ఉపదేశాలే ఇస్కాన్ లోని ప్రతి ఒక్క భక్తునికి ఆవశ్యకమైన బోధనలు."

(జి.బి.సి. నిర్ణయాలు సంఖ్య. 35.1994)

"సాధారణంగా ఏ ఆధ్యాత్మికా చార్యుడైతే తన శిష్యుడికి నిరంతరం ఆధ్యాత్మిక ప్రబోధాన్ని చేస్తుంటాడో తరువాత అతడే దీక్షా గురువు కాగలగుతాడు".

(చై.చ. ఆది లీల. 1, 35 భావార్థం)

" శిక్షా గురువు గానీ, లేక దీక్షా గురువు గానీ, తమ బోధనల ద్వారా శిష్యుడికి సరియైన మార్గదర్శనం చెయ్యడం అతని ధర్మం, గురువు నుండి పొందిన ఆదేశాలను సక్రమంగా ఆచరించడం శిష్యుని కర్తవ్యం. శాస్త్ర విధుల ప్రకారం శిక్షా గురువుకు మరియు దీక్షా గురువుకు ఎటువంటి బేదము లేదు. సాధారణంగా శిక్షా గురువే అటు తర్వాత దీక్షా గురువు కాగలుగుతాడు.

(శ్రీ మద్భాగవతం 4,12,32 బావార్థం)

7) శ్రీల ప్రభుపాదులు ప్రతి ఒక్కరికీ శిక్షా గురువులైనట్లయితే మళ్ళీ వారు దీక్షా గురువులు కూడా ఎలా కాగలుగుతారు?

దీక్షా మరియు శిక్షా గురువు అనే గందరగోళం కలగడానికి ముఖ్యకారణము, వారు నిర్వహించే కార్యాలను వారి నామధేయాలతో గుర్తించడం ద్వారా కలిగే తికమకయే. ఈ కారణంగా 'కేవలం శిక్షా గురువు మాత్రమే శిక్షణ ఇస్తాడు గానీ. దీక్షా గురువు కాదు అనే అర్థంలో భ్రమపడవలసి వస్తుంది. ఇంతకు ముందే ప్రభుపాదులు ప్రస్తావించిన శ్లోకం ద్వారా దీక్షా గురువు కూడా శిక్షణ ఇస్తాడని స్పష్టమవుతున్నది. కానప్పడు, దివ్యమైన జ్ఞానాన్ని దీక్షా గురువు ఎలా అందించగలుగుతాడు?

ప్రద్యుమ్న:- గురు - పాదాశ్రయం: ఒక వ్యక్తి మొదట గురువు యొక్క చరణ కమలాలను ఆశ్రయించాలి. తస్మాత్ కృష్ణ - దీక్షాది - శిక్షాణామ్. తస్మాత్: ఆ గురువు నుండి, కృష్ణ దీక్షాది -శిక్షణమ్: కృష్ణ దీక్షను శిక్షను, రెండింటినీ తీసుకోవాలి.

శ్రీల ప్రభుపాదులు: 'దీక్ష' అంటే, 'దివ్యజ్ఞానమ్ క్షపయతి, ఇతి దీక్ష' దివ్యమైన అత్యున్నతమైన జ్ఞానాన్ని తెలియజేసేదే 'దీక్ష'. ది, దివ్య, దీక్షణమ్, దీక్ష. మీరు ఆధ్యాత్మిక ఆచార్యుని స్వీకరించకపోతే ఏ విధంగా మీకు మహోత్కృష్టమైన ఆ జ్ఞానం ... దీని కొరకు అక్కడా ఇక్కడా తిరిగి ఇతరమైన బోధనలు విని, సమయాన్ని వ్యర్థం చేసుకుంటారు. నేర్పించే గురువుకు, నేర్చుకునే మీకు కూడా కాలం వృథా అవుతుంది. కాబట్టి అనుభవజ్ఞుడైన ఆచార్యుని ఆశ్రయాన్ని మీరు పొందాలి. తరువాత చదువు..."

ప్రద్యుమ్న:- కృష్ణ - దీక్షాది - శిక్షణమ్

శ్రీలప్రభుపాదులు:- శిక్షణమ్ అంటే మనం నేర్చుకోవాలి. అభ్యాసము చెయ్యకపోతే మీరు ఏ విధంగా ప్రగతిని సాధిస్తారు? తరువాత? ...

(శ్రీల ప్రభుపాదుల గది సంభాషణ, 27-1-77 భువనేశ్వర్)

పరమోత్కృష్టమైన జ్ఞానాన్ని గురించి శిక్షణ ఇవ్వడమే 'దీక్ష' యొక్క సారము అని భగవద్గీతలోని ప్రఖ్యాతి చెందిన శ్లోకం (4.34) ద్వారా స్పష్టమవుతున్నది. ఈ శ్లోకంలో 'ఉపదేక్ష్యంతి' అనే పదానికి అర్థం 'దీక్ష' అని అనువదించబడింది. కాని యథార్థంగా ఈ పదం

జ్ఞానాన్ని అందించడంగా మార్పు చేయబడింది. శిష్యుని జిజ్ఞాసతో కూడిన సందేహాలను దివ్యమైన ఈ జ్ఞానం తొలగిస్తుంది. ఈ విధంగా దీక్షా విధి, మరియు జ్ఞానబోధ ఒక్కటే అని ఇక్కడ వివరించబడింది. ఈ కారణంగా 'శ్రీల ప్రభుపాదులు కేవలం శిక్షా గురువులు, దీక్షా గురువులు కారు' అని వాదించే వారు తమకు తామే సృష్టించుకున్న వివాదంలో చిక్కుకున్నట్లు అయ్యింది. శ్రీల ప్రభుపాదులు ఈ లోకంలో లేనప్పటికీ, జ్ఞాన బోధన గావించడంలో సమర్థులైనప్పడు తప్పనిసరిగా వారు అందిస్తున్నది 'దివ్యమైన జ్ఞానం' అయి తీరాలి. శ్రీల ప్రభుపాదులు దేహంతో లేక పోయినప్పటికీ, శిక్షా గురువు కావడం సాధ్యమైనప్పడు, దీక్షా గురువుగా ఎందుకు కాలేరు? వారు ఈ లోకంలో లేకపోయినప్పటికీ శిక్షా గురువుగా తమ శిష్యులకు శిక్షణ ఇవ్వగలిగినప్పడు, వారు నిర్వర్తిస్తున్న కార్యం యొక్క నామధేయాన్ని (దీక్షా గురువుగా) మనమే మార్చి, ఆ కార్యాన్ని ఆయన నిర్వర్తించడానికి లేదు' అని వాదించడం హాస్యాస్పదంగా ఉంటుంది. వారు ఈ లోకంలో లేకపోయినప్పటికీ 'శిక్షా గురువులుగా ఉన్నారు అని చెప్పడమే, ఏకకాలంలో 'దీక్షా గురువు'గా కూడా దీక్షను ఇవ్వగలరు అనడానికి సాక్ష్యం.

కొందరు వితండవాదులు మరికొంత ముందుకు వెళ్ళి, 'ఎప్పడైతే ఆయన శరీరంలో లేరో అప్పడిక దివ్యజ్ఞాన శిక్షణను కూడా ఇవ్వలేరు' అని వాదిస్తారు అదే నిజమైతే ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చుకొని అన్ని గ్రంథాలను ఎందుకు రచించారు? రాబోవు పదివేల సంవత్సరాల వరకు ఈ సిద్ధాంతాలను ప్రచారం చేసే లక్ష్యంలో ఒక సంస్థను ఎందుకు స్థాపించారు? ప్రభుపాదుల పుస్తకాల ద్వారా మనము దివ్యమైన జ్ఞానాన్ని పొందలేకపోయినట్లయితే వాటిని మనం అందరికీ ఎందుకు పంచిపెడుతున్నట్లు? ఆ గ్రంథాల ఆధారంగా అనేక మంది ప్రజలు ఇప్పటికీ శరణాగతులౌతున్నారెందుకు?

8) శ్రీల ప్రభుపాదులు పరిశుద్ధులైన భక్తులను తయారు చేయనే లేదని మీరంటున్నారా? లేదు మేము చెప్పబోయేదేమిటంటే, 'దీక్షా విధిని ముందుకు కొనసాగించడానికే ఆయన ఋత్విక్ పద్ధతిని స్థాపించారు' అని. శ్రీల ప్రభుపాదులు పరిశుద్ధులైన భక్తులను తయారు చేశారా? లేదా? అనే విషయము 'అంతిమ ఆదేశానికి' (స్పష్టమైన, అసందిగ్ధమైన అధికార పత్రం) అవసరం లేదు గురువు ఆదేశాలను తప్పనిసరిగా పాటించడం ఒక్కటే శిష్యులుగా మన కర్తవ్యం ఆ ఆదేశాలను తిరస్కరించి 'ఇప్పడెంత మంది శుద్ధ భక్తులున్నారు? అనో, 'భవిష్యత్తులో ఎంతమంది ఉంటారు?' అనో ఊహించడం సమంజసం కాదు.

'ప్రస్తుతం మనలో పరిశుద్ధ భక్తులే లేరు' అనేటటువంటి అత్యంత హీనమైన స్థితినే పరిగణించినప్పటికీ, శ్రీల భక్తి సిద్ధాంత సరస్వతీ ఠాకూరు పరమ పదించిన తరువాత ఏర్పడిన పరిస్థితిని విచారించాలి. 'దాదాపు నలభై ఏళ్ల తరువాత గాడీయమఠం పరంగా కేవలం ఒక్క వ్యక్తి దీక్షా చార్యుడిగా తీసుకురాబడ్డాడు' అని శ్రీల ప్రభుపాదులు చెప్పారు.

"నిజానికి నా దైవ సోదరులలో ఒక్కరికి కూడా ఆచార్యుడు కాగలిగే అర్హత లేదు." (...) తమ వద్దకు వచ్చే శిష్యులకు స్ఫూర్తినివ్వడానికి బదులు ఒక్కొక్క సారి వారిని భ్రష్టుపట్టించే వారు (...) సహజమైన మన ప్రగతికి ప్రతిబంధనం కల్పించడంలో వారు కడు సమర్థులు."

(శ్రీల ప్రభుపాదులు రూపానుగకు వ్రాశిన ఉత్తరం 28.4.74)

(శ్రీల ప్రభుపాదులు 'ఆచార్యుడు' మరియు 'గురువు' అనే పదాలను ఒక దాని బదులుగా ఒకటిగా ప్రయోగించారు):

"నేను కొందరు గురువులను తయారు చేయాలి. 'గురువు ఎవరు?' అనేది నేను చెప్పాలి, 'నీవిప్పుడు ఆచార్యుడు కావచ్చు' అని (...) నీవు మోసం చేయవచ్చు. కానీ అది ఎవరినీ ప్రభావితం చేయదు. గాడీయ మఠాన్ని ఒకసారి చూడండి, అందరూ గురువులు కావాలని ఆశపడ్డారు. ఒక చిన్న దేవాలయము, దానికి గురువు. ఎటువంటి గురువు?"

శ్రీల భక్తి సిద్ధాంత సరస్వతి గారి ప్రచార కార్యక్రమానికి సంబంధించిన అత్యంత దండనార్హమైన నేరంగా మనం దీనిని పరిగణించవచ్చుచ. అంత మాత్రాన శ్రీల భక్తి సిద్ధాంత సరస్వతి ప్రచార కార్యంలో విఫలమయ్యారని వాదించడం అవివేకం అవుతుంది. "తమ ఉ ద్యమం ద్వారా కనీసం ఒక పరిశుద్ధ భక్తుని తయారు చేయగలిగినా తమ ధ్యేయం నెరవేరినట్లే" అని భక్తిసిద్ధాంత సరస్వతి చెప్పిన మాటలు అందరికీ తెలిసే ఉన్నాయి. ఏది ఏమైనప్పటికీ, ఋత్విక్ పద్ధతిని అమలు పరచడం నమ్మకం పైన ఆధారపడిన ఒక విధానం. ఇది శుద్ధ భక్తులుండే అవకాశాన్ని నిరాకరించదు. ఋత్వికులను, శుద్ధ భక్తులను ఒకే దృష్టితో చూసిన సందర్భాలు అనేకం ఉన్నాయి.

దీక్షా గురువులు కావాలనే కోరిక లేని శుద్ధ భక్తులను శ్రీల ప్రభుపాదులు తయారు చేసి

ఉండవచ్చు. ప్రతి సంవత్సరము ఎన్నికకు నిలబడే ప్రత్యేక మైన వ్యక్తులలాగా, ఇస్కాన్‌లో పురోగతి సాధించిన శిష్యులు కూడా ఉన్నారనడానికి ఎటువంటి సాక్ష్యము లేదు. వారంతా ఎంతో వినమ్రతలో శ్రీల ప్రభుపాదుల ఉద్యమంలోసహకరిస్తూండవచ్చు. పరిశుద్ధ భక్తుడు దీక్షా గురువు అయితీరాలనే 'ఆంక్ష' ఎక్కడా లేదు. గురువు ఆజ్ఞాపించినట్లుగా ఋత్వికులుగా పని చేయడం అటువంటి భక్తులకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తుంది.

శ్రీల ప్రభుపాదులు తమ శిష్యులు అనేకమంది శిక్షా గురువులుగా ఉండడాన్ని అభిలషించారు గానీ, దీక్షనిచ్చే గురువులుగా కాదు. ముందే సూచించినట్లుగా 'ప్రతి ఒక్కరూ శిక్షా గురువులుగా ఉండాలి' అనే ఆదేశానికి, శిష్యులను స్వీకరించకుండా ఉండాలనే హెచ్చరికకూ అనుగుణంగా ఇటువంటి ఒక వ్యవస్థను తయారు చేశారు. తమ ఒక్కరి ప్రయత్నంతోనే ఉద్యమాన్ని విజయవంతం చేశారనడానికి అనుగుణంగా కూడా ఈ వ్యవస్థ నిర్మించబడింది.

ఒక అతిథి:- మీ ఉత్తరాధికారిని ఎన్నుకునే విషయం గురించి మీరు ఆలోచిస్తున్నారా?

శ్రీల ప్రభుపాదులు: ఆ ప్రయత్నం ఇప్పటికే సఫలమయ్యింది.

అతిథి: కానీ ఈ ఉద్యమాన్ని సమర్థవంతంగా నిర్వహించడానికి ఎవరో ఒకరు ఉండాలి కదా?

శ్రీల ప్రభుపాదులు: అవును, మేము సిద్ధపరుస్తున్నాము. దీనిని నిర్వహించగల భక్తులను మేము తయారు చేస్తున్నాము.

హనుమాన్: అతడేం చెబుతున్నాడంటే, ఈ పెద్ద మనిషితో పాటు నేను కూడా తెలుసుకోవాలనుకుంటున్నాను. మీ ఉత్తరాధికారిని ఇప్పటికే నిర్ణయించారా? లేక ఇక ముందు సూచించదలచుకున్నారా...

శ్రీల ప్రభుపాదులు: నా విజయం (సాఫల్యత) ఎప్పుడూ ఉండనే ఉంది.

(శ్రీల ప్రభుపాదుల గది సంభాషణ 12/2/75 మెక్సికో)

"80 ఏళ్ల వయస్సు తరువాత ఎవరూ ఎక్కువ కాలం జీవిస్తారని ఆశించడానికి లేదు. నా జీవితం చరమాంకంలో ఉంది. మీరు మీ కార్యాన్ని కొనసాగించండి, తక్కిన పని అంతా ఈ పుస్తకాలే చేస్తాయి."

(శ్రీల ప్రభుపాదుల గది సంభాషణ 18/2/76)

“కాబట్టి ఇప్పడు క్రొత్తగా చెప్పవలసిందేమీ లేదు. నేను చెప్పదలచుకున్నదంతా నా పుస్తకాలలో చెప్పాను. మీరిప్పడు దానిని అర్థం చేసుకుని మీ ప్రయత్నాలను కొనసాగించండి. నేను ప్రత్యక్షంగా ఉండేది లేనిదీ ముఖ్యం కాదు.”

(శ్రీల ప్రభుపాదుల ఆగమన సంభాషణ 17/5/77 వృందావనం)

విలేఖరి : మీ తదనంతరం (మరణించిన తర్వాత) యునైటెడ్ స్టేట్స్‌లో ఈ ఉద్యమం ఏమవుతుంది?

శ్రీలప్రభుపాదులు : నేనెన్నటికీ మరణించను.

భక్తులు : జయ! హరిబోల్! (నవ్వులు)

శ్రీల ప్రభుపాదులు: నా పుస్తకాల ద్వారా నేను జీవించే ఉంటాను. మీరు వాటిని ఉపయోగించుకోవచ్చు.

(శ్రీల ప్రభుపాదుల ప్రెస్ కాన్ఫరెన్స్ 16/7/75 శాన్‌ఫ్రాన్సిస్కో)

విలేఖరి : మీరొక ఉత్తరాధికారిని తయారు చేస్తున్నారా?

శ్రీల ప్రభుపాదులు: అవును నా గురు మహారాజు గారి అనుగ్రహంతో

(శ్రీల ప్రభుపాదుల ప్రెస్ కాన్ఫరెన్స్16/7/75 శాన్‌ఫ్రాన్సిస్కో)

“చైతన్య మహా ప్రభువు మాత్రమే నా స్థానాన్ని గ్రహించగలరు. ఈ ఉద్యమాన్ని వారే సంరక్షిస్తారు.

(శ్రీల ప్రభుపాదుల గది సంభాషణ హిందీ నుండి అనువాదము 2/11/77)

సందర్శకుడు: అనివార్యంగా ఉత్తరాధికారి కావలసిన పరిస్థితి ఏర్పడితే అప్పడేమవుతుంది?

రామేశ్వర: అతడు భవిష్యత్తును గురించి అడుగుతున్నాడు. భవిష్యత్తులో ఈ ఉద్యమాన్ని ఎవరు నడిపిస్తారు?

శ్రీలప్రభుపాదులు: మార్గదర్శనం చెయ్యగల వారికే నేను శిక్షణ ఇస్తున్నాను.

సందర్శకుడు: ఒకే ఒక్క మార్గదర్శకుడు ఉంటాడా?

శ్రీలప్రభుపాదులు: లేదు. ప్రపంచావ్యంతం 18 మంది సభ్యులున్న పరిపాలనా నిర్వహణ మండలి (జి.బి.సి) కి నేను శిక్షణ ఇస్తున్నాను.

(శ్రీల ప్రభుపాదుల ఇంటర్వ్యూ 10/6/76 లాస్ఏంజలిస్)

విలేఖరి: మీ ఉత్తరాధికారిగా ఒక వ్యక్తి పేరును మీరు సూచించదలచుకున్నారా? లేక ఇప్పటికే మీరు నిర్ణయించుకున్నారా?

శ్రీల ప్రభుపాదులు: దానిని గురించి నేనిప్పుడు ఆలోచించడం లేదు. అయినా ఒకే వ్యక్తి నాయకత్వం అవసరం లేదు.

(శ్రీల ప్రభుపాదుల ఇంటర్వ్యూ4/6/76 లాస్ఏంజలిస్)

సందర్శకుడు: నాకు చాలా ఆశ్చర్యంగా అనిపించేది. ఆయనకు ఒక ఉత్తరాధికారి ఉండుంటే అని.. మీరు మరణించిన తరువాత మీ స్థానంలో కొనసాగడానికి ఎవరైనా ఉత్తరాధికారిని నియమించారా?

శ్రీలప్రభుపాదులు: ఇంకా నిర్ధారణ కాలేదు. ఇంకా నిర్ధారణ కాలేదు.

సందర్శకుడు: ఈ నియామకానికి ఎటువంటి పద్ధతిని అనుసరిస్తారు? హరేకృష్ణ భక్తులందరూ...

శ్రీల ప్రభుపాదులు: మాకు కార్యదర్శులున్నారు, వాళ్ళే నిర్వహిస్తున్నారు.

(శ్రీల ప్రభుపాదుల ఇంటర్వ్యూ 10.7.76. న్యూయార్క్)

శ్రీల ప్రభుపాదులు తమ శిష్యులెవ్వరికీ దీక్షా గురువులుగా వ్యవహరించే అధికారం ఇవ్వలేదు. కాబట్టి వారెవ్వరూ శుద్ధభక్తులు కారనుకోవడం పొరబాటు. శిక్షా గురువు కూడా ముక్తాత్ముడై ఉండవచ్చు. ఆ భక్తులు అటువంటి పాత్రను వహించఖర్లేదనేది బహుశా కృష్ణుని సంకల్పమై ఉంటుంది. అయినప్పటికీ, శ్రీల ప్రభుపాదులు సశరీరులై ఉన్నప్పుడు ఏ విధంగా వారి శిష్యులు ఆయనకు సహాయకులుగా ప్రముఖమైన పాత్రను వహించారో అదే విధంగా ఇప్పుడు కూడా వ్యవహరించాలి. అంతేగానీ దీక్షా గురువులుగా ముందుకు కొనసాగలేరు.

'జి.బి.సి.లోని వ్యక్తులందరూ బోధనా గురువులు కావచ్చు. నేను ఒక్కడినే దీక్షా గురువు. నేను బోధించిన ప్రకారం బోధించడం ద్వారా నేను చేసిన ప్రకారం చెయ్యడం ద్వారా మీరు శిక్షా గురువులు కాగలరు."

(శ్రీల ప్రభుపాదులు మధుద్విషకు వ్రాసిన ఉత్తరం 4/8/75)

(ఒక్కొక్కసారి, దీక్షా గురువు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండకపోవచ్చు. అటువంటప్పుడు, పురోభివృద్ధిని సాధించిన భక్తులు నుండి విద్యను, బోధనలను గ్రహించవచ్చు. ఆ విధంగా బోధన చేసే భక్తుడు 'శిక్షా గురువు' గా పిలవబడతాడు)

(శ్రీల ప్రభుపాదుల భగవద్గీత ఉపన్యాసం, 4/7/74 హొనలులు)

ఇక్కడ ముఖ్యమైన విషయము 'శ్రీల ప్రభుపాదులు శుద్ధ భక్తులను తయారు చేశారా?' అన్నది కాదు. వారు ఋత్విజ పద్ధతిని స్థాపించారు. దీక్షా గురువు ప్రస్థుతం ఈ లోకంలో ప్రత్యక్షంగా లేకపోయినంత మాత్రాన ఆయన 'దీక్షా గురువు' కాకపోరు. ఆయన భూమి పైన లేని ఈ సమయంలో మనము అధికారికమైన శిక్షా గురువుల నుండి దీక్షను గ్రహించవచ్చు. అటువంటి శిక్షా గురువులు లక్షల కొలదీ ఉండవచ్చు.

9) ఒక గురువు ఎప్పుడైతే నియమ నిబంధనలను శాస్త్రపరంగా ఖచ్చితంగా పాటిస్తుంటాడో అప్పుడతడు ఎంత వరకు పురోభివృద్ధి సాధించాడన్నది ముఖ్యం కాదు. అతడు క్రమంగా పరిపూర్ణమైన అర్హతను సంపాదించి తన శిష్యులను స్వధామానికి తీసుకుని వెళ్ళగలడు.

మనం ఇంతకు పూర్వం చర్చించినట్లు ఒక వ్యక్తి భక్తి సేవలో అత్యున్నతమైన మహాభాగవత స్థానాన్ని చేరుకుని, తన పూర్వ ఆచార్యుని చేత నియమితుడై ఉన్నప్పుడు మాత్రమే 'దీక్షా గురువు' కాగలడు. పైన చెప్పినట్లు, రాబోయే తారీఖు వేసిన చెక్కులాంటి గురు-తత్త్వము దోషపూరితమైన ఒక ఊహామాత్రమే. ఇందులోని వాస్తవాన్ని క్రింది మాటలు దృష్టాంతంగా చూపెడుతున్నాయి.

పృథుమహారాజు నిజానికి దేవోత్తమ పరమ పురుషుని అవతారమే అయినప్పటికీ, దేవాదిదేవుని గుణగణాలన్నీ తనలో వ్యక్తం కాకపోవడం వలన, అటువంటి ప్రశంసలను తిరస్కరించాడు. నిజమైన దైవ లక్షణాలు కలిగి ఉన్నవాడు తన అనుచరులు గానీ శిష్యులుగానీ ఆ గుణగణాలను కీర్తించడాన్ని ప్రోత్సహించకూడదు. భవిష్యత్తులో ప్రశంశార్హమైన లక్షణాలన్నీ తనకు ప్రాప్తించినప్పటికీ అది సరైన పద్దతి కాదని పృథుమహారాజు నొక్కి చెబుతున్నాడు. ఒక వ్యక్తిలో ఏ విధమైనటువంటి ఉత్తమమైన దైవ లక్షణాలను కలిగి ఉండనప్పటికీ, భవిష్యత్తులో అవన్నీ తాను పొందగలనని భావించి, అనుచరుల ద్వారా తన కీర్తిని వైభవోపేతం చేసుకోవడానికి ప్రయత్నిస్తే, అటువంటి ప్రశంసలు నిజానికి నిందా వాక్యాలే అవుతాయి.

(శ్రీమద్భాగవతం 4:15, 23 భావార్థము)

గ్రుడ్డి వాడిని 'కమల నయన' అన పిలవడం ఎంత అవమానకరంగా ఉంటుందో, పరిణతి చెందని వ్యక్తులను 'దైవ సమానులని' పిలవడం (జి.ఐ.ఐ. పాయింట్ 8, పుట 15) అంతే అవమానకరంగా ఉంటుంది. అర్హత లేని పొగడ్తలను అందుకునే వ్యక్తికి మాత్రమే కాక,

శుద్ధపరంపరాను గతంగా వస్తున్న ముక్తాత్ముల పట్ల, సాక్షాత్తు దేవాదిదేవుని పట్లకూడా ఇది నిందాపూర్వకమవుతుంది.

నియమిత విధులను ఖచ్చితంగా పాటించడం ద్వారా శిష్యుడు ప్రగతిని సాధిస్తాడు. కానీ అది దీక్షా గురువు కావడానికి అర్హత కాదు. భక్తులు ఈ విషయం పట్ల తరచుగా పొరబాటుపడుతుంటారు. నియమిత విధులను ఖచ్చితంగా పాటిస్తున్నంత మాత్రాన అతడు మహాభాగవతుడయ్యాడని గానీ, లేదా గురువు నుండి దీక్షను ఇవ్వగల అనుమతిని పొందారనిగానీ అర్థము కాదు. సరైన అర్హత, అధికారం లేకుండా ఒక శిష్యుడు దీక్షను ఇవ్వడం ప్రారంభించాడంటే అతడు నియమిత విధులను పాటించడం లేదని అర్థం.

'ప్రారంభ దశలో ఉన్న కనిష్ట అధికార వైష్ణవుడు, మరియు మధ్యమాధికారి వైష్ణవుడు కూడా శిష్యులను స్వీకరించవచ్చు' అని నిరూపించడానికి కొందరు భక్తులు ఒక్కొక్కసారి 'ఉపదేశామృతము' లోని 5 వ శ్లోకపు భావార్థాన్ని ప్రస్తావిస్తుంటారు. కానీ, అదే శ్లోకంలోని తరువాతి భాగంలో 'అటువంటి అసంపూర్ణులైన గురువుల నుండి మార్గదర్శనం పొందే శిష్యులు జీవితపు అంతిమ లక్ష్యాన్ని సాధించలేరు' అనే హెచ్చరికతో కూడిన వాక్యాన్ని ఎందువల్లనో గానీ గమనించనట్లుగా వదిలేస్తారు. దీనిపట్ల జాగరూకత వహించవలసిందిగా హెచ్చరిస్తూ..

'ఒక ఉత్తమాధికారిని 'ఆధ్యాత్మికాచార్యుని' గా స్వీకరించడంలో జాగ్రత్త వహించవలసిందిగా సూచిస్తున్నారు.

అంతేకాకుండా అర్హతలేని గురువులను ఉద్దేశిస్తూ...

"ఒక వ్యక్తి "ఉత్తమాధికారి" స్థానాన్ని చేరకుండా గురువు కాకూడదు" అని హెచ్చరిస్తున్నారు.

(ఉపదేశామృతం, శ్లోకం 5, భావార్థము)

ఒక గురువు 'అసంపూర్ణమైన మార్గదర్శనాన్ని' మాత్రమే ఇస్తుంటే, నిర్వచనం ప్రకారం అతడు దీక్షా గురువు కాలేడు. ఇందుకు గానూ సంపూర్ణమైన దివ్య జ్ఞానాన్ని అందచేయగలిగి ఉండాలి. అసంపూర్ణం అంటే అవసరమైనంత లేకపోవడం శిష్యునికి జ్ఞానానుభవాన్ని ఇవ్వలేని మొత్తం గురువులందరినీ మనం పరిహరించాలి.

10) " 'ఋత్విక్ పద్ధతి'ని సరైన అర్థంలో నిర్వచించాలంటే అది 'గురుపరంపరకు అంత్యదశ' అని చెప్పవచ్చు".

గురుపరంపర అనేది నిరంతరం కొనసాగే ప్రక్రియ, అది ఆగిపోయే ప్రశ్నేలేదు. శ్రీల ప్రభుపాదుల అభిప్రాయం ప్రకారం ఈ సంకీర్తనోద్యమము (దానికి సంబంధించిన ఇస్కాన్) రాబోయే 9,500 సంవత్సరాలు కొనసాగుతుంది. నిత్యకాల ప్రమాణంలో పోలిస్తే 9,500 సంవత్సరాలు ఒక లెఖ్ఖలోనివి కావు. జగత్ కాల చక్రంలో అది ఒక రెప్పపాటు సమయం మాత్రమే. ఇస్కాన్‌లో శ్రీల ప్రభుపాదుల నిత్యసంబంధం, (దీక్షా గురువుగా కొనసాగడం) ఉన్నంతకాలం సంకీర్తన ఉద్యమం కొనసాగుతూనే ఉంటుంది. సాక్షాత్తు శ్రీల ప్రభుపాదులు లేదా శ్రీకృష్ణుడు గానీ జూలై 9 నాటి ఆదేశాన్ని రద్దు పరచడమో, లేదా అనూహ్యమైన సంఘటన (అణు విస్ఫోటనంతో సర్వనాశనం జరిగినట్లుగా) ఏదైనా జరిగి ఆ ఆదేశాన్ని పాటించకుండా చేయడమో జరిగితే తప్ప, ఈ ఆచార్యపరంపర కొనసాగుతూనే ఉంటుంది.

మన పూర్వ ఆచార్యులు అనేక సంవత్సరాల కాలం వేల లక్షల సంవత్సరాలుగా (వేదవ్యాసులు) ఆచార్య స్థానంలోనే కొనసాగుతున్నారు. (క్రింది పేరాను గమనించండి) అటువంటప్పడు సంకీర్తన ఉద్యమం ఎంత విస్తరించినప్పటికీ, 'చివరి వరకు శ్రీల ప్రభుపాదులే ఆచార్యులుగా ఉంటారు' అనడంలో ఎటువంటి దోషమూ మాకు కనిపించడం లేదు.

"పరంపరా పద్ధతిని గురించి, అఘాదాల కాల అంతరం ఉందంటే ఆశ్చర్యపడవలసిన అవసరం లేదు. (...) కోట్ల సంవత్సరాల పూర్వం సూర్య భగవానుడికి భగవద్గీతను ఉపదేశిచడం జరిగింది. కానీ. ఈ పరంపరలో కృష్ణుడు కేవలం మూడు పేర్లను మాత్రమే పేర్కొనడం జరిగింది. వివశ్వానుడు, మనువు, మరియు ఇక్ష్వాకుడు. వీరి మధ్య కాలంలో గల అంతరం పరంపరా పద్ధతికి ఎటువంటి ప్రతిబంధకము కాబోదు. మనము ప్రముఖులైన ఆచార్యులను ఎన్నుకుని, వారి మార్గాన్ని అనుసరించాలి (...) మనం ఏ సంప్రదాయానికి చెందినవారమైనప్పటికీ, ఆ సంప్రదాయంలోని ఆచార్యుడినే ప్రమాణంగా స్వీకరించాలి.

(శ్రీల ప్రభుపాదులు దయానందునికి వ్రాసిన ఉత్తరం 12.4.68)

ఇస్కాన్ సంస్థ ఉనికి ఉన్నంతవరకు కనీసం ఇస్కాన్ సదస్యులందరికీ శ్రీల ప్రభుపాదులే ప్రధాన ఆచార్యులుగా ఉంటారని జూలై 9 నాటి ఆదేశం వలన అర్థమవుతున్నది. శ్రీల ప్రభుపాదులు గానీ లేదా సాక్షాత్తుగా శ్రీకృష్ణుడే గానీ ప్రత్యక్షంగా జోక్యం చేసుకుంటే తప్ప. అంతిమ ఆదేశాన్ని వెనక్కుతీసుకోవడానికి సాధ్యం కాదు. (అటువంటి జోక్యం కూడా ఏ విధమైన అసందిగ్ధతలు లేకుండా స్పష్టంగా ప్రపంచంలోని ఇస్కాన్ సంస్థలన్నింటికీ పంపించగలిగేలా ఉండాలి) అప్పటి వరకు భక్తి సేవా తత్త్వము శ్రీల ప్రభుపాదుల నుండి నేరుగా వారి శిష్యులకు ప్రసారమవుతూ ఉంటుంది. మన గురుపరంపరలో ఇది సామాన్యమైన విషయమే కనుక ఏ విధంగానూ భయపడవలసిన అవసరం లేదు. ప్రజలలో భక్తి జ్ఞానము అంతరించినప్పుడు మాత్రమే గురు శిష్యపరంపరకు కూడా ఆటంకం ఏర్పడుతుంది. అటువంటి సందర్భాలలో ధర్మాన్ని పునరుద్ధరించడానికి శ్రీ కృష్ణుడే భూమిపై అవతరిస్తాడు. శ్రీల ప్రభుపాదుల పుస్తకాల వితరణ జరుగుతున్నంత వరకు ఈ భక్తి జ్ఞానము శక్తివంతంగా నిలిచి అందరికీ సులభంగా అందుబాటులో ఉంటుంది.

11) "ఋత్విక్ పద్ధతి ఆచరణ లోనికి వచ్చిందంటే అర్థము, గురుశిష్య సంబంధము అంతరించింది అని అర్థము. ఎందుకంటే వేలాది సంవత్సరాలుగా నడుస్తున్న సంప్రదాయం ఇదే".

ప్రపంచంలోని మందమతులైన జన సమూహాన్ని తన కరుణతో ఉద్ధరించడానికై భూమిపై అవతరించిన మహాన్ ఆచార్యుడైన శ్రీల ప్రభుపాదులతో, అసంఖ్యాకులైన శిష్యులను సంధానం గావించే విధానమే ఋత్విక్ పద్ధతిలో జరుగుతున్నది. వారి పుస్తకాలను చదవడం ద్వారా, ఇస్కాన్‌లో ఉంటూ వారి ఉద్యమాన్ని సేవించడం ద్వారా శ్రీల ప్రభుపాదులలో నిత్య సంబంధాన్ని కలిగి ఉంటారు. ఈ విధమైన సేవా కార్యక్రమాల వలన, అపరిమితమైన సంఖ్యలో ఉన్న శిక్షా గురువులు మరియు శిష్యుల యొక్క పరంపరానుగతమైన సంబంధానికి ఎంతో ఆస్కారం ఉంది. అటువంటప్పుడు ఋత్విజ పద్ధతి, గురు శిష్య సంబంధాలకు అంతిమ దశ ఎలా అవుతుంది.

దీక్షా గురువు మరియు శిష్యుల సంబంధాలను గురించిన వివరాలను విధి విధానంగా ఎలా సమకూర్చుకోవచ్చు అనే విషయానికి సంబంధించి తగిన కాల, స్థల సంబంధాల మేరకు ఆచార్యులు నిర్ధారించగలరు. కాని దీని మూల కారణం మాత్రం అలాగే ఉంటుంది.

"రామానుజ సాంప్రదాయ పరంపరలోని శ్రీమద్ వీర రాఘవాచార్యులు తమ వాఖ్యానంలో శూద్రులకంటే నిమ్నజాతిలో పుట్టిన చండాలురకు కూడా సందర్భోచితంగా దీక్షను ఇవ్వవచ్చునని తెలిపారు. వారిని వైష్ణవులుగా చేయడంలో పాటించవలసిన లాంఛనాలలో మాత్రం కొద్దిగా మార్పులు జరగవచ్చు.

(శ్రీమద్ భాగవతం 4/8/54 భావార్థము)

అదేవిధంగా సద్గురువు నుండి దీక్షను స్వీకరించే విధానానికి ఋత్విజ పద్ధతి వలన ఎటువంటి కొరతగానీ, రాజీపడవలసిన అవసరం గానీ లేదు.

భారతదేశంలోని గ్రామాల్లో నివశించే సాంప్రదాయక గురువులను ఇస్కాన్ గురువులకు ఆదర్శప్రాయులుగా కొంత మంది గుర్తిస్తుంటారు. (పేర్కొంటారు). ప్రతి ఒక్క గురువు తాను స్వయంగా శిక్షణ ఇచ్చిన కొందరు శిష్యులను కలిగి ఉంటారు. ఇది ఎంత సుఖకరమైన ఏర్పాటుగా కనిపిస్తున్నప్పటికీ చైతన్య మహా ప్రభువుతో భవిష్యత్తు చెప్పబడి, శ్రీల ప్రభుపాదుల చేత స్థాపించబడిన ప్రపంచ వ్యాప్త ఉద్యమానికి ఏ విధమైన సామ్యామూ లేదు. అటువంటి ఉద్యమంలో సమర్థవంతులైన వేలాది కోట్లాది శిష్యులను కలిగి ఉన్న ఏకైక ఆచార్యులు శ్రీల ప్రభుపాదులు విశ్వ వ్యాప్తి చెంది ఉన్న ఈ ఉద్యమం ద్వారా ప్రపంచంలో ఏ మూల వ్యక్తులైనా ఆయనను సంప్రదించగలరు, సేవించగలరు మరియు విషయ సేకరణ చేయగలరు. ఇటువంటి విస్తృతమైన సంస్థను మనం ఒక గ్రామంలోని 'గురుపద్ధతి'లో ఎందుకు సరిపోల్చాలి? ప్రభుపాదులు ఆదేశించనటువంటి ఈ పద్ధతిని ఆదర్శంగా ఎందుకు తీసుకోవాలి?

ఈ విధంగా ప్రతి ఒక్కరూ భిన్నమైన అభిప్రాయాలను కలిగి ఉండే వందలాది గురువులు ఆశ్రయిస్తుంటే ఇంక ఐక్యత ఎలా సంభవిస్తుంది? జీవితంలో అత్యావశ్యకమైన ఆధ్యాత్మిక మార్గాన్ని, అదృష్టం పరీక్షించుకునే పద్ధతిలో ఎన్నుకోవడానికి బదులు, అనుభవపూర్వకంగా స్వయంగా పరీక్షించి శ్రీల ప్రభుపాదులు మనకు చూపించిన ఈ పద్ధతిని అనుసరించడం ద్వారా నూటికి నూరుపాళ్ళు వారికి శరణాగతులయ్యే అవకాశం మనకు లభించింది. శ్రీల ప్రభుపాదులెన్నడూ మన చేయి వదిలి పెట్టరు అని మనకు తెలుసు. అంతే కాకుండా ఇస్కాన్‌లోని నామ మాత్రపు ఐక్యత కాకుండా నిజాయితీగా ప్రభుపాదులకు శరణాగతులైనప్పుడు అందరం చైతన్యవంతులై ఒకే మాటమీదా ఉండగలుగుతాము.

ప్రత్యక్షంగా జీవించి ఉండి సశరీరులైన దీక్షా గురువు లేకపోయినట్లయితే భక్తి సేవా జ్ఞానము పోగొట్టుకుంటామని కొందరు భక్తులు భావిస్తారు. కానీ శ్రీల ప్రభుపాదులు ఒక్కసారి కూడా ఈ సిద్ధాంతాన్ని ప్రతిపాదించలేదు. అందువలన మన సిద్ధాంతంలో ఇటువంటి తత్త్వం ఉండడానికి సాధ్యం కాదు. ఋత్విక్ పద్ధతి అమలులో ఉన్నంత వరకు (దానినిప్పడు పునఃస్థాపించడం జరుగుతున్నది) ప్రత్యక్షంగా లేకపోయినప్పటికీ, మహా భాగవతుడైన దీక్షా గురువు పరంగా కార్యాన్ని నిర్వహించే శిక్షా గురువుల పరంపర కొనసాగుతుంది. ఈ శిక్షా గురువులు దేనినీ మార్పు చేయకుండా ఉన్నంతవరకు క్రొత్త ప్రతిపాదన లేవీ చేయకుండా ఉన్నంత వరకు, ముఖ్యమైన ఆదేశాలను అనుసరించడంపట్ల అవిధేయత చూపనంతవరకు అనధికృతంగా తమను తాము దీక్షా గురువులుగా ప్రకటించుకోనంత వరకు, భక్తి సేవా జ్ఞానము క్రమం తప్పకుండా నిలిచే ఉంటుంది.

అటువంటి అవిధేయత, భక్తి జ్ఞానాన్ని నశింప చేసే పరిస్థితి ఒక వేళ సంభవిస్తే, సహజమైన ధర్మ సమాజాన్ని పునఃస్థాపించడానికి సాక్షాత్తు శ్రీకృష్ణుడే గోలోకం నుండి తన ప్రతినిధిని పంపించడం ద్వారా జోక్యం చేసుకుంటాడు. మనం కలిసికట్టుగా పని చేయడం ద్వారా ఇటువంటి పరిస్థితి రాకుండా చూసుకుందాము.

12) “గురుశిష్య పరంపరను కొనసాగించడానికి ఋత్విక్ పద్ధతి క్రమబద్ధమైనది కాదు. గురువు జీవించి ఉండి, కృష్ణుని గురించి మనము ఏ ఏ విషయాలను తెలుసుకోవాల్సి ఉందో వాటినన్నింటిని శిష్యులకు బోధించాలి. ఒకసారి గురువు ఈ లోకాన్ని వదిలిపోయిన తర్వాత (మరణించిన తరువాత) ఆ కార్యము నిర్వహించవలసిన ధర్మము అతని శిష్యులది. గురువు యొక్క అడుగుజాడలను అనుసరిస్తున్న శిష్యులు వెంటనే దీక్ష ఇవ్వడం ద్వారా తమ స్వంత శిష్యులను ఏర్పరచుకుని పరంపరాను క్రమాన్ని కొనసాగించాలి. ఇది సరైన కర్తవ్య పాలన చేసే మార్గము.”

దీక్ష ఇవ్వడానికి కావలసిన అతి ముఖ్యమైన షరతులను (అధికారము మరియు అర్హత) ప్రక్కన పెట్టి, పరంపరానుగతమైన ఈ దీక్షా కార్యక్రమము నీతిమాలి పెడత్రోవ పట్టినట్లుగా మనకు స్పష్టంగా తెలుస్తోంది. వారు చెబుతున్న అసలైన దీక్షా విధానము ఐదు ముఖ్యవర్గాలుగా

మూల సిద్ధాంతానికి చేరడం మనం గమనించవచ్చు. ఇందులో ఇంకా ఎన్నో వర్గాలు ఉన్నప్పటికీ మనం వాటిని నివారించలేము.

**అ) అంతరాలు: (ఖాళీలు)**

పరంపరాచార్యుడు తన తర్వాత దీక్ష ఇచ్చే వారసుడు లేకుండానే దేహపరిత్యాగం చేసినప్పడు ఇటువంటి సందర్భాలు ఏర్పడతాయి. లేదా తదుపరి ఆచార్యుడిగా కొనసాగడానికి ఒక వ్యక్తికి గురువు నుండి (జీవితుడై ఉండగా గాని, మరణించిన తర్వాతగానీ) అధికృత అంగీకారం లభించకపోయి ఉండవచ్చు. ఉదాహరణకు మన పరంపరలో శ్రీల భక్తి సిద్ధాంత సరస్వతి తరువాత దీక్షాచార్యుడు దొరకడానికి దాదాపు ఇరవై ఏళ్ళ వ్యవధి పట్టింది. గురు శిష్య పరంపరలో వందల ఏళ్ళ అంతరం ఏర్పడడం కూడా అసాధారణమేమీ కాదు.

**ఆ) వ్యతిరేక అంతరాలు:-**

గురువు జీవించి ఉండగానే వారి శిష్యులు దీక్షనిచ్చిన సందర్భాలు ఉన్నాయి. ఉదాహరణకు బ్రహ్మదేవుడు దేహం వదలక ముందే ఉత్తరాధికారులుగా వచ్చిన శిష్యులు కోటానుకోట్లమందికి దీక్ష ఇవ్వడం ప్రారంభించినారు. అదేవిధంగా శ్రీల భక్తి వినోద ఠాకూరు మరియు శ్రీల గౌరకిశోర బాబాజీ సశరీరులై ఉండగానే శ్రీల భక్తి సిద్ధాంత సరస్వతి 'దీక్ష'ను ఇచ్చారు. జి.ఐ.ఐ. చెబుతున్నట్లుగా (పుట 23) మన సాంప్రదాయంలో ఇదొక సామాన్యమైన విషయము.

**ఇ) శిక్షా / దీక్షా సంబంధాలు:**

ఇహలోకంలో ప్రత్యక్షంగా లేని వ్యక్తిని గురువుగా స్వీకరించిన శిష్యులను గురించి ఉదాహరణలు ఉన్నాయి. దేహాన్ని త్యజించిన ఆచార్యులు శిక్షా గురువులు లేక దీక్షా గురువులు అని విడదీసి చెప్పడం కష్టం. ఇటువంటి ఆధ్యాత్మిక హేతుబద్ధమైన విషయాలను శ్రీల ప్రభుపాదులు స్పష్టంగా విశదపరచేవారు కారు. ఉదాహరణకు వంద సంవత్సరాల అంతరంలో జీవించిన శ్రీల విశ్వనాథ చక్రవర్తి ఠాకూరు, మరియు శ్రీల నరోత్తమ దాస ఠాకూరుల మధ్య ఉన్న బాంధవ్యాన్ని శ్రీల ప్రభుపాదులు ఖచ్చిత రూపంలో వివరించలేదు. మనమేమో ఆ సంబంధాన్ని శిక్షా సంబంధంగా నిరూపించాలని ఉబలాటపడవచ్చు.కానీ అది ఊహ మాత్రమే. ఎందుకంటే శ్రీల ప్రభుపాదులు దీని గురించి ఎంతో సున్నితంగా సరళంగా ఇలా చెబుతున్నారు.

“శ్రీల విశ్వనాథ చక్రవర్తి ఠాకూరును, శ్రీల నరోత్తమ దాస ఠాకూరు తమ దాసునిగా స్వీకరించారు”. (చై.చ. ఆదిలీల, 1)

“... విశ్వనాథ చక్రవర్తి ఠాకూరు, శ్రీల నరోత్తమ దాస ఠాకూరును తమ గురువుగా స్వీకరించారు.”.

(శ్రీల ప్రభుపాదుల భగవద్గీత ఉపన్యాసం 17.4.76 బొంబాయి)

సాధారణంగా ఇటువంటి శిష్యులు భౌతికంగా ఉపస్థితులైన వ్యక్తినెవరినైనా సహాయకులుగా తీసుకుని, సాంప్రదాయమైన విధిని ఆచరించడం ఆచారంగా ఉంది. అంతమాత్రాన ఈ లోకంలో ప్రత్యక్షంగాలేని వ్యక్తిని 'దీక్షా గురువు' కాదని చెప్పలేము. ఏ విధంగా అయితే ఋత్విక్ పద్ధతిలో దీక్ష ఇస్తున్నంత మాత్రాన ఆ ఋత్వికుడు గానీ, ఆలయ అధ్యక్షుడు గానీ దీక్షా గురువు కాలేడో అదే నియమం ఇక్కడ వర్తిస్తుంది. అంతే కాకుండా శిష్యులు ప్రత్యక్షంగా లేని వ్యక్తిని సద్గురువుగా ఎంచుకొనడానికి, ప్రత్యక్షంగా జీవించి ఉన్న ప్రామాణికుడి నుండి అనుమతిని తీసుకుంటారు. ఋత్విక్ పద్ధతిని పునఃస్థాపించినట్లయితే. ఇదే విధంగా శ్రీల ప్రభుపాదుల నూతన శిష్యులు, దీక్షను పొందే ముందు ఆలయ అధ్యక్షులు మరియు ఋత్వికుల అనుమతిని పొందుతారు.

ఈ) దీక్షా విధానము:

విపరీతంగా అనిపించినప్పటికీ దీక్షను గ్రహించే ప్రక్రియలో అద్వితీయసూ, ఊహాతీతము అయిన రీతిలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఉదాహరణకు శ్రీ కృష్ణ భగవానుడు బ్రహ్మకు దీక్షనిచ్చిన విధానము లేదా చైతన్య మహా ప్రభువు ఒక బౌద్ధుని చెవిలో మంత్రోపదేశం చెయ్యడం. ఇవన్నీ అటువంటి సందర్భాలే. ఒక గ్రహంలో ఉన్న ఆచార్యుడు మరొక గ్రహంలోని శిష్యునికి దీక్షనిచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. మనువు, ఇక్ష్వాకునికి ఇచ్చిన దీక్ష ఇటువంటిదే (భగవద్గీత 4.1)

**ఉ) ఉత్తరాధికార పద్ధతులు:**

ఇవి మన సంప్రదాయంలోని వేర్వేరు ఆచార్య ఉత్తరాధికార పద్దతులకు సంబంధించినది. ఉదాహరణకు శ్రీల భక్తివేదాంత ప్రభుపాదులు శక్తివంతుడైన 'వైష్ణవవారసుడిని'

ఉత్తరాధికారిగా చేసే పద్ధతిని ఆరంభించారు. శ్రీల భక్తి సిద్ధాంత సరస్వతి 'స్వయం ప్రతిభ' గల ఆచార్యుడిని ఉత్తరాధికారి అయ్యే విధానాన్ని సంకల్పించారు. మనం నిర్ధారించుకోవలసినదేమిటంటే శ్రీల ప్రభుపాదులు ఋత్విక్ ఆచార్య ప్రతినిధి ద్వారా దీక్షా విధానాలు నిర్వహించే పద్ధతిని అమలు చేశారు. దీని ప్రకారం 'క్రొత్తగా దీక్షను గ్రహించే భక్తులు, శ్రీల ప్రభుపాదుల శిష్యులే' అవుతారు. ప్రస్థుతం జి.బి.సి. అనుసరిస్తున్నది అనేక ఆచార్యుల ఉత్తరాధికారి పద్ధతి.

దీని వలన, వేర్వేరు ఆచార్యులు అవలంభించిన పద్ధతి అద్వితీయమైనదనే చెప్పాలి. అటువంటప్పడు, ఈ పరంపరను కొనసాగించడానికి ఒకే పద్ధతిని అవలంభించాలని చెప్పడం అర్థహీనమవుతుంది.

13) 'ఋత్విక్ పద్ధతి' ని మనం స్వీకరించే పక్షంలో, శ్రీల భక్తి సిద్ధాంతుల వంటి పూర్వ ఆచార్యుల నుండే దీక్షను గ్రహించదలచుకుంటే, ఏ అంశం ఆపు చెయ్యగలదు?

పరంపర ద్వారా అనుసరించదగ్గ విధానం నుండి తప్పకోకుండా రెండు అంశాలు దీనిని అడ్డుకుంటాయి.

ఎ) శ్రీల భక్తి సిద్ధాంత సరస్వతి గానీ, మరే పూర్వ ఆచార్యులు గానీ, 'ఇంక మీదట' ఋత్విక్ పద్ధతిని అనుసరించాలని ఆదేశించలేదు.

బి) ప్రస్తుతం ఆచార్యుడిగా కొనసాగుతున్న వ్యక్తినే మనం సంపర్కించాలి.

... భాగవతం యొక్క వాస్తవమైన సందేశాన్ని అర్థం చేసుకోవడానికి, గురు - శిష్య పరంపరలో ఉన్న ప్రస్థుత ఆచార్యుడిని సంపర్కించాలి.

(శ్రీమద్భాగవతం 2/9/7 భావార్థము)

సాంప్రదాయాన్ని అనుసరించి, శ్రీల భక్తి సిద్ధాంత సరస్వతి నుండి ఉత్తరాధికారాన్ని పొందిన ఆచార్యులు శ్రీల ప్రభుపాదులు అన్నది సుస్పష్టం. అందువలన దీక్షను పొందడానికి

ప్రస్తుత ఆచార్యులైన శ్రీల ప్రభుపాదులనే మనం సంప్రదించాలి.

14) "ఆచార్యునిగా కొనసాగాలంటే గురువు సశరీరులై ఉండాలి."

శ్రీల ప్రభుపాదులు పై నిర్ణయాన్ని ఎన్నడూ ప్రతిపాదించలేదు. దీనిని మనము పరిశీలిద్దాము. సశరీరులుకాక పోయినప్పటికీ ఆచార్యులుగా కొనసాగగలరా?

ఎ) శ్రీల ప్రభుపాదుల గ్రంథాలన్నింటినీ పరిశీలిస్తే కేవలం ఒక్కసారి మాత్రమే 'ప్రస్థుత ఆచార్యుడు' (కరెంట్ లింక్) అనే పదాన్ని ఆయన ఉపయోగించారు. కానీ, దీనికి సంబంధించి గురువు జీవించి (సశరీరులై) ఉండి తీరాలని వారు ఎన్నడూ ప్రస్తావించలేదు. అది నియమమై ఉంటే ఆయన తప్పకుండా దానిని గురించి సూచించేవారు.

బి) ఏ నిఘంటువు లోనూ ప్రస్థుతం (కరెంట్) అనే పదానికి జీవితుడై 'ఉండడం' అనే అర్థం సూచించబడలేదు.

సి) 'ప్రస్తుతం' అనే శబ్దానికి నిఘంటువులో ఉన్న అర్థాలను 'జీవితుడుకానీ గురువు మరియు వారి గ్రంథాలు' అని అన్వయించుకోవచ్చు. 'ప్రస్తుతం' అనే పదానికి 'నిఘంటువు'లో ఇచ్చే అర్థాలు ఇలా ఉన్నాయి. 'ఇటీవల', 'సర్వసాధారణమైన' (అందరికీ తెలిసిన), 'అలవాటుపడిన, లేదా సమ్మతమైన', 'విస్తారంగా వ్యాప్తిలో ఉన్న', 'ప్రస్థుతం వ్యవహారంలో ఉన్న' లేదా 'చలామణి అవుతున్న'.

మనకు తెలిసినంతవరకు పై వివరణలన్నీ శ్రీల ప్రభుపాదులకు, మరియు వారి పుస్తకాలకు వర్తిస్తాయి.

డి) ప్రస్థుత ఆచార్యునితో సంబంధము కోరుకునే వారికి, శ్రీల ప్రభుపాదుల పుస్తకాలను చదవడం ద్వారా సంపూర్ణమైన సంతృప్తి కలుగుతుంది.

"... శ్రీమద్భాగవతం యొుక్క వాస్తవమైన సందేశాన్ని అర్థం చేసుకొనడానికి, గురుశిష్యపరంపరాగతుడైన ఆచార్యుడిని సంప్రదించాలి".

(శ్రీమద్భాగవతం 2/9/7 భావార్థం)

2) 'ఇప్పటి గురువులు' అనే పదాన్ని శ్రీల ప్రభుపాదులు 'ప్రస్థుత ఆచార్యులు' అనే పదానికి సమానార్థకంగా కూడా ఉపయోగిస్తారు. 'ప్రస్థుతం' అనే పదానికి అర్థం ఇలా ఉంది. 'మధ్యలో ఎటువంటి అంతరం లేని', 'అంతరంగికమైన లేదా ప్రత్యక్షమైన సంబంధము గల' (కోలిన్స్ ఇంగ్లీష్ డిక్షనరీ)

పై వివరణలన్నీ ఎటువంటి మధ్య వర్తిత్త్వముతో అవసరం లేకుండానే శ్రీల ప్రభుపాదులతో మనకు గల ప్రత్యక్ష సంబంధాన్ని సాక్షీభూతంగా బలపరుస్తున్నాయి. అంతేగానీ దైహికంగా ఉన్నారా? లేదా? అనే ప్రశ్న ఇక్కడ రాదు.

ఎఫ్) గురువు ఈ లోకంలో జీవించి ఉండగానే శిష్యులు దీక్షనిచ్చినటువంటి ఉదాహరణలున్నాయి. అందువలన ప్రస్థుతం ఆచార్య పీఠంలో ఉండడానికీ భౌతికంగా జీవించి ఉండడానికి ప్రత్యక్ష సంబంధమేదీ ఉన్నట్లు కనిపించడం లేదు. మరో మాటలో చెప్పాలంటే ప్రస్థుతం గురువుగా ఉన్న వ్యక్తి ఈ లోకంలో జీవించి ఉండగానే స్వంత శిష్యుడే ఆచార్యుడు కాగలిగిన సాధ్యత ఉన్నప్పడు దివంగతులైన ఆచార్యులు 'గురుపదవి' లోనే కొనసాగడం అసాధ్యం ఎందుకవుతుంది?

ఈ చర్చ యొక్క సారాంశం చెప్పాలంటే 'ప్రస్థుత ఆచార్యులుగా కొనసాగడానికి దైహికంగా ఉపస్థితులై ఉండాలనా? లేదా? అనే అంశం ఆధారమవుతుందనడానికి' ఎటువంటి సాక్ష్యమూ లేదు.

15) 'శ్రీల భక్తి సిద్ధాంత సరస్వతులు దివంగతులయ్యాక, శ్రీల ప్రభుపాదుల దైవ సోదరులందరూ దీక్షాచార్యులయ్యారు. శ్రీల ప్రభుపాదుల శిష్యులు కూడా అదే విధంగా కావడంలో తప్పేముంది?"

దీక్షా గురువులుగా తమను తాము ప్రకటించుకున్న శ్రీల భక్తి సిద్ధాంత సరస్వతుల వారి శిష్యులు, వారి గురువు యొక్క అంతిమ ఆదేశాన్ని (జి.బి.సి. ని రూపొందించడానికి స్వయం ప్రతిభ ఉన్న ఆచార్యుల కొరకు ఎదురు చూడాలి). నేరుగా ఉల్లంఘించారు. తమ దైవసోదరుల ఈ అవిధేయతను శ్రీల ప్రభుపాదులు తీవ్రంగా ఖండించారు. 'వారు ప్రచారకార్యం

నిర్వహించడానికి కూడా అనర్హులు, ఇక 'దీక్ష' నిచ్చేవిషయం గురించి చెప్పేదేముంది?' అని వ్యాఖ్యానించారు.

"నా దైవ సోదరులలో ఒక్కరికి కూడా ఆచార్యుడు కాగల అర్హత లేదు".

(శ్రీల ప్రభుపాదులు జనార్ధనకు వ్రాసిన ఉత్తరం 26/4/68)

ఈ మధ్య జరిగిన ఒక అనుభవం వలన, ఇటువంటి వ్యక్తులలో కేవలం ఒక్కవ్యక్తి శ్రీల ప్రభుపాదుల ఉద్యమానికి ఎటువంటి విఘాతం కల్గించాడో తెలుసుకోవచ్చు. అందువలన దుష్టులకు ఎంత దూరంగా ఉంటే అంత మర్యాదగా ఉంటుంది. శిష్యుడైన వాడు, తన గురువు యొక్క ఉద్యమాన్ని ఏ విధంగా ముందుకు నడిపించాలో చెప్పడానికి ఇటువంటి వ్యక్తులు ఏ విధంగానూ ఆదర్శనీయులు కారు. తమ ఆచార్యుని ఉద్యమాన్ని వారు నాశనం చేశారు. భ్రష్టు పట్టించారు. దీనిని ఇలాగే వదిలేస్తే ఇస్కాన్‌కు కూడా ఇదేగతి పట్టించగలరు.

గౌడీయమఠం యొక్క గురు పద్ధతికి సంబంధించి చెప్పాలంటే, ఆచార్య ఉత్తరాధికారి పద్ధతిని ఎత్తి చూపించే చారిత్రాత్మక దృష్టాంతం బహుశా ఇదొక్కటే, ఎందువల్లనంటే సంస్థాపకాచార్యుల స్పష్టమైన ఆదేశాన్ని తిరస్కరించి, ఆ మఠాధిపతులు గురుపద్ధతిని స్థాపించడం జరిగింది.

16) "శ్రీల ప్రభుపాదులు వారి శిష్యులను ఆచార్యులు కాకూడదని చెప్పినప్పుడు 'ఆచార్య' అనే పదాన్ని విశేషార్థంలో సూచించారు. ఆచార్యుడంటే ఒక సంస్థకంతటికీ ముఖ్యుడిగా ఉండాలి."

'దీక్ష' ఇచ్చే ఆచార్యులలో ముఖ్యమైనవారు, ముఖ్యంకాని వారు అనే తారతమ్యాన్ని ప్రభుపాదులు ఎక్కడ చూపించారు? సంస్థకంతటికీ ఆధిపత్యాన్ని వహించగలిగి ఉండే ప్రత్యేకమైన వర్గం మాత్రమేదీక్ష నివ్వాల్సిందిగా ఆయన ఎక్కడ ప్రస్తావించారు? వీరి కంటే తక్కువ స్థితిలో ఉన్నవారు తమ ఆశక్తత కారణంగా దీక్షనిచ్చే అవకాశం పోగొట్టుకున్నారని వారెక్కడ సూచించారు?

17) "ఆచార్యులలో మూడు రకాలైన వారున్నారని అందరికీ తెలిసిన విషయమే. ఇస్కాన్‌లో ప్రతి ఒక్కరూ దీనిని అంగీకరించారు."

ఇటువంటి అభిప్రాయాన్ని ప్రభుపాదులు ఎప్పుడూ వ్యక్తపరచలేదు. దీనిని ప్రద్యుమ్నదాస 7.8.78న సంత్స్వరూప దాస గోస్వామికి వ్రాశిన పత్రం ద్వారా పరిచయం చేశాడు. తరువాత అదే 'నా ఆదేశానుసారం' (అండర్ మై ఆర్డర్)లో పునః ప్రచురితమయ్యింది. తరువాత ఇస్కాన్‌లో 'గురుపద్ధతి' ద్వారా ఏ విధంగా చక్క బెట్టవచ్చో వివరించడానికి ఈ పత్రాన్ని ముఖ్య ఆధారంగా ఉపయోగించుకున్నది. అంతేకాక, 'అర్థం చేసుకోబడింది' అనే ఈ పత్రము జి.ఐ.ఐ. దీక్షా సిద్ధాంతాలకు ఆధార భూతమైన అంశంగా రూపు దిద్దుకున్నది. (ఈ విషయం పీఠికలో ప్రస్తావించబడింది) 'ప్రాంతీయ ఆచార్య పద్ధతి', ప్రస్థుతపు 'మాస్' గా మార్పు చెందడానికి కూడా ఈ పత్రం కారణభూతమైనది.

"ఆచార్యుడు' అనే పదానికి నిర్వచనాన్ని, ప్రద్యుమ్నుడు సత్‌స్వరూప దాస గోస్వామికి ఆగస్టు 7.8.78 న వ్రాసిన పత్రం ద్వారా నేను గ్రహించాను. పాఠకులు ఈ ఉత్తరాన్ని (దీనికి జతపరచబడింది) జాగ్రత్తగా పఠించాలి."

(అండర్ మై ఆర్డర్, రవీంద్ర స్వరూప దాస్, ఆగస్ట్ 1985)

ఈ పత్రంలో 'ఆచార్య' అనే పదాన్ని మూడు రకాల అర్థాలలో ప్రద్యుమ్నుడు వివరించాడు.

1) తాను ఇతరులకు బోధించే దాన్ని మొదట తానే ఆచరించేవాడు.

2) శిష్యునికి 'దీక్ష'ను అనుగ్రహించేవాడు.

3) ఆధ్యాత్మిక సంస్థలలో ప్రముఖస్థానంలో ఉండి. పూర్వ ఆచార్యుని చేత 'తమ వారసుడి'గా ప్రకటించబడేవాడు.

పై నిర్వచనాలలో మొదటిదానిని మేము అంగీకరిస్తాము. ఎందుకంటే శ్రీల ప్రభుపాదులు దీనిని ఉపయోగించారు. ఏ ప్రచారకుడికైనా అతడు శిక్షా గురువు కావచ్చు. దీక్షా గురువు కావచ్చు. ఈ వ్యాఖ్యానం తనంత తానే అన్వయిస్తుంది.

రెండవ నిర్వచనాన్ని గమనిస్తే, ప్రద్యుమ్నుడు వివరించినటువంటి ఈ ఆచార్యుడు కేవలం తమ దీక్ష ఇచ్చిన శిష్యుల చేత మాత్రమే 'ఆచార్య దేవునిగా' గుర్తింపు పొందుతాడు.

"ఎవరైతే దీక్షను అనుగ్రహిస్తారో లేదా గురువుగా గుర్తింపబడి ఉన్నాడో అతడు 'ఆచార్యదేవుడు' ఇతరత్రా - తన శిష్యుల చేత మాత్రమే పిలవబడతాడు. అంటే ఎవరైతే అతనిని గురువుగా స్వీకరించారో వారు మాత్రమే అతనికి అన్ని విధములైన గౌరవమర్యాదలు ఇవ్వాలి. అతని శిష్యులు కాని వారికి ఇది వర్తించదు".

(ప్రద్యుమ్నదాస 7/8/78)

**ఇదొక కట్టుకథ**

దీక్షా గురువు యొక్క పరిపూర్ణ గుణగణాలను కేవలం వారి శిష్యులు మాత్రమే గుర్తించాలని విశాల ప్రపంచంగాని, సహ వైష్ణవులు గానీ వారి గుణగణాలను గుర్తించనక్కరలేదని శ్రీల ప్రభుపాదులు ఎక్కడా చెప్పలేదు. 'ఆచార్య దేవ' అనే పదాన్ని శ్రీల ప్రభుపాదులు ఏ విధంగా విశ్లేషించారో చూద్దాము. 'వ్యాసపూజ' సందర్భంగా శ్రీల ప్రభుపాదులు వచించిన విషయాన్ని 'ఆత్మ సాక్షాత్కార విజ్ఞానం' అనే పుస్తకం రెండవ అధ్యాయంలో తమ గురువు గారైన శ్రీల భక్తి సిద్ధాంత సరస్వతిని ఉద్దేశ్యించి చెప్పారు.

"యధార్థమైన ధర్మ గ్రంధాల నుండి మనము తెలుసుకున్నట్లుగా 'గురువు' లేక 'ఆచార్య దేవుడు' పరతరమైన జగత్తు యొక్క దివ్య సందేశాన్ని మనకు అందజేస్తారు.."

"...గురుదేవుడు లేదా ఆచార్య దేవుడు ప్రధానమైన మూలతత్త్వాన్ని గురించి చెప్పేటప్పుడు అది జగత్తుకంతటికీ అన్వయించేటటువంటి ఒక సిద్ధాంతపరమైనదిగా భావించాలి.

"ఏ ఆచార్య దేవునికి భక్తి పూర్వకమైన శ్రద్ధాంజలి అర్పించడానికి ఈ రాత్రి మనం సమావేశమయ్యామో వారు ఒక విభాగానికి చెందినవారు గానీ, సత్యాన్వేషణకు పూనుకున్న అనేకమందిలో ఒకరు గానీ కారు. ఆయన జగద్గురువు. మన అందరికీ గురువు..."

(శ్రీల ప్రభుపాదులు ఆత్మసాక్షాత్కార జ్ఞానము, అధ్యాయము 2)

శ్రీల ప్రభుపాదులు ఉపయోగించిన 'ఆచార్య దేవుడు' అనే పద విశేషానికి ప్రద్యుమ్నుడు ఉపయోగించిన 'ఆచార్య' పదం సంపూర్ణంగా విరుద్ధమైనది. ఆధ్యాత్మికంగా ఉన్నతమైన స్థానంలో

లేని వ్యక్తులను కూడా 'ఆచార్య దేవుడు' అనే పదంతో సంబోధించినట్లు తెలుస్తున్నది. ఈ విధంగా అతడు దీక్షా గురువు యొక్క ఉన్నతమైన స్థానానికి మరొక దానితో సాపేక్ష సంబంధాన్ని కల్పిస్తున్నాడు.

వాస్తవంగా 'ఆచార్య దేవుడు' అనే పదం 'మన అందరికీ గురువు అయినటువంటి వ్యక్తికి' మాత్రమే అన్వయించాలి. అంటే, ఎవరినైతే సకల జగత్తు పూజిస్తుందో అట్టి వారికి మాత్రమే ఈ పదము పరిమితము.

"... అతడు దేవాది దేవుని ప్రత్యక్ష ప్రతీకగా, నిత్యానంద ప్రభువు యొక్క శుద్ధ ప్రతినిధిగా గుర్తించబడతాడు. అటువంటి ఆధ్యాత్మికాచార్యుడు 'ఆచార్యదేవుని' గా పిలవబడతాడు".

(చైతన్య చరితామృతం, ఆదిలీల. 1,46)

**నిర్వచనం 3** లో ప్రద్యుమ్నుడు, 'ఆచార్య' అనే పదాన్ని ఒక 'సంఘానికి అధ్యక్షుడు' అనే ప్రత్యేకమైన అర్థంతో సూచించాడు.

"ఆచార్యుడంటే ఎవరో ఒకరిని కాదు. 'తాను ఆధిపత్యం వహిస్తున్న ఆధ్యాత్మిక సంస్థలో ఉత్తరాధికారి కావడానికి అర్హత కలిగిన వాడు' అని పూర్వ ఆచార్యుల చేత నిర్దిష్టమైన ఆజ్ఞను పొందినవాడు మాత్రమే ఆచార్యుడు కాగలడు (...) ఇది గౌడీయ సంప్రదాయంలోని తప్పనిసరి ఆచారము.

(సత్స్వరూప దాస గోస్వామికి ప్రద్యుమ్నుడు వ్రాసిన ఉత్తరం 7/8/78)

'దీక్ష' ఇవ్వాలంటే పూర్వ ఆచార్యుల నుండి అధికార పూర్వకమైన అనుమతిని పొంది ఉండాలనే అంశాన్ని మేము ఒప్పకొంటాము (దీనిని నిర్వచనం 2 లో కనీసం ఉ దహరించనుకూడా లేదు).

"తన పూర్వ ఆచార్యుల చేత నియమింపబడి, గురుశిష్యపరంపరలో ఉన్న ఆధ్యాత్మికాచార్యుని నుండి మాత్రమే దీక్షను గ్రహించాలి".

(శ్రీ మద్భాగవతం 4.8.54 భావార్థం)

ఆధ్యాత్మిక సంస్థ యొక్క పీఠాధిపత్యాన్ని వహించడానికి ఇన్ని తికమక మాటలు, భంగపాట్ల సంబంధం ఏమిటో తెలియడం లేదు. ఎందుకంటే, శ్రీల ప్రభుపాదులు తమ గురు మహారాజుకు ఏ మాత్రమూ సంబంధించనటువంటి వేరొక సంస్థకు ఆచార్యులు. కాబట్టి ప్రద్యుమ్నుని సిద్ధాంతం ప్రకారం నిర్వచనం 2 ను అనుసరించి శ్రీల ప్రభుపాదులు కేవలం ఆచార్యులు మాత్రమే కాగలరు. దేనినైతే 'తప్పనిసరి ఆచారంగా' ప్రద్యుమ్నుడు అతి తెలివితో చెప్పబోయాడో దానిని శ్రీల ప్రభుపాదులు ఎన్నడూ ప్రస్తావించలేదు. అందువలన అతని మాటలను మనం నిస్సంకోచంగా వదిలేయవచ్చు. అసలు ప్రద్యుమ్నుని విపరీతమైన ఆలోచనలు నిర్దిష్టంగా ఎక్కడి నుండి వచ్చి ఉండవచ్చు? అనే విషయాన్ని మనం ఈ పుట చివరి భాగంలో చూడవచ్చు.

"వాస్తవానికి వేర్వేరు గౌడీయ మఠాల్లో ఏ ఒక్కదైవ సోదరుడైనా ఆచార్య స్థానంలో ఉన్నప్పుడు వినమ్రతతో కేవలం పల్చని వస్త్రాసనాన్ని స్వీకరిస్తాడే తప్ప అధికమైనదేదీ కోరడు".

(ప్రద్యుమ్నుడు సత్స్వరూప దాస గోస్వామికి వ్రాసిన ఉత్తరం 7/8/78)

శ్రీల ప్రభుపాదుల దైవ సోదరులలో ఒక్కరు కూడా అధికారాన్ని పొందిన ఆచార్యులు కాదు. వాస్తవంగా ఆలోచిస్తే, నిజమైన నమ్రతగల వ్యక్తి, తన అనధికృత కార్యకలాపాలను (అవి ఎటువంటి వైనప్పటికీ) వదులు కోవాలి. శ్రీల ప్రభుపాదుల సర్వోత్కృష్టమైన స్థానాన్ని దృష్టిలో పెట్టుకుని (గుర్తించి) నిజమైన జగద్గురువుకు శరణాగతుడు కావాలి. దురదృష్టవశాత్తు గౌడీయమఠంలో కొందరు ఇటువంటి కార్యం ఆచరించలేదు. అటువంటి వ్యక్తులను యధార్థమైన గురువులుగా ప్రద్యుమ్నుడు ఉదహరించడంలో, మరొకసారి నిజమైన ఆచార్యదేవుని స్థానాన్ని కించపరుస్తున్నాడు.

భక్తిపురి, మరియు తీర్థ మహారాజులు నా దైవ సోదరులు, వారిని గౌరవించాలి కానీ, వారు నా గురుమహారాజు యొక్క ఆజ్ఞను ఉల్లంఘించారు. అందువలన మీరు వారితో ఎటువంటి సన్నిహిత సంబంధాన్ని పెట్టుకోకూడదు.

(శ్రీల ప్రభుపాదులు ప్రద్యుమ్నునికి వ్రాసిన ఉత్తరం 17/2/68)

ప్రద్యుమ్న ప్రభువు, తన గురువు యొక్క ఈ ప్రత్యక్ష ఆదేశాన్ని అలక్ష్యం చెయ్యడం సిగ్గుచేటు. అంతేకాక, ఇస్కాన్‌లోని నేటి గురు సిద్ధాంతం, అతని వక్రమైన ఆలోచనల ఆధారంగా రూపుదిద్దుకోవడం గమనార్హం.

'తమదైవ సోదరులలో ఎవ్వరూ ఆచార్యులయ్యే అర్హతను కలిగిన వారు కాదు' అని చెప్పినప్పడు నిర్వచనం (1) లేదా (3) కు సంబంధించిన ఆచార్యులను మనసులో పెట్టుకుని మాట్లాడారా? అన్నది అసంగతం. వారు వివరణ (1)కి సంబంధితులు కావడం లేదన్నప్పడు, స్వీయ ఉదాహరణ ద్వారా బోధించలేదని తెలుస్తున్నది. అప్పడు సహజంగానే నిర్వచనం (3)కు అర్హులు కాకపోవడం వలన, దీక్షా విధానం నిర్వహించడానికి అనర్హులౌతారు. నిర్వచనం (3) ప్రకారం అర్హత లేనప్పడు, వారికి అధికారం కూడా లేదు అని అర్థం. మళ్లీ విషయం మొదటికొస్తుంది. వారు దీక్షను ఇవ్వడానికి లేదు.

<u>**ముగింపు (ఉపసంహారము)**</u>

ఎ) బోధకులందరూ, మొదటి నిర్వచనం ప్రకారం ఆచార్యులు, లేదా శిక్షా గురువులు కావాలని అభిలషించాలి.

బి) ప్రద్యుమ్నదాసు నిర్వచనం రెండు ప్రకారం ఇచ్చిన వివరణ పూర్తిగా బూటకం. ఒక వ్యక్తి శిష్యుడైనా కాకపోయినా సద్గురువు లేదా ఆచార్య దేవుడిని సామాన్యమైన వ్యక్తిగా పరిగణించడం నిషిద్ధం. గురువు సామాన్యుడైనట్లయితే ఎవరికీ దీక్షను ఇవ్వలేడు. ఆచార్యదేవునిగా గుర్తింపబడనూ లేడు. పరంపరానుగతులైన పూర్వ ఆచార్యుల నుండి నిర్దిష్టమైన అధికారాన్ని పొందకుండా ఎవరికీ దీక్షను ఇవ్వలేరు. కానీ ఇందులో ఈ అంశాన్ని గురించిన ప్రస్తావనే లేదు.

సి) నిర్వచనం మూడు ప్రకారం, సాంప్రదాయ బద్ధంగా పూర్వాచార్యుని చేత నియమింపబడిన దీక్షాచార్యుడు, ఒక సంస్థకు ఆధిపత్యాన్ని వహించవచ్చు, లేకపోనూ వచ్చు, దానితో ఎటువంటి సంబంధము లేదు.

ఇస్కాన్‌లోని భక్తులందరూ నిర్వచనం (1) ప్రకారం సోదాహరణంగా బోధించే శిక్షా గురువులు కావాలని ఆదేశించబడ్డారు. ఇటువంటి ఆచార్యులు కావడానికి శుభారంభం ఏమిటంటే, ఆధ్యాత్మికాచార్యుని ఆదేశాలను ఖచ్చితంగా పాటించడం.

18) చూడడానికి ఇది చాలా చిన్న విషయంగా కనిపిస్తోంది. అటువంటప్పుడు ఆచార్యుని గురించిన ఈ అభిప్రాయాలు ఇస్కాన్ పైన దుష్ప్రభావాన్ని కలిగించడం ఎలా సాధ్యం?

నిజానికి దీక్షా గురువు స్థానానికి మరొక దానితో సంబంధం కల్పించడం వలననే ఇస్కాన్‌లో ఇంత గందరగోళం ఏర్పడింది. కొందరు గురువులు ఇస్కాన్ సంస్థాపకాచార్యులైన ప్రభుపాదుల క్రమంలో కార్యాచరణ గావిస్తూ, తమ శిష్యులను పరంధామానికి తీసుకుని వెళుతున్నామని చెప్పకుంటారు. మరికొంతమంది తాము కేవలం శిష్యులను శ్రీలప్రభుపాదులలో సంధానం చేస్తున్నామనీ, నిజానికి ఆయనే వారిని పరంధామానికి తీసుకుని వెళతారనీ (ఇది దాదాపుగా ఋత్విక్ సంప్రదాయం) చెబుతున్నారు. కొందరు గురువులు, నేటికీ శ్రీల ప్రభుపాదులే ఆధ్యాత్మిక దీక్షాచార్యులని చెబుతుండగా, మరికొందరు కాదని అంటున్నారు. ఇదిలా ఉండగా, ఒకరిద్దరు, శ్రీల ప్రభుపాదుల తరువాత తామే ఇస్కాన్‌లో ఉత్తరాధికారి గురువులమని చెప్పకుంటున్నారు. కొంతమంది ఇస్కాన్ గురువులు, ప్రభుపాదులు 11 మంది ఉత్తరాధికారి గురువులను నియమించారని ఇప్పటికీ నమ్ముతున్నారు. (ఇదొకకట్టుకథ. అదే నిజమని లాస్ ఏంజలిస్ టైమ్స పత్రిక ఈ మధ్య ఒక వార్తను ప్రచురించింది) శ్రీల ప్రభుపాదులు 11 మంది ఋత్వికులను మాత్రమే నియమించారనీ, ఆయన నిర్యాణం చెందిన వెంటనే ఈ పదకొండు మంది అంతగా ప్రాముఖ్యం లేని ఆచార్యులవుతారని కొందరు గురువులు చెబుతారు. 'ప్రాధాన్యం లేని' ఆచార్యులయితే, ఈ పదకొండు మంది మాత్రమే కాదు, శ్రీల ప్రభుపాదుల శిష్యులందరూ (స్త్రీలను మినహాయించి ఉండవచ్చు) ప్రాముఖ్యతను కోల్పోతారని మరికొందరు గురువులు చెబుతారు.

మనం మరొకసారి జి.ఐ.ఐ.ని గమనించి చూస్తే, జి.బి.సి. మండలి స్వయంగాతామే అధికారమిచ్చి నియమించిన గురువుల విషయంలో సందిగ్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది.

సాంప్రదాయిక ఆచార్యులుగా ప్రతి ఒక్కరినీ రబ్బరు స్టాంపు వేయడం శుద్ధభూటకంగా జి.బి.సి. (జి.ఐ.ఐ. పుట 15, అంశం 6) భావిస్తున్నప్పటికీ, గౌరపూర్ణిమ ఉత్సవాల్ని ప్రతి సంవత్సరము మాయాపూర్‌లో జరుపుతుంది. దాదాపు వంద మంది గురువులు మనకిప్పడు ఉన్నారు. వీరందరూ దీక్ష ఇవ్వడానికి అర్హులుగా ఆమోదముద్ర పొందారు. ఈ గురువులందరూ సాక్షాత్తు 'హరి' రూపంగా (భగవంతునితో సమానులుగా) పూజలందుకుంటున్నారు. ఈ మహానుభావులను

గురుపరంపరలో వచ్చిన ప్రస్థుత అధికారులుగా జి.బి.సి. గుర్తించింది.

ఈ దీక్షా గురువులు మహా భాగవతుల కోవకు చెందిన వారని, వేల సంవత్సరాల ప్రాచీనతను ఆపాదించి మరీ (దేవాది దేవుని కాలం వరకు కూడా) లాగుతున్నారు.

గురుశిష్యపరంపరకు చెంది ప్రస్థుతం పీఠాధిపతులుగా ఉన్న శ్రీల ప్రభుపాదుల ప్రతి నిధులను భక్తులు ఆశ్రయించాలి. (జి.ఐ.ఐ. పుట 34).

దీనితో పాటు శిష్యుడు కావాలని అపేక్షించేవారికి కఠినమైన ఒక హెచ్చరిక కూడా ఉంది. ఇస్కాన్ సమ్మతిని పొందినంత మాత్రాన "... సంబంధిత గురువు భగవంతుని గూర్చిన సంపూర్ణ జ్ఞానాన్ని కలిగి ఉంటాడని చెప్పలేము." అంటే 'ఒక వ్యక్తిని గురువుగా అంగీకరించినంత మాత్రాన దానితో పాటు అతని దైవసాక్షాత్కార ప్రమాణతను కూడా ఇస్కాన్ ప్రశంసిస్తున్నట్లుగా భావించకూడదు."

(జి.ఐ.ఐ. పుట 9 విభాగము 2.2)

మరొక చోట ఈ విధమైన హెచ్చరిక కూడా కనిపిస్తుంది.

"క్రొత్త శిష్యులకు దీక్ష ఇవ్వడం ద్వారా గురు శిష్య పరంపరను విస్తరింపచేయాలి" అనే శ్రీల ప్రభుపాదుల ఆదేశాన్ని పాలించే అవకాశం ఒక భక్తునికి ఇచ్చినంత మాత్రాన అతడొక 'ఉత్తమాధికారి' అనిగాని, 'విశుద్ధ భక్తుడు' అనిగాని ఆమోదం పొందిన యోగ్యతాపత్రంగా భావించకూడదు. (జి.ఐ.ఐ. పుట 15)

"ఈ గురువులు ఆలయంలో ప్రతి ఒక్కరి చేత పూజింపబడాలని లేదు. వారి చేత దీక్ష పొందిన స్వంత శిష్యులు, ప్రత్యేకమైన స్థలాలలో మాత్రమే వారిని పూజించాలి," (జి.ఐ.ఐ. పుట7) ప్రద్యుమ్నుని ఆచార్యదేవ నిర్వచనం.

పరంపరానుగతుడైన మహాభాగవతుడు మాత్రమే దీక్షా గురువు కాగడని మేము ఋజువు చేశాము. (నిజమైన ఆదేశము ఋత్వికులకు మరియు శిక్షా గురువులకు మాత్రమే ఇవ్వబడింది అని కూడా మేము నిరూపించాము). ఈ విధంగా ఎవరో ఒకరిని ప్రస్థుత 'పీఠాధిపతి' లేదా 'దీక్షా గురువు' అని చెప్పడము నిర్వచనం (3) కు వర్తించే 'ఉత్తమాధికారి' లేదా 'శుద్ధభక్తుడు'

అయిన 'ముఖ్య ఆచార్యుడు' అనడానికి సమానం అవుతుంది.

దీక్షా గురువుల యొక్క సృష్టిని ఒప్పకోవలసిన దౌర్భాగ్యాన్ని, లేదా దానిని విరోధించకుండా ఉండలేకపోవడాన్ని, అదే సమయంలో వారు దారి తప్పడమో లేదా బాధ్యతను అతిక్రమించడమో జరిగినప్పడు వ్యతిరేకించకుండా ఉండడం 'అనుచితం' అని చెప్పడానికి మేము సాహసిస్తున్నాము. దీనినే ఆధునిక మనఃశాస్త్రపు మాటలలో 'నిరాకరిస్తూనే బ్రతకడం' అంటారు. ఇస్కాన్ సంస్థ తన ఆధ్యాత్మిక జీవితాన్ని పణంగా పెట్టే ఏ విధమైన లాటరీగానీ, లేదా రష్యన్లు ఆడే జూదంలాంటిది గానీ కావడం శ్రీలప్రభుపాదుల ఉద్దేశ్యం కాదని మనకు ఖచ్చితంగా తెలుసు. తాము గౌరవించే గురువుల నియామకాన్ని నూటికి నూరుపాళ్లు అమలు పరచగలిగే వరకు ఎవరో ఒకరిని 'ఆధ్యాత్మికాచార్యుడు' అని ముద్రించే కార్యాన్ని జి.బి.సి. మానెయ్యాలి. నూటికి నూరుపాళ్ళు శ్రీల ప్రభుపాదులే 'పరంపరాచార్యులు' అని మనం విశ్వసిస్తున్నాము, వారి వ్యక్తి గత అర్హతను ఏకగ్రీవంగా ఆమోదించడం అసాధ్యమేమీ కాదు.

గురువుల విషయంలో జి.బి.సి. ఇబ్బందికరమైన నీతిని గురించి జయద్వైతస్వామి ఈ మధ్యనే సంక్షిప్తంగా క్రోడీకరించి చెప్పారు.

" 'నియమించబడ్డారు' అనే పదం ఎప్పడూ ఉపయోగించబడలేదు. కానీ 'దీక్షాగురువు' పదవికోసం అభ్యర్థులున్నారు. వారి వోట్లను (సమ్మతి) సేకరించుకుంటున్నారు. ఈ వ్యవహారం ద్వారా ఎవరైతే ఎన్నుకోబడతారో వారు 'ఇస్కాన్ సమ్మతిని పొందిన' లేదా 'ఇస్కాన్ అధికారాన్ని పొందిన' గురువులుగా అంగీకరించబడతారు. మీ విశ్వాసాన్ని పెంచడానికిగానూ ఇస్కాన్ అధికారాన్ని పొందిన గురువులుగా అంగీకరించబడతారు. మీ విశ్వాసాన్ని పెంచడానికి గాను, ఇస్కాన్ చేత అంగీకరించబడిన గురువుల నుండి 'దీక్ష' ను పొందడాన్ని, వారిని భగవంతునిలా సేవించడాన్ని జి.బి.సి. ప్రోత్సహిస్తున్నది, మరొకవైపు ఈ గురువు దిగజారిపోయి పదభ్రష్టుడయ్యే పరిస్థితి వచ్చినప్పడు ఉపయోగించుకోవడానికి అవసరయమయ్యే విస్తారమైన చట్టాలను ఏర్పరచుకున్నది. ఇన్ని నియమాలను, చట్టాలను ఏర్పరచుకున్నా, 'గురువు వహించే పాత్ర' విషయంలో జి.బి.సి. మండలి 'గందరగోళం'గా దిక్కుతోచని పరిస్థితిలోనే ఉందని ఎవరైనా అంటే, వారిని క్షమించాలి.

(ఎక్కడైతే ఋత్వికులు న్యాయబద్ధంగా ఉంటారో, జయద్వైతస్వామి 1996)

ఇస్కాన్‌లోని గురువులు ఇంత వరకూ కొనసాగుతూ వచ్చిన భయంకరమైన దారిని గమనిస్తే, ఈ విధమైన అపనమ్మకం కలగడంలో ఎటువంటి ఆశ్చర్యము లేదు. మరొకసారి జయద్వైతస్వామి పత్రాన్ని గమనించి చూస్తే:

యధార్థం:- ఇస్కాన్ గురువులు అనేకమంది నిజాయితీపరులైన దైవసోదరులను సోదరీమణులను వ్యతిరేకించారు, హింసించారు, సంస్థ నుండి వెలుపలికి వెళ్ళిపోయేలా చేశారు.

యధార్థం:- ఇస్కాన్ గురువులు, సంస్థ యొక్క డబ్బును బలాత్కారంగా దోచుకుని, దుర్వినియోగం చేశారు. అంతేకాక ఇస్కాన్‌లోని ఇతర సంపదను తమ స్వంత దర్జాల కోసం, ఇంద్రియ భోగాల కోసం ఉపయోగించుకున్నారు.

యధార్థం:- ఇస్కాన్ గురువులు స్త్రీలతోనూ, పురుషులతోనూ అవకాశం దొరికినప్పుడు పిల్లలతో కూడా నిషిద్ధమైన సంభోగ సంబంధాన్ని కలిగి ఉన్నారు.

యధార్థం:- ...(... ఇటువంటి ఎన్నో, మరెన్నో...)

(ఋత్వికుల న్యాయబద్ధత ఎక్కడైతే ఉందో, జయద్వైత స్వామి 1996)

శ్రీల ప్రభుపాదుల గ్రంథాలు మరియు ఉపదేశాల ఆధారంగా ఇస్కాన్‌లోని గురువులను జాగ్రత్తగా పరిశీలించి, వారిని దీక్షా గురువులుగా నిర్ణయించుకోవలసిన బాధ్యత, క్రొత్తగా ఇస్కాన్‌లో చేరదలచుకున్న వారిదేనని చెబుతారు. కానీ శిష్యుడు కాదలచుకున్న వ్యక్తి, దైహికంగా జీవితులై ఉన్న ప్రస్తుత గురువులలో ఏ ఒక్కరికీ అంతటి స్థాయి లేదని నిర్ణయించుకుని, శ్రీల ప్రభుపాదులనే తమ గురువుగా (దీక్షా) స్వీకరిస్తే ఆ వ్యక్తిని కనికరం లేకుండా వేటకుక్కల్లా సంస్థ నుండి తరిమి కొడుతున్నారు. ఇదేమైనా న్యాయంగా ఉందా? ఇంతకూ ఆ శిష్యుడు జి.బి.సి. చెప్పిన దాన్నే ఆచరించాడు కదా?! శ్రీలప్రభుపాదులు దేనిని ఏ విధంగా చెయ్యాలని ఆదేశించారో, దానినే ఆచరించినట్లు స్పష్టమైన నిరాకరించలేని సాక్ష్యం కనిపిస్తుండగా, సరైన నిర్ణయం తీసుకోలేదని అతడిని ఎందుకు శిక్షించాలి?

గురువుల క్రమంలో కొనసాగడంకోసం స్వయంగా జి.బి.సి.యే కఠోరమైన 'దండన' ను అమలు పరుస్తోందని తెలిసిన తరువాత ఇస్కాన్ గురువుల పట్ల అచంచలమైన విశ్వాసం ఉండాలని ఆశించడం సమంజసంగా ఉందా? ఏ అంశాన్ని ఆధారంగా చేసుకుని నిర్ణయం తీసుకున్నారో దాని గురించి పుస్తకాలలో గాని, ఉపదేశాలలో గానీ కనీస ప్రస్తావనకూడా రాని దండనా పద్ధతి ఇది. తనను తనే సమర్థించుకునే ఇటువంటి అసంగతమైన, సమన్వయం లేని దృష్టాంతం మరొకటి కనబడదు.

శ్రీలప్రభుపాదుల స్పష్టమైన ఆదేశాన్ని అనుసరించి, 'వారొక్కరే ఇస్కాన్‌కు ఏకైక దీక్షా గురువు' అని అంగీకరించి అనుసరించడం ఒక్కటే నిరపాయకరమైన మార్గం దీనిని ఎవరు అభ్యంతరపెట్టి ఆపగలరు?

19) 'ఇస్కాన్ సంచిక 1990 ప్రకారం, శ్రీలప్రభుపాదుల దైవసోదరులు ఆచార్యులుగా పరిగణించబడ్డారు."

అలాఅని ఎవరు చెప్పారు?

* ఎవరైతే ఇలా చెప్పారో అదేవ్యక్తి 'ఋత్విక్' అనే పదం వైష్ణవ నిఘంటవులోనే లేదని కూడా ఉద్ఘాటించాడు. (ఇస్కాన్ సంచిక 1990 పుట 23). ఈ పదం పదే పదే భాగవతంలో ఉపయోగించబడింది. అంతేకాక శ్రీల ప్రభుపాదులు స్వయంగా సంతకం చేసిన జూలై 9 నాటి ఉత్తరంలో కూడా దీనిని ప్రస్తావించారు.

* అదేవ్యక్తి 'శ్రీల ప్రభుపాదులు దీక్షను ఇవ్వడానికి ప్రత్యేకమైన అధికారపూర్వక అనుమతిని పొందలేదు' అని ధ్వనించేలా కూడా మాట్లాడాడు.

"భక్త సిద్ధాంత సరస్వతి, 'స్వామిజీయే (శ్రీలప్రభుపాదులు) ఉత్తరాధికారియైన దీక్షా గురువు అని ఎప్పడూ చెప్పలేదు" (ఇస్కాన్ సంచిక, 1990 పుట 23)

* అదేవ్యక్తి ఎవరినైతే శ్రీలప్రభుపాదులు 'అర్హత లేని వారి'గా పేర్కొన్నారో అటువంటి వ్యక్తులైన 'తీర్థ' మాధవమరియు శ్రీధర మహారాజులు అధికారపూర్వకమైన అర్హత కలిగిన వారిగా పేర్కొన్నాడు.

"మన సంప్రదాయంలో ఒక పద్ధతి ఉంది. కాబట్టి తీర్థమహారాజు, మాధవ మహారాజు, శ్రీధర మహారాజు, మన గురుదేవులు, స్వామీజీ భక్తి వేదాంత స్వామి వీరంతా ఆచార్యులయ్యారు."

(ఇస్కాన్ సంచిక 1990 పుట 23)

పై వివరణకు భిన్నంగా ఈ 'ఆచార్యులలో' ఒకరి గురించి ప్రభుపాదులు ఏమన్నారంటే...

"భక్తి విలాస తీర్థుడు మన సంస్థ పట్ల ప్రతికూల భావం కలిగిఉన్నారు. అతనికి భక్తిసేవపట్ల సరైన అవగాహనలేదు. అతడు భ్రష్టుడు".

(శ్రీలప్రభుపాదులు శుకదేవునికి వ్రాసిన ఉత్తరం 14/11/73)

... ఇక ఇతరులను గురించి ప్రభుపాదులు చెప్పినది.

"నా దైవ సోదరులలో ఒక్కరు కూడా ఆచార్యులు కావడానికి అర్హత పొందిన వారు లేరు". (శ్రీల ప్రభుపాదులు రూపానుగునికి వ్రాసిన ఉత్తరం 28/4/74).

* అదేవ్యక్తి ఈ మధ్య, శ్రీలప్రభుపాదులు అన్ని విధాలైన జ్ఞానాన్ని ఇవ్వలేదనీ, ఉన్నతమైన జ్ఞానం కోసం ఒకరసికుడైన గురువును సంప్రదించాలనీ కూడా సూచించాడు.

20) "శ్రీలప్రభుపాదులు తమ దైవసోదరుల గురించి కొన్నిసార్లు ఎంతో మంచిగా మాట్లాడేవారు.

నిజమే శ్రీధరమహారాజును తమ శిక్షా గురువుగా పేర్కొనడం' మొదలైన విషయాలలో, తమ దైవ సోదరుల పట్ల శ్రీల ప్రభుపాదులు యుక్తిగా, రాజనీతి నైపుణ్యంతో వ్యవహరించారు. వారు తమ దైవసోదరుల విషయంలో శ్రద్ధతో, ఆత్మీయంగానూ, ఉదాత్తంగాను ప్రవర్తించేవారు. వారిని సంకీర్తనోద్యమంలో నిమగ్నం అయ్యేలా చేయడానికి ఎల్లప్పుడూ ప్రయత్నించేవారు. వారు నిజమైన ఆచార్యదేవులే అయ్యుంటే శ్రీలప్రభుపాదులు ఒక్కసారి కూడా వారి పట్ల అనుచితమైన మాటలు మాట్లాడేవారు కారని మనము గ్రహించుకోవాలి. యధార్థమైన ఆధ్యాత్మికాచార్యులను 'అవిధేయులు', 'ఈర్ష్యాపరులు', కుక్కలు, పందులు, కందిరీగలు మొదలైన పేర్లతో పిలవడం

అపరాధం అవుతుంది. ఉపేక్షించరాని అటువంటి అపరాధాన్ని శ్రీలప్రభుపాదులు ఎప్పడూ చేయరు. వారు తమ దైవసోదరుల పట్ల ఎటువంటి భావనను కలిగి ఉండేవారో తెలియ చెప్పడానికి, తీర్థమహారాజు మఠంనుండి వెలువడిన ఒక కరపత్రాన్ని భావానందుడు చదువుతున్నప్పడు జరిగిన గది సంభాషణ ద్వారా గ్రహించవచ్చు.

భావానందుడు: "ఇది పెద్ద అక్షరాలతో ముద్రించబడి, ఇలా మొదలవుతోంది 'ఆచార్యదేవ త్రిదండి స్వామి శ్రీల భక్తి విలాస తీర్థమహారాజు గారు విజ్ఞులైన (విద్యావంతులు) వారందరికీ తెలుసు. అజ్ఞాన పూరితమైన ఈ యుగంలో భారత దేశంలోని హిందూధర్మం పెద్ద విపత్తులో చిక్కుకున్నప్పడు..."

శ్రీలప్రభుపాదులు: (నవ్వు)... ఇవన్నీ బుద్ధిలేని మాటలు.
తీర్థ మహారాజు ఎటువంటి 'ఆచార్య దేవుడు' అయి ఉంటాడనే శ్రీల ప్రభుపాదుల అభిప్రాయం ఇక్కడ స్పష్టమవుతున్నది. (ఇతనినే 1990 ఇస్కాన్ సంచికలో యధార్థమైన గురువుగా పొగడ్తలతో ముంచెత్తారు) తరువాత అదే కరపత్రం ద్వారా, శ్రీల భక్తి సిద్ధాంత సరస్వతీ మహారాజు తమ భాగ్యవశాత్తు, ఉద్యమాన్ని నడిపించడానికి ఇంత అద్భుతమైన వ్యక్తిని పొందగలగడాన్ని వివరించారు.

భావానందుడు: "... సరైన సమయంలో ఆయనను (భక్తి సిద్ధాంతులు) బాధ్యతనంతా తన భుజాలపైకి ఎత్తుకోవడానికి సిద్ధపడ్డ ఒక మహావ్యక్తి లభించాడు..."

శ్రీల ప్రభుపాదులు: ఇప్పడు చూడండి, "ఆయనకు ఒక మహావ్యక్తి దొరికాడు" ఇతనే ఆ మహానుభావుడు, అతడు కూడా దీనిని ధృవపరుస్తాడు. (తరువాత) అతనిని ఎవరు అంగీకరిస్తారు? ... ఎక్కడుంది అతని గొప్పతనం? అతని గురించి ఎవరికి తెలుసు? చూడండి. అందువలన అతడు తనను తానే గొప్ప వ్యక్తిగా ప్రకటించుకోదలచుకున్నాడు... (తీర్థమహారాజు) అతడు చాలా అసూయపరుడు... ఈ దుర్మార్గుడు ఏదో ఒక తంటా కల్పిస్తుంటాడు.

(గది సంభాషణ 19/1/76 మాయాపూర్)

నిజమైన ఆచార్యులను, దురాశాపూరితమైన దుర్మార్గులుగా ఎవ్వరూ పేర్కొనరు. విషాదమేమిటంటే గౌడీయ మఠంలోని కొందరు వ్యక్తులు ఇప్పటికీ ఇబ్బంది పెడుతూనే ఉన్నారు. అటువంటి వారికి దూరంగా ఉండి మర్యాద ఇవ్వడమే క్షేమకరంగా ఉంటుంది.

21) "యధార్థమైన ఆచార్యులు అత్యున్నతులై ఉండి తీరాలని లేదు, ఎందుకంటే కొన్నిసార్లు వాళ్ళు పతనం చెందుతున్నారని మనకు తెలుసు".

శ్రీల ప్రభుపాదులు దీనికి భిన్నమైన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

"సద్గురువు అనాదికాలం నుండి గురుపరంపరలోనే ఉంటాడు. అతడు దేవాది దేవుని ఆదేశాలను ఎన్నడూ అతిక్రమించడు". (భగవద్గీత 4,42 భావార్థం)

22) "ఒక ఆధ్యాత్మికాచార్యుడు దారితప్పినప్పడు, శిష్యులు ఏ విధంగా నడుచుకోవాలి అనే విషయాన్ని కూడా పూర్వాచార్యులు వివరించారు."

ఆ విధంగా దారి తప్పి నడుచుకునే గురువులు, గురుశిష్య పరంపరాను క్రమంలో వచ్చిన వారై ఉండరు, వారు ముక్తాత్ములు కూడా కారు. పైగా తమకు తామే అధికారాన్నిచ్చుకుని, దీక్షా గురువులుగా ప్రకటించుకునే కేవల కుటుంబ పురోహితులు. **పరంపరానుక్రమంలో ఉన్న శుద్ధ ఆచార్యులెప్పటికీ నియమాతిక్రమణ చేయరు.**

"భగవంతుడెప్పడూ భగవంతుడే, గురువు ఎప్పడూ గురువే".

(ఆత్మసాక్షాత్కార విజ్ఞానం అధ్యాయం 2)

"విశుద్ధ భక్తుడు ఎప్పడూ మాయ యొక్క బంధనాలకు గానీ, ఆమె ప్రభావానికి గానీ లోబడే అవకాశం లేదు". (శ్రీమద్భాగవతం, 5,3,14)

"ఉత్తమాధికారి భక్తుడు పతనం చెందే పరిస్థితి ఎప్పడూ రాదు".

(చై.చ. మధ్యలీల 22.71)

"ఆధ్యాత్మికాచార్యుడు నిత్యముక్తుడై ఉంటాడు".

(శ్రీలప్రభుపాదులు తమాల కృష్ణకు వ్రాసిన ఉత్తరం 21.6.70)

గురుపరంపర నుండి వచ్చిన ఆధ్యాత్మికాచార్యుడు, భక్తిసేవా మార్గం నుండి పతనమై వర్తించినట్లుగా ఒక్క ఉదాహరణ కూడా శ్రీల ప్రభుపాదుల పుస్తకాలలో కనిపించదు. ఆచార్యుడు నీతి బాహ్యుడైనప్పడు, ఈ ఉదాహరణ తప్పదారి పట్టించేటటువంటిది. ఎందుకంటే, శుక్రాచార్యుడు గురుపరంపరను చెందినవాడు కాదు. బ్రహ్మదేవుడు తమ కుమార్తెతో గడిపిన లీలను గురించి కూడా కొన్ని సార్లు ఉదహరిస్తుంటారు. కానీ బ్రహ్మ మన సంప్రదాయానికి మూలాధిపతి కాకముందు జరిగిన సంఘటనగా శ్రీమద్భాగవతం దీనిని స్పష్టంగా పేర్కొన్నది. పతనమైన ఆచార్యులకు ఉదాహరణగా ఈ సంఘటనను తమ శిష్యుడు నితాయ్ పేర్కొన్నప్పడు శ్రీల ప్రభుపాదులు చాలా అసంతుష్టులైనారు.

అక్షయానంద: ఈ మధ్య ఒక భక్తుడు 'ఆచార్యుడు తప్పనిసరిగా శుద్ధ భక్తుడై ఉంటాడని చెప్పలేము' అని నాకు చెప్పాడు (...)

శ్రీలప్రభుపాదులు: ఎవరా దుర్మార్గుడు? (...)

అక్షయానంద: అతడు చెప్పాడు, నితాయ్ చెప్పాడు బ్రహ్మదేవుడు మన బ్రహ్మ సంప్రదాయానికి తొలి ఆచార్యుడు. కానీ అతడు రజోగుణ ప్రభావానికి లోబడి కొన్ని పనులు చేశాడు. అందువలన ఆచార్యుడు తప్పనిసరిగా శుద్ధభక్తుడై ఉండాలని చెప్పలేము (...)

ప్రభుపాదులు: అతడు తన స్వంత అభిప్రాయాన్ని ప్రకటించుకున్నాడు. అందుకే అతడు దుర్మార్గుడు అతడు దుర్మార్గుడు. నితాయ్‌తానే ప్రమాణంగా తయారవుతున్నాడా? (...) అతడు దుర్మార్గంగా ఏదో ఆలోచించాడు. పైగా దానిని బయటకు ప్రకటించాడు. అందువలన అతడు మరింత దుర్మార్గుడు. ఇలాంటివి జరుగుతున్నాయి.

(ఉదయ వ్యాహ్యాళి, వృందావనం, డిశంబరు 10, 1975)

శ్రీల ప్రభుపాదుల దృష్టిలో అనధికృత గురువులు మాత్రమే స్త్రీలు మరియు సంపదల ప్రభావానికి లొంగిపోతారు.

సద్గురువులు దారి తప్పిన అంశం ఏదీ ప్రభుపాదుల పుస్తకాలలో లేకపోయినా జి.బి.సి. విడుదల చేసిన పుస్తకం జి.ఐ.ఐలో 'తన పూర్వాచార్యుడు దారి తప్పితే శిష్యుడు ఏమి చెయ్యాలనే'

విషయం గురించి ఒక అధ్యాయమంతా కేటాయించబడింది. ప్రస్థుత పీఠాధిపతులను సంప్రదించడంలోని ప్రాముఖ్యతను వివరిస్తూ ఈ అధ్యాయం ప్రారంభమవుతుంది. వారి తలదన్ని పోవడం గురించి కాదు. (జి.ఐ.ఐ. పుట 27) కానీ శ్రీల ప్రభుపాదులు ఎన్నడూ బోధించనటువంటి సిద్ధాంతాలను ఏర్పరచే ప్రయ్నతంలో ఈ పుస్తకంలోని లేఖికులు, ఆచార్యులను అతిక్రమించిపోయే కార్యాన్ని చేశారు. పూర్వాచార్యులచేత వర్ణించబడిన గురువులు పరంపరు చెందిన సదస్యులుకారు.

"నారదముని, హరిదాస ఠాకూరు వంటి ఆచార్యులు, ప్రత్యేకంగా భగవంతుని గుణగణాలను కీర్తించడానికే నియోగించబడిన వారు అటువంటి వారిని లౌకిక ధృక్పధంతో చూడడం తగదు"

(శ్రీమద్భాగవతం 7.7.14, భావార్థం)

జి.ఐ.ఐ.లో కనిపిస్తున్నట్లుగా ప్రస్థుత గురువులను తలదన్ని పోయే ప్రమాదం "పునఃదీక్ష" అనే ప్రకరణంలో వివరించబడింది. ఈ పదప్రయోగాన్ని శ్రీల ప్రభుపాదులుగాని, వారికి ముందున్న ఆచార్యులుగానీ ఎప్పడూ ప్రయోగించలేదు) ప్రశ్నోత్తర విభాగంలో (జి.ఐ.ఐ. ప్రశ్న 4 పుట 35) కొన్ని పరిస్థితులలో ఒక గురువును తిరస్కరించి, మరొకసారి దీక్షను పొందే సందర్భాన్ని గురించి వివరించబడింది. ఆ వివరణ ఇలా ఉంది.

అదృష్టవశాత్తు క్లిష్టమైన ఈ అంశాన్ని గురించి మనకోసం శ్రీల భక్తి వినోద ఠాకూరు 'జైన ధర్మం' అనే తమ గ్రంథంలోను, శ్రీల జీవగోస్వామి. 'భక్తి సందర్భ' అనే గ్రంథంలోనూ వివరించి చెప్పారు. (జి.ఐ.ఐ. పుట 35).

గురువు దారి తప్పినప్పడు ఏం చెయ్యాలనే విషయాన్ని గురించి శ్రీలప్రభుపాదులు మనకు చెప్పకుండా వదిలేశారు. మనము ఆయనను అతిక్రమించి, వారి పూర్వ ఆచార్యులద్వారా ఈ విషయాన్ని తెలుసుకో గోరడం నిజానికి 'అదృష్టవశాత్తు' కాదు. 'దురదృష్టవశాత్తు' అని చెప్పాల్సి ఉంటుంది. ఆధ్యాత్మిక జీవితానికి సంబంధించిన విషయాలన్నీ తమ పుస్తకాలలో ఉన్నాయని శ్రీలప్రభుపాదులు మనకు చెప్పారు. మన ఆచార్యుని మాటను మీరి, ఆయన ఎన్నడూ చెప్పని విషయాలను మనం ఎందుకు తెలుసుకోవడానికి ప్రయత్నించాలి?

23) "పూర్వ ఆచార్యుల సలహాను తీసుకోవడంలో తప్పేముంది?"

తప్పేంలేదు. కాని పూర్వ ఆచార్యుల నుండి తెలుసుకున్న విషయంతో, మన ఆచార్యులు ఎన్నడూ ప్రస్తావించని నూతన సిద్ధాంతాలను చేర్చనంత వరకూ వారి మార్గదర్శనం తీసుకోవడంలో తప్పలేదు. 'సద్గురువు దారి తప్పతాడనే' ఆలోచనే శ్రీల ప్రభుపాదుల బోధనలకు పూర్తిగా భిన్నమైనటువంటిది. గురువును అతిక్రమించాలనే స్వభావమే 'జీవి ఉనికి'ని గురించిన సమస్యలన్నింటికీ మూలం:

"... శ్రీల ప్రభుపాదుల మూలకంగా మనం పూర్వ ఆచార్యులను గౌరవించాలి. అంతేగానీ, ప్రభుపాదుల దృష్టిని అతిక్రమించి, పూర్వ ఆచార్యుల ద్వారా ప్రభుపాదులను చూడడానికి ప్రయత్నించకూడదు." (మన మూలస్థితి పుట 163, జి.బి.సి. ప్రెస్)

శ్రీల ప్రభుపాదులు ఎన్నడూ చెప్పనటువంటి నూతన తత్త్వ నియమాలను స్వీకరించడము, "పూర్వ ఆచార్యులను ప్రభుపాదుల దృష్టిపరంగా చూడడం ఎలా ఉంటుంది?"

పూర్వ ఆచార్యుల రచనలను గురించి జి.బి.సి., జి.ఐ.ఐలో ఇచ్చిన వివరణ సరియైనదే అని తలచినప్పటికీ, వాటిని సరిచేయడం గానీ, ప్రభుపాదుల బోధనలతో అనుబంధంగా జతపరచడం గానీ చెయ్యకూడదు. దీనిని శ్రీల నరహరిసర్కార్ వ్రాసిన 'శ్రీకృష్ణ భజనామృతం' అనే పుస్తకంలో రెండు శ్లోకాల ద్వారా స్పష్టంగా వివరించారు. జి.ఐ.ఐ. ఈ శ్లోకాలను హెచ్చరించే రీతిలో మాత్రమే ప్రస్తావించి ఉండొచ్చు. ఎందుకంటే అదే పుస్తకంలోని ఇతర శ్లోకాలను ఆధారం చేసుకుని తన సిద్ధాంతాన్ని సమర్థించుకున్నది.

**శ్లోకం 48:-**

"ఒక శిస్యుడు అనుభవజ్ఞుడైన వైష్ణవుని నుండి ఉపదేశాలను వినినప్పటికీ, అటువంటి సందేశాన్ని తన స్వంత గురువుకు నివేదించాలి. అదే ఉపదేశాన్ని ఉచితమైన రీతిలో గురుముఖాంతరంగా తిరిగి స్వీకరించాలి."

**శ్లోకం 49:-**

... ఇతర వైష్ణవుల నుండి ఉపదేశాలను గ్రహించిన శిష్యుడు అవి యుక్తమైనవి, వాస్తవమైనవి అయినప్పటికీ తన గురువు నుండి దానిని ధృవపరచుకోకుండా స్వయంగా వాటిని అంగీకరించినప్పడు అటువంటి శిష్యుడు అయోగ్యుడిగానూ పాపాత్ముడిగానూ పరిగణించబడతాడు."

ఇస్కాన్‌లోని సదస్యులందరి ఆధ్యాత్మిక జీవితం పట్ల శ్రద్ధతో జి.బి.సి. పై రెండు శ్లోకాల ఆధారంగా మాత్రమే పరస్పరం విరుద్ధంకాని రీతిలో తమ జి.ఐ.ఐ. పుస్తకాన్ని సవరించాలని మేము వినమ్రంగా విజ్ఞప్తి చేస్తున్నాము.

24) "గురువు దారి తప్పినప్పడు ఏం చెయ్యాలనే విషయాన్ని శ్రీల ప్రభుపాదులు ఎందుకు వివరించలేదు?"

శ్రీల ప్రభుపాదుల అంతిమ ఆదేశాన్ని అనుసరించి, భవిష్యత్తులో కూడా తామే దీక్షా గురువుగా కొనసాగుతారు. గురు శిష్యపరంపరాక్రమంలో ప్రస్థుత పీఠాధిపతిగా (ఆచార్యుడు) ఉన్న ప్రభుపాదులు, శుద్ధ భక్తి సేవా మార్గం నుండి ఒక్క క్షణం కూడా ప్రక్కకు పోతారనే సందేహమే లేదు.

'దేవాదిదేవుని యొక్క భక్తి యుత సేవలో సద్గురువు సదా నిమగ్నుడై ఉంటాడు."

(చై.చ. ఆదిలీల 1.46)

దీక్ష ఇవ్వడానికి సక్రమమైన అర్హతను పొందని గురువు మాత్రమే దిగజారి పోగలడని ప్రభుపాదులు మనకు బోధించారు.

"... ఒక్కొక్కసారి యుక్తమైన రీతిలో సరైన అర్హతను పొందకుండా స్వయంగా తానే ఆధ్యాత్మికా చార్యునిగా ప్రకటితమవుతాడు. అటువంటి సందర్భంలో అతడు తనకు లభించిన అపారమైన సంపద మరియు అసంఖ్యాకమైన శిష్యుల ప్రవాహంతో కొట్టుకుని పోతాడు."

(భక్తిరసామృత సింధు పుట 116)

ఎప్పడైతే గురువు పతనమవుతాడో, అతడు పూర్వాచార్యుల నుండి సక్రమమైన రీతిలో అర్హతను పొందలేదని ఋజువు అవుతుంది. ఇస్కాన్‌లో ఎప్పడూ ఏ గురువూ పదభ్రష్టుడు కాలేదు. దీక్ష ఇచ్చే అధికారాన్ని అతడు ఎవరి నుండి పొందాడు? అనే విషయాన్నిన్యాయ సమ్మతంగా అడిగి తెలుసుకోవచ్చు.

పైన ఉదహరించిన దృష్టాంతాలలోని పచ్చినిజాలను అంగీకరించడానికి జి.బి.సి.కి కలిగే సమస్య ఏమిటంటే అసంతోషకరమైన అనేకానేక ఉపప్రశ్నలు కళ్ళముందు నిలబడి వారిని బెదరగొడతాయి. ఇస్కాన్‌లోని గురువులందరూ ఒకే పరిధిలో ఒకే విధమైన అధికారాన్ని పొందినట్లుగా తెలుసుకుంటారు. (శ్రీల ప్రభుపాదుల నుండి వచ్చిన ఆరోపిత ఆదేశం, వారందరికీ సమానంగా అన్వయిస్తుంది). వారిలో చాలా మంది పతనం కావడమే ప్రభుపాదుల ఆదేశాన్ని తప్పగా అర్థం చేసుకున్నారనే దానికి సాక్ష్యంగా నిలుస్తుంది. వారు సక్రమంగా ఆదేశాన్ని పొంది ఉంటే, భ్రష్టులయ్యే ప్రసక్తే ఉండేది కాదు, అంతేకాక వారందరూ మహాభాగవతులై ఉండేవారు.

"ఆధ్యాత్మికాచార్యుడు, నిత్యముక్తుడై ఉంటాడు" (శ్రీలప్రభుపాదుల పత్రం 21/6/70)

25) "ఎప్పుడైతే శ్రీల ప్రభుపాదుల శిష్యులలో ఎవరైన ఒక్కరు సిద్ధిపొందగలుగుతారో, తక్షణమే 'ఋత్విక్ పద్ధతి' ప్రాభల్యంలేనిదవుతుంది.

శ్రీలప్రభుపాదుల దేహావసానానికి ముందు యోగ్యులైన శిష్యులు లేరనే కారణంగా 'సరళ ఋత్విక్ పద్ధతి' అమలు జరపడం జరిగిందని కొన్నిసార్లు పేర్కొంటారు.

ఏమైనప్పటికీ, ఈ ఆలోచన కేవలం ఊహామత్రమే, శ్రీల ప్రభుపాదులు దీనినెప్పడూ ఉచ్ఛరించను కూడా లేదు. అర్హులైన శిష్యులు లేనికారణంగా ఋత్విక్ పద్ధతి జారీ చేయడం జరిగిందని గానీ, అర్హులైన శిష్యులు దొరికిన మరుక్షణమే ఈ పద్ధతిని నిలిపివేయాలని గానీ అనడానికి ఎటువంటి ఋజువు లేదు. వాస్తవానికి ఇది (ఋత్విక్ పద్ధతి) శ్రీకృష్ణుని పరిపూర్ణ పథకమై ఉండగా, దురదృష్టవశాత్తు వీరి ఊహలు ఋత్విక్ పద్ధతికి రెండవ స్థానాన్ని లేదా స్థాన చలనాన్ని కలిగించేటటువంటి అభిప్రాయాన్ని కలిగిస్తున్నాయి. అంతేకాక భవిష్యత్తులో నీతి బాహ్యుడైన ఎవరో ఒక వ్యక్తి, భక్తిని నటించడం ద్వారా 'ఋత్విక్ పద్ధతి' ని నిలిపేసే అవకాశం కూడా ఉంది.

హేతుబద్ధంగా ఆలోచిస్తే యోగ్యుడైన ఉత్తమాధికార శిష్యుడు ఇప్పడు ఉన్నప్పటికీ, అతడు ఇస్కాన్‌లో కొనసాగాలనుకుంటే ఋత్విక్ పద్ధతిని పాటించితీరాలి. మనం ఇంతకుముందే

అనుకున్నట్లు అన్ని విధాలా అర్హుడైన వ్యక్తి శ్రీల ప్రభుపాదుల ఆదేశాన్ని అను సరించి మరింత సంతోషంగా ఉండలేకపోవడానికి కారణం ఏమిటో మనకు తెలియదు.

బహుశా శ్రీల భక్తి సిద్ధాంత సరస్వతి గౌడీయ మఠానికి ఇచ్చిన ఆదేశం ఇటువంటి అపార్థాన్ని కలిగించడానికి ఒక ఆధారమై ఉండవచ్చు. 'పరిపాలనా నిర్వహణ మండలి' (జి.బి.సి) ఒకటి ఉండాలనీ, కాలక్రమంలో స్వయం ప్రతిభ ఉన్న ఆచార్యుడొకరు ఆగమిస్తారనీ" తమ గురుమహారాజు చెప్పినట్లుగా ప్రభుపాదులు మనకు తెలిపారు. మనకు తెలిసినంతవరకు గౌడీయ మఠం దీనిని పాటించలేదు. దీని పరిణామం ఒక మహా విపత్తును కలిగించింది. మనము కూడా స్వయం ప్రతిభ ఉన్న ఆచార్యుల కొరకు ఎదురు చూడాలని, మరియు అటువంటి ఆచార్యుడు ఏ క్షణంలో అయినా ప్రకటితమయ్యే సాధ్యత ఉండడం వలన, 'ఋత్విక్ పద్ధతి' తాత్కాలికమైనదనీ కొందరు భక్తులు నమ్ముతారు.

పై సిద్ధాంతంలో కనిపించే దోషమేమిటంటే, శ్రీల భక్తి సిద్ధాంత సరస్వతి తమ శిష్యులకు ఇచ్చిన ఆదేశాలు, శ్రీల ప్రభుపాదులు మనకు ఇచ్చిన ఆదేశాలు వేరువేరుగా ఉన్నాయి. సంస్థ యొక్క కార్యకలాపాలను నిర్వహించడానికి, శ్రీల ప్రభుపాదులు జి.బి.సి. ని ఆదేశించిన మాట నిజం. కాని ఇస్కాన్‌కు స్వయం ప్రతిభ గల గురువు వస్తాడనే విషయాన్ని గురించి మాత్రం వారు ఎటువంటి సూచనా చెయ్యలేదు. పైగా ఆయన ఋత్విక్ సిద్ధాంతాన్ని స్థాపించి 'ఇంక ముందు' కూడా తానే ఆచార్యునిగా కొనసాగుతానని స్పష్టం చేశారు. వారి శిష్యులమైన మనం, ఆయన మాటలను అతిక్రమించి శ్రీల భక్తి సిద్ధాంత సరస్వతులను అనుసరించడం సమంజసం కాదు.

సంస్థ యొక్క చుక్కానిని పట్టుకుని నడిపేందుకు క్రొత్త ఆచార్యులు లభిస్తారని శ్రీలప్రభుపాదులకు కృష్ణుడు సందేశం ఇచ్చి ఉంటే, తమ అంతిమ సూచనలలో ఆయన దీనిని గురించి తగిన ఏర్పాట్లు చేసి ఉండేవారు. కాని అలా చేయడానికి బదులు 'తమ గ్రంథాలను విస్తారంగా వితరణ చేయాలనీ, రాబోయే పదివేల సంవత్సరాల వరకు అవి శాసనాలుగా అమలు జరుగుతాయని' వారు ఆదేశించారు. మరి క్రొత్త ఆచార్యుడు వచ్చి చెయ్యడానికి ఏం మిగిలింది? భవిష్యత్తులో సంకీర్తనోద్యమానికి సంబంధించి, మిగిలిన కార్యాచరణకు అవసరమైన ఏర్పాట్లను గురుపరంపరాక్రమాన్ని అనుసరించి శ్రీల ప్రభుపాదులు ముందే నిర్ణయించారు.

శ్రీల ప్రభుపాదులు మాత్రమే దీక్షా గురువుగా ఉండగా, స్వయం ప్రతిభ కలిగిన మరొక దీక్షా గురువు ఇస్కాన్‌లో ఉద్భవించడం ఎలా సాధ్యమవుతుంది? ఒక వ్యవస్థను మార్చగల శక్తి ఆచార్యులకు ఉంటుందనీ, అందువలన రాబోయే నూతన ఆచార్యుడు ఋత్విక్ పద్ధతిని మార్చవచ్చునని కొందరు వాదిస్తారు. కానీ తన పూర్వ ఆచార్యులు నేరుగా అనుచరులకు ఇచ్చిన ఆదేశాలలో క్రొత్తగా వచ్చిన ఆచార్యుడు విభేదించగలడా? అలా చెయ్యడం తన గురువును తానే కించపరిచినట్లు అవుతుంది. అంతేకాక ఎవరి ఆదేశాలను పాటించాలో తెలియని తికమక శిష్యులకు ఏర్పడుతుంది.

శ్రీల ప్రభుపాదుల 'దీక్ష-అంతిమ ఆదేశం' చదివినట్లయితే ఇటువంటి వ్యాకులతలన్నీ పటాపంచలవుతాయి. దీనిలో 'సరళ ఋత్విక్ పద్ధతి'ని గురించిన ప్రస్తావన కూడా లేదు. పత్రంలో కేవలం 'ఇంక మీదట' అని మాత్రమే పేర్కొనబడింది. అందువలన క్రొత్త ఆచార్యుడు లేదా పరిపూర్ణుడైన శిష్యుడు రాగానే ఈ పద్దతి ఆగిపోతుంది అని చెప్పడము. ఎవరో ఒకరి విజ్ఞప్తిని అనుసరించి కల్పించిన ఊహమాత్రమే. ఈ పత్రం సమర్థిస్తున్నది ఖచ్చితమైన ఋత్విక్ పద్ధతినే.

"కృష్ణ చైతన్య సంస్థ ఉనికి ఉన్నంత వరకు, శ్రీల ప్రభుపాదులు మాత్రమే ఇస్కాన్‌కు దీక్షా గురువులుగా ఉంటారు."

దీనిని గ్రహించడం, 'శ్రీల ప్రభుపాదులు కేవలం స్వప్రయత్నంలో తమ జీవిత ధ్యేయాన్ని కార్యరూపంలోకి తీసుకుని వచ్చారు' అని తెలుసుకోగలిగే జ్ఞానాన్ని కలిగిస్తుంది. (దయచేసి దీనికి సంబంధించిన 'ఆక్షేపణ 8' శ్రీల ప్రభుపాదులు పరిశుద్ధులైన భక్తులను తయారు చేయనే లేదని మీరంటున్నారా? ను చూడండి)

జూలై 9 నాటి పత్రం అప్పట్లో నియమించబడిన 11 మంది ఋత్వికులకు మాత్రమే అధికారాన్ని ఇస్తున్నది గనుక, ఆ 11 మంది పథభ్రష్టులైనప్పడో లేదా మరణించినప్పడు ఋత్విక్ పద్ధతి నిలిచిపోవాలి అని చెప్పే అవకాశం ఉంది.

ఇది మరీ విపరీతమైన వాదన. జూలై 9 నాటి పత్రంలో శ్రీలప్రభుపాదులు మాత్రమే ఋత్వికులను ఎన్నుకుంటారని గానీ, ఋత్వికుల పట్టిలో క్రొత్త పేర్లను చేర్చకూడదని గానీ సూచించలేదు. పైగా అవసరమైనప్పుడు క్రొత్త సభ్యులను స్వేచ్ఛగా చేర్చుకోవడానికి గానీ, తీసివేయడానికి గానీ జి.బి.సి. వంటి ఇతర ఏర్పాట్లను ప్రభుపాదులు చేసే ఉన్నారు. ఒక పద్ధతిని మాత్రమే ప్రత్యేకించి తీసుకుని ముఖ్యమైన ఇతర వ్యవహారాలతో దానిని వేరుగా చూడడము తార్కికమైనది కాదు. తాము స్వయంగా ఏర్పరచిన నియమాలలో, ఋత్విక్ పద్ధతిని మాత్రమే భిన్నంగా చూడాలని శ్రీల ప్రభుపాదులెప్పుడూ చెప్పలేదు.

ఏదో ఒక కారణంగా ఈ వాదన జనాభిమానాన్ని పొందింది. అందువలన క్రింది అంశాలను పరిశీలించవలసిందిగా మేము పాఠకులకు విజ్ఞప్తి చేస్తున్నాము.

1) ఎన్నికైన ఋత్వికుల పేర్లను టైపు చెయ్యడానికి సిద్ధపడుతూ తోపాంగ కెన్యాన్ వ్రాతప్రతిలో తమాల కృష్ణ గోస్వామి ఈ సందేహాన్ని వెలిబుచ్చాడు.

తమాల కృష్ణ గోస్వామి:- శ్రీలప్రభుపాదా! ఈ పేర్లు ఇంతేనా? లేక మీరు ఇంకా కొన్ని చేర్చాలనుకుంటున్నారా?

శ్రీలప్రభుపాదులు:- అవసరమైనప్పుడు మరికొన్ని పేర్లు చేర్చవచ్చు.

(పిరమిడ్ గృహంలో జరిగిన తప్పొప్పుల నివేదన 3/12/80)

ఒకవేళ కొందరు ఋత్వికులుగానీ, అందరూ గానీ మరణించినప్పుడు లేదా దారితప్పినప్పుడు ఖచ్చితంగా మరికొందరు ఋత్వికులను చేర్చుకొనవలసిన పరిస్థితి ఏర్పడుతుంది.

2) జూలై 9 నాటి పత్రము ఋత్వికులను ఆచార్య ప్రతినిధులుగా పేర్కొంటున్నది. సన్యాసులైనా, దేవాలయ అధ్యక్షులైనా చివరికి జి.బి.సి. సదస్యులైనా శ్రీల ప్రభుపాదుల ప్రతినిధులుగా ఎన్నుకోవడానికి గానీ, తొలగించడానికి గానీ జి.బి.సి. అధికార పరిమితి లోనే ఉంటుంది. దేవ దేవుడైన శ్రీకృష్ణుని ప్రతి నిధులుగా వ్యవహరించే దీక్షా గురువులను ఆమోదించడం వారి చేతిలోని పనైపోయింది. ఇటువంటి పరిస్థితిలో శ్రీల ప్రభుపాదుల పరంగా బాధ్యత

తీసుకుని నామకరణాన్ని ఇచ్చే కొందరు పురోహితులను నియమించడం జి.బి.సి.కి సులభతరమైంది.

3) 'ఇంకమీదట' ఋత్విక్ పద్ధతిని కొనసాగించడం శ్రీల ప్రభుపాదుల ఉద్దేశ్యమని జూలై 9 నాటి పత్రం స్పష్టంగా తెలియజేస్తోంది. తాము ఏర్పరచిన సంస్థ యొక్క కార్యకలాపాలను సక్రమంగా నిర్వహించడానికి అవసరమైన అధికారాన్ని ప్రభుపాదులు జి.బి.సి. కి ఇచ్చారు. దీక్ష ఇవ్వడానికి ఋత్విక పద్ధతిని అమలు చెయ్యడం ఆయన విధించిన పద్ధతి, ఆ పద్ధతిని అమలు జరిగేలా చూడడం జి.బి.సి. కర్తవ్యం వారి అధికారపరిధిలో ఉన్న ప్రదేశాలలో కావలసినంత మందిని చేర్చుకొని గానీ, తీసివేసి గానీ, ఋత్విక్ పద్ధతిని కొనసాగించేలా చూడడం జి.బి.సి. బాధ్యత.

4. జూలై 9, 11 మరియు 21 పత్రాలు 'ఇప్పటి వరకు', 'ఇంతవరకు', 'మొదటి పట్టీ' లాంటి పదాలను ఉపయోగించడం ద్వారా 'మూల పట్టీకి' వేరే పేర్లను చేర్చుకోవచ్చునని సూచిస్తున్నాయి.

5. ఒక ఆదేశాన్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించేటప్పుడు, సహజంగా దాని వెనుక ఉన్న ఉద్దేశ్యమేమిటో తెలుసుకోవాలి. శ్రీల ప్రభుపాదులు, తమపరంగా దీక్ష ఇవ్వడానికి గాను తమ శిష్యులలో అనుభవజ్ఞులైన కొందరి పేర్లను ఋత్వికులుగా - ఆచార్య ప్రతి నిధులుగా నియమించారని ఈ పత్రం చెబుతున్నది. అప్పటికి ప్రభుపాదులు 11 మంది పేర్లను సూచించారు. ఆ పద్ధతిని అర్థం చేసుకుని సఫలం చెయ్యడానికి ప్రయత్నించడం విధేయుడైన శిష్యుని కర్తవ్యం. నిర్దిష్టమైన శిష్య సమూహానికి దీక్షా కార్యక్రమ బాధ్యత అప్పగించినదీ, వారందరూ ఉత్తరోత్తరా మరణించడం ద్వారా ఇస్కాన్‌లో దీక్షా ప్రక్రియ నిలిచిపోతుందనీ ఖచ్చితంగా ఇది అంతిమ ఆదేశం యొక్క ఉద్ధేశ్యం కాదు. ఎటువంటి అవాంతరాలు లేకుండా దీక్షా ప్రక్రియ కొనసాగడం, అంతిమ ఆదేశపు ఆశయం. అందువలన 'దీక్ష' ఇచ్చే అగత్యం ఉన్నంత వరకు, ఋత్వికపద్ధతిని మాత్రమే ఆచరించాలి. అవసరమైనప్పుడంతా అనుభవజ్ఞులైన శిష్యుల పేర్లను ఆచార్య ప్రతినిధులుగా దీక్షా ప్రక్రియ కొనసాగించడానికి నియమించడం ద్వారా ఈ పద్ధతి సంతృప్తికరంగా కొనసాగుతుందని తెలుస్తున్నది.

6. శ్రీల ప్రభుపాదుల వీలునామాను దృష్టిలో ఉంచుకుని (భారత దేశంలోని ఇస్కాన్ శాఖలకుసంబంధించిన స్థిరాస్థులను భవిష్యత్తులో బాధ్యత నిర్వహించవలసిన అధికారులను, శ్రీల ప్రభుపాదుల ద్వారా దీక్షను గ్రహించిన శిష్యుల నుండి మాత్రమే ఎన్నుకోవాలి అని వీలునామాలో సూచించబడింది) అంతిమ ఆదేశాన్ని చదివితే ఋత్విక్ పద్ధతి నిరంతరం కొనసాగడమే వారి ఉద్దేశ్యమని స్పష్టమవుతున్నది. ఈ పద్ధతి కొనసాగేలా కార్యనిర్వహణ చెయ్యడమే జి.బి.సి. కర్తవ్యం.

ఇదంతా చెప్పిన తర్వాత కూడా ఒక మాట: శ్రీల ప్రభుపాదులు కావాలనుకుంటే ఈ ఆదేశాన్ని వెనక్కు తీసుకునే వారు. ముందే చెప్పినట్లు ఋత్విజపద్ధతికి ప్రతి కూలమైన ఆదేశము ఇవ్వడానికి, స్వయంగా ప్రభుపాదులు సంతకం చేసిన పత్రంలాగే స్పష్టము, అసందిగ్ధము అయిన సూచన ఇవ్వాల్సి ఉంటుంది. కృష్ణుడు, మరియు అతని పరిశుద్ధ భక్తుని విషయంలో ఏదైనా సాధ్యపడుతుంది.

న్యూస్‌డే విలేఖరి:- మీరిప్పుడు అందరికీ దారి చూపే నాయకులు, మరియు ఆధ్యాత్మికాచార్యులు. మీ స్థానాన్ని ఎవరు భర్తీ చేయగలరు?

శ్రీలప్రభుపాద:- అది కృష్ణుడే నిర్దేశిస్తాడు. నా స్థానాన్ని ఎవరు స్వీకరించాలో అతనికి మాత్రమే తెలుసు. (ఇంటర్వ్యూ 14/7/76 న్యూయార్క్)

ఏది ఏమైనప్పటికీ, భవిష్యత్తులో వస్తాయో రావో తెలియని ఆదేశాలను గురించి ఊహించడమో, మరీ ఘోరంగా మనకు మనమే క్రొత్తగా కల్పించుకోవడమో చెయ్యడం కంటే ఆచార్యుల నుండి మనం పొందిన ఆదేశాలను స్వీకరించడం సురక్షితం.

26) "ఋత్విక్ గురించి ప్రతిపాదించేవారు గురువుకు శరణాగతులయ్యేందుకు ఇష్టపడరు".

ఒక వ్యక్తి గురువుకు శరణాగతుడై ఉండాలంటే ఆ గురువు భౌతికంగా జీవించి ఉండాలనే అపోహ వలన ఈ నిందారోపణ కలిగింది. అదే నిజమైతే శ్రీల ప్రభుపాదుల శిష్యులెవ్వరూ ప్రస్తుతం ఆయనకు శరణాగతులై ఉండరు. శరణాగతులై ఉండడమంటే, ఆధ్యాత్మిక

గురువు ఇచ్చిన ఆదేశాలను పాటించడం, ఇది గురువు భౌతికంగా ఉన్నా లేకపోయినా జరగవచ్చు. క్రొత్తగా ఉద్యమంలోకి వస్తున్న వారందరికీ ఉత్తేజపూరితమైన బాంధవ్యం ద్వారా సమర్ధవంతమైన శిక్షణ, ప్రోత్సాహము ఇవ్వడమే ఇస్కాన్ ఉద్ధేశ్యము. ఎప్పడైతే జి.బి.సి. శ్రీల ప్రభుపాదుల ఆదేశానికి కట్టుబడుతుందో తక్కిన వారందరూ ఇంకా ఇంకా స్ఫూర్తి పొంది శరణాగతులౌతారు. అంతెందుకు, భీష్మించుకున్న ఋత్విజ కార్యనిర్వాహకులను కూడా ఈ పద్ధతి వైపు ఆకర్షించవచ్చు.

ఋత్విక్ ప్రతిపాదకులందరూ మూర్ఖంగా, గురువుకు శరణాగతులవడానికి ససేమిరా భీష్మించుకున్నప్పటికీ జూలై 9 నాటి ఆదేశానికి విలువలేకుండా పోదు. ఋత్వికులు శరణాగతులు కాక పోవడమనే అంశం, శ్రీల ప్రభుపాదుల అంతిమ ఆదేశాన్ని గౌరవించాలనే జి.బి.సి. ఆతురతను ఇంకా వృద్ధి చేస్తుంది. తాము ఇతరుల కంటే 'భిన్నులం' అని చాటుకోవడానికైనా జి.బి.సి. మరింత శ్రద్ధ చూపవలసి వస్తుంది.

27) "దీక్షా గురువులు' ఇకపైన ఉండరు అన్నప్పడు, భక్తులకు అవసరమైన మార్గదర్శకత్వాన్ని సహాయాన్ని ఎవరు చేస్తారు?"

'దీక్షా గురువు' తప్పనిసరిగా ఉండనే ఉంటారు. శ్రీల ప్రభుపాదులే ఆ దీక్షా గురువు వారి గ్రంధాలను చదవడం మరియు ఇతర భక్తులతో శిక్షా గురు సంబంధాన్ని పెంచుకోవడం ద్వారా, ప్రభుపాదులు జీవించి ఉన్నప్పటిలాగే తగిన మార్గదర్శకత్వము, మరియు సహాయము అందుతుంది. 1977కు పూర్వం ఎవరైనా దేవాలయంలో చేరినప్పడు వారు భక్తుల ముఖాంతరంగానో సంకీర్తన సమూహపు నాయకుడు లేదా దేవస్థానపు సన్యాసులను కలుసుకోవడం, వంట చేసేవారు, పూజారి, దేవాలయ అధ్యక్షుడు మొదలైన వారి నుండి ఉపదేశాన్ని పొందుతుండేవారు. శ్రీల ప్రభుపాదుల నుండి నేరుగా ఉపదేశాన్ని పొందడం అరుదుగా జరిగేది. నిజానికి ప్రభుపాదులే దీనిని ప్రోత్సహించేవారు కాదు. తమ వ్రాత కార్యక్రమంలో ఏకాగ్రత చూపే అవకాశాన్ని అభిలషించే వారు. ఆయన ఏర్పాటు చేసిన పద్ధతిని ఆచరించడమే మన ఆశయం.

28) "మూడు సందర్భాలలో శ్రీలప్రభుపాదులు, మనకు భౌతికంగా ఉన్న గురువు ఉండాలని చెప్పారు కానీ మీరు చేస్తున్న ప్రతిపాదన గురువే అక్కర్లేదని చెప్తోంది."

“కాబట్టి, ఎప్పుడైతే మనం కృష్ణుడి పట్ల కొంత అనురక్తిని పెంచుకుంటామో, అప్పుడు మన హృదయంలో పరమాత్మ రూపంలో మనకు హితకరమైన ఆదేశాలను అందజేస్తారు. తద్వారా మనం క్రమంగా పురోగతిని సాధించుకోవాలి. క్రమ క్రమంగా... కృష్ణుడు మన మొట్టమొదటి గురువు. ఎప్పుడైతే మన ఆసక్తి పెరుగుతుందో అప్పుడు ఒక భౌతిక గురువు దగ్గరకు వెళ్ళాలి”. (శ్రీల ప్రభుపాదుల భగవద్గీత ఉపన్యాసం 14.8.66 న్యూయార్క్)

“కృష్ణుడు ప్రతి ఒక్కరి హృదయంలోనూ ఉపస్థితులై ఉన్నాడు. కాబట్టి వాస్తవంగా అతడే ఆధ్యాత్మికాచార్యుడు. చైత్య గురువు. మనకు సహాయం చెయ్యడానికి అతడు సద్గురువుగా రూపుదాల్చి, భౌతికంగా వెలుపలికి వస్తాడు.

(శ్రీల ప్రభుపాదుల శ్రీమద్భాగవతం ఉపన్యాసం 28.5.74)

“అందువలన భగవంతుడు చైత్య గురువు, అంటే అంతరంగంలో ఉన్న ఆధ్యాత్మికాచార్యుడు. భౌతికమైన గురువు, భగవంతుడు మనకు దయలో అనుగ్రహించిన వాడు(...) అతడు మీకు లోపలి నుండి వెలుపలి నుండి కూడా సహాయపడతాడు. వెలుపల భౌతికమైన ఆచార్యరూపంగానూ హృదయం లోపల ఆధ్యాత్మికమైన ఆచార్యరూపంగానూ అతడు ప్రకటితమవుతున్నాడు”.

(శ్రీల ప్రభుపాదుల గదిలో జరిగిన సంభాషణ 23/5/79)

మనము బద్ధ స్థితిలో ఉన్నప్పుడు, మార్గదర్శనం కోసం చైత్య గురువు లేదా హృదయంలో ఉన్నపరమాత్మను పరిపూర్ణంగా విశ్వసించలేము అనే విషయాన్ని వివరిస్తూ శ్రీల ప్రభుపాదులు ‘భౌతికమైన గురువు’ అనే పదాన్ని ఉపయోగించారు. బాహ్యంగా ప్రకటితమైన పరమాత్మ యొక్క భౌతిక రూపానికి శరణాగతులు కావడం, మనం చేసి తీరాల్సిన పని. దీక్షా గురువు ఆధ్యాత్మిక లోకవాసి, భగవంతుడైన శ్రీ కృష్ణునికి అంతరంగికుడైన ఇతడు కేవలం బద్ధ జీవులకు మార్గదర్శనం చెయ్యడానికి భౌతిక ప్రపంచంలో అవతరిస్తాడు. ఇటువంటి గురువు భౌతికంగా కనిపించే గ్రంథాలను రచిస్తాడు. భౌతికమైన చెవులతో వినేటటువంటి ప్రసంగాలను చేస్తాడు. ఆ ఉపన్యాసాలను మనం భౌతికంగా టేపు చేసుకోవచ్చు. భౌతికమైన చెవులతో శ్రవణం చేయవచ్చు. అతడు తన భౌతికమైన దేహాన్ని వదిలేసిన తర్వాత, తాను భౌతికంగా ఉండి చేసిన ఏర్పాట్లను కొనసాగించడానికి భౌతికమైన జి.బి.సి నొకదానిని కూడా కలిగి ఉండవచ్చు.

ఈ విధంగా భౌతికంగా ఉండిన గురువు, గురువుగా కొనసాగాలంటే దేహంతోనే ఉండి తీరాలని శ్రీలప్రభుపాదులు మనకెన్నడూ చెప్పి ఉండలేదు. గురువు భౌతికంగా ఉండి తీరాలి అనేట్లయితే ఇప్పుడున్న వారెవరినీ ప్రభుపాదుల శిష్యులుగా పరిగణించడానికి లేదు. ఆధ్యాత్మిక జ్ఞానాన్ని అందించే గురువు దేహంతో ఉండి తీరాలనేది నిజమే అయితే శ్రీల ప్రభుపాదులు ఈ లోకాన్ని వదిలి వెళ్ళిన తరువాత, ఆయన శిష్యులందరు 'పునర్ దీక్ష' తీసుకోవలసి ఉండేది. అంతే కాకుండా శ్రీల ప్రభుపాదుల భౌతిక దేహంతో ఎటువంటి సంబంధము లేకుండా వేలాది మంది శిష్యులు ఆయన ద్వారా దీక్ష పొందారు. అయినప్పటికీ ఆ శిష్యులు ప్రభుపాదులకు శరణాగతులయ్యారు. వారి నుండి సందేహ నివృత్తి చేసుకున్నారు. జ్ఞానాన్ని పెంపొందించుకున్నారు. వారిని సేవించారు, పైన పేర్కొన్న మూడు కారణాల వలన ఈ శిష్యగణాలకు ఇచ్చిన దీక్షలు నిరర్థకమైనవని ఎవరూ వాదించడం లేదు.

## 29) "దీక్షా గురువు బద్ధ జీవి అయ్యుండొచ్చు కదా?"

మనం ఇంతకు ముందే తెలుసుకున్నట్లుగా శ్రీల ప్రభుపాదుల బోధనలన్నింటిలో ప్రత్యేకించి ఒక్కచోట మాత్రమే (చై.చ. మధ్యలీల 24, 330) దీక్షా గురువుకు ఉండవలసిన అర్హతలను గురించి నిర్దిష్టమైన వివరణ కనిపిస్తుంది. 'చైతన్య చరితామృతం'లోని 'దీక్ష' కు సంబంధించిన ప్రత్యేకమైన ప్రకరణంలో ఈ ప్రస్తావన ఉన్నది. 'దీక్షా గురువు తప్పనిసరిగా మహాభాగవతుడై ఉండాలని,' ఇందులో పేర్కొనబడింది. దీని ద్వారా మనం గ్రహించవలసినదేమిటంటే శ్రీల ప్రభుపాదులు 'తప్పనిసరిగా', 'తప్పనిసరిగా', 'ప్రత్యేకించి' అనే పదాలను ఉపయోగించారు. ఇంతకంటే నొక్కి చెప్పడానికి సాధ్యం కాదు. దీక్షా గురువు బద్ధాత్ముడై ఉంటాడనే ప్రస్తావన ఎక్కడా లేదు. అందులో ఆశ్చర్యమూ లేదు. ఎందుకంటే అలాంటి ప్రస్తావన ఏదైనా ఉన్నట్లయితే శ్రీల ప్రభుపాదులు గురుతత్త్వానికి వ్యతిరేకమైన అంశాలను బోధించినట్లయ్యేది. 'ముక్తాత్ముడు కాని గురువు' నుండి 'ఆశ్రయం' తీసుకున్నామనే మనోభిప్రాయాన్ని కలిగించే మాటలైతే ఉన్నాయి. కానీ అవి రెండు వర్గాలుగా విభజించబడ్డాయి.

1) శిక్షా గురువు యొక్క అర్హతలను తెలిపే ఉదాహరణలు:

ఈ ఉదాహరణలు గురువుగా వర్తించడం ఎంత సులభమో నొక్కి చెబుతాయి. పిల్లలు కూడా ఈ పద్ధతిలో గురువు కావచ్చు. సాధారణంగా చైతన్య మహాప్రభువు యొక్క

'అమూర ఆజ్ఞయ' అనే శ్లోకానికి జతచేసి చెప్పబడింది.

2) ఆచార్య పదవిని సాధించే ప్రక్రియను ఇవి వర్తిస్తాయి:

ఈ ఉదాహరణలన్నీ సామాన్యంగా 'యుక్తమైన' అనే పదాన్నికలిగి ఉంటాయి. ఎందుకంటే విధించబడిన నియమాలను ఖచ్చితంగా పాటించడం ద్వారా ఒక వ్యక్తి ఉన్నతుడై ఆచార్యపదవికి అర్హుడవుతాడు. ఈ క్రమంలో అతడు గురువు 'కావాలి' అటువంటి వ్యక్తి మహాభాగవతునికంటే ఏ విధంగానూ తక్కువ అర్హత కలిగి ఉంటాడని ఈ ఉదాహరణ లేవీ చెప్పలేదు అవి సామాన్యంగా ఒక విధానాన్ని మాత్రమే వర్ణిస్తున్నాయి.

ఇవన్నీ మేము సంక్షిప్తంగానే చెబుతున్నాము. దీనిని గురించి పుటలకొద్దీ వర్ణించి చెప్పవచ్చు. కానీ చర్చించవలసిన ముఖ్యమైన విషయానికి అంటే 'ప్రభుపాదులు నిజంగా ఏమని ఆదేశించారు' అన్నదానికి నేరుగా సంబంధించదు. 'దీక్షా గురువు' మహా భాగవతుడై ఉండాలి అన్నంతమాత్రాన మనం ఋత్విక్ పద్ధతిని ఆచరించాలని శ్రీల ప్రభుపాదులు ఆదేశాన్ని ఇవ్వలేదు అని అర్థంకాదు. శ్రీల ప్రభుపాదులు ఏంచేశారనే దాన్ని గమనించి, మనం కూడా దానిని అలాగే చేయాలి. వారు ఏమి చేస్తుండేవారో, లేదా ఏమి చేస్తుండవలసిందో అన్నది అప్రస్థుతం. మా ఈ కరపత్రం శ్రీలప్రభుపాదుల వాస్తవమైన అంతిమ ఆదేశాన్ని సవివరంగా విమర్శించింది.

30) 'శ్రీల ప్రభుపాదులు సంస్థ యొక్క కార్యకలాపాలను నిర్వహించే బాధ్యతను జి.బి.సి.కి అప్పగించారు. ఈ పద్ధతిలో దీక్షా విధి కొనసాగించాలని వారు నిర్ణయించారు."

తాము ఏర్పరచిన పరిపాలనా విధానాలలో మార్పులు చేసే అధికారం శ్రీల ప్రభుపాదులు జి.బి.సి. కి ఎప్పడూ ఇవ్వలేదు.

**నిర్ణయం:-**

అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంస్థయొక్క పరిపాలనా కార్యక్రమాలను తమపరంగా నిర్వహించే బాధ్యతను వహించడానికి శ్రీ శ్రీమద్ ఎ.సి. భక్తి వేదాంతస్వామి ప్రభుపాదులు జి.బి.సి ని (పరిపాలనా నిర్వహణ మండలి) ఏర్పాటు చేశారు. ఇస్కాన్ సంస్థకు

సంస్థాపకాచార్యులు, సర్వాధికారి ఆయనే. సంస్థలోని అన్ని అంశాలు సంపూర్ణంగా ప్రభుపాదుల కృపకు సంకేతాలుగా గుర్తించి, దయతో వారు ఆదేశించిన ఆజ్ఞలను తు.చ. తప్పకుండా పాటిస్తూ, వారి బోధనలను ప్రపంచమంతా విస్తరింపచేయడం తప్ప జి.బి.సి.కి మరో కర్తవ్యం లేదు.

(జి.బి.సి. వ్యాఖ్య నిర్ణయం 1 జి.బి.సి. కార్యకలాప వివరాలు 1975)

"జి.బి.సి. నిర్వహిస్తున్న పద్ధతి ఇలాగే కొనసాగుతుంది. ఏ విధమైన మార్పులు అవసరం లేదు". (శ్రీల ప్రభుపాదుల వీలునామా ప్రకటన 4 జూన్ 1977)

ఇస్కాన్‌లో దీక్షా విధానం కొనసాగించడానికి ఆయన ఋత్విక్ పద్ధతిని ఎన్నుకున్నారు. దానిని ఏ విధమైన అవాంతరాలు లేకుండా సరళంగా కొనసాగించడం జి.బి.సి. కర్తవ్యం. అంతేగాని, ఆ పద్ధతిని ఎత్తివేసి తమ స్వంత పద్ధతిని ప్రారంభించడం ద్వారా వారి వ్యక్తిగతమైన తత్త్వాన్ని ప్రతిపాదించడం దాని పని కాదు.

"నేను మీకు నిర్దేశించిన ప్రమాణాలను అర్థం చేసుకుని అదేవిధంగా కొనసాగించండి. మార్పులు చెయ్యడానికి గానీ, క్రొత్త కల్పనలు చెయ్యడానికి గానీ ప్రయత్నించకండి, సర్వమూ నాశనమైపోతుంది."

(శ్రీల ప్రభుపాదులు, బలిమర్దన మరియు పుష్టకృష్ణులకు వ్రాసిన ఉత్తరం 18.9.72)

కృష్ణ చైతన్య సంఘంలో ఉన్నతమైన ప్రమాణాలను కాపాడే బాధ్యతను నేను జి.బి.సి కి అప్పగించాను. అందువలన జి.బి.సి. ని జాగ్రత్తగా పరిరక్షించండి. అవసరమైన నిర్దేశనాలను నా పుస్తకాల ద్వారా మీకు ఇప్పటికే వివరించాను.

(శ్రీల ప్రభుపాదులు సత్స్వరూపునికి వ్రాసిన పత్రం 13/9/70)

"జి.బి.సి. సదస్సులలో 12 మందిని నేను కార్య నిర్వాహకులుగా నియమించి 12 మండలాలను వారికి అప్పగించాను. కానీ కేవలం ఒక ఒప్పందం ద్వారా మీరు దాన్నంతటినీ మార్చేశారు. ఏమిటిది? నాకేమీ తెలియడం లేదు".

(శ్రీల ప్రభుపాదులు రూపానుగకు వ్రాశిన పత్రం 4/4/72)

నేను ఈ లోకాన్ని వదిలివెళ్ళిన తరువాత ఇది ఏమి కాబోతోంది? జి.బి.సి. అంతటినీ పాడు చేస్తుందా ఏమిటి? (శ్రీల ప్రభుపాదులు హంసదత్తకు వ్రాసిన ఉత్తరం (11/4/72).

శ్రీల ప్రభుపాదులు జి.బి.సి కి విధించిన పరిధికి లోబడి మాత్రమే తమ కార్యాలను నిర్వర్తించాలి. కాని ఇప్పడు, ప్రభుపాదుల ప్రతినిధిగా ఉన్న సంస్థ ఈ విధంగా రాజీపడే పరిస్థితికి రావడం బాధను కలిగిస్తుంది. ఎందుకంటే ప్రతి ఒక్కరూ జి.బి.సి. ఆదేశానికి అనుగుణంగా సహకరించి నడవాలని శ్రీల ప్రభుపాదులు అపేక్షించారు.

శ్రీల ప్రభుపాదుల అంతిమ ఆదేశంలోని నియమాలకు మన మందరం సహకరిద్దాము.

## ఉపసంహారము

ఇస్కాన్‌లో భవిష్యత్ దీక్షా విధానాన్ని గురించి శ్రీల ప్రభుపాదులు ఇచ్చిన అంతిమ ఆదేశము యొక్క అతి ముఖ్యమైన అంశాలను పాఠకులు ఇప్పడు చక్కగా గ్రహించగలిగి ఉంటారు. దీనిని వ్యక్తపరచడంలో మేము ఎవరినైనా నొప్పించి ఉంటే క్షంతవ్యులము. ఏ ఒక్కరినీ బాధపెట్టడము మా ఉద్దేశ్యం కాదు. దయచేసి మా అనుచితాన్ని మన్నించండి.

ఏవైనా తప్పలు జరిగి ఉంటే అవి ఉద్దేశ్యపూర్వకంగా చేసినవి కావని నొక్కి చెబుతూ మేము ఈ పత్రికను ప్రారంభించాము. అటువంటప్పడు తప్ప చేసిన వారి గురించి అన్వేషించి, దూషించడం వ్యర్థ ప్రయోజనం అవుతుంది. ప్రధానమైన ఆచార్యుడు మనలను వదిలి పెట్టి వెళ్ళినప్పడు, కొంత గందరగోళం ఏర్పడడం సహజం. ఈ సంకీర్తన ఉద్యమం మరొక 9500 సంవత్సరాలు కొనసాగడం నిర్ణయించబడి ఉండగా అందులో అస్తవ్యస్తమైన పంతొమ్మిదేళ్ళ కాలం చాలా అల్పమైనది. జరిగిపోయిన తప్పలను అర్థం చేసుకుని, ఆ తప్పల నుండి పాఠాలను నేర్చుకుని, గతాన్ని గతానికి వదిలేసి ఉత్తమమైన ఇస్కాన్‌ను నిర్మించడంలో కలిసి కట్టుగా పని చేయడానికి ఇది తగిన సమయం.

ఋత్విక్ పద్ధతిని నెమ్మదిగా, క్రమక్రమంగా కనుమరుగు గావించడం అగత్యమైనదిగా భావించవచ్చు. లేదా అనవసరమైన కలతలు క్షోభ కలిగించకుండా ఉండడానికి కొంత కాలం పాటు 'మాస్' పద్ధతికి సమానాంతరంగా ఋత్విజ పద్ధతిని కొనసాగించవచ్చు. ఇటువంటి

విషయాలు ఎంతో జాగ్రత్తగా ఆలోచించి చర్చించాలి. శ్రీల ప్రభుపాదుల అంతిమ ఆదేశాన్ని పునఃస్థాపించడం మన ధ్యేయమై ఉన్నంత వరకు, ప్రతి ఒక్కరి ఆలోచనలను సహృదయతతో స్వీకరించే అవకాశం ఉంటుంది. మనము భక్తుల అభిప్రాయాలకు విలువనిచ్చి వారు ఈ పరిస్థితికి సర్దుకునిపోయే సమయావకాశాన్ని కలిగించాలి. శ్రీల ప్రభుపాదుల బోధనలు గురుపద్ధతి మరియు దీక్షా విధానానికి సంబంధించిన వారి ఆదేశాలతో విస్తారమైన కార్యక్రమాన్ని రూపొందించడం ద్వారా, వీలైనంత తక్కువ ప్రమాణంలో క్షోభ, మరియు అసౌఖ్య భావనలతో సరిపెట్టి మొత్తం ఉద్యమం పరివర్తన చెందగలదనే నమ్మకం మాకుంది.

మనం అభ్యున్నతిని కొనసాగించడానికి 'ఋత్విక్ పద్ధతే' మార్గమని ఒకసారి అంగీకరించిన తర్వాత ఇరుపక్షాల మధ్య ఉన్న శతృభావం సమసిపోవడానికి ప్రశాంతంగా యోచించుకునే సమయం అవసరమవుతుంది. రెండు వర్గాల వారు తమ పట్టుదలను వదిలి. మిత్రులయ్యే అవకాశాన్ని కల్పించాలి. దురదృష్టవశాత్తు నేను ఋత్విజపద్ధతిని అభిమానించే వారితో పాటు తక్కిన వారితో కూడా ఆలోచించవలసినంత అపరిపక్వతే కనిపిస్తోంది. నిశ్చయంగా మన సంగతి చెప్పాలంటే శ్రీల ప్రభుపాదులు మరణించే నాటికి మనమే వారి పూర్వ శిష్యులమై ఉండుంటే ఇంతకంటే భిన్నంగాగానీ, ఉన్నతంగా గానీ ప్రవర్తించి ఉండేవారిమనే నమ్మకం మాకేం లేదు. బహుశా విషయాన్ని ఇంతకంటే ఎక్కువగానే గందరగోళపరిచి ఉండేవారిమేమో!

ఇస్కాన్‌లోని అనేక మంది భక్తులకు, ముఖ్యంగా పూర్వ భక్తులకు ఋత్విక్ పద్ధతిని సూక్ష్మంగా పరిశీలించే అవకాశం లభించలేదని మా అనుభవం చెబుతోంది. దురదృష్టవశాత్తు వ్యక్తిగత దూషణలు అధికంగానూ, తత్త్వజ్ఞానం స్వల్పంగానూ కూడి ఉన్న ఋత్విక్ సాహిత్య జపమే అందరినీ దూరం చేస్తోంది. జి.బి.సి. యే స్వయంగా ఈ సమస్యకు పరిహారం వెతకడం అత్యుత్తమ పరిష్కారమని మాకు అనిపిస్తోంది. వారి ముందున్న వాస్తవమైన సమాచారాన్ని ఆధారంగా చేసుకుని సరైన సమయంలో చక్కదిద్దుకోగలరనే నమ్మకం మాకుంది. మార్పు జరిగి తీరాలని పట్టుబడుతున్న అసంతృప్తులు. గర్వభంగం అయిన భక్తులతో కూడిన సమూహం ఒకటి ఏర్పడి ఉంది. వారిలో కొందరికి శ్రీల ప్రభుపాదుల అంతిమ ఆదేశానికి భిన్నమైన స్వీయకార్య యోజనాలు ఉండి ఉండొచ్చు. ఇటువంటి వ్యక్తుల ప్రేరణకు సదాలొంగి ఉండడం కంటే స్వయంగా జి.బి.సి యే పూనుకుని సమస్యను పరిష్కరించడం మంచిది.

మేము కూడా చతుర్విధ దోషాలకు లోబడి ఉన్న వాళ్ళమే కనుక ఎటువంటి విమర్శలనైనా ఆరోపణలనైనా సాదరంగా ఆహ్వానిస్తున్నాము. శ్రీల ప్రభుపాదుల నిర్యాణానంతరం ఇస్కాన్ ఎదుర్కుంటున్న క్లిష్టమైన దీర్ఘకాలిక వివాదానికి పరిహారం వెదకడంలో సహకరిస్తుందన్న విశ్వాసమే మమ్మల్ని ఈ పుస్తకం వ్రాయడానికి ప్రోత్సహించింది. దయచేసి మా అపరాధాలను మన్నించండి. శ్రీల ప్రభుపాదులకు జయమగుగాక!

<u>కేవలం శ్రీల ప్రభుపాదులు మాత్రమే మనలో ఐక్యతను కలిగించగలరు.</u>

**<u>'ఋత్విక్' అంటే ఏమిటి?</u>**

'ఋత్వికులు' తరచుగా రెండు విధాలైన అవాస్తవ రీతిలో నిర్వచించబడుతున్నారు.

1) ఋత్వికులు, గుర్తింపుకు నోచుకోని పురోహితులు, కేవలం అధికారులు మాత్రమే యాంత్రికంగా ఆధ్యాత్మిక నామాలను ఇస్తుంటారు.

2) ఋత్వికులుగా పని చేస్తున్నవారు, ఇంకా శిక్షణ పొందుతున్న దీక్షా గురువులు, వారు సంపూర్ణమైన అర్హతను సాధించగానే స్వతంత్రంగా దీక్షను ఇస్తారు.

ఋత్వికులు వహించే పాత్రను గురించి శ్రీల ప్రభుపాదులు ఇచ్చిన వివరణను, 'పై వివరణలతో పోల్చి' చూద్దాము.

**<u>మొదటి వివరణ గురించి:</u>**

ఋత్వికుల పాత్ర అత్యంత బాధ్యతాయుతమైనది. అప్పటికే ఉద్యమ కార్యకలాపాలను బాధ్యతాయుతంగా నిర్వహిస్తున్న 11 మంది భక్తులను ప్రభుపాదులు ఎన్నుకున్నారని ప్రత్యక్షంగా తెలుస్తూనే ఉంది. అంతేగానీ ఇంద్ర జాలికుడు టోపీలో నుండి తీసినట్లుగా ఆయనేమీ ఈ పదకొండు మంది పేర్లను ప్రకటించలేదు. ఋత్వికుల కార్యాలు చాలా వరకు నిత్యకార్యక్రమాలే అయినప్పటికీ దీక్ష పొందడానికి అవసరమైన గుణాలు లేదా లక్షణాల నుండి ప్రక్కత్రోవ పట్టించకుండా ఉండే అంశాలను గుర్తించడం వీరి మొదటి కర్తవ్యం. సామాన్యంగా చట్టాన్ని గౌరవించి దానికి లోబడి నడుచుకునే జనులకు పోలీసులు చేసే పని సామాన్యంగానే

కనిపిస్తుంది. కానీ ఏదైనా నియమోల్లంఘన జరిగినప్పడే వారి నిజమైన కార్యనిర్వహణ సామర్థ్యం బయటపడుతుంది. దీక్షను పొందదలచిన వ్యక్తి ప్రతి రోజు పదహారు మాలలు జపం చెయ్యడము. నాలుగు క్రమబద్ధమైన నియమాలను పాటించడము. వారి పుస్తకాలను పఠించడం మొదలైనవన్నీ కనీసం ఆరుమాసాలపాటు ఆచరించి తమను తాము నిరూపించుకున్న సంగతి పరిశీలించిన తరువాత మాత్రమే దీక్ష ఇవ్వవలసి ఉంటుందని ప్రభుపాదులు తరచు చెబుతుండేవారు. ఆలయ అధ్యక్షులు పై నియమాలలో ఏ ఒక్కదానిని పాటించని వ్యక్తినైనా దీక్ష పొందడానికి సిఫారసు చేసినప్పటికీ, దానిని తిరస్కరించగల అధికారం ఋత్వికునకు ఉంది. ఈ మార్గాన్ని అనుసరించడం ద్వారా శ్రీల ప్రభుపాదులు ఈ లోకాన్ని వదిలిపోయినప్పడు ఉన్న నియమ ప్రమాణాలకు అదే. రీతిలో ఋత్వికుడు కొనసాగించగలడు.

ఋత్వికుడు స్వయంగా ఈ నియమ నిబంధనలను ఖచ్చితంగా పాటించడం ద్వారా యోగ్యుడైన శిక్షా గురువుగా రూపొందుతాడు. ఋత్వికుడు తాను దీక్షనిచ్చే శిష్యుని పట్ల 'శిక్షా అనుబంధాన్ని' కలిగి ఉండాలా? లేదా 'ఆచార్య అనుబంధాన్ని' కలిగి ఉండాలా? అన్నది వేరే విషయం. అతడలాంటి సంబంధాన్ని కలిగి ఉండొచ్చు. లేదా లేకపోవచ్చు. ఋత్వికునిగా వర్తిస్తున్న భక్తునికి, ఆ పదవి శిక్షా గురువు స్థానం కంటే భిన్నమైనది. ఒక్కొక్కసారి ఈ రెండూ ఒక దానిని మరొకటి అతిక్రమిస్తాయి. శ్రీల ప్రభుపాదులు ఈ లోకంలో ఉన్నప్పడు క్రొత్తగా 'దీక్ష' పొందినవారు తమ ప్రాంతీయ ఋత్వికుడిని ప్రత్యక్షంగా కలుసుకునేవారు కూడా కాదు.ఎన్నోసార్లు ఆలయ అధ్యక్షుని ఆధ్వర్యంలోనే  దీక్షా కార్యక్రమం నిర్వహించబడి, సంబంధిత ఋత్వికుని నుండి 'పోస్టు' మూలకంగా దీక్షా నామాన్ని పొందేవారు. ఋత్వికుడు క్రొత్తగా దీక్ష పొందిన వారిని కలుసుకోక పోవడానికి కారణమేమిటో, కనీసం దీక్షా విధిని కూడా నిర్వహించ లేక పోవడమేమిటో మనకు తెలియదు. దీనికి దేవాలయ అధికారుల అనుమతి ముఖ్యమైనదని మనము అర్థం చేసుకోవాలి.

**ఇప్పడు మనం రెండవ వివరణను చూద్దాం:-**

మనం ఇప్పటికే ఎన్నోసార్లు చెప్పకున్నట్లు శిష్యులను స్వీకరించే వ్యక్తి మహా భాగవతుడై ఉండాలి. శ్రీల ప్రభుపాదులు ఈ లోకాన్ని వదిలివేయడానికి ముందు, ఇస్కాన్‌లో తాము తప్ప మరెవ్వరూ దీక్షా విధిని నిర్వహించినా అది చట్ట విరుద్ధమైనదయ్యేట్లుగా ఏర్పాటు చేశారు.

అందువలన భవిష్యత్తులో శ్రీల ప్రభుపాదుల పరంగాగానీ వారి ప్రమేయం లేకుండా గానీ ఇస్కాన్‌లో దీక్షా విధిని నిర్వహించే అధికారం ఎవ్వరికీ లేదు. కాబట్టి ఋత్వికులైనా సరే, ఈ విధానానికి సంబంధించిన ఎవరైనా సరే, మహా భాగవతుని స్థాయిని అందుకున్నప్పటికీ అతడు ఇస్కాన్‌లో కొనసాగాలంటే ఋత్విక్ పద్ధతిని పాటించి తీరాలి. 1977 జూలై 9 న మనకు ఇవ్వబడిన ఆదేశంలో ఋత్వికులు భవిష్యత్తులో ఎప్పటికైనా దీక్షా గురువులు కాగలరన్న సూచన ఏదీలేదు.

'ఋత్వికుల నియామకం (ఎన్నుకోవడం) ఎలా జరుగుతుంది? మరియు వారు నిర్వహించిన కార్యాలేమిటి?

ఎ) ఋత్వికులు శిష్యులను స్వీకరించి, వారికి ఆధ్యాత్మిక నామాన్ని ఇవ్వడం, జపమాలపై మంత్రాన్ని జపించడం, రెండవ దీక్షను పొందే వారికి గాయత్రిని జపించడం, ఇవన్నీ శ్రీలప్రభుపాదుల పరంగా మాత్రమే చేస్తారు. (దయచేసి జూలై 9 నాటి పత్రంలో 102 వ పుట చూడండి) బాధ్యతాయుతులైన భక్తులు ఇస్కాన్‌లోని దీక్షా విధానాన్ని దాని ప్రమాణాలను కొనసాగించడానికి శ్రీల ప్రభుపాదులు ఎన్నుకున్న పద్ధతి ఇది. దీక్షను పొందడానికి ఆలయ అధ్యక్షులు చేసిన సిఫారసులను ఋత్వికులు పరిశీలించి. సదరు భక్తులు భక్తియుత సేవలో ఉత్తమ ప్రమాణాలను సక్రమంగా పాటిస్తున్నారా? అని నిశ్చయపరచుకోవాలి.

బి) ఋత్వికుడంటే ఒక పురోహితుడు కావడం వలన. అతడు తప్పనిసరిగా సద్బ్రాహ్మణుడై ఉండాలి. ఋత్వికులను ఎన్నుకునేటప్పడు శ్రీలప్రభుపాదులు మొదట అనుభవజ్ఞులైన సన్న్యాసులను సూచించారు. అయినప్పటికీ ఆయన సన్న్యాసులు కాని వారిని కూడా ఎన్నుకున్నారు. (దయచేసి అనుబంధంలో ఉన్న జూలై 7 నాటి సంభాషణను చూడండి) ఋత్వికులు అనుభవజ్ఞులు, బాధ్యత కలిగినవారు అయినప్పడు ప్రపంచాధ్యంతం దీక్షా ప్రక్రియను సుగమంగా కొనసాగించగలుగుతారు.

సి) భవిష్యత్తు ఋత్వికులను జి.బి.సి. ఎన్నుకుంటుంది. ఏ విధంగా ఋత్వికులు ఎన్నుకోబడ్డారో దండించబడ్డారో, లేదా తొలగించబడ్డారో అన్ని ప్రస్తుతం ఇస్కాన్‌లో దీక్షా గురువులను

జి.బి.సి. ఏ విధంగా నడిపిస్తోందో అదే పద్ధతిలోనే కొనసాగింది. సన్యాసులు ధర్మకర్తలు, ప్రాంతీయ కార్యదర్శులు మొదలైన ముఖ్య వ్యక్తులను ఎన్నుకోవడము, వారి కార్యకలాపాలను పునర్వీక్షించడము వంటి అధికారాలన్నీ ఖచ్చితంగా శ్రీల ప్రభుపాదులు జి.బి.సి. కి ఇచ్చిన అధికార పరిధిలోనే వస్తాయి. 'మరింత మంది ఋత్వికులను జి.బి.సి. నియమించుకోవచ్చు' అనే అంశాన్ని 1980లో జరిగిన 'తోపాంగ కెన్యాన్' ఇష్టాగోష్టిలో తమాలకృష్ణ గోస్వామి అంగీకరించినారు (దయచేసి అనుబంధాన్ని చూడండి).

సంగ్రహంగా చెప్పాలంటే ఋత్విక్ పద్ధతి, శ్రీల ప్రభుపాదులు ఈ లోకంలో ఉన్నప్పుడు ఏ విధంగా నడిచిందో ఇప్పుడు కూడా అదే విధంగా నడుస్తుంది. జనుల మనోభావము, వైఖరి వివిధ వర్గాల నడుమ గల అనుబంధము మొదలైనవన్నీ 1977లో నాలుగు నెలల వ్యవధిలో ఎలా ఉండేదో ఏ విధమైన మార్పులు లేకుండా అదే విధంగా కొనసాగుతాయి. శ్రీల ప్రభుపాదులు తమ వీలునామాలోని రెండవ పేరాలో ఈ విధంగా నొక్కి చెప్పారు.

"పరిపాలనా నిర్వహణ మండలి ఇప్పడు ఉన్నట్లే, ముందుకు కొనసాగుతుంది. ఎటువంటి మార్పుల అగత్యము లేదు."

## <u>దీక్ష</u>

దీక్ష అనగా ఒక వ్యక్తిలోని దివ్యజ్ఞానాన్ని మేల్కొలిపి పాప ఫలితాన్ని తొలగించే ప్రక్రియ. ధర్మగ్రంథాలను పఠించడంలో నిష్ణాతుడైన వ్యక్తి, ఈ ప్రక్రియను 'దీక్ష' గా నిర్వహించగలడు. (చైతన్య చరితామృతం మధ్య 15:108)

దీ

దివ్యజ్ఞానం

దేవోత్తమ పరమ పురుషుని మూలతత్త్వాన్ని, అతనితో (ప్రతివ్యక్తికీ) గల సంబంధాన్ని తెలిపే (గురుమూలకంగా లభించే) మంత్రాలకు సంబంధించినదే దివ్యజ్ఞానం. (భక్తి సందర్భం 243)

క్షా

క్షపయతి

క్షపయతి - నిర్మూలించడం (శ్రీ.భా.4:26:61) ఇది శ్లోకంలో కనిపించే ప్రతిపదార్థం. 'దీక్ష' అంటే పాపాలను నిర్మూలించే ప్రక్రియ అనిపేర్కొన్న మాటకు ఈ అర్థం సమన్వయిస్తుంది.

దృఢ సంకల్పము - 'నిజమైన దీక్ష'

శిఫారసు - దేవాలయ అధ్యక్షుడు

ప్రతిజ్ఞ - దీక్షా గురువును ఉద్దేశించినది.


హోమం - ఆలయ అధ్యక్షుడు

నామకరణం - ఋత్వికుడు

దివ్యజ్ఞానం - దీక్షా గురువు

ముక్తి - దీక్షా గురువు

దీక్షా విధిని నిర్వహించే కార్యక్రమంలో వర్ష్ణ ప్రదర్శకుడు, ఆలయ అధ్యక్షుడు, క్రమంతో ఉన్న వివిధ శిక్షా గురువులు, వీరితో పాటు సహజంగానే 'దీక్ష గురువు' తప్పనిసరి


జూలై 9 నాటి పత్రం ఋత్వికుల విషయాన్ని మాత్రమే ప్రసావిస్తున్నది.
మే 28 నాటి టేపు ఆధారంగా పత్రం సవరించబడింది.
సవరణ ఎ.
ప్రభుపాదులు నిర్గమించిన వెంటనే ఋత్విక పద్ధతి ఆగిపోతుంది.
సవరణ బి.
ఋత్విజులు వెంటనే దీక్షా గురువులౌతారు.
టేపు, ముందుగా ఎ సవరణను వ్యతిరేకిస్తున్నది.
గురువు ప్రత్యక్షంగా ఉన్నప్పుడు మాత్రమే ఋత్విజుడు కార్యాచరణ గావించాలనే పరిమితి విధించబడలేదు.
అంతేకాదు, ఋత్వికుడు గురువు కాడు అనే విషయాన్ని జోడిస్తున్నది
గురువు కావడం కాదు. గురు పదవికి ఆజ్ఞ లభించే వరకు ఋత్వికుని స్థానం అలాగే ఉంటుంది.
అందువలన సాక్ష్యం లేదు గానీ ఇదే మాట ప్రస్థుత స్థితికి వ్యతిరేకంగా సాక్ష్యమవుతున్నది.
ఆజ్ఞ ఇచ్చినప్పుడు మాత్రమే దీక్షను ప్రస్తావిస్తున్నది.
టేపులో ఎటువంటి ఆజ్ఞ ఇవ్వబడలేదు.
అందువలన దేనిని ఋత్వికుని ఆజ్ఞ అంటున్నామో అదే నిజమైన ఆజ్ఞ
ఏ ఆదేశాన్నయితే మనం మొదట సవరించవలసి ఉందో ఆ ఆదేశం ఇదే. అందువలన ఇది ఒక వలయంగా తిరుగుతూనే ఉండే వాదన.
మార్పుచేయడానికి ఉన్న ఇతర సాక్ష్యాలు
అమార ఆజ్ఞయ అనే శ్లోకాన్ని ఉపయోగించడం వలన పొందిన ఋత్విక్ ఆదేశం = దీక్షా ఆదేశం
కానీ 'అమర' అనే ఆదేశం కేవలం గురువును అనుసరించి బోధించడానికి మాత్రమే అదే ఋత్వికులు చేస్తున్నది.
ఎటువంటి సాక్ష్యమూ లేదు

## గురువు భౌతికంగా మన ఎదుట ఉండాలా?

భౌతిక ఉపస్థితి అనావశ్యకమైనది. ఆధ్యాత్మికా చార్యుని గ్రహించిన దివ్యవాణి. జీవితానికి మార్గదర్శకం కావాలి. అదే మన ఆధ్యాత్మిక జీవితాన్ని సఫలం చేస్తుంది. నేను ప్రత్యక్షంగా లేకపోవడం మీకు మన స్తాపాన్ని కలిగిస్తుంటే నేను కూర్చునే స్థానాల్లో నా చిత్రపటాలను ఉంచుకోండి, అది మీకు స్ఫూర్తిదాయకంగా ఉంటుంది.

(శ్రీల ప్రభుపాదులు బ్రహ్మానందుడు మరియు ఇతర శిష్యులకు వ్రాసిన ఉత్తరం, 19.1.67)

కానీ నేనెప్పడూ మీతోనే ఉన్నాననే విషయాన్ని జ్ఞాపకం ఉంచుకోండి. మీరు ఎల్లప్పడూ ఎలాగైతే నన్ను స్మరిస్తూన్నారో నేను కూడా అదే విధంగా మిమ్మల్ని గురించి తలచుకుంటూ ఉంటాను. మనం భౌతికంగా కలసి ఉండకపోయినప్పటికీ, ఆధ్యాత్మికంగా ఎన్నటికీ విడిపోము. కాబట్టి మనము ఆధ్యాత్మిక సంబంధాన్ని మాత్రమే అలవరచుకోవాలి.

(శ్రీల ప్రభుపాదులు గౌరసుందరానికి వ్రాశిన ఉత్తరం 13.11.69)

కాబట్టి మనము ఆధ్యాత్మిక ప్రకంపనాల ద్వారా మాత్రమే పరస్పరం కలిసి ఉండాలి. భౌతికమైన సంబంధంతో కాదు. అదే నిజమైన బాంధవ్యం.

(శ్రీలప్రభుపాదుల భాగవత ఉపన్యాసం 18/8/69)

గురువుతో సన్నిహితత్త్వం పట్ల రెండు భావనలు ఉన్నాయి. ఒకటి భౌతికమైనది. మరొకటి ఆధ్యాత్మిక ప్రకంపనలకు సంబంధించినది. భౌతిక భావన తాత్కాలికమైనది, ప్రకంపనల భావన నిత్యమైనది (...) కృష్ణునితో గానీ, ఆధ్యాత్మికాచార్యునితో గానీ ఎడబాటు అనుభవంలోకి వచ్చినప్పడు నిరంతరం వారి మాటలను ఆదేశాలను స్మరిస్తుంటే విడిపోయామనే భావమే కలగదు. అటువంటి సాన్నిహిత్యం ఆధ్యాత్మిక ప్రకంపనల వలన సాధ్యమవుతుంది గానీ, భౌతిక ఉపస్థితి వలన కలుగదు. అదే నిజమైన అనుబంధం.

(కృష్ణ చైతన్యంలో పురోభివృద్ధి, ఆధ్యాయం 4)

భౌతిక దృష్టికి శ్రీ శ్రీల భక్తి సిద్ధాంత సరస్వతీ ఠాకాకూరు, ఈ భౌతిక ప్రపంచం నుండి డిశంబరు 31, 1936 న నిర్గమించినట్లుగా కనిపిస్తున్నప్పటికీ, భగవద్రూపులైన వారి (వాణి)

మాటల ద్వారా ప్రత్యక్షంగా నాతోనే ఉన్నారు. గురువుతో సంబంధం రెండు విధాలుగా ఉంటుంది. ఒకటి 'వాణి' మరొకటి 'వపు', 'వాణి' అంటే వాక్కు(మాటలు), 'వపు' అంటే ప్రత్యక్షంగా ఎదుట ఉండడం, భౌతికమైన అనుబంధం ఒక్కొక్కసారి అనుభవంలోకి వస్తుంది. ఒక్కొక్కసారి రాదు. కానీ వాణి నిరంతరం కొనసాగుతూనే ఉంటుంది. అందువలన మనం 'గురు వాణి' నుండి ప్రయోజనం పొందాలే గానీ భౌతికదేహంలో సంబంధించికాదు.

(చైతన్య చరితామృతం, అంత్య ఉపసంహార వాక్యాలు)

అందువలన మనం 'గురువాణి' ద్వారా ప్రయోజనం పొందాలే తప్ప భౌతికమైన దేహం గురించి యోచించకూడదు.

(సుచిదేవి దాసికి శ్రీల ప్రభుపాదులు వ్రాసిన పత్రం 4/11/1975)

నా గురు మహారాజు నుండి ఏ విధంగా అయితే నేను మార్గదర్శకాన్ని పొందుతున్నానో, అదే విధంగా నేను భౌతికంగా ఉన్నా లేకపోయినా మీకు మార్గదర్శకత్వాన్ని వహిస్తూనే ఉంటాను.

(శ్రీలప్రభుపాదుల గది సంభాషణ, వృందావనం 14/7/77)

భక్తి సేవకు అంకితమైన వారితో కలిసి మెలిసి ఉంటే, ఆర్థికపరమైన ఇబ్బందులను పరిహరించుకోలేరనే దురభిప్రాయం ఒకటి ఉంది. ఈ వాదనకు మేము ఏమి సమాధానం ఇస్తున్నామంటే ముక్తాత్ములతో దైహికమైన సంబంధాన్ని నేరుగా పెట్టుకోకూడదు. వారి తత్త్వాన్ని మరియు తర్కాన్ని అర్థం చేసుకోవడం ద్వారా మాత్రమే, జీవితంలోని సమస్యలను గురించి తెలుసుకోవాలి.

(శ్రీమద్భాగవతం 3-31-48 భావార్థం)

భౌతికంగా ఎదుట లేకపోయినప్పటికీ నేను ఎల్లప్పుడూ మీతోనే ఉంటాను. దాని గురించి మీరు చింతించకండి.

(జయానందునికి శ్రీల ప్రభుపాదుల ఉత్తరం 16/9/67)

పరమానందుడు: కేవలం మీ బోధనలు ఉపదేశాల మూలకంగా మీరు మాతోనే ఉన్న భావన కలుగుతుంది. మేము ఎల్లప్పడు మీ ఆదేశాలనే ధ్యానిస్తూ ఉంటాము.

శ్రీలప్రభుపాదులు: ధన్యవాదాలు, అదే నిజమైన సంబంధం భౌతికంగా కలిసి ఉండడం ముఖ్యం కాదు.

(శ్రీల ప్రభుపాదుల గది సంభాషణ 6/10/77 వృందావనం)

నాతో కలిసి ఉండాలనే ఆపేక్షను వ్యక్తం చేస్తూ మీరు మళ్ళీ ఒక పత్రం వ్రాశారు. కానీ మీరెప్పడూ నాతోనే ఉన్నారనే విషయాన్ని మీరెందుకు మరచిపోతున్నారు? నా ఉద్యమాన్ని ప్రచారం చేసే కార్యక్రమంలో మీరంతా నాకు సహకరిస్తున్నారు. అందువలన నేను మిమ్మల్ని ఎప్పడూ తలచుకుంటూనే ఉంటాను. మీరు కూడా నన్ను గురించి తలచుకుంటూ ఉంటారు. అదే మన మధ్య ఉన్న నిజమైన సంబంధం. మా గురు మహారాజుల గురించి వారు దైహికంగా నా దగ్గర లేకపోయినప్పటికీ ప్రతిక్షణం తలచుకుంటూనే ఉంటాను. అదే విధంగా శక్తి వంచన లేకుండా నేను వారిని సేవించడానికి ప్రయత్నిస్తున్నందువలన వారు తమ ఆధ్యాత్మిక ఆశీస్సులతో సహాయపడుతున్నారనే విశ్వాసం నాకుంది. ఈ విధంగా రెండు రకాల బాంధవ్యాలు ఉన్నాయి. భౌతికమైనవి మరియు శిక్షణాపరమైనవి. భౌతిక సంబంధము, శిక్షణ ద్వారా స్మరించుకునేంత ముఖ్యమైనది కాదు.

(శ్రీల ప్రభుపాదులు గోవిందదాసికి వ్రాసిన ఉత్తరం 18/18/69)

నా ఆశీర్వాదానికి సంబంధించి చెప్పాలంటే నా దైహిక ఉపస్థితి అవసరం లేదు. మీరు 'హరేకృష్ణ మంత్రాన్ని జపిస్తూ' నా ఆదేశాలను పాటిస్తూ, పుస్తకాలను చదవడం, కృష్ణ ప్రసాదాన్ని మాత్రమే స్వీకరించడం మొదలైన విధులన్నీ ఆచరిస్తున్నప్పడు. ఎవరి ఉద్యమాన్నయితే నేను ముందుకు తీసుకుపోవడానికి ప్రయత్నిస్తున్నానో ఆ చైతన్య మహాప్రభువు యొక్క ఆశీస్సులు మీకు లభిస్తాయనడంలో ఎటువంటి సందేహమూ లేదు.

(శ్రీల ప్రభుపాదులు బాలకృష్ణకు వ్రాసిన ఉత్తరం 30/6/74)

"ఎవరైతే భగవంతునిపైనా, గురువు పైనా అచంచలమైన విశ్వాసాన్ని పెంచుకుంటారో వారు తమ ఎదుట తెరిచి పెట్టబడి ఉన్న ధర్మగ్రంధాలను క్షుణ్ణంగా అర్థం చేసుకోగలుగుతారు".

అందువలన ఈ బుద్ధి తీవ్రతను ఉపయోగించుకోవడం ద్వారా ఆధ్యాత్మిక పురోభివృద్ధిని సాధించుకోగలుగుతారు. నేను భౌతికంగా మీ ఎదుట లేకపోయినప్పటికీ, పై నియమాలను పాటించగలిగితే, కృష్ణ చైతన్యానికి సంబంధించిన ఆధ్యాత్మిక కర్తవ్యాలన్నింటినీ నిర్వహించగలరన్న నమ్మకం నాకుంది.”

(శ్రీలప్రభుపాదులు సుబలునకు వ్రాసిన ఉత్తరం 29/9/67)

అందువలన భౌతికంగా ఎదుట లేకపోయినప్పటికీ వారి స్వరప్రకంపనలే సాక్షాత్ గురు సన్నిధిగా అర్థం చేసుకోండి. దేనినైతే గురువు నుండి మనం విన్నామో, (గ్రహించామో) దానిని అనుసరించడమే నిజమైన జీవనము.

(శ్రీల ప్రభుపాదుల ఉత్తరం 13/1/69 లాస్‌ఏంజలిస్)

భక్తుడు: ఈ విధంగా కొన్నిసార్లు ఆధ్యాత్మిక గురువు ఎక్కడో దూరంగా ఉంటారు. వారు లాస్ ఏంజలిస్‌లో ఉన్నారనుకుందాం. మరొకరెవరో హ్యాంబర్గ్ ఆలయానికి వస్తుంటారు. అతడు ‘ఏవిధంగా తాను ఆధ్యాత్మికాచార్యుని సంతృప్తిపరచగలడు?’ అని యోచిస్తుంటాడు. అప్పడు..

శ్రీలప్రభుపాద: గురువుగారి ఆదేశాన్ని పాలించు ,కేవలం ‘వాణి’ తోనే ఆధ్యాత్మిక గురువు ఎల్లప్పడూ నీతోనే ఉంటాడు. ఎలాగైతే నా గురు మహారాజు భౌతికంగా ఈ లోకంలో లేకపోయినప్పటికీ వారి మాటల ద్వారా ఎప్పడూ ఆయన సాహచర్యంలో ఎలాగైతే ఉంటున్నానో అదే విధంగా మీరు కూడా ఉండాలి.

(శ్రీల ప్రభుపాదుల ఉపన్యాసం 18/8/71)

అచ్చంగా నేను పని చేస్తున్నట్లుగానే, నా గురుమహారాజైన భక్తి సిద్ధాంత సరస్వతి ఇక్కడే ఉన్నారు. ఆయన దైహికంగా లేకపోవచ్చు. కానీ నేను చేస్తున్న ప్రతికార్యంలోనూ వారి ఉనికి ఉంది. (శ్రీల ప్రభుపాదుల గది సంభాషణ 2/5/77 వృందావనం)

దానిని ‘ప్రకటితము’ అంటారు, భౌతికంగా ఉపస్థితులై ఉండడం మరొక స్థితి కూడా ఉంది. దానిని ‘అప్రకటితము’ అంటారు. భౌతికంగా లేకపోవడం అన్నమాట. అంతమాత్రాన

'కృష్ణుడు' లేదా 'భగవంతుడు' లేడని గానీ, మరణించాడని గానీ కాదు. ప్రకటితమైనా, అప్రకటితమైనా, భౌతిక ఉపస్థితి ఉన్నా లేకపోయినా అదంత ప్రాముఖ్యమైన విషయం కాదు.

(శ్రీల ప్రభుపాదుల ఉపన్యాసం 11/123/73 లాస్ ఏంజలిస్)

అందువలన ఆధ్యాత్మికంగా 'ఎడబాటు' అనే ప్రశ్నే ఉండదు.

(శ్రీల ప్రభుపాదులు శ్యామ దాసి వ్రాసిన పత్రం 30/8/1968)

నేను కృష్ణచైతన్యాన్ని ప్రచారం చెయ్యడానికి మీ దేశానికి వచ్చాను. మీరందరూ నా ఉద్యమ ప్రచారానికి ఎంతో సహాయం చేస్తున్నారు. దైహికంగా నేను మీ ఎదురుగా అక్కడలేకపోయినప్పటికీ, ఆధ్యాత్మికంగా ఎప్పడూ మీతోనే ఉంటాను.

(నందరాణి, కృష్ణదేవి మరియు సుబలకు శ్రీలప్రభుపాదులు పత్రం 3/10/67)

నిజానికి మనం ఎప్పడూ విడపోలేదు. 'వాణి' లేదా 'వపు' అని రెండు అంశాలున్నాయి. 'వపు' అంటే శరీరంతో ఎదుట ఉండడం. 'వాణి' అంటే వాక్కు ద్వారా సంబంధితులై ఉండడం అయినప్పటికీ రెండింటికీ తేడా లేదు, అంతా ఒక్కటే.

(హంసదత్తకు శ్రీల ప్రభుపాదుల ఉత్తరం 22/6/1970)

ఈ విధంగా ఆధ్యాత్మిక గురువు దైహికంగా ఎదుట లేనప్పడు, 'వాణి' సేవ అత్యంత ప్రాధాన్యత వహిస్తుంది. నా ఆధ్యాత్మిక గురువైన భక్తి సిద్ధాంత సరస్వతి గోస్వామి భౌతికంగా ఇక్కడలేనట్లు కనిపిస్తున్నప్పటికీ వారి ఉపదేశాలను నేను ఖచ్చితంగా శిరసావహిస్తుండడం వలన వారికి దూరంగా ఉన్నానని నాకెప్పడూ అనిపించలేదు.

(కరంధరునికి వ్రాసిన ఉత్తరం 22/8/70)

నా గురు మహారాజు నుండి విడిపోయానని నేనెప్పడూ అనుకోను. నేను వారి సేవలో నిమగ్నమై ఉన్నప్పడు వారి భావ చిత్రాలు నాకు కావలసిన శక్తిని, ఉత్తేజాన్ని ఇస్తాయి. గురువు గారి మాటను సేవించడమనేది వారిని భౌతికంగా సేవించడం లాగే ముఖ్యమైనది.

(శ్యామ సుందరునికి ఉత్తరం 19/7/70)

**ఆదేశాలను అనుసరించాలి, దేహాన్ని కాదు:**

గురువు గారితో దైహికమైన సంబంధాన్ని గురించి చెప్పాలంటే, నేను కేవలం నాలుగైదు సార్లు మాత్రమే మా గురుమహారాజుతో ఉన్నాను. అయినప్పటికీ వారితో సంబంధాన్ని ఒక్కక్షణమైనా కోల్పోయినట్లుగా నేనెన్నడూ భావించలేదు. వారి ఆదేశాలను ఖచ్చితంగా పాటిస్తూండడం వలన వారితో ఎడబాటును నేనెప్పడూ అనుభూతి చెందలేదు. భారతదేశంలో ఉన్న నా దైవ సహోదరులు గురువు గారితో దైహిక సంబంధాన్ని కొనసాగిస్తారు గానీ, వారి వైయుక్తిక ఆదేశాలను పాటించక నిర్లక్ష్యం చేస్తుంటారు. ఈ తీరు, రాజుగారి తొడమీద కూర్చున్న 'నల్లి' లాంటిది. తాను కూర్చుని ఉన్న స్థానాన్ని గురించి 'నల్లి' పొంగిపోవచ్చు. కానీ అది రాజును కుట్టి చంపడానికి తప్ప మరెందుకూ పనికిరాదు. అందువలన సేవా సాన్నిహిత్యం ముఖ్యంగానీ, వ్యక్తిగత సంబంధం కాదు.

(శ్రీల ప్రభుపాదులు సత్యధనునికి వ్రాసిన ఉత్తం 20/2/72)

కాబట్టి ఆధ్యాత్మిక దృష్టితో చూస్తే ఎదురుగా కనిపించడానికి, లేకపోవడానికి వ్యత్యాసం ఏదీ లేదు. ఆత్మగత సంపర్కానికి శరీర సాంగత్యం ఉన్నా లేకపోయినా తేడా ఏం లేదు. ఈ రోజు విష్ణుపాద శ్రీ శ్రీమద్ భక్తి సిద్ధాంత సరస్వతీ ఠాకూరు 'వర్ధంతి' అయినప్పటికీ, వారి ఎడబాటును మనం అనుభవిస్తున్నప్పటికీ దుఃఖపడవలసిన అగత్యం ఎంత మాత్రమూ లేదు.

(శ్రీలప్రభుపాదుల ఉపన్యాసం, లాస్ ఏంజలిస్ 13/12/73)

నా గురు మహారాజు మీ పట్ల ఎంతో, ఎంతో సంతృప్తిని వ్యక్తపరుస్తారు... ఆయన మరణించి, వెళ్ళిపోయారు అనడం సరైనది కాదు. అది ఆధ్యాత్మికంగా అర్థం చేసుకునే పద్ధతి కాదు... ఆయన అన్నీ చూస్తూనే ఉన్నారు. నేను ఒంటరిగా ఉన్న భావన నాకెప్పడూ కలగలేదు.

(శ్రీల ప్రభుపాదుల ఉపన్యాసం 2/3/75)

'వపు' కంటే 'వాణి' చాలా ప్రాముఖ్యమైనది.

(శ్రీలప్రభుపాదులు తుష్టకృష్ణదాసకు వ్రాసిన ఉత్తరం 14/12/72)

మీ కేంద్రం ఎంతో ఉత్తమంగా కార్యనిర్వహణ చేస్తూ, గురువు తమతో లేకపోయినప్పటికీ వారి ఆదేశాలను పాటించడం ద్వారా వారి సాహచర్యాన్ని అనుభవించగలగడం నాకెంతో సంతోషాన్ని కలగజేస్తోంది. అదే నిజమైన చైతన్యాన్ని కలగజేస్తుంది.

(కరందరునికి శ్రీల ప్రభుపాదుల ఉత్తరం 13/9/70)

ఆధ్యాత్మిక ఆచార్యులు తమ మాటలతోనే సంఘంలో ఉన్న వ్యక్తి హృదయంలో ప్రవేశించి, దివ్యమైన జ్ఞానాన్ని మేల్కొలపడం ద్వారా భవదావాగ్నిని చల్లార్చ గలరు.

(శ్రీమద్భాగవతం 1.7.22. భావార్థం)

'వాణి' మరియు 'వపు' అనే రెండుపదాలున్నాయి. 'వాణి' అంటే బోధనావాక్కు, 'వపు'। అంటే భౌతిక శరీరం. 'వపు' శాశ్వతమైనది కాదు. ఈ భౌతిక శరీరం నశించడం ప్రకృతి ధర్మం. కాని మనం 'వాణి' ని అంటే 'గురువు యొక్క ఉపదేశాన్ని' అనుసరిస్తే స్థిరంగా ఉండగలుగుతాము. మీరు గురువు యొక్క ఉపదేశాలను, ఉన్నతమైన ఆదేశాలను అనంతమైన విశ్వాసంతో పాటిస్తుంటే, నిత్య నూతన ఉత్సాహంగా ఉండగలుగుతారు. ఆధ్యాత్మికమైన అవగాహన అంటే ఇదే.

(శ్రీల ప్రభుపాదుల ఉపన్యాసాలు 2/3/75)

అందువలన మనం కృష్ణునికి లేదా ఆధ్యాత్మిక ఆచార్యుని శబ్ద స్పందనకు అధిక ప్రాముఖ్యత ఇవ్వాలి. నేను మీ నుండి దూరమయ్యానని ఎప్పుడూ యోచించకండి. భౌతిక ప్రత్యక్షత అవసరం లేదు. ఉపదేశాల ద్వారా సన్నిహితంగా ఉండడం (వినడం) నిజమైన సాహచర్యం.

(శ్రీల ప్రభుపాదులు శిష్యులకు వ్రాసిన ఉత్తరం 2/8/67)

మాట్లాడిన వ్యక్తి లేకపోయినంత మాత్రాన దివ్యమైన ఆ పద ప్రకంపనల శక్తి యొక్క సామర్థ్యం తగ్గిపోదు.

(శ్రీమద్భాగవతం 2/9.8 భావార్థం)

గురు శిష్యులు ఎన్నటికీ విడిపోరు. ఆధ్యాత్మిక ఆచార్యుని ఆదేశాలను తు.చ. తప్పకుండా శిష్యుడు పాటిస్తున్నంత వరకు గురువు శిష్యునితోనే ఉంటాడు. దీనినే 'వాణి' మూలకమైన

సంబంధం అంటారు. ఆధ్యాత్మికాచార్యుడు భౌతికంగా జీవించి ఉన్నంత వరకు శిష్యుడు వారి దైహిక సేవను చేయాలి. వారు నిర్గమించిన తరువాత వారి ఆదేశాలను పాటించడం ద్వారా సేవించాలి.

(శ్రీమద్భాగవతం 4.28.47 భావార్థం)

ఒక భక్తునికి ఆధ్యాత్మికాచార్యుని ప్రత్యక్షంగా సేవించే అవకాశం లేనప్పుడు. వారి బోధనలను స్మరించడం ద్వారా సేవించాలి. వాస్తవానికి ఆచార్యునికి వారి బోధనలకు ఎటువంటి వ్యత్యాసము లేదు. గురువు పరోక్షంలో వారి ఆదేశానుసారంగా వచ్చిన ఆజ్ఞయే శిష్యునికి శిరోధార్యమవుతుంది.

(చైతన్య చరితామృతం ఆది 1:35 భావార్థము)

అత్యుత్తమమైన ఆదేశాల ద్వారా గురువెప్పుడు జీవించే అంటాడు. వాటిని అనుసరించడం ద్వారా శిష్యుడు, గురువుకు సన్నిహితంగా ఉంటాడు.

(శ్రీమద్భాగవతం, పీఠిక)

తమ 'వాణి' ద్వారా నిత్యచైతన్యులైన (జీవించి ఉండడం) వైష్ణవులు మరణిస్తారని చెప్పేవారు తప్ప భావనలో ఉంటారు.

(భక్తివినోద ఠాకూరా, వైష్ణవ ఆచార్యుల గీతాలు,1972వ సంవత్సరం సంచిక )

అవును, గురువులో కలిసి ఉండడం ద్వారా అనుభవించే పారవశ్యం కంటే, వారి ఎడబాటులో అనుభవించే పారవశ్యం గొప్పది.

(జాదూరాణికి ప్రభుపాదుల ఉత్తరం 13/1/68)

కృష్ణుడు మరియు అతని ప్రతినిధి ఇద్దరూ ఒక్కటే. ఒకే సమయంలో కృష్ణుడు లక్షలాది ప్రదేశాలలో ఉండగలిగినట్లే. గురువు కూడా తమ శిష్యుడు కోరుకున్నచోట ఉండగలడు. ఆధ్యాత్మికాచార్యుడు ఒక మూలతత్త్వము, అతడు కేవలం దేహమిత్రుడు కాడు. ప్రసార కేంద్రం మూలకంగా దూరదర్శిని ఒకేసారి వేల కొలదీ స్థానాల్లో ప్రదర్శితమైనట్లు, అతనిని ఒకేసారి అనేకచోట్ల దర్శించవచ్చు.

(శ్రీల ప్రభుపాదులు మాలతికి వ్రాశిన ఉత్తరం 28/5/68)

కృష్ణుడిని, మరియు ఆధ్యాత్మికాచార్యుడిని, ఎడబాటు ద్వారా కలిగే భావనతో సేవించడమే మంచిది. నేరుగా సేవించడంలో ఒక్కొక్కసారి హాని కలిగే అవకాశముంది.

(శ్రీల ప్రభుపాదులు మధుసూధనునికి వ్రాసిన ఉత్తరం 30/12/67)

## పుస్తకాలే చాలు

భక్తుడు: శ్రీలప్రభుపాదా! మీరు మాతోలేనప్పుడు. మీ ఆదేశాలను మేమెలా స్వీకరించగలము? ఉదాహరణకు మాకేదైనా సందేహం కలిగినప్పుడు...

శ్రీల ప్రభుపాద:మంచిది మీ సందేహాలు ఎటువంటివైనా వాటి సమాధానాలు నా పుస్తకాలలో ఉన్నాయి.

(శ్రీల ప్ర. ప్రాత: కాల వ్యాహ్యాళి సమయం. లాస్ ఏంజలిస్ 13/5/78)

మీకు సాధ్యమయ్యేటట్లయితే దేవాలయాలకు వెళ్ళి అక్కడి ప్రయోజనాన్ని పొందండి. భగవంతుడిని, కృష్ణుడిని నేరుగా సేవించుకోగలిగే అవకాశం మీకు ఆలయంలో లభిస్తుంది. దానితో పాటు ప్రతి రోజూ మీరు నా పుస్తకాలను చదువుతూ ఉంటే, మీ సందేహాలన్నీ తొలగిపోయి కృష్ణ చైతన్యానికి మీలో ఒక గట్టి పునాది ఏర్పడుతుంది. ఈ విధంగా మీ జీవితం పరిపూర్ణమవుతుంది.

(హ్యూగో సాలమన్‌కు శ్రీల ప్రభుపాదుల ఉత్తరం 22/11/74)

మీలో ప్రతి ఒక్కరు ప్రతి నిత్యము, ఉదయము, సాయంత్రం నా పుస్తకాలను చదువుతూ ఉండాలి. అలా చదువుతూ ఉంటే వాటంతట అవే మీ ప్రశ్నలన్నింటికీ సమాధానాలు లభిస్తాయి.

(రణధీరునికి శ్రీల ప్రభుపాదుల ఉత్తరం 24/1/70)

నా పుస్తకాలలో కృష్ణ చైతన్యపు తత్త్వాన్ని గురించి సంపూర్ణంగా వివరించినాను. దేనిని గురించైనా మీకు అర్థం కాకపోతే పదే పదే దానినే చదువుతూ ఉండండి. ఈ విధంగా మీరు నిత్యమూ పఠిస్తూండడం వలన మీకు జ్ఞాన సంపద కలిగి మీ ఆధ్యాత్మిక జీవితం పురోగమిస్తుంది.

(బ్రహ్మరూపదాసుకు శ్రీల ప్రభుపాదుల ఉత్తరం 22/11/74)

శ్రీల ప్రభుపాదులు: శుద్ధ భక్తుల సాంగత్యం ఒక్క క్షణం లభించినా - అంతా విజయమే లభిస్తుంది !

రేవతీనందన: శుద్ధ భక్తుని బోధనలు పఠించినప్పుడు అదే సాఫల్యం దొరుకుతుందా?

శ్రీలప్రభుపాదులు: అవును

రేవతీనందన : మీ పుస్తకాలతో క్షణకాలం సంబంధం ఉన్నా ఇదే ప్రయోజనం కలుగుతుందా?

శ్రీలప్రభుపాదులు: ప్రయోజనం తప్పకుండా కలుగుతుంది. కానీ, దానికి రెండు విషయాల ఆవశ్యకత ఉంది. దానిని తీసుకోవాలనే తీవ్రమైన ఆసక్తి ఆ వ్యక్తికి ఉండి తీరాలి.

(శ్రీల ప్రభుపాదుల గది సంభాషణ 13/12/70)

ఎనభై ఏళ్ళ తరువాత మరింత ఎక్కువ కాలం జీవిస్తారని ఆశించలేము. నా ఆయుష్షు దాదాపు అంతిమ దశకు వచ్చింది. కాబట్టి మీరే దీనిని కొనసాగించాలి. ఈ పుస్తకాలు కావలసిన సహాయాన్నంతాచేస్తాయి.

(శ్రీలప్రభుపాదుల గది సంభాషణ 18/2/76)

పరమహంస:- నా ప్రశ్నేమిటంటే, ఒక శుద్ధభక్తుడు భగవద్గీతపై వ్యాఖ్యానాన్ని వ్రాసి ఉంటారు. భౌతికంగా ఎవరూ వారిని చూసి ఉండరు, కేవలం వారి వ్యాఖ్యానాలు మరియు వివరణల ద్వారా సన్నిహితత్వం కలుగుతుంది. ఇది అటువంటిదేనా?

శ్రీలప్రభుపాదులు: అవును. భగవద్గీత పఠించడం ద్వారా మీరు కృష్ణునితో సంబంధం పెట్టుకోగలరు. అనేకమంది సాధుపుంగవులు తమ వ్యాఖ్యానాల ద్వారా దీనిని వివరించారు. అందువలన మీకిక కష్టమేముంది?

(శ్రీల ప్రభుపాదుల ప్రాతఃకాల వ్యాహ్యాళి సమయం, ప్యారిస్ 11/6/74)

మీకు క్రొత్తగా చెప్పవలసిందేమీ లేదు. నేను ఏదేది చెప్పదలచుకున్నానో దానినంతా నా పుస్తకాలలో చెప్పేశాను. మీరు దీనిని అర్థం చేసుకుని. నేను ఉన్నా లేకపోయినా మీ ప్రయత్నంతో దీనిని కొనసాగించాలి. (శ్రీల ప్రభుపాదుల గది సంభాషణ 17/5/77 వృందావనం)

నేను మరణించినప్పుడు మీరు దుఃఖించవలసిన అవసరం లేదు. నా పుస్తకాల ద్వారా ఆదేశాల ద్వారా నేనెప్పుడూ జీవించి ఉంటాను. ఆ విధంగా నేను ఎల్లప్పుడూ మీతోనే ఉంటాను. (బి.టి.జి. 13:1-2, డిశంబరు 1977)

## శ్రీలప్రభుపాదులే మన శాశ్వత గురువులు

విలేఖరి: మీరు మరణించిన తర్వాత అమెరికాలో కృష్ణచైతన్య ఉద్యమం సంగతి ఏమవుతుంది?

శ్రీలప్రభుపాదులు: నా పుస్తకాల ద్వారా నేనెప్పుడూ జీవించే ఉంటాడు. మీరు వాటిని ఉపయోగించుకోవాలి.

(శ్రీలప్రభుపాదుల ఇంటర్వ్యూ బర్కిలీ, 17/5/75)

భారతీయ మహిళ: ...మరణానంతరం కూడా ఆధ్యాత్మిక గురువు మార్గదర్శనం చేస్తుంటారా?

శ్రీల ప్రభుపాదులు: అవును...అవును.. కృష్ణుడు మనకు మార్గదర్శనాన్ని చేస్తున్నట్లే, ఆధ్యాత్మికాచార్యులు కూడా చేస్తారు.

(శ్రీల ప్రభుపాదుల ఉపన్యాసం 23/9/69)

ఆచార్యుడు చెప్పిన విషయాన్ని వినడం ప్రారంభించిన నాటి నుండి గురు శిష్యుల సంబంధం ఏర్పడుతుంది.

(జాదూరాణికి శ్రీల ప్రభుపాదులు వ్రాసిన ఉత్తరం 4/9/72)

శుద్ధ భక్తుని ప్రభావం ఎటువంటిదంటే, ఎవరైనా కొద్దిపాటి విశ్వాసంలో వారిని సమీపిస్తే ప్రామాణిక వేదాలైన భగవద్గీత మరియు భాగవతంల ద్వారా భగవంతుని గురించి విని తెలుసుకునే అవకాశం పొందుతారు. ఇది శుద్ధ భక్తుల సాంగత్యంలోని మొదటి దశ.

(భక్తి రసామృత సింధువు, 1982 ఆవృత్తి)

ఇవి సాధారణమైన పుస్తకాలు కావు, ముద్రించబడిన వేదమంత్రాలు. ఎవరైతే వీటిని చదువుతారో ఆ మంత్ర ఘోషను వారు వినగలుగుతారు.

(రూపానుగను వ్రాసిన పత్రం 19/10/74)

పరంపర పద్ధతిని గురించి చెప్పాలంటే, మధ్యలో వచ్చిన అంతరాలను గురించి పెద్దగా ఆశ్చర్య పడవలసినదేమీ లేదు... ప్రముఖులైన ఆచార్యుడిని గుర్తించి ఎంచుకుని వారి మార్గదర్శనాన్ని అనుసరించాలి.

(దయానందునికి పత్రం 12/4/68)

ఈ మహాత్ములు (పరంపరానుక్రమంలో ఉన్న వ్యక్తులు) ఆకాశంలో ప్రకాశవంతమైన మెరుపులా మెరిసి, వాటి పనికాగానే క్షణంలో మాయమయ్యే తోకచుక్క (ధూమకేతు) లాంటి వారుకారు. తరతరాలకు కాంతిని, వేడిని ఇస్తున్న అనేక సూర్యుల వంటి వారు. అటువంటి ఉత్కృష్టమైన మేధస్సు. సొగసు కలిగిన వ్యక్తులు రావడానికి ఇంకా చాలా కాలం పడుతుంది.

(భక్తివినోద ఠాకూరు)

నారాయణ: మిమ్మల్ని చూడడానికి మీతో మాట్లాడడానికి అవకాశం లేని శిష్యులను గురించి...

శ్రీలప్రభుపాదులు: అతడు చెప్పినది 'వాణి' మరియు 'వపు' గురించి. మీరు దైహికంగా అతడిని చూడలేకపోయినప్పటికీ 'వాణి' ద్వారా వారి మాటలను వినవచ్చు.

నారాయణ: కాని మిమ్మల్ని సంతృప్తిపరుస్తున్నారని వారికెలా తెలుస్తుంది ?

శ్రీలప్రభుపాదులు: గురువు బోధనలను మీరు నిజంగా అనుసరిస్తే వారిని సంతోషపెట్టినట్లే. లేనప్పడు వారినెలా సంతృప్తిపరచగలరు?

సుధాముడు: అంతే కాదు. మీ దయ అంతటా వ్యాపించి ఉండడము వలన మేము దానిని సరైన రీతిలో ఉపయోగించుకో గలిగితే, మీరు ఇంతకు ముందు ఒకసారి చెప్పినట్లు మేము సత్ఫలితాన్ని పొందగలము.

శ్రీలప్రభుపాద: అవును

జయద్వైత: గురువు చెప్పిన విషయాల పట్ల మనకు విశ్వాసం ఉన్నట్లయితే, సహజంగానే వాటిని పాటిస్తాము.

శ్రీలప్రభుపాద: అవును. మా గురుమహారాజు 1936లో "నిర్యాణం" చెందారు. తరువాత 30 సంవత్సరాలకు 1965 లో నేను ఈ ఉద్యమాన్ని ప్రారంభించాను. తరువాత? నాకు 'గురుకృప' లభిస్తూనే ఉంది. అదే 'వాణి' అంటే గురువు భౌతికంగా ఉండకపోయినప్పటికీ వారి మాటలను గనుక నీవు పాటిస్తూంటే, నీకు తప్పకుండా సహాయం లభిస్తుంది.

సుధాముడు: అలాగైతే, ఆచార్యుని ఆదేశాలను శిష్యుడు పాటిస్తున్నంత వరకు వారు విడిపోతారనే ప్రశ్నే ఉండదన్నమాట.

శ్రీలప్రభుపాద: ఉండదు. చక్కు-దాన్-దిలో-జే తరువాత ఏమిటి?

సుధాముడు: చక్కు - దాన్ - దిలో - జే జన్మే జన్మే ప్రభుసే.

శ్రీల ప్రభుపాద: జన్మే జన్మే ప్రభుసె. మరి 'విడిపోవడం' ఎక్కడుంది? ఎవరైతే నీ జ్ఞాన చక్షువులను తెరిపించారో. అతడే జన్మజన్మలకు నీ ప్రభువు.

(శ్రీలప్రభుపాదుల ఉదయ వ్యాహ్యాళి సంభాషణ 21/7/75 శ్యాన్‌ఫ్యాన్సిస్కో)

మధుద్విష: ఎవరైనా క్రిస్టియను ఆధ్యాత్మికాచార్యుని సహాయం లేకుండా కేవలం జీసస్ క్రైస్ట్ మాటలపై విశాసం ఉంచి, వారి బోధనలను పాటించడం ద్వారా ఆధ్యాత్మిక ఉన్నతిని సాధించగలరా?

శ్రీలప్రభుపాద: నీవు చెబుతున్నది నాకు అర్థం కావడం లేదు.

తమాలకృష్ణగోస్వామి: ఈ కాలంలో ఒక క్రిస్టియను ఆధ్యాత్మిక గురువు యొక్క సహాయం లేకుండా, కేవలం బైబిల్ చదువుతూ జీసస్ బోధనలను పాటించడం ద్వారా ఆధ్యాత్మిక ఉన్నతిని సాధించ..

శ్రీలప్రభుపాద: నీవు బైబిల్ చదువుతున్నప్పడు ఆధ్యాత్మికాచార్యుని అనుసరిస్తున్నట్లే అర్థం. 'గురువు లేకుండా' అని ఎలా చెబుతున్నావు? ఎప్పడైతే నీవు బైబిలు చదువుతున్నావో. జీసస్ క్రైస్ట్ యొక్క బోధనలను అంటే నీ ఆధ్యాత్మికాచార్యుని అనుసరిస్తున్నావు. అని అర్థం. అటువంటప్పడు 'గురువు లేకుండా' అనే అవకాశం ఎక్కడుంది?

మధుద్విష: నేను జీవితుడై ఉన్న గురువు విషయం ప్రస్తావించాను.

శ్రీల ప్రభుపాద: ఆధ్యాత్మిక గురువు జీవించి ఉన్నాడా? అనే ప్రశ్నలేదు... అతడు శాశ్వతుడు... కాబట్టి నీ ప్రశ్న 'గురువు లేకుండా' అనేది. గురువు లేకుండా నీ జీవితంలో ఏ దశలోనూ ఉండడం సంభవం కాదు. నీవు ఈ గురువును లేదా ఆ గురువును అంగీకరించవచ్చు. అది వేరే విషయం. కానీ ఏదో ఒక గురువును స్వీకరించి తీరాలి, '<u>బైబిలు చదవడం ద్వారా నీవు చెప్పినట్లువారి ప్రతినిధిగా ఉన్న మతాచార్యుడినో, వైదికుడినో అనుసరిస్తున్నావని అర్థం.</u>

(శ్రీలప్రభుపాదుల ప్రాతఃకాల సమయంలో సీటిల్‌లో చెప్పిన మాటలు 2/10/1968)

'శిష్యులందరూ ఆధ్యాత్మిక ఉన్నతిని సాధించేంత వరకు ఆధ్యాత్మిక గురువు ఈ జగత్తులోనే ఉంటారనేది నిజమా?' అని కూడా అంటారు. దానికి సమాధానం 'అవును' అని, ఇది ఒక నియమము.

(జయపతాకునికి శ్రీల ప్రభుపాదుల పత్రం 11/7/69)

## అనుబంధాలు

ఇస్కాన్

అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంస్థ,

సంస్థాపకాచార్యులు: శ్రీ శ్రీమద్ ఎ.సి. భక్తి వేదాంత స్వామి ప్రభుపాద.

జి.బి.సి. సభ్యులకు మరియు దేవాలయ అధ్యక్షులకు జూలై 9,1977

ప్రియమైన మహారాజులకు, ప్రభువులకు,

మీ పాదాలకు సవినయంగా నమస్కరిస్తున్నాను. ఈ మధ్య జి.బి.సి. సదస్యులందరూ శ్రీ శ్రీమద్ ఎ.సి. భక్తి వేదాంతస్వామి ప్రభుపాదులను కలిసినప్పుడు, ప్రథమ మరియు ద్వితీయ దీక్షా కార్యాన్ని నిర్వహించడానికి అనుభవజ్ఞులైన శిష్యులను ఋత్విజులుగా నియమించాలనే (ఆచార్య ప్రతి నిధులుగా) అభిప్రాయాన్ని ఆయన సూచించారు. ఆస్థానంలో కార్యాచరణ గావించడానికి గానూ శ్రీల ప్రభుపాదులు ఇప్పటికి 11 మంది శిష్యులు జాబితాను తయారు చేశారు.

పూజ్యశ్రీ కీర్తనానంద స్వామి

పూజ్యశ్రీ  సత్స్వరూపదాస గోస్వామి

పూజ్యశ్రీ జయపతాక స్వామి

పూజ్యశ్రీ తమాల కృష్ణ గోస్వామి

పూజ్యశ్రీ హృదయానంద గోస్వామి

పూజ్యశ్రీ భావానంద గోస్వామి

పూజ్యశ్రీ హంసదూత స్వామి

పూజ్యశ్రీ రామేశ్వర స్వామి

పూజ్యశ్రీ హరికేశస్వామి

పూజ్యశ్రీ భగవాన్ దాస అధికారి

పూజ్యశ్రీ జయతీర్థదాస అధికారి

నిర్దిష్ట భక్తులకు దీక్ష ఇవ్వడానికి, గతంలో దేవాలయ అధ్యక్షులు శ్రీలప్రభుపాదులను అభ్యర్థించే వారు. ఇప్పుడు శ్రీల ప్రభుపాదులు ఈ ప్రతి నిధులను సూచించారు. కనుక, ఇక ముందు పైన సూచించిన 11 మందిలో ఎవరైతే తమ దేవాలయాలకు అందుబాటులో ఉంటారో వారిని నేరుగా సంప్రదించవచ్చు. ఈ అధ్యక్షుల సిఫారసులను పరిశీలించిన తరువాత మొదటి దీక్ష అయితే అతనికి ఆధ్యాత్మిక నామాన్ని ఇవ్వడం ద్వారా శ్రీల ప్రభుపాదుల శిష్యునిగానే స్వీకరించవచ్చు. రెండవ దీక్ష అయినట్లయితే శ్రీల ప్రభుపాదులు ఆచరించినట్లుగానే యజ్ఞోపవీతము పైన గాయత్రీ జపాన్ని చేయవచ్చు. క్రొత్తగా దీక్షను పొందిన వారు పూజ్యులైన ఎ.సి. భక్తి వేదాంతస్వామి ప్రభుపాదుల శిష్యులే అవుతారు. పైన పేర్కొన్న అనుభవజ్ఞులైన పదకొండుమంది శిష్యులు 'ఇక ముందు' (ఇంక మీదట) ప్రభుపాదుల ప్రతినిధులుగా వ్యవహరిస్తారు. ఎవరైనా భక్తుడు క్రొత్తగా 'దీక్ష' తీసుకుంటున్నాడని గానీ, యజ్ఞోపవీతం ధరించాడని గానీ ఆలయ అధ్యక్షులకు తెలియపరచగానే, మునుపటిలాగే హోమాదికాలు నిర్వహించి, దీక్షా క్రతువును జరిపించవచ్చు. క్రొత్తగా దీక్షను గ్రహించిన వ్యక్తి యొక్క (అతడు/ ఆమె) పేర్లను ఆయా ప్రతినిధులు, శ్రీల ప్రభుపాదులు 'దీక్షను పొందిన శిష్యులు' అనే పుస్తకంలో నమోదు చెయ్యడానికి గానూ పంపించాలి.

మీరందరూ కుశలమని భావిస్తున్నాము.

మీ సేవకుడు

ఆమోదించబడినది — (సంతకం మూలపత్రంలో కనిపిస్తుంది)

(శ్రీల ప్రభుపాదుల సంతకం మూల పత్రంలో కనిపిస్తుంది) — తమాల కృష్ణ గోస్వామి

(శ్రీలప్రభుపాదుల కార్యదర్శి)

ఇస్కాన్,

అంతర్జాతీయ కృష్ణ చైతన్యసంస్థ,

సంస్థాపకాచార్యులు : శ్రీ శ్రీమద్ ఎ.సి. భక్తి వేదాంతస్వామి ప్రభుపాద

10, జూలై 1977

ప్రియమైన హంసదత్త మహారాజుకు,

మీ పాదాలకు వినమ్రంగా నమస్కరిస్తున్నాను. జూలై 4, మరియు జూలై 5, 1977 న మీరు వ్రాసిన ఉత్తరాలు శ్రీల ప్రభుపాదులకు చేరాయి. వాటికి సమాధానాలు వ్రాయవలసిందిగా ఆయన నన్ను ఆదేశించారు.

సిలోన్‌లో మీరు నిర్వహిస్తున్న కార్యాలను గురించి విని, ప్రభుపాదులు చాలా సంతోషించారు. అక్కడ అనేక మంది కృష్ణ చైతన్యాన్ని తీసుకోవడంలో చూపుతున్న శ్రద్ధ అమోఘమైన మీ ప్రచార ప్రభావాన్ని ఋజువు చేస్తున్నది. శ్రీల ప్రభుపాదులు ఇలా అన్నారు. 'ఎవరైనా 'దీక్ష తీసుకోదలచుకుంటే, నీవు వారికి 'దీక్ష' ఇవ్వవచ్చు. నీవు సరైన వ్యక్తివి, 'ఋత్వికులు' గా (ఆచార్య ప్రతినిధులు) ఇప్పటికే నేను ఎన్నుకున్న 11 మంది వ్యక్తులలో నీవు కూడా ఉన్నావు. మొదటి, రెండవ దీక్షలను నా పరంగా మీరు ఇవ్వవచ్చు (ఈ విషయాన్ని తెలియజేసే పత్రాన్ని ఆలయ అధ్యక్షులకు, మరియు జి.బి.సి. సదస్యులకు, ప్రభుపాదులు ఎన్నుకున్న 11 మంది ప్రతినిధుల పేర్లతో సహా పంపించబడింది. దీక్ష పొందిన వారు శ్రీల ప్రభుపాదుల శిష్యులుగానే పరిగణించబడతారు. ఆ విధంగా అర్హత పొందిన వ్యక్తుల పేర్లు ప్రభుపాదుల 'దీక్షపొందిన శిష్యులు' అనే పుస్తకంలో చేర్చబడతాయి. ఈ విధంగా దేవాలయ అధ్యక్షులు, దీక్షను పొందదలచిన వ్యక్తుల పేర్లను, వారికి దగ్గరలో ఉన్న ప్రతినిధులకు (ప్రభుపాదుల పరంగా ఆధ్యాత్మిక నామాన్ని ఇవ్వడం మరియు జపమాలపైన గాయత్రీ మంత్రాన్ని జపించడం చేసే ఋత్వికులు) సిఫారసు చేయవచ్చు.

స్థానిక ప్రజలతో ఏర్పాటు చేయబడి దాదాపు 2000 మందితో విజయవంతం అయిన కార్యక్రమాన్ని గురించి విని, ప్రభుపాదులు ఆనందంగా నవ్వారు మీరు ప్రతి ఆదివారము విందు భోజనాన్ని ప్రసాదంగా ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిసి ఆయన ఇలా అన్నారు. "నీవు

మంచి వంట ప్రావీణ్యం కలవాడివి, నేను నీకు వండే విధానాన్ని నేర్పించినట్లే నీవు కూడా ఇతరులకు నేర్పించు".

పుస్తకాల ముద్రణ మందకొడిగా సాగుతున్న విషయాన్ని గురించి ప్రభుపాదులు ఇలా అన్నారు. "దానిని గురించి చింతించకుండా మీ ప్రయత్నాలు కొనసాగించండి. నిదానంగా జరుగుతున్నా ఫరవాలేదు". మీరు సూచించిన 'సిన్హాలిస్' అనువాదాన్ని గురించి ప్రద్యుమ్న ప్రభుని విచారించాను. 'హరే కృష్ణ జప మంత్ర భాష్యాన్ని 'సిన్హాలిస్' లోకి అనువాదము చేశారు, అది 'బాంబే' లో అతని ట్రంకు పెట్టెలో ఉంది' అని చెప్పాడు. దానిని వీలైనంత తొందరగా మీకు పంపించే ప్రయత్నం చేస్తాను. గోపాలకృష్ణ దగ్గర తమిళంలో ఉందేమో నాకు తెలియదు.ఒక వేళ ఉంటే గనుక, పదిరోజుల్లో అతనిని కలుసుకుంటాను. అప్పుడు దానిని మీకు పంపమని చెబుతాను మీరు నేరుగా అతనికే కూడా వ్రాయవచ్చు. క్రొత్తగా అనువాదం చెయ్యడం కూడా చాలా త్వరగా పూర్తవుతుందని ప్రద్యుమ్న చెప్పారు. అది కేవలం ఒక్కపుట మాత్రమే ఉంది.

మీరు సిలోన్ భక్తులను కొందరిని మాయాపూర్‌కు తీసుకురాదలచుకున్నట్లు తెలిసి ప్రభుపాదులు తమ హర్షాతి రేకాన్ని వెలిబుచ్చారు, "ఓ! చాలా మంచిది!" భక్తి సిద్ధాంత సరస్వతి శిష్యులు, ఒక వ్యక్తి ఎలుకను తింటుండగా చూసిన కథ నిజమో, కాదో వారికి తెలియదు. శ్రీలంకలో ఉన్న పరిస్థితి గురించి సాధారణంగా ప్రజలలో ఉన్న అభిప్రాయం ఇది. ఈ విషయం గురించి బహిరంగంగా చర్చించవద్దని ప్రభుపాదులు సలహా ఇచ్చారు. మీరు హరి శౌరి నుండి 'నెయ్యి' తీసుకోవలసిందిగా ప్రభుపాదులు సిఫారసు చేశారు. హరి శౌరి భారతదేశానికి పంపించే వస్తువులలో దేనిలోనైనా అయిదింట ఒక భాగం మీరు తీసుకోవచ్చునని ఆయన చెప్పారు. పేరులో 'స్వామి' లేదా 'గోస్వామి' అని ఉపయోగించే విషయమై శ్రీలప్రభుపాదులు ఇలా అన్నారు. 'ఏదోఒక్కదానిని మాత్రమే ఉపయోగించండి. 'స్వామి' అయితే మంచిది'.

మీ సేవకుడు

(సంతకం మూలపత్రంలో కనిపిస్తుంది)

తమాల కృష్ణ గోస్వామి,

శ్రీలప్రభుపాదుల కార్యదర్శి

పూజ్యశ్రీ హంసదత్తస్వామి,

కేరాఫ్ ఇస్కాన్, కొలంబో,

ఇస్కాన్

అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంస్థ,

సంస్థాపకాచార్యులు: పూజ్యశ్రీ శ్రీమద్ ఎ.సి. భక్తి వేదాంతస్వామి ప్రభుపాదులు

జూలై 11,1977

ప్రియమైన కీర్తనానంద మహారాజులకు,

మీ పాదాలను సవినయంగా నమస్కరిస్తున్నాను. శ్రీల ప్రభుపాదులకు, 'బ్రజబాసి స్పిరిట్' క్రొత్త సంచిక వాల్యూమ్ 4, సంఖ్య4, ఇప్పడే అందినది. అదివారికెంతో ఆనందాన్ని కలిగించింది. ముఖపత్రం పైన హోమం చేస్తున్న 'కళాద్రి' ముఖం చూడగానే ఆయన ఇలా అన్నారు 'భక్తితో నిండిన అతని ముఖాన్ని చూడండి, భక్తుడు దేనినైనా చేయగల సమర్థుడు". తరువాత మొదటి పేజీ తెరవగానే కనిపించిన రాధా - వృందావన చంద్రుని చిత్రాన్ని తదేక దృష్టితో చూసి ఇలా అన్నారు. "వృందావన విహారి - ఎంత అందంగా ఉన్నాడు ! ఎక్కడైతే వృందావన చంద్రుడు ఉన్నాడో. అక్కడ ఎటువంటి అపాయము కలుగదు." ఆ సంచికను ఆసాంతం ఎంతో ఆస్వాదిస్తూ చూసిన తరువాత శ్రీల ప్రభుపాదులు ఇలా అన్నారు. "ఇది వారి స్వంత ముద్రణాలయంలో ముద్రించబడింది, మంచి ప్రగతికి ఇది సంకేతం". ఒక బాలభక్తుడు వ్రాసిన 'హౌ ఐ వాజ్ డీ ప్రోగ్రామ్డ్' (నేను ఎలా కార్యవంచితుణ్ణయ్యాను?) అనే వ్యాసాన్ని వారెంతగానే ప్రశంసించారు. ఆ బాలుని కథ వారికెంతో సానుభూతిని కలిగించింది. "ఎవరైనా, కనీసం ఒక్క వ్యక్తి ఈ బాలునిలా మారగలిగితే ఈ ఉద్యమం విజయవంతమైనట్లే. దీనికి మంచి భవిష్యత్తు ఉంది, నమ్మకం ఉంది. మీరందరూ కలిసికట్టుగా ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకుని వెళ్ళండి. ఇది తప్పకుండా విజయవంతమవుతుందన్న భరోసా నాకుంది" అన్నారు. పుస్తకాన్ని చూస్తుండగా శ్రీల ప్రభుపాదులు 'ఇష్టాగోష్టి' అనే శీర్షికలో మీ ఛాయా చిత్రాన్ని (ఫోటో) చూశారు. ఆ చిత్రంలో ప్రకటిత మవుతున్న మీ ముఖ భావాలను గమనించి, మీరు కృష్ణ చైతన్యం పట్ల ఎంతగా ప్రభావితులయ్యారో! అనే ప్రశంసతో కూడిన వాత్సల్య భరిత భావం వారు ప్రకటించారు.

ఇక ముందు 'దీక్ష' నిచ్చే ప్రక్రియను ఎలా కొనసాగించాలో వివరించిన పత్రాన్ని దేవాలయ అధ్యక్షులకూ జి.బి.సి. సదస్యులకు పంపించడం జరిగింది. అది త్వరలోనే మీకు అందగలదు. శ్రీల ప్రభుపాదులు ఇప్పటికి 11 మంది ప్రతి నిధులను, క్రొత్త భక్తులకు తమ పరంగా దీక్ష ఇవ్వడానికి గానూ నియమించారు. ఆ ఉత్తరం చేరడానికి మీరు ఎదురు చూడాలి. (దీని

మూల ప్రతిని, నకలు ప్రతులను తీయడానికి గానూ రామేశ్వర మహారాజును పంపించాము) తరువాత, ఇంతకు ముందు ఉత్తరంలో మీరు సిఫారసు చేసిన వ్యక్తులందరికీ 'దీక్ష' ఇవ్వవచ్చు. శ్రీల ప్రభుపాదులు తమ ఆరోగ్యాన్ని శ్రద్ధగా కాపాడుకుంటున్నారు. దానితో పాటు పుస్తక వితరణను అధికంగా విస్తృత పరచడానికి గానూ ఆశ్చర్యం కలిగించే రీతిలో తమ అనువాద కార్యాన్ని రెట్టింపు వేశారు. అక్కడ మీరు కుశలమని భావిస్తున్నాను.

మీ సేవకుడు

(సంతకం మూల ప్రతిలో కనిపిస్తుంది)

పూజ్యశ్రీ కీర్తనానందస్వామి
కేరాఫ్ ఇస్కాన్, న్యూ వృందావనం

తమాల కృష్ణ గోస్వామి,
శ్రీలప్రభుపాదుల కార్యదర్శి

బి.బి.టి.

భక్తి వేదాంత బుక్ ట్రస్ట్,

సంస్థాపకాచార్యులు: పూజ్యశ్రీ శ్రీమద్ ఎ.సి. భక్తి వేదాంతస్వామి ప్రభుపాదులు

శ్రీ గురు మరియు గౌరాంగులకు జయమగుగాక! 21జూలై 1977

ప్రియమైన జి.బి.సి. దైవ సోదర ప్రభువులకు,

మీ పాదధూళికి నా వినమ్రమైన వందనములు, శ్రీల ప్రభుపాదులకు జయమగుగాక! నేనిప్పడే తమాల కృష్ణ మహారాజు నుండి ఉత్తరం అందుకున్నాను. ఈ ఉత్తరంతో పాటు రెండు దస్తావేజులను జతపరుస్తున్నాను.

(1) శ్రీల ప్రభుపాదుల వీలునామాకు తుది రూపం.

(2) శ్రీలప్రభుపాదులు తమ పరంగా దీక్షా విధి జరపడానికి నియమించిన శిష్యుల జాబితా. ఈ జాబితాను అన్ని కేంద్రాలకూ పంపించాము.

తమాల కృష్ణ ఉత్తరాలను బట్టి, అనారోగ్యంతో బలహీనంగా ఉన్నప్పటికీ శ్రీల ప్రభుపాదులు తమ అనువాద కార్యాన్నిమాత్రం అత్యంత ఉత్సాహంతో కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా మన జి.బి.సి. సదస్యుల నుండి ఆలయాలు, బోధనా ఫలితాలను గురించిన మంచి వార్త వచ్చినప్పడు, ఆయన మరింత ఉత్తేజితులవుతున్నారు. మన మందరం అటువంటి వార్తలు పంపిస్తూండాలని తమాల కృష్ణ మహారాజు నొక్కి చెప్పారు. “ప్రభుపాదులు తరచు ‘ఏమిటి సంగతి?’ అని అడుగుతుంటారు. హంసదత్తస్వామి సిలోన్ నుండి పంపిన ప్రోత్సాహకరమైన సమాచారం లాంటిది వచ్చినప్పడు ప్రభుపాదులు ఎంతగానో స్పందిస్తారు. అటువంటి సమయంలో “నేను సిలోన్‌కు వెళ్ళాలనుకుంటున్నాను. వెళ్ళగలను కూడా ఎక్కడికైనా సరే నా కుర్చీలో కూర్చుని వెళ్ళగలను. అది సంభవమా? అని ఊహించుకోవడమే కష్టం. ఈ అనారోగ్యపు బాధ నా దేహానికి మాత్రమే ఆత్మకు కాదు’ అంటారు”.

అన్నింటి కంటే ముఖ్యంగా, వారిని కలుసుకోవడానికి వెళ్ళే జి.బి.సి సదస్యులు ప్రతి నెలా వారిని సేవించు కోవడానికి తప్పని సరిగా వెళ్ళవలసిన అవసరం ఉంది. ఈ పరిస్థితిలో తరచు

తమను కలుసుకోవడం చాలా ముఖ్యమని ప్రభుపాదులు ఈ మధ్య చెప్పారు. జి.బి.సి. సభ్యులందరూ దీనిపట్ల ఎంతో ఆతురతగా ఉండాలి. ప్రభుపాదులను కార్యనిర్వహణ భారం నుండి తప్పించడానికే కాక, వారిని వ్యక్తిగతంగా సేవించుకోవడానికి, అంటే వారికి 'మసాజ్' చెయ్యడం లాంటి మధురమైన ఉత్కృష్టమైన అనేక సేవలు ప్రత్యేకంగా చేసే అవకాశము, అసాధారణమైన వారి సామీప్యము గతంలో కంటే ఎక్కువగా అందుకోవాలి. 23 మందికి మించిన జి.బి.సి. సభ్యులు ఒక్క నెల కూడా విడవకుండా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి. చివరగా ఇంకొక వార్త ఏమిటంటే శ్రీల ప్రభుపాదులు పూజ్యశ్రీ భక్తి చైతన్య స్వామిని ఉత్తర భారతానికి (ఢిల్లీతో కూడా కలిపి, వృందావనం తప్ప) జి.బి.సి. సదస్యులుగా నియమించారు. పంజాబులో అద్భుతంగా అతడు నిర్వహించిన ప్రచార కార్యక్రమాన్ని ప్రోత్సహించడానికి గానూ ప్రభుపాదులు అతనిని నియమించినట్లుగా తమాలకృష్ణ మహారాజు చెప్పారు.

జై ! మీరు కుశలమనీ, శ్రీలప్రభుపాదులను తృప్తి పరచేలాగా సంపూర్ణంగా ప్రచారకార్యక్రమంలో నిమగ్నులవుతారని భావిస్తున్నాను.

మీ అత్యంత వినమ్ర సేవకుడు

(సంతకం మూలపత్రంలో కనిపిస్తుంది)

రామేశ్వర దాసస్వామి

**అనుబంధాలు:**

గదిలో జరిగిన సంభాషణ జూలై 9, 1977, వృందావనం

తమాల కృష్ణ మహారాజు: ఉపేంద్ర మరియు నేను చివరి వరకు దీనిని చూసుకోగలము..(బ్రేక్)

శ్రీలప్రభుపాద: "అక్కడ మిమ్మల్ని తొందరపెట్టే వారెవరూ ఉండరు. మీరే స్వంత ప్రణాళికను ఏర్పాటు చేసుకుని, ఋత్వికులుగా నా పరంగా కొనసాగండి. అక్కడి ప్రజలు సానుభూతితో ఉంటున్నారు. ఆ ప్రదేశం కూడా ఎంతో మనోహరంగా ఉంది".

(శ్రీల ప్రభుపాదుల పరంగా) హంసదత్తకు తమాల కృష్ణ నుండి పత్రం:

జూలై 31, 1977

ప్రియమైన హంసదత్త మహారాజుకు,

మీ పాదాలకు వినమ్రంగా నమస్కరిస్తున్నాను. మీరు జూలై 25, 1977 వ్రాసిన ఉత్తరానికి కృతజ్ఞతలు తెలుపవలసిందిగా ప్రభుపాదులు నన్ను ఆదేశించారు.

మీరు ప్రభుపాదులకు వ్రాసిన ఉత్తరంలో "వారి అనుగ్రహానికి నన్ను ఎందుకు పాత్రుని చేశారో అర్థం కావడం లేదు" అని వ్రాశారు. వెంటనే ప్రభుపాదులు. 'నీవు నాకు అత్యంత విశ్వాస పాత్రుడిపైన సేవకుడివి. అన్ని అర్హతలు కలిగి అందమైన నీ భార్యపట్ల మోహాన్ని నీవు వదిలేశావు. అది చాలా గొప్ప సంగతి. అంతేకాకుండా నీవు నిజమైన ప్రచారకుడివి, అందువల్లనే నీ వంటే నాకు ప్రీతి. (తరువాత నవ్వుతూ) ఒక్కొక్కసారి మొండిపట్టుదల చూపించినా, తెలివైన వారి విషయంలో అది సహజమే. ఇప్పడు నీకొక మంచి అవకాశం దొరికింది. దానిని సక్రమంగా నిర్వహించి నీ సమర్థతను నిరూపించుకోవాలి. అక్కడ నిన్ను ఎవరూ తొందర పెట్టరు. నీస్వంత ప్రణాళికను ఏర్పాటు చేసుకుని నా పరంగా ఋత్వికుడిగా కొనసాగాలి" అన్నారు.

వార్తా పత్రికలో వచ్చిన లేఖనాన్ని నేను చదువుతుండగా శ్రీల ప్రభుపాదులు ఎంతో ఆసక్తిగా విన్నారు, వారికి చాలా సంతోషం కలిగింది. ఈ లేఖ మీ గౌరవాన్ని పెంచుతున్నది. ఇది చాలా

బాగుంది. అందువల్లనే దీనిని ప్రకటించడానికి పత్రికలో అంత స్థలాన్ని కేటాయించారు. దీనిని 'బ్యాక్ టు గాడ్ హెడ్'లో కూడా ప్రకటించాలి. ఇప్పుడు 'బ్యాక్ టు గాడ్ హెడ్'లో 'ప్రభుపాద స్పీక్స్ అవుట్' (ప్రభుపాదులు అంటున్నారు) అనే ఒక కాలం (వరుస) ఉంది. మీ లేఖనాన్ని 'ప్రభుపాదుల శిష్యులు అంటున్నారు' అనే శీర్షికతో తప్పకుండా ప్రచురిస్తాము. ఈ దుర్మార్గుడు ప్రజల ముందు మూర్ఖుడిగా వెల్లడికావాలి. ఈ పత్రం నాకెంతో సంతోషాన్ని కలిగించింది. నా శిష్యులు వివేకంతో కూడిన మాటలే మాట్లాడాలి, 'బ్రహ్మసూత్ర సునిశ్చిట' అదే ప్రచారం కావాలి. మీకు భగవంతుని కృప దొరికింది. నా శిష్యులందరూ ప్రగతి పథంలో ముందుకు సాగాలి. మీరు వారిని సవాలు (ఛాలెంజ్) చేశారు. వారు దానికి సమాధానం ఇవ్వలేరు. స్వరూపదామోదరుని 'జీవం నుండి జీవం' అనే విచార గోష్టికి డా.కోవూర్‌ని ఆహ్వానించాలి. ఈ వైజ్ఞానిక సమావేశంలో అతడు కొంతైనా నేర్చుకోవచ్చు".

అవును ఇస్కాన్ 'ఆహార పరిహార నిధి'కి కొంత సొమ్ము పంపించవలసి ఉంది. మీ కార్యక్రమం కోసం సంగ్రహించిన అమెరికన్ సొమ్మును అన్నదానం చెయ్యడానికి పంపించాలి. ఇది నా ప్రతిపాదన. సమావేశానికి మూడు వందల మంది రావడమనేది చిన్న విషయంకాదు. మీరు అనేక రుచికరమైన పిండి వంటల గురించ ప్రస్తావించారు. నాకు వాటిని తినాలని ఉన్నా తినలేను. కేవలం రుచికరమైన ఆ పదార్థాల పేర్లు వింటుంటేనే తిన్నంత తృప్తిగా ఉంది. ఈ రోజు ఉదయం మిమ్మల్ని గురించి తలచుకుంటూ ఉండగానే మీరు వ్రాసిన ఉత్తరం చేరింది. (చివరి పేరా అస్పష్టంగా ఉంది)

మీ సేవకుడు

(సంతకం మూల పత్రంలో కనిపిస్తుంది)

తమాల కృష్ణ గోస్వామి,

శ్రీలప్రభుపాదుల కార్యదర్శి

170

**గదిలో జరిగిన సంభాషణ - వృందావనం - అక్టోబరు 18, 1977**

శ్రీల ప్రభుపాదులు: హరేకృష్ణ ! న్యూయార్క్ నుండి ఒక బెంగాలీ మహానీయుడు వచ్చారట? (శ్రీలప్రభుపాదుల నుండి దీక్ష తీసుకోవడానికి ఒక వ్యక్తి న్యూయార్క్ నుండి వచ్చాడు)

తమాలకృష్ణగోస్వామి: అవును శ్రీలప్రభుపాదా! వారు శ్రీ సుకమల్ రాయ్ చౌదరి.

శ్రీలప్రభుపాదులు: మీలో కొందరిని నేను దీక్ష ఇవ్వడానికి నియోగించాను కదా?

తమాలకృష్ణగోస్వామి: అవును

శ్రీలప్రభుపాదులు: మీకు ఇష్టమైతే జయపతాక ఈ పనిని చెయ్యవచ్చనుకుంటున్నాను. ఇప్పటికే నేనతనిని నియోగించి ఉన్నాను. అతనితో చెప్పండి. కొందరు ప్రతినిధులున్నారు. వారిలో జయపతాక పేరు ఉందా? మాయాపూర్‌లో ఈ కార్యం చెయ్యడానికి నేను అతడిని నియమించినాను. ఈ పెద్ద మనిషి అతనితో పాటు వెళ్ళవచ్చు. ప్రస్థుతానికి నేను దీనిని ఆపేశాను. సరేనా?

తమాలకృష్ణగోస్వామి: దేనిని ఆపేశారు ప్రభుపాదా?

శ్రీలప్రభుపాదులు: 'దీక్ష' ఇచ్చేకార్యాన్ని. దీనిని నిర్వహించడానికి నేను నా శిష్యులను నియమించాను. స్పష్టమయ్యిందా?

తమాలకృష్ణగోస్వామి: అయ్యింది.

శ్రీలప్రభుపాదులు: పేర్లున్న పట్టీ నీదగ్గర ఉందా? కృష్ణుని దయవలన ఇప్పడున్న పరిస్థితి నుండి నా ఆరోగ్యం మెరుగైతే, తిరిగి నేను ప్రారంభిస్తాను. కాకపోవచ్చుకూడా. కానీ ఈ పరిస్థితిలో నేను దీక్షా కార్యక్రమాన్ని నిర్వహించడం మంచిది కాదు.

గదిలో జరిగిన సంభాషణ, ఏప్రిల్ 22, 1977 ముంబాయి.

శ్రీలప్రభుపాదులు: నేనతనికి చెప్పాను, 'నీవు మరీ అంత స్వతంత్రంగా పనులు చెయ్యకూడదు'! అని నీవు చక్కగా పనులు నిర్వహిస్తున్నప్పటికీ, పత్రిక విషయంలో చెయ్యడం లేదని ఒప్పకోవాలి' (మౌనం) హంసదత్త గురించి కొందరు అభియోగం చేస్తున్నారు, నీకది తెలుసా?

తమాలకృష్ణగోస్వామి: నిర్దిష్టమైన సంగతుల గురించి నాకు తెలియదు. కాని సామాన్యంగా చెప్పకునే సంగతులు విన్నాను.

శ్రీలప్రభుపాదులు: జర్మనీలో, జర్మనీలో..

తమాలకృష్ణగోస్వామి: అక్కడున్న భక్తులు...

శ్రీలప్రభుపాదులు: ఎన్నో అభియోగాలు.

తమాలకృష్ణగోస్వామి: అందువలన, మార్చడం మంచిది.

శ్రీలప్రభుపాదులు: నీవు గురువు కావచ్చు. కానీ మొదట దానికి తగిన అర్హత పొందాలి. తరువాతనే గురువు కాగలుగుతావు.

తమాలకృష్ణగోస్వామి: ఓఁ! అటువంటి అభియోగం ఉండినది.

శ్రీలప్రభుపాదులు: అది నీకు ముందే తెలుసా?

తమాలకృష్ణగోస్వామి: అవునవును, నేను దానిని గురించి విన్నాను.

శ్రీలప్రభుపాదులు: ఇటువంటి మూర్ఖులను గురువులుగా చేయడం వలన ప్రయోజనం ఏమిటి?

తమాలకృష్ణగోస్వామి: నిజమే, నేను నాతో పాటు మీ శిష్యులందరినీ పరిశీలించాను. మేమంతా బద్ధాత్ములమని ఒప్పకుని తీరాలి, అందువలన మేము 'గురువు' కాలేము. భవిష్యత్తులో ఎప్పడైనా అది సాధ్యపడుతుందేమో.

శ్రీలప్రభుపాదులు: హూఁ!

తమాలకృష్ణగోస్వామి: ... కానీ ఇప్పడు కాదు.

శ్రీలప్రభుపాదులు: అవును నేను కొందరు గురువులను తయారు చెయ్యాలి. 'గురువు' ఎవరు? అని నేను చెప్పాలి. నీవప్పడు ఆచార్యుడు కావచ్చు. నీకప్పడు అధికృత అనుమతి లభిస్తుంది! నేను దానికోసమే ఎదురు చూస్తున్నాను. మీరందరూ ఆచార్యులు కాగలరు, నేను పూర్తిగా విరమించుకుంటాను. కానీ మొదట మీ 'శిక్షణ' పూర్తి కావాలి.

తమాలకృష్ణగోస్వామి: పరిశుద్ధులను చేసే క్రియ ఉండి తీరాలి

శ్రీలప్రభుపాదులు: అవును తప్పనిసరిగా ఉండి తీరాలి. చైతన్య మహాప్రభువు ఆ విధంగా సూచించారు. 'అమర ఆజ్ఞయ గురుహన!' మీరు గురువు అవండి కానీ అర్హత పొందండి (నవ్వు) చిన్న విషయమే, కానీ ఖచ్చితంగా పాటించాలి.

తమాలకృష్ణగోస్వామి: కేవలం 'రబ్బరు స్టాంపు' గా కాదు.

శ్రీలప్రభుపాదులు: అలా ఉంటే నీవు ప్రభావితం చెయ్యలేవు. నీవు మోసం చెయ్యగలవు. కానీ

అది ప్రభావాన్ని చూపలేదు. మన గౌడీయ మఠాన్ని చూడండి, ప్రతి ఒక్కరూ గురువు కావాలనుకున్నారు, ఒక చిన్న గుడి, అందులో గురువు. ఎటువంటి గురువు? ఒక ప్రకటన లేదు. ప్రచారం లేదు. ఏదో కొంత ఆహారాన్ని తీసుకురావడం... 'ఇదొక జంట ఉపాహార గృహం, తినడానికి, నిద్రపోవడానికి ఉపయోగపడే చోటు' అని మా గురుమహారాజు అనేవారు.

గదిలో జరిగిన సంభాషణ మే 27, 1977 వృందావనం

భావానంద : అటువంటి మనుషులున్నారు, నాకు తెలుసు, వారు తమను తాము గురువులుగా ప్రకటించుకోవాలని ప్రయత్నిస్తున్నారు.

తమాలకృష్ణగోస్వామి: అది చాలా కాలం నుండి జరుగుతూనే ఉంది. ఆ విధంగా ఆలోచించే మీ దైవసోదరులున్నారు. మాధవ మహారాజు...

భావానంద: అవునవును. అతడు గెంతడానికి సిద్ధంగా ఉన్నాడు.

శ్రీలప్రభుపాదులు : అందుకే చాలా దృఢమైన పాలనా వ్యవస్థకావాలి. ప్రతి విషయాన్ని జాగ్రత్తగా గమనించాలి.

గదిలో జరిగిన సంభాషణ, జూలై 7, 1977, వృందావనం.

తమాలకృష్ణగోస్వామి: శ్రీల ప్రభుపాదా! దీక్షపొందడానికి ఆపేక్షిస్తున్న అనేక మంది నుండి ఉత్తరాలు వస్తున్నాయి. మీరు అనారోగ్యంగా ఉండడం వలన, వారిని వేచి ఉండవలసిందిగా చెబుతున్నాము.

శ్రీలప్రభుపాదులు: స్థానికంగా ఉన్న అనుభవజ్ఞులైన సన్న్యాసులు ఆకార్యాన్ని నిర్వహించవచ్చు.

తమాలకృష్ణగోస్వామి: మేము ఆపనే చేస్తున్నాము. అంటే ఇంతకు పూర్వం ఆ విధంగానే చేసేవాళ్ళం. స్థానిక జి.బి.సి. సదస్యులు మాలపైన జపం చేసేవారు. తరువాత మీ దివ్య సమ్ముఖానికి పత్రాలు వ్రాసేవారు. శిఫారసు చేసిన వ్యక్తులకు మీరు 'ఆధ్యాత్మిక నామం' ఇచ్చేవారు. కాబట్టి ఆ ప్రక్రియనే మరలా కొనసాగించమంటారా? లేదా మేము... నేనంటున్నదేమిటంటే, ఆధ్యాత్మికాచార్యులే దీనినంతటినీ... అంటే మీ ఆరోగ్యం బాగుండకపోవడం వలన... అందువల్లనే మేము అందరినీ వేచి ఉండవలసిందిగా చెబుతున్నాము. ఇంకా కొంతకాలం వేచి ఉండాలంటారా? అనినేనిప్పడు అడుగుతున్నాను.

శ్రీలప్రభుపాదులు: అక్ఖర్లేదు.. అనుభవజ్ఞులైన సన్యాసులున్నారు కదా!

తమాలకృష్ణగోస్వామి: అలాగైతే వారు కొనసాగించవచ్చునా?

శ్రీలప్రభుపాదులు: సన్యాసుల పట్టి ఒకటి నాకు ఇవ్వు, నేను వారిలో ఎన్నిక చేస్తాను.

తమాలకృష్ణగోస్వామి: అలాగే.

శ్రీలప్రభుపాదులు: నీవు చేయవచ్చు. కీర్తనానంద చేయవచ్చు, సత్స్వరూప కూడా చేయవచ్చు మీరు ముగ్గురూ ప్రారంభించండి.

తమాలకృష్ణగోస్వామి: ఒక వేళ అమెరికాలో ఒక వ్యక్తి ఉన్నాడనుకుందాము, వారు కీర్తనానందునికో, సత్స్వరూపునికో వ్రాస్తే సరిపోతుందా?

శ్రీలప్రభుపాదులు: దగ్గర్లో ఎవరుంటే వాళ్ళకు, జయతీర్థకూడా ఈ పని చేయవచ్చు.

తమాలకృష్ణగోస్వామి: జయతీర్థులా!

శ్రీలప్రభుపాదులు: భగవాన్ కూడా. హరికేశ...

తమాలకృష్ణగోస్వామి: హరికేశ మహారాజు.

శ్రీలప్రభుపాదులు: ఐదారు మంది విభజించుకోండి. దగ్గర్లో ఎవరుంటే వాళ్ళు.

తమాలకృష్ణగోస్వామి: అంటే అందుబాటులో ఎవరుంటేవారు. అయితే తమ దివ్యపాద సముఖానికి ఎవ్వరూ వ్రాయనక్ఖర్లేదు. నేరుగా సంబంధిత వ్యక్తికి వ్రాస్తే చాలన్న మాట. వాస్తవానికి వాళ్ళు మీ పరంగానే శిష్యులకు దీక్షనిస్తున్నారు. దీక్షను గ్రహించిన వారు మీ శిష్యులే..

శ్రీలప్రభుపాదులు: ఇకపోతే రెండవ దీక్ష రెండవ దీక్షను గురించి యోచిద్దాము.

తమాలకృష్ణగోస్వామి: ఇప్పటి వరకు మీరు చెప్పింది మొదటి దీక్షను గురించి, సరే ఇక రెండవ దీక్షను గురించి, ప్రస్థుతానికి వాళ్ళు...

శ్రీలప్రభుపాదులు: మళ్ళీ వేచి ఉండాలి. రెండవ దీక్షను కూడా ఇవ్వాలి.

తమాలకృష్ణగోస్వామి: కొంత మంది భక్తులు రెండవ దీక్ష కోసం మీకు వ్రాస్తున్నారు. మీ అనారోగ్యం కారణంగా కొంతకాలం వేచి ఉండవలసిందిగా నేను వారికి బదులిస్తున్నాను. ఈ విధంగానే చెబుతుండమంటారా?

శ్రీలప్రభుపాదులు: వారు రెండవ దీక్షను కూడా పొందవచ్చు.

తమాలకృష్ణగోస్వామి: మీకు వ్రాయడం ద్వారానా?

శ్రీలప్రభుపాదులు: కాదు. ఈ వ్యక్తుల ద్వారా.

తమాలకృష్ణగోస్వామి: వీరి ద్వారానా? అంటే వారు రెండవ దీక్షను కూడా ఇవ్వగలరన్నమాట.

అలాగైతే భక్తులు మొదటి లేదా రెండవ దీక్షలను పొందడానికై మీకు వ్రాయవలసిన అవసరం లేదు. ఎవరైతే వారికి దగ్గర్లో ఉంటారో ఆ వ్యక్తికి వ్రాయాలి. అయినప్పటికీ వీరందరూ మీశిష్యులే. దీక్షను ఎవరు ఇచ్చినప్పటికీ అది మీ పరంగా మాత్రమే ఇవ్వాలి.

శ్రీలప్రభుపాదులు: అవును

తమాలకృష్ణగోస్వామి: మీ శిష్యులందరిపేర్లు ఉండే పుస్తకాన్ని నేను నిర్వహిస్తున్నానని మీకు తెలుసుకదా! దానిని కొనసాగించమంటారా?

శ్రీలప్రభుపాదులు: హూం!

తమాలకృష్ణగోస్వామి: హరికేశ మహారాజు లేదా మరొకరు దీక్ష ఇచ్చినప్పుడు, దీక్షను గ్రహించిన వారి పేర్లను వాళ్ళు ఇక్కడికి పంపించాలి. నేను వాటిని పుస్తకంలో నమోదు చేస్తాను, సరే! భారతదేశంలో దీక్షా పద్ధతిని అమలు పరచడానికి మీ దృష్టిలో ఎవరైనా ఉన్నారా?

శ్రీలప్రభుపాదులు: భారతదేశం లోనా? నేనిక్కడ ఉన్నాను. దాని విషయం ఆలోచించాలి... జయపతాక...

తమాలకృష్ణగోస్వామి: జయపతాక మహారాజా?

శ్రీలప్రభుపాదులు: నీవు కూడా భారతదేశంలో ఉన్నావు. ఈ పేర్లను నీవు వ్రాసుకోవచ్చు.

తమాలకృష్ణగోస్వామి: అవును, అవి నా దగ్గర ఉన్నాయి.

శ్రీలప్రభుపాదులు: వాళ్ళు ఎవరు?

తమాలకృష్ణగోస్వామి: కీర్తనానంద మహారాజు, సత్స్వరూప మహారాజు, జయతీర్థప్రభువు, భగవాన్ ప్రభువు, హరికేశ మహారాజు, జయపతాక మహారాజు, తమాల కృష్ణ మహారాజు.

శ్రీలప్రభుపాదులు: మంచిది ఇప్పుడు ప్రాంతాల వారీగా విభజించండి.

తమాలకృష్ణగోస్వామి: ఏడుమంది ఏడుగురి పేర్లు ఉన్నాయి.

శ్రీలప్రభుపాదులు: ప్రస్తుతానికి ఏడుమంది సరిపోతారు (క్షణకాలవిరామం) రామేశ్వర మహారాజు పేరు కూడా నీవు చేర్చవచ్చు.

తమాలకృష్ణగోస్వామి: రామేశ్వర మహారాజా..

శ్రీలప్రభుపాదులు: ఇంకా హృదయానందుడు...

తమాలకృష్ణగోస్వామి: దక్షిణ అమెరికా! ఓ, సరే

శ్రీలప్రభుపాదులు: నా కోసం ఎదురు చూడకుండా, దీక్షపొందడానికి ఎవరు అర్హులని మీకు తోస్తోందో... అది మీ వివేకాన్ని బట్టి నిర్ణయించాలి.

తమాలకృష్ణగోస్వామి: వివేకానికి సంబంధించినది.

శ్రీలప్రభుపాదులు: అవును

తమాలకృష్ణగోస్వామి: మొదటి మరియు రెండవ దీక్షలు

శ్రీలప్రభుపాదులు: అవును

తమాలకృష్ణగోస్వామి: సరే. కీర్తన టీమును పంపమంటారా ప్రభుపాదా?

గదిలో జరిగిన సంభాషణ, నవంబరు 2, 1977, వృందావనం.

(శ్రీల ప్రభుపాదులు, అతిథులతో తాము చర్చించిన విషయాలను వివరిస్తున్నారు)

శ్రీలప్రభుపాదులు: "... మీ తర్వాత ఎవరు నాయకత్వాన్ని వహిస్తారు?" అని అడిగారు (నేనన్నాను) అందరూ, నా శిష్యులందరూ ఆ బాధ్యత తీసుకుంటారు, కావాలంటే మీరు కూడా తీసుకోవచ్చు. (నవ్వు) కానీ, మీరు ఇవన్నీ పాటించాలి. సర్వస్వము త్యాగం చెయ్యడానికి సిద్ధపడ్డారు వీళ్ళు. నాయకత్వాన్ని వీరే వహించగలరు. నేను ఒక్కడిని వెళ్ళిపోవచ్చు, కానీ అక్కడ వందలాది మంది ఉంటారు, వందలాది మంది బోధిస్తారు. కావాలనుకుంటే మీరు కూడా నాయకుడు కావచ్చు. నాయకుని పట్ల ప్రత్యేకించి ఇలాగే ఉండాలని మేము అనుకోము. ఎవరైతే తమకు ముందున్న నాయకత్వాన్ని అనుసరిస్తారో, అతడే నాయకుడు.

తమాలకృష్ణగోస్వామి: హుఁ

శ్రీలప్రభుపాదులు: భారతీయుడు... యురోపియను. అటువంటి భేద భావం మాకేమీ లేదు.

తమాలకృష్ణగోస్వామి: వాళ్ళు తమ నాయకుడిగా భారతీయుడు ఉండాలనుకుంటున్నారు.

శ్రీలప్రభుపాదులు: ఔను, కానీ అందరూ నా శిష్యులందరూ నాయకులే, ఎంత నిర్మలంగా వాళ్ళు అనుసరిస్తే అంతగా వాళ్ళు నాయకులు అవుతారు. నీవు గనుక అనుసరించదలచుకుంటే, నీవు కూడా నాయకుడు కావచ్చు. కానీనీవు అనుసరించవు, నేనది చెప్పాను.

తమాలకృష్ణగోస్వామి: అవును. కానీ వాళ్ళు ఉద్యమాన్ని నడిపించే సమర్థత గల ఒక నాయకుడిని సూచిస్తారని ఆశిస్తున్నారనుకుంటాను.

శ్రీలప్రభుపాదులు: అవును, హూం (విరామం) నాయకుడు... అంతా అసందర్భ ప్రలాపం (విరామం) నాయకుడంటే ఎవరైతే ఉత్తమ శ్రేణి శిష్యుడవుతాడో, అతడే నాయకుడు 'ఏవం పరాపరా ప్రాప్తం' మా ఆదేశాలను ఖచ్చితంగా పాటించేవాడు నాయకుడు. హూ నాయకుడు కావడం పెద్ద కష్టమేమీ కాదు. ఎవరైతే యధార్థమైన గురువు యొక్క ఆదేశాలను అనుసరించడానికి సిద్ధపడతాడో అతడు నాయకుడు కాగలడు.

**గదిలో జరిగిన సంభాషణ మే 28, 1977 వృందావనం**

సత్స్వరూప మహారాజు: తరువాత, మా తదుపరి ప్రశ్న భవిష్యత్తులో దీక్షలకు సంబంధించినది, ప్రత్యేకించి మీరు మాతో ఉండకుండా పోయే పరిస్థితి గురించి తెలుసుకోవాలనుకుంటున్నాను. మొదటిది, రెండవది అయిన దీక్షలను ఏ విధంగా నిర్వహించాలో తెలుసుకో గోరుతున్నాము.

శ్రీలప్రభుపాదులు: ఇదంతా ఒక సర్దుబాటుకు వచ్చాక, నేను మీలో కొందరి పేర్లను సూచిస్తాను. అంటే మీలో కొందరిని కార్యనిర్వాహకాచార్యులుగా నియమిస్తాను.

తమాలకృష్ణగోస్వామి: వారిని 'ఋత్వికాచార్యులు' అంటారా?

శ్రీలప్రభుపాదులు: 'ఋత్విక్'! అవును

సత్స్వరూపమహారాజు: ఆ వ్యక్తికి మరియు దీక్ష ఇచ్చేవారికి మధ్య ఎటువంటి సంబంధం...

శ్రీలప్రభుపాదులు: అతడు గురువు, అతడు గురువు

సత్స్వరూపమహారాజు: కానీ అతడు మీ పరంగానే 'దీక్ష' ఇస్తాడు కదా?

శ్రీలప్రభుపాదులు: అవును అది మర్యాద. ఎందుకంటే నేను జీవించి ఉండగా మరొకరు గురువు కావడానికి లేదు. అందువలన నా పరంగా నా ఆదేశం మేరకు అమార అజ్ఞయ గురుహణ! వాస్తవానికి నా ఆజ్ఞచేత మాత్రమే గురువు కాగలుగుతారు.

సత్స్వరూపమహారాజు: అయితే వాళ్ళు మీ శిష్యులు గానే పరిగణించబడతారు కదా?

శ్రీలప్రభుపాదులు: అవును వారికి శిష్యులవుతారు గానీ ఎవరికి...

తమాలకృష్ణగోస్వామి: కాదు. అతడు ఈ ఋత్వికాచార్యులను గురించి అడుగుతున్నాడు. వాళ్ళ కార్యనిర్వహణ చేస్తున్నారు. దీక్ష ఇస్తున్నారు. ఎవరికైతే వాళ్ళు దీక్ష ఇస్తున్నారో వాళ్ళు ఎవరి శిష్యులవుతారు?

శ్రీలప్రభుపాదులు: వారు అతని శిష్యులు

తమాలకృష్ణగోస్వామి: అతని శిష్యులు?!

శ్రీలప్రభుపాదులు: ఎవరైతే దీక్ష ఇస్తున్నారో... అతని ప్రశిష్యులు...

సత్స్వరూపమహారాజు: దీనికి సంబంధించి ఒక సందేహం...

శ్రీలప్రభుపాదులు: నేను మిమ్మల్ని గురువుగా ఉండమని ఎప్పుడు ఆజ్ఞాపిస్తానో అప్పుడు మీరు నిజమైన గురువు అవుతారు. అంతే అతడు నా శిష్యుడికి శిష్యుడవుతాడు.

## పిరమిడ్ హౌస్‌లో అంగీకరించిన అపరాధము, డిశంబరు 3, 1980

తమాలకృష్ణ మహారాజు, కొద్దిరోజుల క్రితం నాకొక సంగతి అవగాహన అయ్యింది (...) శ్రీల ప్రభుపాదులు తమ గురుమహారాజు ఎటువంటి వారసుని నియమించలేదని అనేకసార్లు వ్యాఖ్యానించారు (...) వారి పుస్తకాలలోకూడా (...) అర్హత ఉన్నావారు మాత్రమే గురువు కాగలుగుతారని ఆయన తెలిపారు (...).

'నాలో ఈ స్ఫూర్తి కలగడానికి కారణం అంతర్మధనమే' కృష్ణుడు ఈ విధంగా తెలిపాడు. వాస్తవానికి ప్రభుపాదులు ఎటువంటి గురువులను నియమించలేదు. పదకొండు మంది ఋత్విజులను మాత్రమే నియమించారు. వారిని గురువులుగా ఆయనెప్పడూ ప్రకటించలేదు. నేను మరియు జి.బి.సిలోని ఇతర సదస్యులు. ఋత్విజుల నియమకాన్ని గురువుల నియామకంగా వక్రీకరించి చెప్పి గత మూడు సంవత్సరాలలో ఈ ఉద్యమానికి చెప్పలేనంత ద్రోహం చేశాము.

వాస్తవంగా జరిగిందేమిటో నేను వివరిస్తాను. అప్పడు కూడా వివరించాను గానీ, ఆ వ్యాఖ్యానం అందరినీ తప్పత్రోవ పట్టించడానికి చేసినది. అసలేమయ్యిందంటే, తాము కొందరు ఋత్వికులను నియమించదలచుకున్నట్లు శ్రీల ప్రభుపాదులు చెప్పారు. అందువలన అనేక ఉద్ధేశ్యాలను మనసులో ఉంచుకుని జి.బి.సి. సభ్యులలో ఐదారు మందిని కలుసుకుని (మే 28, 1977 నాటి సమావేశం) శ్రీల ప్రభుపాదుల వద్దకు వెళ్ళాము. 'మీ నిర్యాణం తర్వాత మేము శిష్యులను గనుక స్వీకరిస్తే వారు మీ శిష్యులవుతారా? లేక మా శిష్యులా?" అని ఆయనను ప్రశ్నించాము.

“దీక్షను పొందడానికి వచ్చిన వారి పేర్ల జాబితా పొడుగ్గా పెరిగి పోయింది. మరి కొందరి పేర్లను చేర్చే అవకాశమే లేకుండా ఉంది. అప్పుడు నేను “శ్రీల ప్రభుపాదా! మీరింతకు ముందు ఒకసారి ఋత్వికులను గురించి చెప్పారు గానీ ఏం చేయాలో నాకేమీ తెలియదు. ఈ పరిస్థితిలో ఉన్న మీ వద్దకు రావాలని కూడా మాకు లేదు. కానీ, వందల కొలదీ నమోదైన భక్తుల పేర్లు, ఉత్తరాలు నా దగ్గర ఉన్నాయి. ఈ విషయంలో మీరేమి చెయ్యదలచుకుంటున్నారో నాకు తెలియదు” అన్నాను.

అప్పుడు శ్రీలప్రభుపాదులు “సరే! ఈ కార్యక్రమ నిర్వహణకు నేను కొందరిని నియమిస్తాను.. అంటూ కొన్ని పేర్లు చెప్పడం ప్రారంభించారు. ‘వారందరూ తమ శిష్యులే’ అని ఆయన స్పష్టంగా చెప్పారు. వారంతా ఆయన శిష్యులే అనే విషయం అప్పటికి నా మనసులో స్పష్టంగానే ఉంది. తరువాత నేను వారిని రెండు ప్రశ్నలు అడిగాను. “బ్రహ్మానంద స్వామి విషయం ఏమిటి?” ఆయన సూచించిన పేర్లలో అతనిది లేకపోవడం వలన, బ్రహ్మానంద స్వామి పట్ల నాకున్న అభిమానంతో అలా అడిగాను.” అప్పుడు శ్రీల ప్రభుపాదులు, ‘లేదు తగిన అర్హత పొందే వరకు అతను కాలేడు’ అని చెప్పారు. నేను ఉత్తరాన్ని టైపు చెయ్యబోతూ రెండవ ప్రశ్న అడిగాను. “ప్రభుపాదా! మీరింకా ఎవరినైనా చేర్చదలచుకున్నారా?” “అవసరమైతే మరి కొందరు చేర్చబడతారు” అని ఆయన అన్నారు.

వారు ఎందువలన అలా చేశారో నేనిప్పుడు పరిపూర్ణంగా అర్థం చేసుకున్నాను. అప్పట్లో వారు శారీరకంగా బలహీనంగా ఉన్నారు. దీక్షా కార్యక్రమాలు నిర్వహించే పరిస్థితిలో లేరు. అందువలన, తమ పరంగా ఆ కార్యాన్ని నిర్వహించడానికి గాను కొందరు ఋత్విజులను ఆయన నియమించినారు. 11 మంది ఋత్విజులను ఆయన నియమించి వారిలో ఎవరు అందుబాటులో ఉంటారో వారి ద్వారా దీక్షా కార్యక్రమం నిర్వహించవచ్చునని స్పష్టంగా తెలిపారు. ఇది ముఖ్యమైన, అతి ప్రధానమైన విషయము. ఎందువల్లనంటే దీక్షనిచ్చే గురువు విషయానికి వస్తే. అందుబాటులో ఉన్న ఎవరో ఒక ‘దీక్షా గురువు’ కాలేరు. ఎంత దూరంలో ఉన్నప్పటికీ, హృదయపూర్వకంగా అంగీకరించి, పరిపూర్ణమైన విశ్వాసాన్ని నిలుపుకున్న వ్యక్తి నుండి మాత్రమే (దీక్షా గురువు) దీక్షను స్వీకరించాలి. ఈ ఋత్విజులు కేవలం కార్యనిర్వాహకులు కావడం వలన ఎవరికి అందుబాటులో ఉన్నవ్యక్తి (గురువు) నుండి వారు ప్రభుపాదులపరంగా దీక్షను

గ్రహించవచ్చు. అటువంటి ప్రతినిధుల పేర్లను కూడా ఆయనే చెప్పారు. “ప్రపంచం నలుమూలలా వారు నా ప్రతినిధులుగా వ్యవహరిస్తారు. నా తరపున ‘దీక్ష’ ఇస్తారు”. ఈ విషయం స్పష్టంగా తెలుస్తూనే ఉంది. ‘వారి పట్ల మీకు విశ్వాసం ఉందో లేదో అన్నది ముఖ్యం కాదు. అతడు గురువు తరపున కార్యాన్ని నిర్వహిస్తున్నారు. అంతే.

“ఈ ఉద్యమాన్ని ముందుకు నడిపించడానికి నేనొక పరిపాలనా నిర్వహణ మండలి (జి.బి.సి) ని రూపొందిస్తున్నాను. దీని ద్వారా కార్యక్రమాలను నిర్వహించడానికి నేను కొందరి పేర్లను సూచిస్తాను. మీరు చేస్తున్న ప్రచారం వలన జనులు వచ్చి దీక్షను పొందదలచినప్పడు ఆ ‘దీక్షా విధి’ నిరంతరం కొనసాగేలా నాకు సహాయపడడానికి గాను కొందరు పూజారులను (ఋత్వికులు) నేను నియమిస్తున్నాను. ఎందుకంటే, అనారోగ్యం కారణంగా శారీరకంగా బలహీనంగా ఉన్న నేను, ఒక్కడినే ఈ కార్యాన్ని నిర్వహించలేను”.

అంతే, జరిగిందంతా ఇంత మాత్రమే, ఇంతకంటే ఎక్కువ ఏదీ జరగలేదు “దీనిని గురించి శ్రీల ప్రభుపాదులు గురువులతో గంటల తరబడి, రోజుల తరబడి, వారాల తరబడి, నెలల తరబడి నిర్విరామంగా చర్చించారు” అని మీరు మీ ఆస్తినంతా పణంగా పెట్టి పందెం కట్టవచ్చు. కానీ ఇంతకు మించి ఏదో జరిగిందని మాత్రం చెప్పలేరు. ఎందుకంటే, కొన్ని లక్షల సార్లు ఆయన దీనిని గురించి చెప్పి ఉన్నారు. “మా గురు మహారాజు ఏ ఒక్కరినీ నియమించలేదు. అందుకు అర్హత ఉంటే మాత్రమే” మేము చాలా పెద్ద అపరాధము చేశాము. ప్రభుపాదుల నిర్యాణం తర్వాత ఈ పదకొండు మంది వ్యక్తుల పరిస్థితి ఏమిటి? (...)

ఇది కేవలం సన్న్యాసులకు సంబంధించింది కాదని ప్రభుపాదులు ధృవపరిచారు. ఇద్దరు గృహస్థుల పేర్లను వారు సూచించి, ఋత్విజులు కావడానికి సన్యాసులతో సమానమైన అర్హత కలిగిన వారిగా వారిని ప్రస్తావించారు. అందువలన ఎవరికైనా ఆధ్యాత్మిక అర్హత కలిగి ఉంటే చాలు, గురువు జీవించి ఉండగా తాము శిష్యులను స్వీకరించకూడదన్న నియమం అందరికీ తెలిసిందే. కానీ గురువు నిర్గమించిన తరువాత, అంతటి అర్హత మీకు కలిగినప్పడు మీ పట్ల విశ్వాసం పెంచుకున్న వారిని మీ శిష్యులుగా స్వీకరించవచ్చు. కానీ ఆ శిష్యులకు సరైన గురువును గుర్తించగల పరిజ్ఞానం ఉండాలి. నీకు కావలసిన అర్హత ఉండి. నీ గురువు ఈ ప్రపంచంలో ఉండకపోయినప్పడు, గురు బాధ్యతను స్వీకరించడం నీ హక్కు. మానవునకు పునరుత్పత్తి శక్తి

ఉన్నట్లుగా ఇది ఒక నిర్మాణ క్రమము. దురదృష్టవశాత్తు జి.బి.సి. ఈ విషయాన్ని గుర్తించడం లేదు. వారు ఈ పదకొండు మందిని మాత్రమే ఎన్నికైన గురువులుగా ఊహించుకుంటున్నారు. ఇందుకు గాను నేను అందరికీ క్షమాపణ చెప్పకుంటున్నాను. నిజమే ఖచ్చితంగా మా మనసును కొంత నియంత్రణలో ఉంచుకోవలసింది. కానీ (...) బద్ధ జీవుల ప్రవృత్తితో, ఉన్నతమైన ఆచార్య పదవి కనిపించేసరికి, ప్రలోభంలో పడిపోయాము. 'గురువు!ఓహ్! అద్భుతం!! నేను ఇప్పడు గురువును, మేము పదకొండు మందిమి మాత్రమే గురువులం !! (...).

ఇటువంటి విషయాలు జరగకుండా ఉండాలంటే కొంత వివేకము లేదా అవగాహన అవసరం.ఎందుకంటే ఇవి పునరావృతం అవుతూనే ఉంటాయి. ఒక చోట కాస్త మరుగునపడేసరికి, మరోచోట ప్రారంభమవుతుంటాయి. కాలమే వీటికి సమాధానం చెబుతుంది. కృష్ణుని నిజశక్తి ప్రచారంలోకి వచ్చే వరకు మాత్రమే ఇది ఇలా కొనసాగుతుంది. జి.బి.సి. ఈ నిజాన్ని గ్రహించి, ఎంత తొందరగా ఈ విషయాన్ని అంగీకరిస్తే అంత మంచిది. మీరు నాకు ఎటువంటి టేపులు గానీ, వ్రాతలు గానీ చూపనక్కర్లేదు. "ఈ పదకొండు మంది గురువులను నేను నియమించాను" అని ప్రభుపాదులు చెప్పడాన్ని మీరు చూపించలేరు? ఎందుకంటే, వారెప్పడూ అలా నియమించలేదు. ఇదొక అభూత కల్పన (...) మీకు గనుక నిజమైన అర్హత ఉంటే. మీరు గురువు కాగలరు. దానికి ఎటువంటి నియమావళి అవసరం లేదు.

## వీలునామా

త్రిదండి గోస్వామి
ఎ.సి. భక్తి వేదాంత స్వామి,
సంస్థాపకాచార్యులు,
అంతర్జాతీయ కృష్ణచైతన్య సంస్థ.

కేంద్రం : కృష్ణ - బలరామ మందిరం,
భక్తివేదాంత స్వామి మార్గము,
రమణరేతి, వృందావనం, యు.పి.
తేది : జూలై 4, 1977.

## వీలునామా ప్రకటన

1. భక్తి వేదాంత స్వామి ప్రభుపాదులు, అంతర్జాతీయ కృష్ణచైతన్య సంస్థ సంస్థాపకాచార్యులు, భక్తి వేదాంత బుక్ ట్రస్టు స్థాపకులు, ఓం విష్ణుపాద 108 శ్రీ శ్రీమద్ భక్తి సిద్ధాంత సరస్వతీ గోస్వామి మహారాజుల శిష్యులు, ప్రస్థుతం వృందావనంలోని కృష్ణ - బలరామ మందిరంలో నివశిస్తున్న నేను నా అంతిమ వీలునామాను ఈ విధంగా వ్రాస్తున్నాను.

1) పరిపాలనా నిర్వహణ మండలి (జి.బి.సి) యావత్తు అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంస్థపై సర్వవిధాలా పరిపాలనాధికారాన్ని కలిగి ఉంటుంది.

2) ప్రతి దేవాలయమూ ఇస్కాన్ ఆస్తిగా గుర్తించబడి, ముగ్గురు కార్య నిర్వాహక అధ్యక్షులు చేత నిర్వహించబడుతుంది. ఈ నిర్వహణ పద్ధతి ఇప్పటిలాగే కొనసాగుతుంది. దీనిలో ఎటువంటి మార్పులు జరగనవసరం లేదు.

3) భారతదేశంలో ఆస్తుల వ్యవహారం క్రింది పరిపాలనాధికారుల (ఎక్జిక్యూటీవ్ డైరెక్టర్స్) చేత నిర్వహించబడుతుంది.

ఎ) మాయాపూరు థామం, పానిహాటి, హరిదాసపురం, కలకత్తాలోని ఆస్తులు, గురుకృపస్వామి జయపతాక స్వామి, భావానందగోస్వామి మరియు గోపాల కృష్ణ దాస అధికారి.

బి) వృందావనం లోని ఆస్తులు: గురుకృప స్వామి అకహాయానంద స్వామి, గోపాల కృష్ణ దాస అధికారి.

సి) బాంబేలోని ఆస్తులు: తమాల కృష్ణ గోస్వామి, గిరిరాజదాస బ్రహ్మచారి, గోపాల కృష్ణదాస అధికారి.

డి) భువనేశ్వర్‌లోని ఆస్తులు: గౌరగోవిందస్వామి, జయపతాక స్వామి, భగవత్ దాస బ్రహ్మచారి.

ఇ) హైదరాబాదులోని ఆస్తులు: మహాంసస్వామి, శ్రీధరస్వామి, గోపాలకృష్ణ దాస అధికారి, బలిమర్దన దాస అధికారి.

పై అధికారులు తమ జీవితకాల పర్యంతం ఈ కార్యనిర్వహణకు నియమించబడ్డారు. ఈ నిర్దేశకులలో ఎవరైనా మరణించినా, లేదా ఏదైనా కారణాల వలన కార్యనిర్వహణ

చేయలేకపోయినా తక్కిన అధికారులు అతని వారసుడిని నియమించవచ్చు. క్రొత్తగా నియమించబడే వ్యక్తి. నా చేత దీక్ష పొందిన వాడై. నా గ్రంధాలలో వివరించినట్లుగా అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంస్థ నియమా వళిని ఖచ్చితంగా పాటించే వాడై ఉండాలి. ఒకే సమయంలో పని చేయడానికి (కార్యనిర్వహణ చెయ్యడానికి) ఈ నిర్దేశకులు ముగ్గురి కంటే తక్కువ గానీ, ఐదుగురి కంటే ఎక్కువ గానీ ఉండకూడదు.

4) అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంస్థను నేను స్థాపించి, అభివృద్ధి చేసి, స్థిర పరిచాను. భారతదేశంలోని ఏ స్థిరాస్థినైనా ఎప్పడూ కుదువ పెట్టడం గానీ, దాని మీద అప్ప తీసుకోవడం గానీ, అమ్మడం గానీ, మార్పిడి చేయడం గానీ, ఇతర పద్ధతులతో చిక్కుల్లో పెట్టడం గానీ లేదా ఉద్వాసన చెప్పడం గానీ జరగకూడదు. ఈ ఆదేశాన్ని ఎవరూ మార్చకూడదు.

5) భారతదేశానికి వెలుపల ఉన్న ఆస్తులు కుదవ పెట్టడం గానీ, దానిపై అప్పతీసుకోవడం గానీ, అమ్మడం గానీ ఇతర పద్ధతులలో చిక్కుల్లో పెట్టడం గానీ, వదిలించుకోవడంగాని చెయ్యకూడదు. ఒకవేళ అంతటి అవసరం ఉన్న సందర్భం వస్తే, సంబంధిత జి.బి.సి. సదస్యుల అంగీకారం తీసుకుని, తగిన నిర్ణయం తీసుకోవాలి.

6) భారతదేశానికి వెలుపల ఉన్న ఆస్తికి సంబంధించిన జి.బి.సి సదస్యుల పేర్లు క్రింది విధంగా ఉన్నాయి.

ఎ) చికాగో, డెట్రాయిట్, ఆన్ ఆర్బర్‌లలో ఉన్న ఆస్తులు: జయతీర్థదాస అధికారి,

బి) హవాయ్, టోక్యో, హాంకాంగ్‌లలో ఉన్న ఆస్తులు: గురుకృపస్వామి, రామేశ్వర స్వామి మరియు తమాల కృష్ణ గోస్వామి.

సి) మెల్బోర్న్, సిడ్నీ, ఆస్ట్రేలియాఫామ్ ఆస్తులు: గురుకృపస్వామి, హరిశౌరి, ఆత్రేయ ఋషి.

డి) ఇంగ్లాండ్ (లండన్ ర్యాడ్‌లైట్) ఫ్రాన్స్, జర్మనీ, నెదర్ లాండ్స్, స్విట్జర్లాండ్, స్వీడెన్‌లోని ఆస్తులు : జయతీర్థదాస అధికారి, భగవాన్ దాస అధికారి, హరికేశస్వామి.

ఇ) కెన్యా, మారిషస్, సౌత్ ఆఫ్రికా ఆస్తులు: జయతీర్థ దాస అధికారి, బ్రహ్మానంద స్వామి, ఆత్రేయ ఋషి.

ఎఫ్) మెక్సికో, వెనెజులా, బ్రెజిల్, కోస్తారికా, పెరు, ఈక్వెడార్, కొలంబియా, చిలెఆస్తులు:

హృదయానందగోస్వామి, పంచద్రవిడస్వామి, బ్రహ్మానంద స్వామి.

జి) జార్జిటౌన్, గుయానా, శాంతోదోమింగో, సెయింట్ అగస్టిన్ ఆస్తులు : ఆదికేశవస్వామి, హృదయానందగోస్వామి, పంచద్రవిడస్వామి.

హెచ్) వెనోవెర్, సియొటిల్, బర్కిలో, డల్లాస్ ఆస్తులు: సత్స్వరూపగోస్వామి, జగదీశదాస అధికారి, జయతీర్థ దాస అధికారి.

ఐ) లాస్ ఏంజలిస్, డెన్వర్ శాన్‌డీగో, లగునా బీచ్: రామేశ్వర స్వామి, సత్స్వరూప గోస్వామి, ఆదికేశవ స్వామి.

జె) న్యూయార్క్, బోస్టన్, ప్యుర్టోరియో, పోర్ట్‌రాయల్, సెయింట్ లూయిస్, సెయింట్ లూయిస్ ఫామ్ ఆస్తులు : తమాల కృష్ణ గోస్వామి, ఆదికేశవస్వామి, రామేశ్వర స్వామి.

కె) ఇరాన్ ఆస్తులు : ఆత్రేయ ఋషి, భగవాన్ దాస అధికారి, బ్రహ్మానందస్వామి

ఎల్) వాషింగ్టన్ డి.సి. బాల్టిమోర్, ఫిలడెల్ఫియా, మాంట్రియల్ ఆస్తులు: రూపానుగదాస అధికారి, గోపాల కృష్ణదాస అధికారి, జగదీశదాస అధికారి.

ఎమ్) పిట్స్‌బర్గ్, న్యూ వృందావన్, టొరాంటో, క్లీవ్‌ల్యాండ్, బఫెలో ఆస్తులు : కీర్తనానంద స్వామి, ఆత్రేయ ఋషి, బలవంతదాస అధికారి.

ఎన్) అట్లాంటా, టెన్నిస్సీఫామ్ గెయిన్స్‌విల్లీ, మియామి, న్యూ ఆర్లాన్స్, మిస్సిసిపీ ఫామ్, హ్యూస్టన్ ఆస్తులు : బలవంతదాస అధికారి, ఆదికేశవ స్వామి, రూపానుగదాస్ అధికారి.

ఓ) ఫిజీలోని ఆస్తులు : హరిశౌరి, ఆత్రేయ ఋషి, వాసుదేవ్

7) వివిధ బ్యాంకులలో నా పేరు మీద ఉన్న కరెంట్ అకౌంట్ ఖాతాలు, పొదుపు ఖాతాలు, ఫిక్సెడ్ డిపాజిట్లు, మొదలైన స్థిరచరాస్థులన్నీ అంతర్జాతీయ కృష్ణచైతన్య సంస్థయొక్క సొత్తుగా నేను ప్రకటిస్తున్నాను. నా పూర్వాశ్రమం (కుటుంబజీవితం) లోని వారసులు గానీ, వారసదారులుగానీ, వారి పరంగా వచ్చే వారెవరైనాగానీ, ఈ ఆస్తుల పైన ఎటువంటి ఆసక్తి చూపించినప్పటికీ వారికీ ఏ విధమైన హక్కు ఉండబోదని దీని మూలకంగా నిర్ధారిస్తున్నాను.

8) వివిధ బ్యాంకులలో నా పేరు మీద ఉన్న డబ్బు ఇస్కాన్‌కు సంబంధించినదీ. ఇస్కాన్ కోసమే ఖర్చు పెడుతున్నదీ అయినప్పటికీ కొన్ని డిపాజిట్లను పూర్వాశ్రమంలోని నా భార్య, ఇద్దరు కుమారులు మరియు ఇద్దరు కుమార్తెలకు, ఒక్కొక్కరికీ నెలసరి భత్యం వెయ్యిరూపాయలు అందేటట్లుగా ఏర్పాటు చేశాను. వారి మరణానంతరం, నిర్దిష్టమైన ఈ డిపాజిట్లకు సంబంధించిన అసలు, వడ్డీ, పొదుపు మొత్తాన్నీ ఇస్కాన్ ట్రస్ట్ మూలధనానికి చెందుతాయి. నా పూర్వాశ్రమంలోని కుటుంబసభ్యులు గానీ, సంబంధిత వ్యక్తులెవరైనా గానీ ఆ సొమ్ము పైన హక్కు సాధించాలనుకుంటే ఇకముందు ఈ భత్యము కూడా దొరికే అవకాశం ఉండదు.

9) నా అంతిమ వీలునామా కార్యనిర్వాహకులుగా గురు కృపస్వామి హృదయానంద గోస్వామి, తమాలకృష్ణగోస్వామి, రామేశ్వర స్వామి, గోపాల కృష్ణదాస అధికారి, జయతీర్థ దాస అధికారి, గిరిరాజదాస బ్రహ్మచారులను నియమిస్తున్నాను. ఈ వీలునామాను నేను జూన్ 4, 1977 న పూర్తిగా స్వస్థతతోనూ, ప్రశాంతంగా ఉన్న మన స్థితిలోను, ఎవరి బలవతంగానీ, ఒత్తిడి గానీ, ప్రేరణ గానీ లేకుండా తయారు చేశాను.

ఎ.సి. భక్తివేదాంత స్వామి

**సాక్షులు:**

శ్రీల ప్రభుపాదుల చేత సంతకం చేసి, సీలు చేయబడ్డ పై వీలునామాలో సాక్షి సంతకం చేసి వారు : తమాల కృష్ణ గోస్వామి, భగవాన్ దాస అధికారి మరియు ఇతర అనేక మంది సాక్షులు (సంతకాలు మూలపత్రంలో కనిపిస్తాయి)

## విల్లులోని సారాంశము (సవరణ)

భక్తి వేదాంతస్వామి అనబడే నేను, అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంస్థ యొక్క సంస్థాపకుడను, సన్న్యాసిని. భక్తి వేదాంత బుక్ ట్రస్టు నిర్మాపకుడిని, మరియు ఓం విష్ణుపాద పరమ హంస 108 శ్రీ శ్రీమద్ భక్తిసిద్ధాంత సరస్వతీ గోస్వామి ప్రభుపాదుల శిష్యుడిని. ప్రస్తుతం వృందావనంలోని శ్రీ కృష్ణబలరామ మందిరంలో నివసిస్తున్న నేను 4.6.1977 న వ్రాశిన నా వీలునామాలో కొంత అస్పష్టంగా అసందిగ్ధంగా ఉన్న విషయాలను నా ఇచ్ఛాపూర్వకంగా ఈ అనుబంధంలో స్పష్టపరుస్తున్నాను.

జూన్ 4, 1977 న నేను వ్రాసిన వీలునామాలో కొన్ని అవకాశాలను కల్పించాను. వాటిలో ఒకటి 8 వ పేరాలో చెప్పినట్లుగా గృహస్థాశ్రమంలో నా కడుపున పుట్టిన శ్రీ ఎమ్.ఎమ్.డే, వృందావన చంద్రడే, మిస్ భక్తిలతాడే, శ్రీమతి సులర్మనా డే అనే వారికి మరియు పూర్వాశ్రమంలో నా భార్యయైన శ్రీమతి రాధారాణి డేలకు నెలసరి జీవిత భత్యాన్ని ఏర్పాటు చేశాను. కానీ జాగ్రత్తగా గమనిస్తే, అందులో నా ఉద్దేశ్యం స్పష్టంగా లేదనిపించింది. దానిని నేను ఈ విధంగా విశదపరుస్తున్నాను. ఇస్కాన్ సంస్థ అధికార వర్గము, ఏదైనా ఒక బ్యాంకులో లక్షా ఇరవై వేల రూపాయల సొమ్మును పదేళ్ళ వ్యవధిలో 'ఫిక్సెడ్ డిపాజిట్' గా జమచేసి, దానిపై వచ్చే వడ్డీ వెయ్యి రూపాయల నెలభత్యంగా శ్రీమతి రాధారాణి డే కు అందజెయ్యాలి. ఆమె దానిని ఇతర హక్కుదారులకు ఇవ్వకూడదు. ఆమె మరణించిన తరువాత ఆ సొమ్ము ఇస్కాన్‌కు ఏ విధంగా ఉపయోగపడుతుందో ఆ విధంగా అధికార వర్గం దానిని ఉపయోగించవచ్చు.

శ్రీ ఎం.ఎం.డే, శ్రీ వృందావన చంద్ర డే, శ్రీమతి సులర్మణా డే, కుమారి భక్తి లతా డేలకు సంబంధించి లక్షా ఇరవై వేల రూపాయల సొమ్మును నెలకు వెయ్యిరూపాయలు వడ్డీ వచ్చేలాగా, ఏడేళ్ళ వ్యవధితో బ్యాంకులో విడివిడిగా నాలుగు డిపాజిట్లను చేయాలి. వారి ఖాతాలో వచ్చే వెయ్యి రూపాయల వడ్డీలో కేవలం 250/-లు మాత్రం ప్రతి నెలా వారికి ఇవ్వాలి. మిగిలిన 750/-లను పదేండ్ల వ్యవధితో మరో క్రొత్త పిక్సెడ్ డిపాజిట్ ఖాతాను తెరిచి, అందులో జమ చేయాలి. ప్రతి నెలా ఈ విధంగా జమ చేయడం ద్వారా వచ్చిన సొమ్మును ఏడేళ్ళ వ్యవధి ముగిసిన తర్వాత ఆ సొమ్ము ఏ మాత్రం వృధా కాకుండా, ప్రభుత్వ బాండ్ల రూపంలోనో, పొదుపు

పథకాలలోనో లేదా స్థిరాస్థులు కొనడం ద్వారానో ప్రతి ఒక్కరి పేరుతోనూ భద్రపరచాలి. ఈ విధంగా పైన పేర్కొన్న వ్యక్తులు అందరూ గానీ, వారిలో ఏ ఒక్క వ్యక్తియైనా గానీ పై నిబంధనలను ఉల్లంఘించి, తమ ఇచ్ఛాపూర్వకంగా ఖర్చుచేసినట్లయితే 1,20,000/-ల మూలధనం ద్వారా వచ్చే వడ్డీని ప్రతి నెలా ఇవ్వడం నిలిపి వేయడమే కాక, నెలసరి వడ్డీ 1000/-లను కూడా భక్తి వేదాంతస్వామి ఛారిటీ ట్రస్టుకు ఇచ్చే అధికారం, ఇస్కాన్ అధికారులకు ఇవ్వబడింది. పైన పేర్కొన్న సొమ్ము మొత్తం నా పూర్వాశ్రమంలోని సంబంధిత వ్యక్తుల జీవితకాలం వరకు మాత్రమే చెల్లించబడుతుంది. ఈ సొమ్ముపైన పై వ్యక్తుల వారసులకు ఎటువంటి అధికారము లేదు.

ఈ వీలునామాకు కార్యనిర్వాహకులుగా నేను కొందరు వ్యక్తులను నియమించాను. ఇప్పుడు నేను వెస్ట్ బెంగాల్ నాదియా డిస్ట్రిక్ట్‌లోని శ్రీ మాయాపూరు చంద్రోదయ మందిరంలో నివశిస్తున్న నా శిష్యుడు జయపతాక స్వామి పేరును కూడా జూన్ 4, 1977 న వ్రాసిన నా వీలునామాలోని పేర్లతో చేరుస్తున్నాను. నా వీలునామాలో వ్యక్తపరచిన ఆశయాలను ఈ కార్యనిర్వాహకులందరూ కలిసికట్టుగా గానీ, విడి విడిగా గానీ నెరవేర్చే హక్కును కలిగిఉంటారు.

ఈ విధంగా నేను జూన్ 4, 1977న వ్రాసిన నా వీలునామాను పై విధంగా సరిదిద్దినాను. తక్కిన విషయాలన్నీ యధాప్రకారం ఎటువంటి మార్పులు లేకుండా అలాగే కొనసాగుతాయి.

నేను ఈ వీలునామా యొక్క అనుబంధాన్ని, సంపూర్ణమైన స్వస్థతలో ప్రశాంతమైన మనసుతో ఇతరుల నుండి ఏ విధమైన ఒత్తిడిగానీ, ప్రేరణగానీ, బలవంతంగానీ లేకుండా నవంబరు 5, 1977 న ఏర్పాటు చేస్తున్నాను.

ఎ.సి. భక్తివేదాంతస్వామి

**సాక్షులు:**

(సంతకాలు మూలపత్రంలో నమోదయ్యాయి)